ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
: fb.com/vaartha Digital
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
24-1-2026 శనివారం సంపుటి: 31 సంచిక: 353 పేజీలు: 16 వెల: 6.50

జపాన్ పార్లమెంటు రద్దు
కాశ్మీర్‌లో మంచువాన
కేరళలో మార్పు అనివార్యం: ప్రధాని మోడీ
5లో




# బడుగులకు మరింత చేయూత

## ఎంఎస్ఎంఇలకు విరివిగా రుణాలివ్వాలి
## రూ.2లక్షల కోట్ల రుణాల రీషెడ్యూల్
## 5లక్షల మంది మహిళా పారిశ్రామికవేత్తలే లక్ష్యం
## ఎస్ఎల్‌బిసి సమావేశంలో సిఎం చంద్రబాబు


శుక్రవారం జరిగిన ఎస్ఎల్‌బిసి సమావేశంలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ, జనవరి 23 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని అన్ని రంగాలు అభివృద్ధి బాట పట్టాలంటే ఎంఎస్ఎంఇలను ఎక్కువగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు చేయూత ఇవ్వాలని సిఎం బ్యాంకర్లకు సూచించారు. అభివృద్ధి ఫలాలు అందరికీ అందాలంటే బిసి, ఎస్సీ, ఎస్టీలకు చెందిన ఎంఎస్ఎంఇలు ఎదిగేలా మరింత ప్రోత్సాహం ఇవ్వాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో 233, 234వ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశం సిఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగింది. దావోస్ పర్యటన ముగించుకుని ముఖ్యమంత్రి శుక్రవారమే అమరావతి తిరిగి వచ్చారు. వచ్చీ రావడంతోనే ఆయన నేరుగా ఎస్ఎల్‌బిసి సమావేశానికి హాజరయ్యారు. 2025-26 వార్షిక రుణ ప్రణాళిక అమలుపై సమీక్షి ం చారు. అలాగే ఎంఎస్ఎంఇలు, వ్యవసాయ రుణాల అమలుపై సమీక్షి ంచారు. వార్షిక రుణ ప్రణాళికలో భాగంగా ఇప్పటి వరకు వ్యవసాయం, అనుబంధ రంగాలకు రూ. 2.96 లక్షల కోట్ల మేర రుణాలను ఇచ్చినట్టు బ్యాంకర్లు వెల్లడించారు. కౌలు రైతులకు రూ. 1490 కోట్ల మేర వ్యవసాయ రుణాలు అందజేసినట్టు ముఖ్యమంత్రికి తెలిపారు. ఎంఎస్ఎంఇలకు రూ. 95,714 కోట్ల మేర రుణాలు జారీ చేసిన బ్యాంకర్లుసిఎంకుచెప్పారు.ఈసందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ 'ప్రజలకు భరోసా ఇచ్చేలా పాలన ఉండాలి. గత పాలనలో వ్యవస్థలు గాడి తప్పాయి. ఎక్కువ వడ్డీలకు పెద్ద ఎత్తున అప్పులు తెచ్చారు. క్రెడిబిలిటీ ఉంటే తక్కువ వడ్డీలకే రుణాలు తెచ్చుకోవచ్చు. అందుకే క్రెడిబిలిటీకి, బ్రాండింగ్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాం. ఎపిలో రూ.2 లక్షల కోట్ల మేర రుణాలను రీ షెడ్యూల్ చేసుకునే అవకాశం ఉందని అంచనా వేశాం. ఇప్పటి వరకు రూ.49 వేల కోట్ల మేర రుణాల రీ షెడ్యూల్ చేశాం. రుణాల రీషెడ్యూల్ వల్ల రూ.1108 కోట్ల మేర ఆదా చేసుకోగలుగుతున్నాం. ప్రకృతి సేద్యం మరింత విస్తరించేందుకు బ్యాంకర్ల నుంచి ప్రోత్సాహం కోరుతున్నాం. ఎంఎస్ఎంఇలకు, అలాగే వివిధ కీలక రంగాలు అభివృద్ధి జరిగేలా బ్యాంకర్ల సహకారం కావాలి. వ్యాపారాల్లో బలహీన వర్గాలకు చేయూత ఇచ్చే ఎంఎస్ఎంఇలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వండి. ఎంఎస్ఎంఇలకు ప్రభుత్వం, బ్యాంకర్లు వెన్నుదన్నుగా నిలవాల్సిన అవసరం ఉంది. ఎంఎంఎస్ఎంఇలను ప్రోత్సహిస్తే ప్రాథమిక రంగంతో పాటు పారిశ్రామిక రంగం, సర్వీస్ రంగం కూడా అభివృద్ధి చెందుతుంది. అప్పుడు రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుంది. ఎస్సీ, ఎస్టీ, బిసిలకు రుణాలు పెద్ద ఎత్తున ఇవ్వాలి. అప్పుడే అన్ని రంగాల్లో బడుగులూ ఎదుగుతారు. వారి కోసం ప్రభుత్వాలుగా మేం చేయాల్సింది చేస్తున్నాం. బ్యాంకర్ల వైపు నుంచి సహకారం ఉండాల్సిందే. అభివృద్ధి ఫలాలు అందరికీ అందాలి. పేద- ధనికుల మధ్య తారతమ్యాలు పోవాలి.' అని ముఖ్యమంత్రి అన్నారు.

**డ్వాక్రా సంఘాల తరహాలోనే రైతులకు ప్రోత్సాహం:** 'పిపిపి ప్రాజెక్టులకు వీజీఎఫ్ ఇచ్చేందుకు కేంద్రం కూడా సిద్దంగా ఉంది. వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్ ప్రెన్యూయర్ విధానంతో ముందుకెళుతున్నాం. సర్వీస్ సెక్టార్ పుంజుకునేందుకు అనువుగా ప్రణాళికలు చేస్తున్నాం. రాష్ట్రంలో ఏ ఒక్కరూ ప్రైవేట్ వ్యక్తుల వద్ద రుణాలు తీసుకునే పరిస్థితి ఉండకూడదు. వ్యవసాయం సహా ఏ అవసరం వచ్చినా బ్యాంకుల వద్దకు వెళ్లి రుణాలు తీసుకునే పరిస్థితి రావాలి. బ్యాంకర్లు ఆ దిశగా పని చేయాలి. రెన్యూవబుల్ ఎనర్జీ రంగానికి బ్యాంకర్లు విరివిగా రుణాలు ఇవ్వాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ రంగంపై దృష్టి సారించి ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తున్నాయి. డిస్కంలు కూడా కౌంటర్ గ్యారంటీ ఇస్తున్నాయనే విషయాన్ని బ్యాంకర్లు గుర్తించాలి. రాజధాని అమరావతిని ఫైనాన్స్ సంస్థలకు కేంద్రంగా చేయాలని భావిస్తున్నాం. బ్యాంకులు సహా వివిధ ఆర్థిక రంగ సంస్థలు కార్యాలయాలను ఏర్పాటు చేస్తున్నాయి. 15 బ్యాంకుల కార్యాలయాల ఏర్పాటుకు ఇటీవలే శంకుస్థాపన చేశాం. >>2

# నేటి నుంచి విశాఖ ఉత్సవ్



## ఉత్తరాంధ్ర బ్రాండ్ ఇమేజ్ పెంచేలా అతిపెద్ద బీచ్ ఫెస్టివల్
## 'సీ టు స్కై' కాన్సెప్ట్‌తో వేడుకలు: మంత్రి దుర్గేష్

**విజయవాడ, జనవరి 23 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎప్పుడెప్పుడా అని ఎదురురచూస్తున్న విశాఖ ఉత్సవ్‌కు సర్వత్రా రంగం సిద్ధమైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దీర్ఘకాలిక అభివృద్ధి దార్శనికతకు అనుగుణంగా, రాష్ట్ర నాయకత్వ చురుకైన సహకారంతో ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ 'విశాఖ ఉత్సవం' ను నేడు ప్రారంభించనుంది. 'సీ టు స్కై' అనే వినూత్న కాన్సెప్ట్‌తో రూపొందించబడిన ఈ ఉత్సవం, భారతదేశంలోనే అతిపెద్ద బీచ్, తీరప్రాంత పండుగగా పర్యాటక రంగంలో సరికొత్త చరిత్ర సృష్టించనుంది. విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో జనవరి 24 నుండి ఫిబ్రవరి 1 వరకు జరిగే ఈ వేడుకలు అతిరథ మహారథుల సమక్షంలో శనివారం అట్టహాసంగా ప్రారంభం కానున్నాయి. వినోదం, సంస్కృతి, సాహస క్రీడలు, ఆహారం, సామాజిక భాగస్వామ్యం కలగలిసిన భారీ వేడుక ఇది. ఇప్పటికే మైసూర్, కోల్‌కతా స్థాయిలో విజయవాడ దసరా ఉత్సవాలను నిర్వహించి ఘన విజయం సాధించిన కూటమి ప్రభుత్వం అమరావతిలో నిర్వహించిన "ఆవకాయ్ ఫెస్టివల్ ఆఫ్ సినిమా లిటరేచర్' జైపూర్ లిటరేచర్ ఫెస్టివల్ తరహాలో మన సంస్కృతిని ప్రపంచానికి చాటిచెప్పింది. అదేవిధంగా గండికోట ఉత్సవ్, ఫ్లెమింగో ఫెస్టివల్, కోనసీమ ప్రభల తీర్థాన్ని నిర్వహించి అదే స్ఫూర్తితో విశాఖ ఉత్సవ్‌ను భారతదేశపు అతిపెద్ద కోస్టల్ (తీరప్రాంత) పండుగగా నిర్వహించనుంది కూటమి ప్రభుత్వం. 26 కిలోమీటర్ల సుందరమైన తీరప్రాంతం ప్రధాన కేంద్రంగా సాగే ఈ ఉత్సవం, ప్రాంతీయ అభివృద్ధిని, పర్యాటక గర్వాన్ని చాటిచెబుతూ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపును తీసుకురానుంది. విశాఖ ఉత్సవం కేవలం వేడుక మాత్రమే కాదు, ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థకు ఒక గొప్ప >>2



# కల్తీనెయ్యి కేసులో 12మంది టిటిడి ఉద్యోగులు

## తుది ఛార్జిషీట్ దాఖలు చేసిన సిబిఐ సిట్
## మొత్తం 36 మంది నిందితులు

**తిరుపతి,జనవరి 23ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల వెంకన్న లడ్డూలకు కల్తీనెయ్యి సరఫరా చేసిన కేసు దర్యాప్తులో గత ఏడాదిన్నరకాలంగా అన్ని కోణాల్లో సమగ్రంగా విచారణ చేపట్టిన సిబిఐ సిట్ అధికారులు తుది ఛార్జిషీట్‌ను సుప్రీం కోర్టులో దాఖలు చేశారు. మొత్తం 36మందిని నిందితులుగా పేర్కొనగా వారిలో 12మంది టిటిడి ఉద్యోగులే ఉండటం విశేషం. 2019వ సంవత్సరం నుండి 2024మేనెల వరకు తిరుమలకు సరఫరా చేసిన నెయ్యి వ్యవహారం, కల్తీ జరిగిన ఉదంతం,ఏపి డెయిరీలు ఎలా కల్తీ నెయ్యి సరఫరా చేశాయని అక్రమాలపై లోతుగా దర్యాప్తు చేపట్టిన సిట్ బృందం చివరకు టిటిడి మాజీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఆయన వ్యక్తిగత సహాయకుడు చిన్నఅప్పన్నపై కూడా ఛార్జిషీట్ దాఖలు చేసినట్లు తెలుస్తోంది. మరో 11మంది టిటిడి ఉద్యోగులను ఈ అక్రమాల అవినీతిలో నిందితులుగా చేర్చేందుకు టిటిడి ఉన్నతాధికారులు సిబిఐకి అనుమతినిచ్చారు. గత వైసిపి ప్రభుత్వంలో 245కోట్ల రూపాయలు మేరకు 60లక్షల కిలోల నెయ్యి కల్తీ జరిగిందనే నిగ్గు తేల్చారు. ఇంకా అసలు పాలు కూడా రాని డెయిరీలు నెయ్యి సరఫరా చేయడం కూడా సిబిఐ సమాచారం సేకరించిన విషయం విదితమే. ఈ కేసు పురోగతి కూడా తుదిదశకు చేరడంతో చివరి ఛార్జిషీట్ సుప్రీం కోర్టులో దాఖలు చేసింది. ఇప్పటికే తిరుపతిలోని అలిపిరిలోని సిట్ తాత్కాలిక కార్యాలయంలో సిట్ ఐజి మురళీ రాంభా నేతృత్వంలోని డిఐజి, ఎస్పీలు ఈ అవినీతి బాగోతం ఓ కొలిక్కి తీసుకువచ్చారు. అరెస్ట్ అయ్యి నెల్లూరు ఏసిబి కోర్టులో ఉన్న నిందితుల వివరాలు, వారినుండి రాబట్టిన వివరాలు రికార్డులను పునఃపరిశీలించి ఛార్జిషీట్ దాఖలు చేశారు. సిబిఐ సిట్ అధికారులు అన్ని కోణాల్లో పూర్తి స్థాయి >>2

# మాజీ మంత్రి జోగి రమేష్ జైలు నుంచి విడుదల

## నకిలీ మద్యం కేసు

**విజయవాడ,జనవరి 23,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ మంత్రి, వైసీపీ నేత జోగి రమేష్ జైలునుంచి విడుదలయ్యారు. నకిలీ మద్యం కేసులో అరెస్ట్ అయిన జోగి రమేష్ జైలు నుంచి విడుదలైన అనంతరం మీడి యాతో మాట్లాడారు. తనను అన్యాయంగా కేసుల్లో ఇరికించి అరెస్టు చేశారని ఆరోపిం చారు. 83 రోజుల పాటు తనను జైల్లో ఉంచి, ఇష్టం వచ్చినట్లుగా వివిధ జైళ్లకు తిప్పారని వాపోయారు. ఈ వ్యవహారంపై సీబీఐ విచారణ జరపాలని కోరుతూ హైకోర్టును ఆశ్రయించినట్లు జోగి రమేష్ తెలిపారు. అంతకుముందే పలు మీడియా సమావేశాల్లో సీబీఐ విచారణకు సిద్ధమని స్పష్టం చేశానని చెప్పారు. అవసరమైతే నార్కో అనాలసిస్, లై డిటెక్టర్ పరీక్షలకు కూడా సిద్ధమని ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. తాను తప్పు చేయ లేదని దుర్గమ్మ సాక్షి గా ప్రమాణం చేస్తా నని, చర్చకు సిద్ధమని సీఎం >>2


శుక్రవారం సమీక్ష ప్రారంభానికి ముందు పండితులు సిఎం చంద్రబాబుకు వేద ఆశీర్వాదం

# కుంభమేళా తరహాలో గోదావరి పుష్కరాలు

## 2027 జూన్ 26 నుంచి మొదలు
## 10 కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా
## 6 జిల్లాల్లో 373 ఘాట్లు, రాజమండ్రిలో మోడల్ ఘాట్
## భక్తుల కోసం టెంట్ సిటీలు
## సమీక్షలో సిఎం చంద్రబాబు

**విజయవాడ, జనవరి 23 ప్రభాతవార్త ప్రతినిధి:** కుంభమేళాను తలపించేలా గోదావరి పుష్కరాలు నిర్వహించాలని, ఇందుకు యంత్రాంగం సన్నద్ధం కావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. పుష్కరాలకు ఇంకా 18 నెలల సమయమే ఉన్నందున పనులు వెంటనే ప్రారంభించి వేగంగా కొనసాగించాలని సూచించారు. గోదావరి పుష్కర స్నానం ఆచరించేందుకు దేశ, విదేశాల నుంచి సుమారు 10 కోట్ల మంది భక్తులు రాష్ట్రానికి వచ్చే అవకాశం ఉందన్న అంచనాల నేపథ్యంలో అందుకు తగిన మౌలిక సదుపాయాలు కల్పించాలని నిర్దేశించారు. సచివాలయంలో శుక్రవారం గోదావరి పుష్కర పనులపై తొలిసారి అత్యున్నత సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి పుష్కర ఏర్పాట్ల వివరాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. వచ్చే ఏడాది జూన్ 26 నుంచి జులై 7 వరకు మొత్తం 12 రోజుల పాటు గోదావరి పుష్కరాలు అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని సిఎం ఆదేశించారు. రాష్ట్రంలో గోదావరి ప్రవహించే 212 కిలోమీటర్ల పొడవునా >>2

# ఇడి విచారణకు ఎంపి మిథున్ రెడ్డి

**విజయవాడ.జనవరి23,ప్రభాతవార్తప్రతినిధి:** వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డిపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) నిర్వహించిన విచారణ ముగిసింది. దాదాపు ఏడు గంటల పాటు ఈడీ అధికారులు ఆయనను ప్రశ్నించారు. ఈ విచారణ సందర్భంగా పలు అంశాలపై అధికారులు ప్రశ్నించారు.కీలక వివరాలు సేకరించినట్లు సమాచారం. ఏపీ లిక్కర్స్ స్కామ్‌కు సంబంధించిన అంశాలపై కోర్టు ఉత్తర్వులు ఉన్నందున తానేమీ మాట్లాడలేనని మిథున్ రెడ్డి స్పష్టం చేశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో జరిగిన మద్యం అమ్మకాల్లో అవకతవకలు జరిగినట్లు ఈడీ అధికారులు గుర్తించారు. ఈ కేసులో ఇప్పటికే పలువురు కీలక నేతలను విచారించారు. ఈ కుంభకోణంలో ఎవరెవరి హస్తం ఉంది? నిధుల మళ్లింపు ఎలా జరిగింది? అనే కోణంలో ఆధారాలు సేకరిస్తున్నారు. వైసీపీ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డిని గురువారం ఈడీ సుదీర్ఘంగా విచారణ జరిపింది. ఈ విచారణలో ఆయన చెప్పిన అంశాలను ఆధారంగా చేసుకుని ఇడఇ అధికారులు దర్యాప్తును మరింత వేగవంతం చేస్తున్నారు.




# మీ ఇంట్లో ఏం ఉన్నాయి! ఏం తింటున్నారు?

## జనగణన తొలిదశ నోటిఫికేషన్ విడుదల
## 33 ప్రశ్నలను సంధించిన కేంద్రం

**న్యూఢిల్లీ, జనవరి 23:** దేశ వ్యాప్తంగా ఏప్రిల్ 1 నుండి జనాభా లెక్కల సేకరణ తొలి దశ ప్రారంభం కానుంది. ఇందుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. అలాగే జనగణనలో పౌరులను అడగబోయే 33 ప్రశ్నలను ప్రభుత్వం నోటిఫై చేసింది. ఈ నోటిఫికేషన్ పరిశీలిస్తే, ఈసారి జనాభా లెక్కలు కేవలం మీ ఇంటి నిర్మాణం, మీరు వాడే వస్తువులు నుంచి మీరు తినే తిండి వరకు పూర్తి వివరాలు సేకరించబోతున్నారు. ఈ మేరకు జనాభా లెక్కల నోటిఫికేషన్‌ను విడుదల చేస్తూ, మొదటి దశలో ఇండ్ల గణన కోసం అడిగే 33 ప్రశ్నల జాబితాను వెల్లడించింది. డిజిటల్ పద్ధతిలో జరగనున్న ఈ భారీ ప్రక్రియ కోసం యంత్రాంగం ఇప్పటికే సిద్ధమైంది. >>2

# తాడిపత్రిలో హైటెన్షన్


శుక్రవారం తాడిపత్రి ప్రభుత్వ కళాశాల మైదానంలో మోహరించిన పోలీసులు

## పెద్దారెడ్డి ఇంటి ముట్టడికి టిడిపి నాయకుల సన్నాహాలు
## భారీ బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు

**తాడిపత్రిఅర్బన్, జనవరి 23 ప్రభాతవార్త:** తాడిపత్రిలో హైటెన్షన్ నెలకొంది. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డిల మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్ల నేపథ్యంలో ఈ నెల 23వతేదీ పెద్దారెడ్డి ఇంటిని ముట్టడిస్తామని టిడిపి మున్సిపల్ కౌన్సిలర్లు ప్రకటించడంతో అందుకు తగ్గ ఏర్పాట్లు పూర్తి చేయడంతో ఉద్రిక్తత నెలకొంది. ఇరువురు నేతల సవాళ్లు, ప్రతిసవాళ్ల నేపథ్యంలో జిల్లా ఎస్‌పి జగదీష్ ఆదేశాల మేరకు తాడిపత్రి ఏఎస్‌పి రోహిత్‌కుమార్‌చౌదరి ఆధ్వర్యంలో 10 మంది సిఐలు, 20 మంది ఎస్ఐలు, మరో 300 మంది పోలీస్ సిబ్బందిని తాడిపత్రికి రప్పించి జె.సి >>2

# పేద కుటుంబంలో పెను విషాదం

## సంచలనం రేపిన ఆత్మహత్యలు
## ముగ్గురు మృతి, ఒకరి పరిస్థితి విషమం

**పార్వతీపురం (పార్వతీపురం మన్యం జిల్లా), జనవరి 23 ప్రభాతవార్త :** మన్యం జిల్లా జియ్యమ్మ వలస మండలం వనజ గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. వనజ గ్రామం చెందిన ఒకేకుటుంబానికి చెందిన నలుగురు (భార్యాభర్తలు, కుమారుడు, కుమార్తె) కుటుంబ సభ్యులు ఆత్మహత్యకు పాల్పడగా తెల్లవారిన ఇంకా బయటకు రాకపోవడంతో చుట్టుపక్కల వ్యక్తులు వెళ్లి తలుపు కొట్టగా ఎటువంటి సమాధానం రాకపోవడంతో కేకలు వేసినా బయటికి రాకపోవడంతో అనుమానంతో చుట్టుపక్కల వారు తలుపుని పగలగొట్టి లోనికి ప్రవేశించగా భార్యా భర్తలిద్దరూ కుమారుడు, కుమార్తె మంచంమీద పడి ఉండడం చూసి >>2



శుక్రవారం న్యూఢిల్లీలో సైనిక శకటాలతో రిహార్సల్ జరిపిన దృశ్యం

# తాడిపత్రిలో హైటెన్షన్

>> ప్రభాకర్‌రెడ్డి నివాసం, పెద్దారెడ్డి నివాసాల వద్ద పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం వద్ద రాత్రి టిప్పర్‌తో తోలిన రాళ్లను పోలీసులు తొలగించారు. ఇరువురి నేతల నివాసాల వద్ద భారీకేడ్లు, ముళ్ల తంతెలు ఏర్పాటు చేసి నాయకులు, కార్యకర్తలు ఇరువురి నేతల నివాసాల వద్దకు రాకుండా పోలీసులు చేసిన ప్రయత్నం ఫలించింది. కేతిరెడ్డి పెద్దారెడ్డి నివాసం వద్దకు వెళ్లడానికి టిడిపి నాయకులు ప్రయత్నిస్తారని ఊహించిన పోలీసులు జె.సి ప్రభాకర్‌రెడ్డి నివాసం వద్ద ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో పెద్దఎత్తున మోహరించడంతో టిడిపి నేతలు కేతిరెడ్డి పెద్దారెడ్డి ఇంటి ముట్టడి కార్యక్రమాన్ని రద్దు చేసుకున్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా జె.సి ప్రభాకర్‌రెడ్డి నివాసం వద్ద బాణసంచా పేల్చడంతో తిరిగి ఉద్రిక్తత మొదలైంది. పోలీసులు టిడిపి నాయకులకు నచ్చచెప్పి బాణసంచా కాల్చే ప్రయత్నాన్ని విరమింపచేయడంతో సమస్య సద్దుమణిగింది. టిడిపి మున్సిపల్ కౌన్సిలర్లు ర్యాలీగా జె.సి నివాసం నుండి బయలుదేరి సిటి రోడ్డులో వున్న కేతిరెడ్డి పెద్దారెడ్డి తండ్రి కేతిరెడ్డి రామిరెడ్డి విగ్రహం వద్దకు వెళ్లి వినతిపత్రాన్ని అందచేశారు. ఎర్రబాలు వివాదంపై అధికారులు వారంలోపు చర్యలు తీసుకోకపోతే తహశీల్దార్ కార్యాలయం వద్ద టెంటు వేసి నిరసన కార్యక్రమం చేపడతామన్నారు. గన్నేవారిపల్లి పంచాయతీలో దాదాపు 3 కోట్ల రూపాయలు ఫోర్జరీ సంతకాలు చేసి పంచాయతీ నిధులు డ్రా చేశారని పెద్దారెడ్డి ఆరోపిచారని ఫోర్జరీ సంతకాలు చేసో వారం రోజుల లోపు తేల్చాలని ఎంపిడిఓ కార్యాలయంలో వినతిపత్రం అందచేశారు. లేనిపక్షంలో ఎంపిడిఓ కార్యాలయం వద్ద నిరసనకు దిగుతామని జెసి ప్రభాకర్‌రెడ్డి హెచ్చరించారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అన్ని చర్యలు చేపట్టినట్టు తాడిపత్రి ఏఎస్‌పి రోహిత్‌కుమార్‌చౌదరి పేర్కొన్నారు.

**తాడిపత్రి ఘటనలో నాలుగు కేసులు నమోదు:** తాడిపత్రి ఘటనకు సంబంధించి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిపై అనంతపురం పోలీస్‌స్టేషన్‌లో ఒక కేసు, తాడిపత్రి పట్టణ పోలీస్‌స్టేషన్‌లో మరొక కేసు, ఆ పార్టీకి చెందిన రవితేజారెడ్డిపై మరొక కేసు, ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం వద్ద గుర్తుతెలియని వ్యక్తులు రాళ్ల డంపు చేశారని ఒక కేసును పోలీసులు నమోదు చేశారు.

## ఒక ఫాసిస్టు హంతకుడు మహ్మద్ యూనస్

### సేవ్ డెమొక్రసీ ఇన్ బంగ్లాదేశ్ సభలో హసీనా విడియో ప్రసంగం

**న్యూఢిల్లీ,జనవరి 23:** బంగ్లాదేశ్ తాత్కాలిక పాలకుడు మహ్మద్ యూనస్‌పై ఆమె విరుచుకుపడ్డారు. యూనస్ ఒక ఫాసిస్ట్ హంతకుడిగా పేర్కొన్నారు. ఆయన పాలనలో అక్రమ, హింసాత్మక పాలన కొనసాగుతోందని విమర్శలు గుప్పించారు. శుక్రవారం న్యూఢిల్లీలోని ఫారిన్ కారస్పాండెంట్స్ క్లబ్లో జరిగిన సేవ్ డెమోక్రసీ ఇన్ బంగ్లాదేశ్ కార్యక్రమంలో హసీనా వీడియో సందేశంలో మాట్లాడారు. బంగ్లాదేశ్‌ను విడిచి వచ్చిన తర్వాత, మాజీ ప్రధాని షేక్ హసీనా తొలిసారి బహిరంగ సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి అవామీలీగ్‌కు చెందిన పలువురు మాజీ మంత్రులు, బంగ్లాదేశ్కి వలసదారులు హాజరయ్యారు. బంగ్లాదేశ్‌లో ఫిబ్రవరి లో ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో దేశ రాజకీయాలపై హసీనా ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ రోజు బంగ్లాదేశ్ అగాధం అంచున ఉందని, తన తండ్రి షేక్ ముజిబుర్ రెహ్మాన్ వారసత్వాన్ని ప్రస్తావిస్తూ దేశం పెద్ద జైలు, ఉరిశిక్షలకు స్థలంగా, మరణ లోయగా మారిందని ఆమె ఆరోపించారు. ఆగస్టు 5, 2024న తనను అధికారంలో నుంచి తొలగించడాన్ని పెద్ద కుట్రగా అభివర్ణించారు. ప్రస్తుతం బంగ్లాదేశ్ భయంకరమైన యుగంలోకి ప్రవేశించిందని, ప్రజాస్వామ్యం ఇప్పుడు ప్రవాసజీవితం గుడుపుతోందని ఆమె అన్నారు. యూనస్ హత్యకాండ ఫాసిస్ట్, వడ్డీ వ్యాపారీ, డబ్బు అక్రమ రవాణాదారు, అధికార దాహంతో దేశద్రోహం చేసిన వ్యక్తి అంటూ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. యూనస్ పాలనలో మానవహక్కులు అణిచివేయబడ్డాయని, మీడియా స్వేచ్ఛను అణిచివేశారని, మహిళలు, మైనారిటీలపై దాడులు పెరిగాయని హసీనా అన్నారు. దేశవ్యాప్తంగా మూకదాడులు, దోపిడీలు, బెదిరింపులు జరుగుతున్నాయని అన్నారు. ఒకప్పుడు శాంతిగా ఉన్న దేశాన్ని ఇప్పుడు రక్తంతో తడిచిన నేలగా మారిందని ఆమె అన్నారు. తీవ్రవాద, మతతత్వ శక్తులు, విదేశాలు దేశాన్ని నాశనం చేశాయని ఆమె ఆరోపించారు.

## ఆయుధాలు వీడకపోతే హమాస్‌పై సైనికచర్యే..

### దావోస్‌లో హెచ్చరించిన ట్రంప్

**దావోస్, జనవరి 22 :** ఆయుధాలు వీడటానికి అంగీకరించకపోతే సైనిక చర్యను ఎదుర్కోవలసి వస్తుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హమాస్‌కు తీవ్ర హెచ్చరికలు జారీచేశారు. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక సమావేశాల సందర్భంగా గాజాలో శాంతి స్థాపనే లక్ష్యంగా 35 దేశాల మద్దతుతో శాంతి మండలిని (పీస్ బోర్డు) ట్రంప్ లాంఛనంగా ప్రారంభించారు. పలువురు ప్రపంచ నాయకులు, ప్రముఖులు హాజరైన ఈ కార్యక్రమంలో ట్రంప్ ప్రసంగిస్తూ హమాస్ నిరాయుధీకరణ విషయంలో ఎటువంటి రాజీ లేదని స్పష్టం చేశారు. మరో యుద్ధాన్ని పరిష్కరిస్తున్నట్లు ప్రకటించిన ట్రంప్ ఉక్రెయిన్ యుద్ధాన్ని పరిష్కరించడం అత్యంత క్లిష్టంగా మారినట్లు తెలిపారు. హమాస్ నిరాయుధీకరణే తాము కొత్తగా రూపొందించిన శాంతి మార్గదర్శకాల్లో మొదటిదని ఆయన చెప్పారు. ఆయుధాలను వదిలిపెట్టేందుకు హమాస్ అంగీకరించకపోతే సైనిక చర్య తప్పదని ట్రంప్ హెచ్చరించారు. తాను అధికారం చేపట్టిన నాటి నుంచి అనేక యుద్ధాలను ముగించానని, అతి త్వరలోనే మరో పరిష్కారం రానున్నదని ఆయన చెప్పారు. ఆహ్వానం అందినప్పటికీ భారత్ సహా పలు కీలక దేశాలు ఈ కార్యక్రమానికి దూరంగా ఉన్నాయి. చార్టర్‌పై సంతకం చేసిన దేశాల్లో పాకిస్థాన్ కూడా ఉన్నది. గాజాలో శాంతి స్థాపన, కాల్పుల విరమణ ఒప్పందం అమలు, పునర్నిర్మాణం, భద్రత సమన్వయం తదితర అంశాలను పర్యవేక్షించేందుకు ఏర్పాటుచేసిన శాంతి మండలిని ట్రంప్ లాంఛనంగా ప్రారంభించారు. ఇందుకు సంబంధించిన పత్రంపై ట్రంప్‌తోపాటు బహ్రెయిన్, మొరాకో, అజర్ బైజాన్ నాయకులు సంతకాలు చేశారు. తాను ఈ బృందానికి ప్రారంభ చైర్మన్‌గా ఉంటానని ట్రంప్ ప్రకటించారు. ఈ శాంతి మండలి అద్భుత విజయాలు సాధించగలదని ఆయన తెలిపారు. దీనికి గొప్ప సామర్థ్యం ఉందని, దీనికి సారథ్యం వహించడం తనకు గర్వకారణమని ఆయన చెప్పారు. ఈ శాంతి మండలి పూర్తిగా ఏర్పడిన తర్వాత గాజా పునర్నిర్మాణానికి తాము శాయశక్తులా కృషి చేయగలమని, అయితే ఐక్యరాజ్యసమితి(యూఎన్)తో కలసి పనిచేయాల్సి ఉంటుందని ట్రంప్ తెలిపారు. గతంలో యూఎన్‌పై పలుసార్లు విమర్శలు గుప్పించిన ట్రంప్ శాంతి మండలి విషయంలో మాత్రం సమన్వయంతో పనిచేయాలని పిలుపునివ్వడం విశేషం. శాంతి మండలి ఏర్పాటు ప్రకాశవంతమైన పశ్చిమాసియా కోసం వేసిన తొలి అడుగుగా ట్రంప్ అభివర్ణించారు. శాంతి మండలి ఏర్పాటుపై అమెరికా మిత్రదేశాల నుంచి సైతం మిశ్రమ స్పందన లభించింది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ చేరుతారన్న ఆందోళనల నేపథ్యంలో శాంతి మండలిలో చేరడానికి బ్రిటన్ నిరాకరించింది. నార్వే, స్వీడన్ కూడా తాము చేరబోమని సంకేతాలిచ్చాయి. ఈ మండలిలో చేరేందుకు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మానుయెల్ మాక్రాన్ నిరాకరించడంతో ఫ్రెంచ్ వైన్‌పై 200 శాతం సుంకం విధిస్తామని ట్రంప్ గతవారం హెచ్చరించారు. మరోవైపు భాగస్వామ్య పక్షాలతో చర్చించిన తర్వాత బోర్డులో చేరడంపై నిర్ణయిస్తామని రష్యా ప్రకటించింది.

## ఇరాన్‌పై యుద్ధ మేఘాలు

### అణ్వాయుధ తయారీకి ఇరాన్ ప్రయత్నిస్తే సైనిక చర్య జరుపుతాం: ట్రంప్

### క్షిపణిదాడులను తిప్పికొట్టడానికి మధ్యప్రాచ్యంలో యాంటీ మిసైల్ సిస్టమ్స్

**వాషింగ్టన్,జనవరి 23:** మధ్యప్రాచ్యంలో మరోసారి యుద్ధ మేఘాలు అలుముకుంటున్నాయి. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌లో పాల్గొన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్ లక్ష్యంగా మరోసారి తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఇరాన్ తమ అణు కార్యక్రమాన్ని పునరుద్ధరిస్తే, అమెరికా నుంచి మరోసారి భీకర దాడులను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన స్పష్టం చేశారు. అణు ఆయుధాల తయారీకి ఇరాన్ ప్రయత్నిస్తే సహించేది లేదని, అవసరమైతే సైనిక చర్యకు వెనుకాడబోమని ట్రంప్ తేల్చిచెప్పారు. ట్రంప్ హెచ్చరికలకు తగ్గట్టుగానే క్షేత్రస్థాయిలో అమెరికా సైనిక కదలికలు వేగవంతమయ్యాయి. అత్యాధునిక యుఎస్ఎస్ అబ్రహం లింకన్ ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ స్ట్రైక్ గ్రూప్‌ను అమెరికా అరేబియన్ సముద్రం, పర్షియన్ గల్ఫ్ దిశగా తరలించింది. ఎఫ్15ఈ స్ట్రైక్‌ఈగల్ జెట్‌లు, గగనతలంలోనే ఇంధనం నింపే కేసీ135 ఎయిర్‌క్రాఫ్ట్‌లను అమెరికా సిద్ధంచేసింది. ఇరాన్ క్షిపణి దాడులను సమర్థంగా ఎదుర్కొనేందుకు థాడ్, పేట్రియాట్ వంటి శక్తివంతమైన యాంటీమిస్సైల్ సిస్టమ్స్‌ను మధ్యప్రాచ్యంలో మోహరించారు. ఇజ్రాయెల్, ఖతార్ వంటి మిత్రదేశాల్లో కూడా రక్షణ వ్యవస్థలను అమెరికా మరింత పటిష్టం చేయడం గల్ఫ్ ప్రాంతంలో నెలకొన్న ఉద్రిక్తతకు అద్దం పడుతోంది. గత ఏడాది జూన్‌లో అమెరికా ఇరాన్ అణు కేంద్రాలపై దాడులు జరిపిన సంగతి తెలిసిందే. ఫోర్డో అణు కేంద్రంపై జరిగిన బంకర్ బస్టర్ దాడుల తర్వాత అక్కడి నుంచి సుమారు 400 కిలోల సుసంపన్న యురేనియం అదృశ్యమైందన్న వార్తలు ఆందోళన కలిగించాయి.

# బడుగులకు మరింత చేయూత

>> నిర్మాణాలు మరింత ఊపందుకుని త్వరితగతిన పూర్తి కావాలి. డ్వాక్రా సంఘాలను బలోపేతం చేసిన విధంగానే ఫార్మర్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్లను బలోపేతం చేయాలి. టిడ్కో ఇళ్ల విషయంలో గత ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చేయకపోవడం వల్ల లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పుడు ఆ టిడ్కో ఇళ్లకు రుణాలు ఇచ్చేందుకు కూడా బ్యాంకర్లకు ఉన్న సాంకేతిక ఇబ్బందులను అధిగమించేలా చర్యలు తీసుకుంటాం. సమస్య పరిష్కారానికి మా వైపు నుంచి ప్రయత్నిస్తున్నాం. బ్యాంకర్లు కూడా సహకరించాలి. డ్వాక్రా గ్రూపు బ్యాంక్ ఖాతాలపై 15 రకాల ఛార్జీలు వేస్తున్నారు. బ్యాంకర్లు ఈ ఛార్జీలను తగ్గించాలి. భూ రికార్డులను ప్రక్షాళన చేస్తున్నాం. గత ప్రభుత్వం 22ఏ పేరుతో భూ వివాదాలు సృష్టించింది. ఇప్పుడు భూ రికార్డులకు పూర్తి స్థాయిలో భద్రత కల్పిస్తున్నాం. క్యూఆర్ కోడ్ ఇస్తూ పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇస్తున్నాం. బ్యాంకర్లు కూడా బ్యాంక్ ఖాతాల కోసం క్యూఆర్ కోడ్ విధానాన్ని ప్రవేశ పెట్టే అంశంపై ఆలోచన చేయాలి. ఇకపై రాష్ట్ర స్థాయీ బ్యాంకర్ల సమావేశానికి కలెక్టర్లను కూడా ఆహ్వానించండి' అని ముఖ్యమంత్రి సూచించారు.

**స్టార్టప్‌లకు బ్యాంకర్ల సహకారం:** ఈ సమావేశంలో స్టార్టప్ కంపెనీలకు చేయూత ఇచ్చే అంశం మీద కూడా సుదీర్ఘంగా చర్చించారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా పరిశ్రమలు ప్రారంభించే వారికి వివిధ బ్యాంకుల నుంచి మద్దతు ఇస్తున్నట్టు బ్యాంకర్లు సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. అమరావతిలోని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రధాన కార్యాలయానికి యూనియన్ బ్యాంక్ సపోర్ట్ చేస్తోందని వెల్లడించారు. రాజమండ్రి స్పోక్ హబ్‌కు ఎస్బీఐ, బ్యాంక్ ఆఫ్ బరోడా, అనంతపురం స్పోక్ హబ్‌కు కెనరా బ్యాంక్, విశాఖ స్పోక్ హబ్‌కు పంజాబ్ నేషనల్ బ్యాంక్, తిరుపతి స్పోక్ హబ్‌కు ఇండియన్ బ్యాంక్, విజయవాడ స్పోక్ హబ్‌కు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకులు సహకారం ఇస్తున్నట్టు ఆయా బ్యాంకర్ల ప్రతినిధులు చెప్పారు. ఇక లీడ్ బ్యాంకుగా యూనియన్ బ్యాంక్ రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు తన సీఎస్సార్ నిధుల నుంచి రూ. 10 కోట్లు విరాళం ఇచ్చింది. రాష్ట్ర స్థాయీ బ్యాంకర్ల సమావేశానికి మంత్రులు పయ్యావుల కేశవ్, కొండపల్లి శ్రీనివాస్, సిఎస్ విజయానంద్, యూనియన్ బ్యాంక్ ఎండి, ఆర్బీఐ ప్రాంతీయ డైరెక్టర్, నాబార్డు జిఎం, వివిధ బ్యాంకులకు చెందిన ప్రతినిధులు, జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ డైరెక్టర్లు హాజరయ్యారు.

# కుంభమేళా తరహాలో గోదావరి పుష్కరాలు

>> పోలవరం, ఏలూరు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కోనసీమ, కాకినాడ జిల్లాల్లో పుష్కర స్నానాలకు ఇబ్బంది లేకుండా చూడాలని సిఎం స్పష్టం చేశారు. నిధుల కోసం ఇప్పటి నుంచే కేంద్రంతో సంప్రదింపులు జరపాలని సిఎం సూచించారు.

**ఘాట్ల సామర్థ్యం పెంపు:** భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేసుకోవాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు. ముఖ్యంగా వసతి సమస్యను తీర్చేలా టెంట్ సిటీలను, హోం స్టేలను అందుబాటులోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి సూచించారు. పుష్కర ఘాట్లల్లో ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ఘాట్లలో రద్దీని ఎప్పటికప్పుడు క్రమబద్ధీకరించేలా చూడాలన్నారు. ప్రస్తుతం ఉన్న ఘాట్ల సామర్థ్యాన్ని కూడా పెంచుకోవాల్సి ఉందన్నారు. స్నాన ఘాట్లలో రాకపోకలకు సంబంధించి రూట్ మేనేజ్‌మెంట్ రూపొందించాలని సూచించారు. వాహనాలు ఘాట్ల వరకు రాకుండా పార్కింగ్ ప్రాంతాలను ఎక్కడికక్కడ ఏర్పాటు చేయాలని నిర్దేశించారు. ట్రాఫిక్ ఇబ్బందులు, వాహన రద్దీ, టెంట్ సిటీలో అగ్ని ప్రమాదాలు లాంటి ఘటనలు తలెత్తకుండా పక్కాగా భద్రతా చర్యలు చేపట్టాలని ఇందుకు ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి అన్నారు. ఇందుకోసం ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ డ్రివెన్ క్రౌడ్ మేనేజ్మెంట్‌ని, ఆర్టీజీఎస్ సేవలను వినియోగించుకోవాలన్నారు. భద్రతా చర్యలు, సేవల విషయంలో ఎక్కడా మానవ ప్రయత్నంలో లోటు పాట్లు ఉండకూడదని అధికారులకు సిఎం దిశా నిర్దేశం చేశారు. వివిధ ప్రాంతాల నుంచి రాష్ట్రానికి భక్తులు వచ్చేందుకు వీలుగా రహదారులన్నీ అభి వృద్ధి చేయాలని ఆదేశించారు. గోదావరి పుష్కరాలకు ముందే పోలవరం ప్రాజెక్టు పనులు పూర్తి కావాలని ముఖ్యమంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు.

**అత్యధికంగా కోనసీమ జిల్లాలో 175 ఘాట్లు:** ప్రస్తుతం ఉన్న 234 ఘాట్లతో పాటు కొత్తగా మరో 139 ఘాట్లు మొత్తం కలిపి 373 ఘాట్లు 9,918 మీటర్ల పొడవున అభివృద్ధి చేసేలా ప్రణాళికలకు రూపకల్పన చేసినట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. పోలవరం జిల్లాలో 14, ఏలూరు జిల్లా 34, తూర్పుగోదావరిలో 102, పశ్చిమ గోదావరి 40, కాకినాడ జిల్లా 6, బీఆర్ అంబేద్కర్ కోనసీమ 175 ఘాట్లు అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. రాజమహేంద్రవరంలో ముందుగా మోడల్ ఘాట్ నిర్మించి ఆ డిజైన్ల ఆధారంగా మిగిలిన ఘాట్ల నిర్మాణం చేపట్టాలని సిఎం సూచించారు. ప్రస్తుతం ఉన్న ఘాట్ల సామర్థ్యాన్ని కూడా పెంచాలని నిర్దేశించారు. పుష్కరాలకు సన్నద్ధతగా కర్టెన్ రైజర్ ఈవెంట్ నిర్వహించాలని చెప్పారు. సమీక్షలో ఆరు జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడిన సీఎం అఖండ గోదావరి పేరుతో గోదావరి పరిసర ప్రాంతాలను అభివృద్ధి చేయడంతో పాటు పర్యాటక, చారిత్రాత్మకమైన ప్రదేశాలకు ప్రాచుర్యం కల్పించాలన్నారు. పోలవరం వంటి ఏజెన్సీ ప్రాంతాల్లోని ఘాట్లకు సెల్ సిగ్నల్స్ సమస్య ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పుష్కరాలకు సుదూర ప్రాంతాల నుంచి వచ్చే వారిని ఆదరించి ఆతిథ్యం ఇచ్చేలా స్థానిక ప్రజల నుంచి సహకారం తీసుకోవాలని ప్రజాభాగస్వామ్యంతోనే పుష్కరాలువిజయవంతమవుతాయని సిఎం అన్నారు.

**పుష్కరాలకు వచ్చే వారికి ఇబ్బందులు లేకుండా కనెక్టివిటీ:** ఇటీవల జరిగిన మహా కుంభమేళాలో వినియోగించినట్టే ఏఐ బేస్డ్ టెక్నాలజీని గోదావరి పుష్కరాలకు అందుబాటులోకి తీసుకురావాలని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు. భాషిణి యాప్ ద్వారా అన్ని భాషల భక్తులకు సేవలు అందించగలగాలని చెప్పారు. పారిశుద్ధ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పుష్కరాలకు వచ్చేవారి కోసం ప్రత్యేక బస్సులు నడపాలని కేంద్రంతో మాట్లాడి రైళ్లు,విమాన సర్వీసులు అదనంగా నడిపేలా చూడాలన్నారు. పుష్కరాలు నిర్వహించే అన్ని ఘాట్లను, ప్రసిద్ధ క్షేత్రాలను, సమీప ఖాళీ స్థలాలు, ఇతర మౌలిక వసతులను మ్యాపింగ్ చేయాలని సూచించారు. గోదావరిపుష్కరాలకు విస్తృతంగా ప్రచా రం కల్పించాలని అధికారులకు సూచించారు.గోదావరి పుష్కరాలపై సమీక్షకు ముందు వేద పండితులు సిఎంకు ఆశీర్వచనం పలికారు. దీనిపై సిఎం స్పందిస్తూ ముఖ్యమంత్రిగా 3వ మారు గోదావరి పుష్కరాలు నిర్వహించడం తనఅదృష్టమని వ్యాఖ్యానించారు. సమీక్షకు మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, నిమ్మల రామానాయుడు, అనగాని సత్యప్రసాద్, అనిత, నారాయణ, వాసం శెట్టి సుభాష్, కందుల దుర్గేష్, బిసిజనార్దన్ రెడ్డి, సిఎస్ విజయానంద్, డిజిపి హరీష్ కుమార్ గుప్తా హాజరయ్యారు.

# నేటి నుంచి విశాఖ ఉత్సవ్

>> ఊతం. ఇప్పటికే వివిధ మంత్రిత్వ శాఖలతో, అధికారులతో మంత్రి కందుల దుర్గేష్, పర్యాటక శాఖ అధికారులు అజయ్ జైన్, ఆమ్రపాలి కాటలు సమన్వయం చేసుకొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేసేలా ప్రణాళికలు రచించారు. సముద్ర తీరానికి రండి..సంస్కృతిలో ఓలలాడండి... కొండల అందాలను ఆస్వాదించండి అంటూ ఈ వేడుకకు మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు.

**ఇది ప్రజల పండుగ, మన సంస్కృతికి అద్దం పట్టే వేదిక: మంత్రి కందుల దుర్గేష్:** విశాఖ– అనకాపల్లి– అరకు ప్రాంతాలను ఒకే పర్యాటక జోన్‌గా కలిపి అభివృద్ధి చేస్తోంది పర్యాటక శాఖ. జీఐ ట్యాగ్ పొందిన అరకు కాఫీని, అక్కడి ప్రత్యేకమైన వాతావరణాన్ని ప్రపంచానికి పరిచయం చేయడం తద్వారా ఇక్కడి గిరిజన సంస్కృతిని ఫరిడవిల్లేలా చేస్తోంది. హిమాలయాల వెలుపల మంచు కురిసే అరుదైన ప్రాంతం మన అందమైన అరకు. విశాఖ ఉత్సవ్ ద్వారా దానికి మరింత పర్యాటక సొబగులు అద్దుతోంది పర్యాటక శాఖ. గోవా కార్నివాల్ ఎలాగైతే ప్రపంచాన్ని ఆకర్షిస్తుందో, అదే స్థాయిలో మన విశాఖ ఉత్సవ్‌ను తీర్చిదిద్దుతోంది. ఇది ప్రజల పండుగ, మన సంస్కృతికి అద్దం పట్టే వేదిక అని మంత్రివర్యులు కందుల దుర్గేష్ పేర్కొన్నారు.

**పర్యాటకుల భద్రతే తొలి ప్రాధాన్యత:** పర్యాటకుల భద్రతే తొలి ప్రాధాన్యతగా, పోలీస్, మున్సిపల్, ఫైర్, మెడికల్, రవాణా శాఖల సమన్వయంతో ప్రభుత్వం పటిష్టమైన ఏర్పాట్లు చేసింది. గ్లోబల్ స్టాండర్డ్స్‌తో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి శ్రేయాస్ మీడియా సంస్థ సహకరిస్తోంది. విశాఖను 'ఇండియాస్ గ్లోబల్ యూత్ టూరిజం క్యాపిటల్' గా మార్చడమే అంతిమ లక్ష్యంగా ఉత్సవం జరుగనుంది. అందులో భాగంగా 2026ను ఫౌండేషన్ ఇయర్‌గా, 2027లో అంతర్జాతీయ భాగస్వామ్యాలు, 2028లో ఆసియాలోనే అత్యుత్తమ కోస్టల్ ఫెస్టివల్‌గా తీర్చిదిద్దుతున్నామని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఉత్తరాంధ్ర పర్యాటక రంగానికి ప్రపంచస్థాయి గుర్తింపు తీసుకురావడమే లక్ష్యంగా ఈ ఉత్సవాలను ప్లాన్ చేస్తున్నట్లు మంత్రులుతెలిపారు. స్థానిక కళాకారులకు ప్రాధాన్యత ఇస్తూనే, జాతీయ, అంతర్జా తీయ స్థాయిలో విశాఖ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచేలా కార్యక్రమాలు ఉంటాయని స్పష్టం చేశారు. వివిధ శాఖల సమన్వయంతో భద్రత, రవాణా, సౌకర్యాలలో ఎక్కడా లోటు లేకుండా ఏర్పాట్లు చేశామన్నారు.

# ఏం ఉన్నాయి! ఏం తింటున్నారు?

>> తొలి దశలో మీ ఇంటి పరిస్థితి, కుటుంబ సభ్యుల వివరాలు, వసతులపై దృష్టి సారించనున్నారు. సర్వేయర్లు అడిగే ప్రశ్నల జాబితా ఇలా ఉంది. **ఇంటి నిర్మాణం:** ఇంటి గోడలు, పైకప్పు, ఫ్లోరింగ్‌కు వాడిన పదార్థాలు ఏంటి? **నివాస వివరాలు:** ఇంటి సంఖ్య, ఇంటి యాజమాన్య స్థితి, కుటుంబంలో నివసిస్తున్న వివాహిత జంటల సంఖ్య, గదుల సంఖ్య. **కుటుంబ పెద్ద వివరాలు:** యజమాని పేరు, వారు షెడ్యూల్డ్ లేదా ఇతర వర్గాలకు చెందినవారా అనే సమాచారం. **కనీస వసతులు:** తాగునీటి వనరు, నీటి లభ్యత, కరెంటు సౌకర్యం, మరుగుదొడ్డి రకం, డ్రైనేజీ వ్యవస్థ వివరాలు. **వంటగది:** వంటకు వాడుతున్న ఇంధనం, వంటగది సౌకర్యం ఉందా లేదా? **డిజిటల్ ఆస్తులు - ఇతర వస్తువుల వివరాలు:** రేడియో ట్రాన్సిస్టర్, టెలివిజన్. ఇంటర్నెట్ సౌకర్యం, ల్యాప్‌టాప్, కంప్యూటర్. మొబైల్ ఫోన్, స్మార్ట్‌ఫోన్ వివరాలు. సైకిల్, స్కూటర్, కారు లేదా వ్యాన్ వివరాలు.ప్రధానంగా వినియోగించే తృణధాన్యాల వివరాలు

**ఎంతమందికి ఒక సర్వేయర్?** ఈ బృహత్తర కార్యాన్ని నిర్వహించడానికి భారత రిజిస్ట్రార్ జనరల్ కఠిన నిబంధనలను రూపొందించారు.

**సర్వేయర్లు:** 1990 జనాభా లెక్కల చట్టం ప్రకారం ఉపాధ్యాయులు, ప్రభుత్వ గుమస్తాలు, స్థానిక అధికారులను ఎన్యూమరేటర్లుగా నియమిస్తారు.

**పని భారం:** ప్రతి సర్వేయర్‌కు 700 నుండి 800 మంది జనాభాను లెక్కించే బాధ్యత అప్పగిస్తారు.

**పర్యవేక్షణ:** ప్రతి ఆరుగురు సర్వేయర్లకు ఒక సూపర్‌వైజర్ ఉంటారు. అత్యవసర పరిస్థితుల కోసం 10శాతం అదనపు సిబ్బందిని రిజర్వ్‌లో ఉంచుతారు.

**అధికారులు:** జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్లు, మేజిస్ట్రేట్లు ఈ ప్రక్రియను పర్యవేక్షిస్తారు. మొదటి దశ గృహ గణన పూర్తయిన తర్వాత, రెండవ దశలో అసలైన జనాభా గణన ఉంటుంది. దీనికి సంబంధించిన ప్రత్యేక షెడ్యూల్, నోటిఫికేషన్ తర్వాత విడుదల చేస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది.



శుక్రవారం నేతాజీ చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటిస్తున్న సిఎం చంద్రబాబు

# నేతాజీ సుభాష్ చంద్రబోస్‌కు సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ నివాళులు

**విజయవాడ.జనవరి23,ప్రభాతవార్తప్రతినిధి:** నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతి సందర్భంగా ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఘన నివాళులు అర్పించారు. నేతాజీ పోరాట పటిమ దేశ పౌరుషానికి ప్రతీకగా నేటికీ చెప్పుకుంటున్నామని, స్వాతంత్ర్యం కోసం అవిశ్రాంతంగా పోరాడిన యోధుడు నేతాజీ అంటూ ఎక్స్‌లో సీఎం, మంత్రి పోస్టు చేశారు. ఆజాద్ హింద్ ఫౌజ్ ఏర్పాటు చేసి భరత మాత దాస్య శృంఖలాలను తెంచేందుకు నిర్విరామ కృషి చేసిన మహనీయుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్. ఆయన 129వ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నాను. ఆయన పోరాట పటిమ దేశ పౌరుషానికి ప్రతీకగా ఈనాటికీ చెప్పుకుంటున్నామంటే అది ఆయన ప్రత్యేకత. భారత జాతి కోసం ప్రాణాలకు తెగించి పోరాడతానని ప్రతిజ్ఞ చేసి కార్యాచరణలో చూపిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ మనకు ప్రాతః స్మరణీయుడు అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ట్వీట్ చేశారు.

# సంచలనం రేపిన ఆత్మహత్యలు

>> వెంటనే వారిని చికిత్స నిమిత్తం చినమేరంగి పిహెచ్‌సికి తీసుకువెళ్లగా భార్య భర్తలు ఇద్దరూ కుమారుడు అప్పటికే చనిపోయారని వారి యొక్క కుమార్తె కొనఊపిరితో ఉండగా మెరుగైన చికిత్స నిమిత్తం విశాఖపట్నం కెజీహెచ్ హాస్పిటల్‌కి రిఫర్ చేశారని తెలిసింది. మొత్తం ఆరుగురు కుటుంబసభ్యులు కాగా ఇద్దరు ప్రభుత్వ వసతి గృహంలో చదువుతున్నారు. మృతి చెందిన వారు మీనక మధుసూదన్ (35), సత్యవతి (30), మోష (4) మృతి చెందారు. అయోషా(6) చికిత్స పొందుతుంది. మిగతా ఇద్దరు కుమార్తెలు మాధూరి 7వ తరగతి, మోక్ష 4వ తరగతి చిన మేరంగి కస్తూరి బాయి పాఠశాలలో చదువుతున్నారు. ఆత్మహత్యకు కారణాలు తెలియాల్సి ఉంది. విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ మాధవరెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించి, చినమేరంగి పీహెచ్‌సీలో మృతదేహాలను పరిశీలించారు. సమగ్ర దర్యాప్తు చేసి మృతికి గల కారణాలను కనిపెట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసిన జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్‌రెడ్డి. ఈ కార్యక్రమంలో పాలకొండ డిఎస్పీ రాంబాబు, చినమేరంగి సీఐ తిరుపతిరావు, ఎస్సై అనీష్, జియ్యమ్మవలస ఎస్సై ప్రశాంత్ పాల్గొన్నారు.

## 12మంది టిటిడి ఉద్యోగులు

>> లో వేగవంతమైన దర్యాప్తుచేపట్టి పలువురిని అరెస్ట్ చేసి నివేదికలు సిద్ధం చేసింది. కీలకమైన జిఎంల స్థాయి అధికారులను రిమాండ్‌కు తరలించింది. సమగ్ర వివరాలు సేకరించిన సిట్ అధికారులు కల్తీనెయ్యికి సూత్రధారులు, ఇంకా పాత్రధారులు ఎవరని తేల్చేయనున్నారు. ఈ కేసుకు సంబంధించి మూలాలు తమిళనాడు నుండి ఉత్తరాఖండ్ వరకు విస్తరించిందనేది సిబిఐ గుర్తించింది. ఆంధ్రప్రదేశ్‌తో బాటు రాజస్థాన్, ఉత్తరప్రదేశ్,ఢిల్లీ, మహారాష్ట్ర, హర్యానా తోబాటు 12రాష్ట్రాలు ఈ కేసుతో సంబంధాలున్నట్లు సిట్ సమాచారం. టిటిడి కొనుగోళ్ల విభాగానికి చెందిన ముగ్గురు జిఎంలు నిందితుల జాబితాలో చేరడం సంచలనం.

## జైలు నుంచి విడుదల

>> చంద్రబాబుని కూడా కోరానని అన్నారు. అయినప్పటికీ కుట్రతో తనను అరెస్టు చేశారని ఆరోపించారు. తనను, తన సోదరుడిని 83 రోజుల పాటు జైల్లో ఉంచారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసులు పెడితే వైసీపీ నేతలు భయపడతారని అనుకుంటే అది పొరపాటేనని స్పష్టం చేశారు. తమ నాయకుడు వైఎస్ జగన్ నాయకత్వంలో ముందుకు సాగుతామని అన్నారు. రేపు అమ్మవారి ఆలయానికి వెళ్లి తాను తప్పు చేయలేదని ప్రమాణం చేస్తానని జోగి రమేష్ తెలిపారు.

## సిక్కోలులో యోగ సూర్యోదయం

### పదివేల మందితో 'యోగా' నమస్కారాలు

**శ్రీకాకుళం, జనవరి 23 ప్రభాతవార్త:** సిక్కోలు రథసప్తమి ఉత్సవాల వేళ 80 అడుగుల రోడ్డు యోగ వేదికగా మారింది. శుక్రవారం ఉదయం భానుడి లేత కిరణాల సాక్షిగా నిర్వహించిన 'యోగా సూర్య నమస్కారాలు' కార్యక్రమం కనువిందు చేసింది. దాదాపు పదివేల మంది విద్యార్థులు, యోగ సాధకులు ఏకకాలంలో సూర్య నమస్కారాలు చేస్తూ నగరాన్ని ఆధ్యాత్మిక, ఆరోగ్య చైతన్యంతో నింపేశారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎమ్మెల్యే గొండు శంకర్ జ్యోతి ప్రజ్వలన చేసి ఈ బృహత్తర కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొండు శంకర్ స్వయంగా స్టేజ్‌పై యోగ ముద్రలను ప్రదర్శిస్తూ అందరినీ ఉత్సాహపరిచారు. యోగ గురువుల పర్యవేక్షణలో వేల సంఖ్యలో తరలివచ్చిన జనసందోహం క్రమశిక్షణతో సూర్య నమస్కారాలు నిర్వహించడం విశేషం. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఆర్డీవో సాయి ప్రత్యూష, డీఎస్పీ వివేకానంద, జిల్లా ఆయుష్ అధికారి జగదీష్, అరసవల్లి ఈఓ ప్రసాదరావు, సోషల్ వెల్ఫేర్ డీడీ మధుసూదనరావు, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పైడిశెట్టి జయంతి, మంత్రి వెంకటస్వామి, డిపిఓ భారతి సౌజన్య ఆసనాలు వేశారు. షిరిడీ సాయి యోగ కేంద్రం (రసజ్ఞ), ఆసీస్, దినేష్ బృందం యోగ గీతాలతో కార్యక్రమాన్ని ముందుకు నడిపించారు. రామారావు, చిన్నబాబు (పతంజలి), ఆర్ట్ ఆఫ్ లివింగ్ నుండి కల్పన, ఆదినారాయణ, తంగి స్వాతి, గాయత్రి తదితర యోగ శిక్షకులు విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.

## వారం - వర్జ్యం

24-01-2026, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం
శిశిర ఋతువు, శుక్లపక్షం, శ్రావణ కార్తె
షష్ఠి రా. 12.37
ఉత్తరాభాద్ర మ. 2.13
వర్జ్యం : రా. 1.53-3.26
దు.ఉ. 6.40-8.13
రాహుకాలం - ఉ. 9.00-10.30

## వార్తాఫలం

**మేషం:** ముఖ్యమైన వ్యవహారాలలో పెద్దల సలహాలు పాటించండి. దీర్ఘకాలిక సమస్యలు తీరతాయి. శ్రమ అధికం.

**వృషభం:** ప్రయాణాలలో నూతన వ్యక్తుల పరిచయాలు ఏర్పడతాయి. ఆరోగ్యం విషయాలలో జాగ్రత్త అవసరం.

**మిథునం:** కీలక నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకుంటారు. ఆర్థిక లావాదేవీలు లాభిస్తాయి. వాహనసౌఖ్యం.

**కర్కాటకం:** మాటపట్టింపుతో ఎంతో కాలంగా దూరమైన సన్నిహితులను కలుసుకుంటారు. వస్త్రాల కొనుగోలు.

**సింహం:** ముఖ్యకార్యక్రమాలు సకాలంలో పూర్తి చేస్తారు. స్త్రీలవలన చిక్కు సమస్యలు ఏర్పడతాయి. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**కన్య :** సంఘములోని పలుకుబడి కలిగిన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. శుభవార్తలు వింటారు.

**తుల :** హోమియోపతి వైద్యం పట్ల మక్కువ చూపుతారు. రాజకీయ పరపతి పెరుగుతుంది. నూతన పెట్టుబడులకు అనుకూలం.

**వృశ్చికం:** రుచికరమైన ఆహారాన్ని స్వీకరించాలని మనస్సు కోరుకుంటూంది. దైవానుగ్రహాన్ని ఎంతగానో నమ్ముకుంటారు.

**ధనుస్సు:** ప్రజలతో సంబంధాలు మెరుగు పరచుకోవడానికి అవిరళ కృషి చేస్తారు. ప్రయాణాలు. గృహనిర్మాణ ఆలోచనలు కొనసాగిస్తారు.

**మకరం :** ఆర్థిక చిక్కుల నుండి తప్పుకోవడానికి గాను ఆర్థిక వనరులను ఎంతగానో నమ్ముకుంటారు. వస్త్రలాభం.

**కుంభం:** స్థిరాస్తుల కొనుగోలు వాయిదా వేయడం మంచిది. బంధువుల నుండి ఆహ్వానాలు అందుతాయి.

**మీనం:** ఎవ్వరినీ నమ్మకుండా మీ పనిని మీరే స్వయంగా చేసుకోవడం చెప్పదగినది. వాహనయోగం. వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# స్వర్ణ గ్రామ, వార్డు శాఖల్లో మూడంచెల అధికారుల వ్యవస్థ

విజయవాడ.జనవరి23,ప్రభాతవార్తప్రతినిధి: ఏపీలోని స్వర్ణ గ్రామ, వార్డు శాఖల్లో మూడంచెల అధికారుల వ్యవస్థ వచ్చే నెల నుంచి అమలులోకి రానుంది. ఇప్పటికే కొన్ని చోట్ల అధికారులను నియమించారు. మిగిలిన చోట్ల నెలాఖరులోగా పూర్తి చేయనున్నారు. ఫిబ్రవరి 15 నుంచి పూర్తి స్థాయిలో వ్యవస్థ అందుబాటులోకి రానుందని అధికారులు వెల్లడించారు. ఇప్పటికే స్వర్ణ గ్రామ, వార్డు కార్యాలయాల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోంది. జనాభా ఆధారంగా గ్రామ, వార్డు కార్యాలయాలను 3 క్యాటగిరీలుగా విభజించింది. వాటిలో 6, 7, 8 మంది చొప్పున ఉద్యోగులు ఉండేలా సర్దుబాటు కూడా చేశారు. దీంతో పాటు ఉద్యోగుల పై పర్యవేక్షణ, పరిపాలన వ్యవహారాల కోసం మండల, మున్సిపల్, జిల్లా స్థాయిలో ప్రత్యేకంగా అధికారులను నియమించాలని నిర్ణయించారు. జిల్లా కేంద్రాల్లో శాశ్వత అధికారులను ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నారు. రాష్ట్రంలోని 123 పుర, నగరపాలక సంస్థలు, నగర పంచాయతీల్లోను కూడా స్వర్ణ వార్డు కార్యాలయాల పర్యవేక్షణ కోసం అధికారులను నియమిస్తున్నారు. పురపాలకశాఖ నుంచి అదనపు కమిషనర్ స్థాయి అధికారులను డిప్యుటేషన్ పై తీసుకున్నారు. మండల స్థాయి పర్యవేక్షణలో 660 మంది అధికారులు ఉండగా ఇప్పటికే 610 మంది బాధ్యతలు చేపట్టారు. డిప్యూటీ ఎంపీడీవోలను డిప్యుటేషన్‌పై తీసుకున్నారు. మరో 50 మంది కోసం పంచా యతీరాజ్ శాఖకు లేఖ రాశారు.స్వర్ణ గ్రామ, వార్డు కార్యాలయాల సిబ్బంది పనివేళల్లో ఉదయం పదిన్నర నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టింది. ఉద్యోగులకు ముఖ హాజరు తప్పనిసరి చేసింది. కార్యాలయంలోనే ఆన్‌లైన్ ద్వారా ఉదయం, సాయంత్రం హాజరు వేయాల్సి ఉంటుంది. హాజరు వేయకపోతే ఆ రోజు విధు లకు రానట్లే. అలాగే ఆ రోజు వేతనం నిలిపేలా విధి విధా నాలను సిద్ధం చేసింది. దేవా దాయశాఖలోని గ్రేడ్3 ఈవో పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ పోస్టులను భర్తీ చేసేందుకు గానూ స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు శాఖ ఉద్యోగులను తీసుకునేందుకు దేవాదాయశాఖ కసరత్తు చేస్తోంది. స్వర్ణ గ్రామ, స్వర్ణవార్డుశాఖలో అద నంగా ఉన్న ఉద్యోగులను దేవాదాయశాఖలో విలీనం చేయనున్నారు.



## వెలుగులరేడు వేడుకకు సర్వం సిద్ధం

**- కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు**

శ్రీకాకుళం, జనవరి 23 ప్రభాతవార్త: రాష్ట్ర పండుగ హోదాలో జరుగుతున్న శ్రీకాకుళం జిల్లా అరసవల్లి రథసప్తమి వేడుకలు తుది ఘట్టానికి చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో ఆదివారం సూర్యజయంతిని పురస్కరించుకుని దర్శనానికి విచ్చేస్తున్న అశేష భక్తజనం. ప్రశాంతంగా దర్శనం చేసుకుని వెళ్లాలని కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కోరారు. రాష్ట్ర పండుగ హోదాలో జరుగుతున్న ఈ వేడుకకు అన్ని ఏర్పాట్లను గడచిన నెల రోజులుగా వివిధ స్థాయిలలో సమీక్ష చేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వహిస్తున్నామని ఆఖరి రోజు దర్శనాల సమయంలో కూడా ప్రశాంతమైన దర్శనం జరిగేలా ఏర్పాట్లు చేసినట్లు స్పష్టం చేశారు. ఉచిత దర్శనంతో పాటు వివిధ కేటగిరీలలో దర్శన ఏర్పాట్లు చేశామని గతంలో మాదిరి కాకుండా టైం స్లాట్ విధానాన్ని ఈ ఏట అవలంబిస్తున్న నేపథ్యంలో భక్తులందరూ సమయపాలన పాటించి పోలీసులకు, అధికారులకు సహకరిస్తూ దర్శనం చేసుకోవాలని కోరారు. గడచిన కొద్ది రోజులుగా శ్రీకాకుళం నగరంలో జరిగిన విశేష సాంస్కృతిక, వినోద, క్రీడా కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో అలరించాయని అన్నారు. అరసవల్లి ఆదిత్యునికి అత్యంత ప్రీతిపాత్రమైన ఆదివారం రోజున ఈ వేడుక జరగనుండటంతో భక్తులు పెద్ద ఎత్తున వస్తారని అంచనా వేస్తున్నామని అందుకు తగ్గ ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.


## ఎసిబి వలలో పల్నాడు డిఆర్వో

**రూ.3లక్షలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ వైనం**

నరసరావుపేట, జనవరి 23 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం ఏసీబీ అధికారులు ఆకస్మిక దాడులను నిర్వహించారు. డిఆర్‌ఓగా విధులు నిర్వహిస్తున్న మురళి కి సంబంధించి వచ్చిన సమాచారంతో పక్కా ప్రణాళికలతో అధికారులు ఆకస్మిక తనిఖీచేశారు. రూ.మూడు లక్షలు లంచం తీసుకుంటూ డిఆర్‌ఓ మురళి ఏసీబీకి చిక్కారు. ఏకంగా పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోనే లంచం తీసుకుంటూ డిఆర్వో ఏసీబీ అధికారులకు దొరకటం సంచలనంగా మారింది.కాగా క్యాటరింగ్ చేసిన బిల్లులు మంజూరుకి మురళి భారీగా లంచం అడిగి దొరికిపోయారు. మొత్తం 26 లక్షల రూపాయల క్యాటరింగ్ బిల్లు మంజూరుకి లంచం డిమాండ్ చేయడంతో విసిగిపోయిన కాంట్రాక్టర్లు ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశారు.

## నా దేహం వైద్యవిద్యకు పాఠం కావాలి!

**- మరణానంతరం భౌతిక కాయం వైద్యకళాశాలకు దానం ఇస్తూ అఫిడవిట్ - టిటిడి మహిళ ఉద్యోగిని ఔదార్యం**



తిరుపతి,జనవరి 23ప్రభాతవార్తప్రతినిధి: అగ్నిసాక్షిగా పెళ్ళిచేసుకుని భర్తే సర్వస్వంగా జీవితం గడిపిన ఓ మహిళ భర్తబాటలోనే తనూ నడచి ఆదర్శంగా ఉండాలని నిర్ణయం తీసుకుంది. మరణానంతరం తన దేహం మట్టిలో కలవడం కంటే విద్యార్థులకు పాఠం కావాలని టిటిడి మహిళ సంక్షేమ విభాగం అధ్యక్షురాలు, ఆడిట్ విభాగం సూపరింటెండెంట్ కట్టమంచి ఇందిర అన్నారు. గత ఏడాది ఆమె భర్త మరణానంతరం భౌతిక కాయాన్ని స్వయంగా ఆమే వైద్యకళాశాలకు అందించారు. తానూ అదే బాటలో నడుస్తానని స్పష్టం చేశారు. తన మరణానంతరం భౌతిక కాయాన్ని స్విమ్స్ -పద్మావతి మెడికల్ కళాశాలకు దానం ఇచ్చేందుకు అంగీకరించారు. ఈ మేరకు శుక్రవారం తిరుపతి టిటిడి పరిపాలనా భవనంలో టిటిడి ఇఒ ఛాంబర్ లో ఇఒ అనిల్ కుమార్ సింఘాల్ ను కలిసి అఫిడవిట్ ను అందజేశారు. అనేంతరం ఇందిర మాట్లాడుతూ తన భర్త డాక్టర్ కె. శివాజీ పలు కార్పొరేట్ కాలేజీలలో ఫ్యాకల్టీగా పనిచేశారని, తాను చనిపోయినా విద్యార్థులకు ఉపయోగపడాలనే సదుద్దేశ్యంతో గత నవంబర్ 15వ తేదీన మరణానంతరం తన భర్త పార్థీవదేవాన్ని మెడికల్ కాలేజీకి డొనేషన్ చేశామన్నారు. తన భర్త కోరిక మేరకు తాను చనిపోయాక తన పార్థీవదేవాన్ని వైద్యకళాశాల విద్యార్థులకు ఉపయోగపడాలనే ఉద్దేశ్యంతో శుక్రవారం అందుకు సంబంధించిన అఫిడవిట్ ను టిటిడి ఇఒ కు అందజేశానన్నారు. ఇందిర నిర్ణయాన్ని టిటిడి ఇఒ అనిల్ కుమార్ సింఘాల్ అభినందించారు. ఆమె నిర్ణయం తీసుకోవడం హర్షనీయమన్నారు. అఫిడవిట్ ను పద్మావతి మెడికల్ కళాశాల అనాటమి డిపార్ట్ మెంట్ అధికారులకు టిటిడి ఇఒ పంపించారు. కార్పొరేట్ స్కూలు స్థాపించి, ఎంతోమంది విద్యార్థులకు తక్కువ ఫీజులతో చదువు చెప్పించడంతోపాటు కొంతమందికి ఉపాధి చూపారు.

## బ్యాడ్మింటన్ క్రీడాకారిణి సైనానెహ్వాల్ మనందరికీ గర్వకారణం: సిఎం చంద్రబాబు

విజయవాడ.జనవరి 23,ప్రభాతవార్తప్రతినిధి: భారత బ్యాడ్మింటన్‌ను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లారని కితాబు ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు.ఆమె పట్టుదల యువ క్రీడాకారులకు నిత్య స్ఫూర్తి అని వెల్లడి భారత బ్యాడ్మింటన్ దిగ్గజం సైనా నెహ్వాల్ ఆట నుంచి తప్పుకోవడంపై చంద్రబాబు స్పందించారు. భారత క్రీడా రంగానికి ఆమె చేసిన సేవలను కొనియాడుతూ "ఎక్స్"వేదికగా ప్రశంసల జల్లు కురిపించారు. సైనా నెహ్వాల్ సాధించిన విజయాలు దేశానికే గర్వకారణమని చంద్రబాబు పేర్కొన్నారు. "సైనా నెహ్వాల్‌ను చూసి మనమంతా ఎంతో గర్విస్తున్నాం. భారత బ్యాడ్మింటన్ చరిత్రలో ఆమె ఒక సువర్ణాధ్యాయాన్ని లిఖించారు. మన బ్యాడ్మింటన్‌ను ప్రపంచ పటంలో సగర్వంగా నిలిపిన ఘనత ఆమె సొంతం. సైనా కఠోర శ్రమ, పట్టుదల, ఆమె సాధించిన విజయాలు ఒక చెరగని ముద్ర వేశాయి. ఇవి ఎంతోమంది యువ క్రీడాకారులు రాకెట్ పట్టుకుని కోర్టులో అడుగుపెట్టేలా స్ఫూర్తినిస్తూనే ఉంటాయి. బ్యాడ్మింటన్‌కు మీరు చేసిన సేవలకు ధన్యవాదాలు సైనా. రిటైర్మెంట్ తర్వాత మీరు చేపట్టబోయే పనులు విజయవంతం కావాలని, మీ భవిష్యత్తు బాగుండాలని కోరుకుంటున్నాను" అని చంద్రబాబు తన సందేశంలో పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, మోకాలి గాయాల కారణంగా ఇక ఆడలేనంటూ సైనా నెహ్వాల్ పరోక్షంగా బ్యాడ్మింటన్‌కు గుడ్ బై చెప్పడం తెలిసిందే. సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీ వంటి క్రీడా దిగ్గజాలు కూడా సైనా సేవలను కొనియాడుతూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు. లండన్ ఒలింపిక్స్ లో కాంస్య పతకం సాధించి భారతీయ బ్యాడ్మింటన్ ముఖచిత్రాన్ని మార్చిన సైనా.. తన నిర్ణయంతో అభిమానులను కాస్త నిరాశకు గురిచేసినా, భారత బ్యాడ్మింటన్ రంగంలో ఆమె ఘనమైన వారసత్వం మాత్రం శాశ్వతంగా నిలిచిపోతుంది. సైనా నెహ్వాల్‌పై ప్రశంసలు జల్లు కురిపించిన లోకేష్ ప్రముఖ బ్యాడ్మింటన్ స్టార్ సైనా నెహ్వాల్ ఆట నుంచి వైదొలగిన సందర్భంలో ఏపీ మంత్రి నారా లోకేశ్ ఆమెపై ప్రశంసల వర్షం కురిపించారు. భారత క్రీడా రంగానికి ఆమె చేసిన సేవలు వెలకట్టలేనివని కొనియాడుతూ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. సైనా నెహ్వాల్ నిజమైన మార్గదర్శకురాలని, భారత బ్యాడ్మింటన్ దశ దిశను మార్చిన ఘనత ఆమెకే దక్కుతుందని లోకేశ్ పేర్కొన్నారు. కేవలం తన పట్టుదల, అత్యుత్తమ ఆటతీరుతో భారత బ్యాడ్మింటన్‌ను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లారని మంత్రి ప్రశంసించారు. సైనా క్రీడా ప్రయాణం ఎంతోమంది భారతీయ యువతలో స్ఫూర్తి నింపిందని, పెద్ద కలలు కనేలా చేసిందని తెలిపారు. మైదానంలో భయం లేకుండా ఎలా పోటీపడాలో నేటి తర్వానికి ఆమె నేర్పించారని అన్నారు. సైనా వదిలి వెళుతున్న ఈ గొప్ప వారసత్వానికి దేశం ఎప్పుడూ రుణపడి ఉంటుందని లోకేశ్ అభిప్రాయపడ్డారు. ఆమె తన తదుపరి జీవితంలోనూ మరిన్ని విజయాలు సాధించాలని, భవిష్యత్తు సాఫీగా సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు నారా లోకేశ్ తన సందేశంలో వెల్లడించారు.

## 26న శాసనమండలి, అసెంబ్లీ, సచివాలయం, హైకోర్టుల్లో గణతంత్ర దినోత్సవాలు

సచివాలయం,జనవరి 23,ప్రభాతవార్త : 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఈనెల 26వ తేది సోమవారం ఉదయం 8గంటలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ భవనం ప్రాంగణంలో జరిగే వేడుకల్లో శాసనమండలి అధ్యక్షులు కె.మోషేన్ రాజు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరిస్తారు. ఉదయం 8.15గంటలకు రాష్ట్ర అసెంబ్లీ భవనం వద్ద రాష్ట్ర శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరిస్తారు. ఏపి సచివాలయం మొదటి భవనం వద్ద సోమవారం ఉదయం 7.30గంటలకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరిస్తారు. నేలపాడులోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం వద్ద సోమవారం ఉదయం 10గంటలకు రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరిస్తారు.

## రాజధాని రైతులకు ఇ - లాటరీ ద్వారా 115 ప్లాట్ల కేటాయింపు

విజయవాడ.జనవరి 23,ప్రభాతవార్తప్రతినిధి: రాజధాని రైతులకు ఇ - లాటరీ ద్వారా 115 ప్లాట్ల కేటాయించినట్లు ఏపీ సీఆర్డీఏ ప్రకటించింది. నిర్దేశిత నిబంధనల ప్రకారం పూర్తి పారదర్శకంగా ప్లాట్లను కేటాయించినట్లు సీఆర్డీఏ అధికారులు నిర్ధారించారు..రోడ్ల శూల లేని,ల్యాండ్ అక్విజిషన్ స్థలంలో లేని ప్లాట్లు మాత్రమే కేటాయిస్తున్నామని తెలిపారు.పల్లపు ప్రాంతాలు,సమాధుల సమీపంలో ప్లాట్లు కేటాయిస్తున్నారనేది కొంతమంది అపోహ మాత్రమే అని తెలిపారు. దక్షి ణ ముఖంగా వచ్చిన ప్లాట్లను మొదటి నుంచీ రోడ్డు శూల ప్లాటుగా పరిగణించలేదని తెలిపారు. రిటర్న్ బుల్ ప్లాట్ లేఅవుట్ రూల్స్ ప్రకారమే మొత్తం ప్రక్రియ జరిగిందన్నారు.

## హనుమాపురం దగ్గర రోడ్డు ప్రమాదం

**పల్టీలు కొట్టిన కారు.. ఇద్దరు వ్యక్తులు మృతి, మరో ఇద్దరికి తీవ్ర గాయాలు**



పెద్దకడబూరు జనవరి 23 ప్రభాతవార్త : కర్నూలు జిల్లా పెద్దకడబూరు మండల పరిధి లో హనుమాపురం బస్టాండ్ దగ్గర నేషనల్ హైవే పై శుక్రవారం ఉదయం 8 గంటలకు ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది స్థానికులు , పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఆదోని నుండి ఎమ్మినూరు వైపు వస్తున్న కారు హనుమాపురం దగ్గర రోడ్డుకు అడ్డుగా వచ్చిన కుక్కను తప్పించిపోయి పక్కనున్న పొలంలోకి వెళ్లి టేకు చెట్టును ఢీ కొట్టి గాల్లో పటేల్ కొట్టింది దీంతో కారు నుజ్జునుజ్జయింది కారులో ఉన్న ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందగా తీవ్రంగా గాయపడిన మరో ఇద్దరిని ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఆ ప్రాంతంలో కొంతసేపు భయానక వాతావరణ నెలకొంది తీవ్రంగా గాయపడిన కారులో ఉన్న వ్యక్తులను అతి కష్టం మీద స్థానికులు పోలీసులు బయటకు తీసి ఆసుపత్రికి తరలించారు కారు అతివేగంతో రావడం వల్ల అదుపుతప్పి పల్టీలు కొట్టిందని బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## తక్కువ ఖర్చుతో నాణ్యమైన విద్యుత్తు: మంత్రి గొట్టిపాటి

ఏలూరు, జనవరి 23 ప్రభాతవార్త: తక్కువ ఖర్చుతో నాణ్యమైన విద్యుత్ ను నిరంతరాయం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. ఏలూరు జిల్లా ధర్మాజీగూడెంలో 132 33 కేవీ సబ్ స్టేషన్ ను మంత్రులు గొట్టిపాటి, కొలుసు పార్థ సారథిలు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ.. 2019 వరకు మిగులు విద్యుత్ రాష్ట్రంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ జగన్ అనైతిక నిర్ణయాలతో నష్టాల ఊబిలోకి కూరుకు పోయిందన్నారు. రాష్ట్రంలో ఉన్న విద్యుత్ ప్లాంట్లను షట్ డౌన్ చేసి బయట రాష్ట్రాల నుంచి విద్యుత్ కొనుగోలు చేయడంతో ప్రజలపై రూ.30 వేల కోట్ల భారం పడిందన్నారు. తొమ్మిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి విద్యుత్ వ్యవస్థను సర్వ నాశనం చేశారని మంత్రి గొట్టిపాటి మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వ తప్పుడు నిర్ణయాలతో మొత్తం విద్యుత్ వ్యవస్థకు సుమారు రూ.1.30 లక్షల కోట్లు నష్టం వాటిల్లిందని మంత్రి వాపోయారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత విద్యుత్ వ్యవస్థను యాథాతథ స్థితికి తీసుకు రావడానికి ప్రయత్నిస్తున్నామని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు.

ఏటేటా పెరుగుతున్న విద్యుత్ వినియోగానికి తగిన విధంగా., సుమారు రూ.6 వేల కోట్లతో 220 కేవీ, 400 కేవీ వంటి పెద్ద సబ్ స్టేషన్లతో పాటు 132 33 కేవీ సబ్ స్టేషన్లను కూడా అవసరమైన అన్నిప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.

# సామాజిక బాధ్యత, ఆర్థిక రాజకీయ వికేంద్రీకరణ కేపిటలిజం, కమ్యూనిజంలో లేదు : కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**- విజయవాడలో ఏకాత్మ మానవ దర్శన్ జాతీయ మహాసభ పునఃస్మరణ సదస్సులో మంత్రి**

విజయవాడ.జనవరి23,ప్రభాతవార్తప్రతినిధి: ఆచరణ సాధ్యం కాని సిద్ధాంతాలను ఆనాటి పాలకులు భారత్ పై రుద్దారని కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు., గత 12 సంవత్సరాలుగా భారత్ ఏకాత్మ మానవ వాదంలో, నరేంద్ర మోదీ పాలనలో ఉంది. ప్రపంచ దేశాలన్నీ అనేక సంక్షోభాలతో ఉంటే, మన దేశంలో ఏ రకంగా పరిపాలన జరుగుతోందో దేశ ప్రజలందరూ చూడాలి. అంత్యోదయ కార్యక్రమంలో 12 కోట్ల ఇళ్ళలో మరుగుదొడ్ల నిర్మాణం జరిగింది. 1965వ సంవత్సరంలో జరిగిన జనసంఘ్ విధంగానే ఈ కార్యక్రమం కూడా అందరిని తీసుకెళ్తుందన్నారు. విజయవాడలో 1965లో జరిగిన జనసంఘ్ మహాసభల స్మృతులను గుర్తు చేసుకునేలా శుక్ర, శనివారాలు రెండు రోజుల పాటు ఏకాత్మ మానవ దర్శన్ జాతీయ మహాసభ పునఃస్మరణ సదస్సు జరుగుతోంది. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కూడా పాల్గొన్నారు. ఈరోజు చాలా పవిత్రమైన రోజు అని బీజేపీ ఏకాత్మ మానవ దర్శన పునఃస్మరణ సదస్సులో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఆచరణ సాధ్యం కాని సిద్ధాంతాలను ఆ నాటి పాలకులు భారత్ పై రుద్దారని ఎద్దేవా చేశారు. కేపిటలిజం, కమ్యూనిజం ప్రపంచానికి ముఖ్యం అని మాట్లాడుకునే సమయంలో దీనదయాళ్ ఏకాత్మ మానవ వాదాన్ని తీసుకొచ్చారని కిషన్ రెడ్డి గుర్తు చేసారు. గత 12 సంవత్సరాలుగా భారత్ ఏకాత్మ మానవ వాదంలో, నరేంద్ర మోదీ పాలనలో ఉందని కిషన్ రెడ్డి వెల్లడించారు. ప్రపంచ దేశాలన్నీ అనేక సంక్షోభాలతో ఉంటే, మన దేశంలో ఏ రకంగా పరిపాలన జరుగుతోందో దేశ ప్రజలందరూ నేరుగా చూడాలన్నారు. కమ్యూనిజం అంటున్న చైనాలో కూడా వ్యక్తికి స్వేచ్ఛ లేదని ఆయన తెలిపారు. సామాజిక బాధ్యత, ఆర్థిక రాజకీయ వికేంద్రీకరణ కేపిటలిజం, కమ్యూనిజంలో లేదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. పాశ్చాత్య ఆలోచనా విధానాలు, కమ్యూనిస్టు సిద్ధాంతాలు పక్కకు పెట్టి ఏకాత్మ మానవ సిద్ధాంతం వచ్చిందని అన్నారు. 1986వ సంవత్సరంలో విజయవాడలో నేషనల్ కౌన్సిల్ మీటింగ్ జరిగిందని, ఆ సన్నివేశాన్ని కిషన్ రెడ్డి గుర్తు చేశారు. అంత్యోదయ కార్యక్రమంలో 12 కోట్ల ఇళ్లలో మరుగుదొడ్ల నిర్మాణం జరిగిందన్నారు. కేంద్ర మంత్రివర్గంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అవకాశం ఇచ్చారని వెల్లడించారు. రోడ్ల పక్కన వ్యాపారాలు చేసే వారికి ప్రధానమంత్రి స్వానిధి కింద చేయూతనిస్తున్నారని కిషన్ రెడ్డి తెలిపారు. దాదాపు 56 కోట్ల మంది పేదలకు జనధన్ అకౌంట్ ఇచ్చారని తెలిపారు. పేద ప్రజలకు అందరికి న్యాయ జరగాలని ఆయన ఆకాంక్షి ంచారు. పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రతిపాదించిన ఇంటిగ్రల్ హ్యూమనిజం సిద్ధాంతాన్ని ప్రస్తుత కాలమాన పరిస్థితులకు అనుగుణంగా పునఃసమీక్షి ంచడం, భవిష్యత్ కార్యాచరణను రూపొందించడం ఈ రెండు రోజుల సదస్సు ప్రధాన లక్ష్యాలుగా బీజేపీ



నిర్ణయించింది. రాజకీయ, సాంస్కృతిక, ఆర్థిక కోణాలతో పాటు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై సదస్సులో చర్చలు జరగనున్నాయి. సదస్సు ప్రాంగణంలో కేంద్రంలో బీజేపీ పాలనలో సాధించిన విజయాలపై ప్రత్యేక ప్రదర్శన కూడా ఏర్పాటు చేయనున్నారు. డిజిటల్ లావాదేవీలుపై మాజీ ఆర్థికమంత్రి చిదంబరం విమర్శించారని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదవాడు కూడా ఆత్మగౌరవంతో వ్యాపారం చేసుకుంటున్నాడని వెల్లడించారు.

గిరిజన తండాలు వివక్షకు గురయ్యాయని కిషన్ రెడ్డి అన్నారు. ఆదివాసీ పల్లెల కోసం సమగ్రమైన మౌళిక వసతులు కేంద్రం కల్పిస్తోందని తెలిపారు. రైతులకు సమ్మాన్ నిధి, ఫసల్ భీమా యోజన ద్వారా సహకారం అందిస్తున్నామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. సంచార తెగల కోసం కేంద్ర ప్రభుత్వం ఒక కమీషన్ ను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిందన్నారు. బీసీల కోసం కూడా సమగ్రమైన

# తిరుమల సమాచారం

## వసంతపంచమిన వేదోక్తంగా వార్షిక విశేషపూజ



తిరుమల,జనవరి 23ప్రభాతవార్తప్రతినిధి: ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వసంతపంచమిపర్వదినాన శుక్రవారం ఉదయం వార్షిక విశేషపూజ శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ విశేషపూజను శ్రీవారి ఆలయంలోని కల్యాణమండపంలో శుక్రవారం ఉదయం వైభవంగా వేదోక్తంగా నిర్వహించారు. ఆలయఅర్చకులు ముందుగా ఉత్సవమూర్తులు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామిని వేంచేపుచేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చతుర్థశ కళశావాహనంతో పుణ్యాహవచనం, వివిధ క్రతువులను నిర్వహించారు. అనంతరం పూర్ణాహుతితో ఈ కార్యక్రమం ముగిసింది.ఇకపై ప్రతి ఏడాది వసంతపంచమి పర్వదినాన ఈ పూజను సర్కార్(ఏకాంతంగా)టిటిడి నిర్వహిస్తుంది. గతంలో ప్రతి సోమవారం ఉదయం దేవదేవుని ఉత్సవమూర్తులు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామికి విశేషపూజ ,స్నపనతిరుమంజనం జరిపించేవారు. ఉత్సవమూర్తుల అరుగుదలను అరికట్టి భవిష్యత్తు తరాలకు అందించేందుకు ఏడాదికోసారి మాత్రమే అభిషేకం నిర్వహించాలని జీయంగార్లు,అర్చకులు, ఆగమపండితుల సూచనలతో ఏడాదికోసారి జరిపిస్తున్నారు. ఈ పూజాకార్యక్రమంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## టిటిడి ట్రస్ట్‌లకు భూరి విరాళాలు



తిరుమల,జనవరి 23ప్రభాతవార్తప్రతినిధి: హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహిస్తున్న పలు పథకాలు, ట్రస్ట్‌లకు దాతలైన కోటీశ్వరులు తమవంతుగా భూరీ విరాళాలందిస్తున్నారు. శుక్రవారం ఉదయం హైదరాబాద్‌కు చెందిన పిఎల్ రాజు కన్‌స్ట్రక్షన్స్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధి రాజగోపాలరాజు 2.50కోట్ల రూపాయలు డిడిలను విరాళాల రూపంలో అందజేశారు.ఇందులో శ్రీవేంకటేశ్వర ప్రాణదానట్రస్ట్‌కు 75లక్షలు రూపాయలు, ఎస్వీవిద్యాదానట్రస్ట్‌కు 75లక్షలు, బర్డ్ ట్రస్ట్‌కు 50లక్షలు, ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు 25లక్షలు రూపాయలు, ఎస్వీ గోసంరక్షణట్రస్ట్‌కు 25లక్షలు రూపాయలు వంతున డిడిలను టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి దాతలు రంగనాయకుల మండపంలో అందజేశారు.

## యువనేత నారాలోకేష్‌కు శక్తిసామర్థ్యాలు ప్రసాదించాలి

**- మంత్రి పేరున 1,116కొబ్బరికాయ మొక్కులు**



తిరుమల,జనవరి 23ప్రభాతవార్తప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌ను సమగ్రంగా అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్ళే విధంగా అభివృద్ధి చేసేందుకు యువనేత, రాష్ట్రమంత్రి నారా లోకేశ్‌కు శక్తిసామర్థ్యాలు ప్రసాదించాలని శ్రీవారిని టిడిపి నేతలు వేడుకున్నారు. ఆయన నాయకత్వంలో రాష్ట్రం సుభిక్షంగా, సుసంపన్నంగా అభివృద్ధిపథంలో ముందుకు సాగాలని ప్రార్థించారు. లోకేశ్‌కు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, రాజకీయంగా మరింత ఉన్నతస్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. రాష్ట్ర రాజకీయాల్లో కొత్త దిశతో పాలనసాగిస్తున్న లోకేశ్ భవిష్యత్తులో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు.నారాలోకేశ్ జన్మదిన వేడుకలను తిరుమల ఆలయం ముందు అఖిలాండం వద్ద టిడిపి రాష్ట్రకమిటీ నాయకులు డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం, వి. పుష్పావతియాదవ్,బుల్లెట్‌రమణ,రాజుయాదవ్,బిజి కృష్ణయాదవ్,శివషణ్ముఖన్ కార్యకర్తలు పాల్గొని 1,116 కొబ్బరికాయలు కొట్టారు. మూడుకిలోల కర్పూరం అఖిలాండంలో వేసి పూజలు చేశారు.

## వెంకన్న దర్శనంతో ఆనందం : ప్రముఖులు



తిరుమల,జనవరి 23ప్రభాతవార్తప్రతినిధి: కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దివ్యమంగళరూప దర్శనం మనస్సుకు ఆనందం కలిగించిందని ప్రముఖులు విశ్వాసం తెలిబుచ్చారు. దేవదేవునిఆశీస్సులతో తెలుగుప్రజలందరికీ శుభాలు కలగాలని ఆకాంక్షించారు. తిరుమలలో భక్తులు ప్రశాంతంగా దేవుని దర్శనం చేసుకునేలా క్యూలైన్ల నిర్వహణ అద్భుతంగా ఉందని ప్రముఖులు తెలిపారు. శుక్రవారం ఉదయం తెలంగాణ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, సినీసంగీత దర్శకుడు డ్రమ్స్ శివమణి, టిడిపి నేత,దాత భాష్యం రామకృష్ణ కుటుంబసభ్యులతో కలసి ఉదయం తిరుమల ఆలయంలోనికి చేరుకున్నారు. విఐపి బ్రేక్‌లో శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.ఆలయం వెలుపల శివమణిని చూడటంతోబాటు ఫోటోలుదిగేందుకు భక్తులు ఉత్సాహం చూపారు.

## రథసప్తమికి విస్తృత ఏర్పాట్లు

తిరుమల,జనవరి 23ప్రభాతవార్తప్రతినిధి: మాఘమాసం సప్తమితిథి ఆదివారం (రేపు) సూర్యజయంతి(రథసప్తమి) వేడుకలు అంగరంగవైభవంగా జరగను న్నాయి. ఉదయం 5.30గంటల నుండి రాత్రి 9గంటల వరకు ఒకేరోజు ఏడు వాహనాలపై మలయప్పస్వామి ఉభయ దేవేరులతో కలసి ఆలయ మాఢవీధుల్లో ఊరేగనున్నారు. రేపు ఆలయంలో జరిగే అన్ని ఆర్జితసేవలు, ప్రత్యేకదర్శనాలతోబాటు సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు కూడా టిటిడి రద్దుచేసింది. భక్తులను వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్ ద్వారా అనుమతించి దర్శనం కల్పించనున్నారు.ఇందుకోసం అన్ని రకాల ఏర్పాట్లు, భక్తులకు సేవలందించేందుకు సీనియర్ అధికారులు, సిబ్బందిని నియమించారు. వీరంతా కలసి సమన్వయంతో భక్తులకు తిరుమలలోని మాఢవీధుల్లో, గ్యాలరీల్లో నిరంతరాయంగా సేవలందిస్తారు. రథసప్తమి పర్వ దినం ఏర్పాట్లు, భక్తులకు సౌక ర్యాలు, భద్రత అంశాలపై ,సేవ లపై టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు, టిటిడి ఇఒ అనిల్‌కుమార్ సింఘాల్, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ వీం బ్రహ్మం, సివి ఎస్ఒ కెవి మురళీ కృష్ణ,తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, తిరుపతి నగర కమిషనర్ మౌర్య, ,విఎస్ఒలు ఎస్టీవి రామ్‌కుమార్, సురేంద్ర, తిరుమల అదనపు ఎస్పీ రామకృష్ణ, డిఎస్పీ విజయశేఖర్ విజిలెన్స్,పోలీసు విభాగాల అధికారులు సిబ్బందితో పర్యవేక్షణ, భక్తులకు సేవ లందించడంపై సిద్ధమయ్యారు. ఆలయం ముందు, మాఢవీధుల్లో గ్యాలరీలు, జర్మన్‌షెడ్లను ఇప్పటికే ఏర్పాటుచేశారు. ఉదయం నుండి రాత్రి వరకు నిరంతరాయంగా భక్తులకు 14 రకాల అన్నప్రసాదాలు, తాగునీరు. టీ,కాఫీ,పాలు అందించేలా శ్రీవారిసేవకులు, టిటిడి ఉద్యోగులకు విధులు కేటాయించారు .భక్తులకు ఉదయం నుండిరాత్రి వరకు చలికి, ఎండకు ఇబ్బందులు కలగకుండా మాఢవీధుల్లో అవసరమైన ప్రాంతాల్లో అదనపు ఏర్పాట్లు చేశారు.

pnb Housing
Finance Limited
Ghar Ki Baat
నమోదిత కార్యాలయం : 9వ అంతస్తు, అంతరిక్ష్ భవన్, 22, K.G. మార్గ్, న్యూఢిల్లీ-110001
ఫోన్: 011-23445200, వెబ్‌సైట్: www.pnbhousing.com CIN No.: L65922DL1988PLC033856
ప్రాంగణం యొక్క మార్పుట కొరకు ప్రకటన
ఇది ఎవరికైనా సంబంధించినది కావచ్చు
సాధారణ ప్రజానీకానికి ఈ ప్రకటన ద్వారా ప్రకటించునది ఏమనగా
29వ ఏప్రిల్ 2026న లేదా ముందు, క్రింది కార్యాలయ ప్రాంగణం మేము మారుస్తున్నాము
ప్రస్తుత చిరునామా
PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఇనం. 7E-3-146, కొత్తగూడెం సెంటర్, కైకలూరు బైపాస్ రోడ్, ఏలూరు మునిసిపాలిటీ, ఏలూరు, ఏలూరు జిల్లా, ఆం.ప్ర.-521333
చిరునామా (మార్చిన తర్వాత)
PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, 2వ అంతస్తు, ఇంటి నం. 23B-3-12, కస్తూరి వారి వీధి, కురల్లాస్ రమా మహల్, PR పేట్, ఏలూరు, ఆంధ్రప్రదేశ్-534002.
సం/- అధీకృత అధికారి, PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త

వజ్రాలు ఇచ్చి వంకాయలు కొనుక్కున్నట్లు,
ఆయుష్షు, ఆరోగ్యం ఇచ్చి ఆశలు తీర్చుకుంటున్నాం.

-జాన్ సావంత్

# శునక ప్రస్థానం!

వీధి శునకాల బెడదకు సంబంధించి కోర్టులు వ్యవహరిస్తున్న తీరు ఆ వివాదాన్ని ఎక్కడికో తీసుకెళ్లిపోయాయి. సరైన పరిష్కారం ఇంకా దొరకలేదు సరికదా! కొత్త కొత్త సమస్యలు,మరికొన్ని ఆరోపణలు ప్రత్యారోపణలతో సరిపెట్టుకునే పరిస్థితి వచ్చింది. వీధుల్లో కుక్కలు మొరుగుతూనే ఉన్నాయి. వాహనదారులను భయభ్రాంతుల్ని చేసే తీరులో వాహనాల వెంట పరుగెడుతూనే ఉన్నాయి. లెక్కకు మించి వీధి శునకాలు వెంటబడుతోంటే స్కూళ్లకు వెళ్లే విద్యార్థులు భయభ్రాంతులౌతున్నారు. సుప్రీంకోర్టు తీర్పులన్నీ ఎవరూ పట్టించుకోవడం లేదని అనలేం కానీ వాటన్నిటికీ వక్రభాష్యం చెప్పేవారు ఎక్కువైపోయారు.వీధి శునకాలను పటుకుని షెల్టర్లకు చేర్చమనీ, వాటికి కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు చేసి వదలాలనీ సుప్రీం ఆదేశాలిచ్చింది. దేశంలో వీధి శునకాల బాధ్యత ఆయా పురపాలిక సంఘాలకు, కార్పొరేషన్ల వంటి స్థానిక సంస్థలది కాగా వారు పెద్దగా వాటి సంక్షేమం గురించి కానీ వీటివల్ల ఇబ్బందిపడే పౌరుల భద్రత విషయమై పట్టించుకున్న పాపాన పోలేదు. ఇదేదో చిన్న విషయంగా భావించేందుకు లేదు. కుక్కలపై విషప్రయోగం, సజీవ సమాధి చేసి చంపుతున్న వైనాల్నీ విస్మరించలేము. కొన్ని జంతు హింసా నిషేధ సంఘాల తరపున వారి కార్యకర్తలుకూడా జాగ్రత్తలు తీసుకోకుండా ఇష్టారీతిలో మాట్లాడడాన్నిసుప్రీం ఆగ్రహం వ్యక్తం చేసింది. శునకాన్ని కాలభైరవ స్వరూపంగా భావించి హిందువులు సైతం తమ వెంటపడుతున్న కుక్కల విన్యాసాలను భరించలేకపోతున్నారు. మొన్నా మధ్య ఓ పసిపాపను శునకాలే కాపలా కాసి రక్షించాలన్న వార్తలూ చదివాము. యజమాని చనిపోతే ఆయన అంత్యక్రియలు అయ్యేదాకా కూడా స్మశానానికి విషణ్ణ వదనంతో వెళ్లిన శునకరాజం విశ్వాసాన్నీ మరచిపోలేము. సుప్రీం ఆదేశాలతో కాస్త అత్యుత్సాహంతో రంగారెడ్డి జిల్లా యాచారంలో కోతులు,వీధికుక్కల బెడద అధికంగా ఉందని ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో ప్రజల అభ్యర్థన మేరకు కుక్కలను మాయం చేశారని ఫిర్యాదు. ఇలాంటి పరిస్థితులు ఉత్పన్నం కావ డానికి పలు స్థానిక సంస్థలు వీధికుక్కల విషయంలో వాటిని పట్టుకునేందుకు బడ్జెట్ లేదన్న కారణమే.అంతకుముందు 300కుక్కలను గ్రామీణ ప్రాంతంలో సజీవ సమాధి చేశారన్న సమాచారమూ లేకపోలేదు. చివరికి వీధి కుక్కల అంశంలో తామిచ్చిన తీర్పుకు వ్యాఖ్యానాలు చేసిన కేంద్ర మాజీ మంత్రి మేనకాగాంధీపై తీవ్ర అసహనం వ్యక్తం చేసే స్థాయికి చేరింది. కోర్టులో ప్రస్తావించిన అంశాలు ఎక్కడెక్కడికో వెళ్లిపోయాయి. లక్షలాది వీధి శునకాలను షెల్టర్లో పడేయమన్న సుప్రీం తీర్పును తప్పుబడుతూ మాజీ కేంద్ర మంత్రి మేనకా గాంధీ చేసిన వ్యాఖ్యలు కోర్టుధిక్కరణ కిందే వస్తాయని ప్రస్తావించిన ముగ్గురు జడ్జీలు, జస్టిస్ విక్రమ్‌నాథ్ సింగ్,జస్టిస్ సందీప్‌మెహతా, జస్టిస్ ఎన్‌వి అజారియాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. అయితే ఆమె కోర్టుధిక్కరణకు పాల్పడినా కోర్టు ఔదార్యంతో ఆమెపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోలేదు. ఇలా మేనకాగాంధీ పాడ్‌కాస్ట్‌లో వ్యాఖ్యానాలపై కోర్టు అభ్యంతరం తలెత్తింది. ఇదే సందర్భంలో ఆమె తరపు న్యాయవాది వాదనలో మళ్లీ న్యాయమూర్తులు కల్పించుకుని అజ్మల్ కసబ్ లాంటి ఉగ్రవాది సైతం కోర్టు ధిక్కరణకు పాల్పడలేదన్న హెచ్చరిక చేయాల్సి వచ్చింది. విమర్శలు వ్యాఖ్యానాలు చేసే మాజీ కేంద్ర మంత్రి, జంతుహక్కుల కార్యకర్తగా వాటికోసం చేపట్టిన సంక్షేమ పథకాల ప్రస్తావన వచ్చింది. ఆమె హయాంలో జంతువుల సంరక్షణకు ఎంత బడ్జెట్ కేటాయించారు?అని తిరిగి ప్రశ్నించే స్థాయిలో వాదప్రతివాదనలు జరిగాయి. ఏమయితేనేం 'వీధి శునకాల సంరక్షణ, పౌరుల భద్రత' అనే అంశాలపైన సాగవలసిన చర్చ దారిమళ్లింది. జంతు ప్రేమికులు వీధి కుక్కల విషయంలో సానుభూతి చూపడం తప్పు లేదు కానీ, అవసరాన్ని బట్టి కోర్టులకు సానుకూల మార్గాలను సూచించాల్సిందిపోయి కోర్టు తీర్పులను విమర్శించి కోపాన్ని ఆపాదించడం ఏ వర్గానికీ మంచిదికాదు. వీధి శునకాలకు ఆహారం పెట్టి చేరదీసే వారే ఆ కుక్క ఎవరినైనా కాటేస్తే బాధ్యత వహించాల్సి ఉంటుందని తాను చేసిన వ్యాఖ్యలు వ్యంగ్యంగానో కోపంగానో అన్నవి కావని, ఆరోజున బెంచిలో ఉన్న జస్టిస్ విక్రంనాథ్ కూడా సగౌరవ వ్యాఖ్యలుగానే పరిగణించాలని చెప్పుకోవాల్సి వచ్చింది. సుప్రీం ఆదేశాలు ఆచరణాత్మకమైనవి కావని శునకాలపై కారుణ్యం చూపాలని మేనకగాంధీ అన్నంత వరకు మంచిదే కావచ్చు. కానీ కోర్టు తీర్పులకు అనుచిత భాష్యాలు చెప్పడమే,హర్షిందగినవి కావు. ఇదిలా ఉండగా పల్లెల నుంచి నగరాలవరకూ రోజురోజుకీ కుక్కకాటుబాధితుల సంఖ్య రోజురోజుకీ పెరుగుతోందని, వీధికుక్కల జనాభా నియంత్రణ,ప్రజల్లో అవగాహన పెంపు, అవసరం మేరకు రేబీస్ వ్యాక్సిన్ అందుబాటులో ఉంచితే వీధిశున కాల వలన కలిగే కాట్లను నివారించవచ్చు. ఆహారం పెట్టే వారిపైదాడులు జరుగుతాయనే భయాందోళన లేకపోలే దని జంతు సంక్షేమసంఘాలు అభిప్రాయ పడుతున్నాయి. కుక్కలను నియంత్రించడమే కాదు అవి స్వైరవిహారం చేస్తున్నప్పుడు కానీ పిచ్చిదై జనం మీద పడ్తున్నప్పుడు కానీ వాటిని పట్టుకుని ఆశ్రయాలకు తరలించకపోతే మానవులకు విపరీత ప్రాణాపాయం సంభవించే పరిస్థితి ఉంది. రోజుకి సగటున పదివేల కుక్కకాట్ల కేసులకుపైగా నమోదవుతున్నాయి. వీధి కుక్కలకుఆహారం పెట్టేవారు వాటిని తమ ఇళ్లల్లోనే ఉంచుకోవాలని, దీని వలన శునకాల ద్వారా కలిగే ఇబ్బందులు తొలగుతాయి. ఇకనైనా స్థానిక ప్రభుత్వాలు, వీధి కుక్కల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం అవసరం.

రాపిడి లేనిదే రత్నం ప్రకాశించదు. అలాగే కష్టాలను తట్టుకోలేని మానవుడు ఏ నాటికీ పరిపూర్ణత పొందలేడు.



చార్లెస్ డీగాల్

ప్రపంచం సంపాదించిన విజ్ఞానమంతా మనస్సు నుంచే వచ్చింది. ఈ విశ్వం అనంతమైన గ్రంథాలయం, మన మనస్సులోనే ఉంది.



స్వామి వివేకానంద

# ప్రజావాక్కు



## సినిమా టిక్కెట్ ధరల దోపిడీని అరికట్టాలి

**ఒకప్పుడు** అతి తక్కువ ఖర్చుతో దొరికే వినోదం సినిమా. కానీ, నేడుథియేటర్ దగ్గరకి వెళ్లాలంటే బయపడే పరిస్థితి ఏర్పడింది.దీనికి కారణం సినిమా పెద్దలే! సినిమా రేట్లు అమాంతంగా పెంచి, పేదవాడి జేబులు కొల్లగొట్టి, కోట్ల రూపాయల ఆదాయం పెంచుకుంటూ పండగ చేసుకుంటున్నారు.పైగా మాచిత్రం రికార్డులుతిరగరాసిందని ప్రచారం చేసుకుంటున్నారు.సమాజాన్ని చైతన్యపరిచే చిత్రాలు తీస్తున్నారా అంటే అదీలేదు.టికెట్ల రేట్లు పెంచమని చెప్పిన ప్రభుత్వాలే మళ్ళీటికెట్ల రేట్లుపెంచుకోమని ఉత్తర్వులు జారీచేయడం ఎందుకో ప్రజలకు అర్థం కావడం లేదు. సినిమా ఇప్పుడు వినోదం కాకుండా అదొక ఖరీదైన వ్యసనంగా మారిపోయింది.ఇప్పటికైనా ప్రభుత్వాలు కల్పించుకొని షోల పేరిట జరుగుతున్న దోపిడిని అరికట్టాలి.

- కాయల నాగేంద్ర, హైదరాబాద్

## దృఢంగా వ్యవహరించాలి

ప్రస్తుతఅంతర్జాతీయవాణిజ్యరంగంలో అమెరికా, యూరోపియన్ యూనియన్‌లతో భారత్‌జరుపుతున్న చర్చలు అత్యంత కీలకంగా మారాయి.ముఖ్యంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తీసుకుంటున్న అహేతుకమైన, బాధ్యతారహితమైనటారిఫ్ నిర్ణయాలవల్ల ద్వైపాక్షిక వాణిజ్యంలో భారత్ కు ఆశించిన ప్రయోజనం చేకూరడం లేదు. వాషింగ్టన్ తన ఇష్టానుసారంగా విధిస్తున్న ఆంక్షలవల్ల తలెత్తిన ప్రతిష్టంభ నను అధిగమించడానికి, భారత ప్రభుత్వం ఇతర దేశాలతో ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తోంది. ఇటువంటి క్లిష్ట సమయంలో దేశ ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వం ఎటువంటి స్వార్థపూరిత ఒత్తిడి సమూహాలకు తలొగ్గకుండా దృఢంగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## గురుకుల కళాశాలల సంఖ్య పెంచాలి

**తెలంగాణ** రాష్ట్రంలోని33జిల్లాలలో కేవలం 18జిల్లాలలోనే 22 గిరిజన డిగ్రీ కళాశాలలో ఉన్నాయి. అందులో 15కళాశాలలో బాలికలకోసం.కేవలం7కళాశాలలు బాలుర కోసం ఏర్పాటు చేయడం జరిగింది.ఈవిద్యా సంవత్సరం మరో 8 డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేస్తే తెలంగాణ రాష్ట్రంలో 30 డిగ్రీ గురుకుల కళాశాలలు పేద గిరిజన విద్యార్థులకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటాయి.

-రాపాక రవీందర్, జనగాం

## మళ్లీ గవర్నర్ల వివాదం

**బిజెపి** పాలనలో లేని రాష్ట్రాల గవర్నర్లు ఆ రాష్ట్రాల చట్ట సభలలో సంప్రదాయబద్ధంగా నిర్వహించవలసిన కార్యక్రమాలకు విరుద్ధంగా ప్రవర్తించడం ఎంతవరకురాజ్యాంగ సమ్మతం? తమి ళనాడు గవర్నరు ఆ ప్రభుత్వానికి సహకరించడం లేదు. మొన్న జరిగిన సభలో తమిళ తల్లి పాట పూర్తయిన తరువాత రాష్ట్ర ప్రభుత్వంరాసిచ్చిన ప్రసంగ పాఠం చదవడానికి ముందుగా జాతీయ గీతాన్ని ఆలాపించాలని ఆయన కోరగా ఆ కార్యక్రమం ప్రసంగం పూర్తయిన తరువాత జరపడం ఆనవాయితి అని స్పీకర్ వివరించగా కోపంతో గవర్నరు గారు సభనుంచి రుసరుసలాడుతూవెళ్ళిపోయారు.కేరళప్రభుత్వంరాసిన ప్రసంగ పాఠంలోకొన్ని పేరాలను ఆ రాష్ట్ర గవర్నర్ చదవనన్నారు. కర్నాటకలో మరో వివాదం రాజుకుంది. రాజ్యాంగ పరంగా గవర్నర్లు రాష్ట్ర మంత్రివర్గం తయారు చేసిన ప్రసంగాలను మార్చక అలాగే చదవాలి.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## ధరల పెరుగుదలపై నియంత్రణ అవసరం

**కేంద్రప్రభుత్వ** ఉద్యోగులకు ఈ డిఏలు పెరగడం అంటే అక్కడ కేదో ఒక బంగారు బండాగారం పెరిగి పోయినట్లు వీడియోలు పెట్టడం, పేపర్లలో రాయడం ఒక హాస్యాస్పదంగా ఉంటోంది. ఆరు నెలలనుండి పెరిగిన గాని పెరిగిన ధరలు అలాగే తటస్థముగా ఉండడం వల్ల ప్రభత్వం పెంచే ఈ డిఏలు ఏ మాత్రం వారి ఖర్చులను తగ్గించగలవో ఆలోచించాలి. అర్థంలేని విశ్లేషణలు చేయకుండా, మరింతగా ధరలు పెరగకుండా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలి.

-గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

## కల్లోల సమయం

**ఉత్తరభారతావని** ముఖ్యంగా దేశ రాజధానిలో పొగచూరడంతో వివిధ రకాల శ్వాస కోశ సమస్యలతో ప్రజలు ఉక్కిరి బిక్కిరి కావడం తెలిసిందే.అయితే ఈ మరుణాలు సంవత్సరంలో సంభవించే మరణాలలో 18శాతం వరకు ఉన్నాయి అంటే పరిస్థితి అర్థం అవుతుంది. ఇది దేశంలో ఉన్న అన్ని సమస్యల కంటే ఇదే ప్రదానం అయింది అని ప్రముఖ ఆర్థికవేత్త స్పష్టం చేసిన నేపథ్యంలో ఢిల్లీలో అమలు చేసిన సరి బేసి విధానం కూడా సఫలికృతం కాలేదు అని అర్థంచేసుకోవాలి. ఓట్లు వేసి తమకు మంచి పాలన ఇవ్వండి అని చెప్పిన పౌరులకు స్వచ్ఛమైన గాలిని అందించడంలో ప్రభుత్వాల విఫలం అవుతున్నాయి. కనుక ఇది ప్రజాస్వామికంగా కూడా కల్లోల సమయం.

-భారత అవినాష్, జనగామ

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ప్రగల్భాలతో ధరలు తగ్గవు

**వ్యాపారులు లాభాల కోసం వ్యాపారాలు చేస్తున్నారనేది వాస్తవం. కమీషన్ల కోసమే దళారీ వ్యవస్థ ఉందనేది కూడా నిజం. అలా వ్యవహరిస్తే వారిని పెద్దగా తప్పుపట్టలేం. కానీ ప్రజాసంక్షేమమే తమ ధ్యేయమంటూ వేదికలెక్కి ఉపన్యాసాలిచ్చి, ప్రజా ఓట్లతో పదవులు పొంది, ప్రజలు కట్టే పన్నులతో సర్వసౌకర్యాలు అనుభవిస్తూ ప్రజానాయకులమని పదేపదే చెప్పుకొంటున్న నేతలు ఒక్కసారి మనసు పెట్టి ఆలోచిస్తే వారికే అర్థమౌతుంది. అలాగే ప్రజాసొమ్మును జీతభత్యాల రూపేణ నెలనెలా వేలాది రూపాయలు తీసుకొంటున్న అధికారగణం కూడా ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకోవాలి.**

దామెర్ల సాయిబాబ

'దగ్గరికి వస్తే చస్తావ్, లేస్తే బతకవు' అంటూ దారిన పోయేవారందరిని బెదిరించి వెనుకటికి ఒకాయన కాలం గడుపుకునేవాడట. ఒకరోజు ఒక వ్యక్తి ధైర్యం చేసి ఆయన దగ్గరకు వచ్చి లేచి నిలబడు, ఏం చేస్తావో చేయి చూద్దాం అన్నాడట. తీరా చూస్తే ఆయనకు రెండు కాళ్లు లేవట. ఆ విషయం అందరికి తెలిసిపోవడంతో తమను ఇంతకాలం అతను ఊరికే ఇలా బెదరించాడని, తమ భయమంతా ఒట్టి భ్రమేనని తెలిపోయింది. ఆ తర్వాత ఆయన మాటను కాని, ఆయనను కానీ పట్టించుకునేవారే లేకుండా పోయారు. అలా ఉంది మన పాలకుల వ్యవహారశైలి. పెరుగుతున్న ధరలపై ఉక్కుపాదం మోపుతాం, ఎస్మా చట్టం ప్రయోగిస్తాం, కఠిన చర్యలు తీసుకుంటామంటూ ఉత్తర కుమార ప్రగల్భాలు పలుకుతున్న పాలకుల తీరు చూసి సామాన్యుడు సైతం ముక్కున వేలేసుకుంటున్నాడు. ఇప్పటి ప్రభుత్వాలే కాదు, గతంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా ధరలు పెరగడం, వాటిని నియంత్రిస్తామని చెప్పడం,అక్రమ నిల్వలు చేసినవారిపై చర్యలు తీసుకొని జైళ్లకు పంపుతామని బెదరించడం రివాజుగా మారిపోయింది. ఈ విషయంలో ఎప్పుడూ చర్యలు తీసుకోవడం లేదని చెప్పడం లేదు. రకరకాల చట్టాలు తెచ్చారు. బ్లాక్ మార్కెటీర్లను జైళ్లకు పంపారు. ప్రభుత్వమన్నా, అందులో పనిచేసే అధికారులన్నా అక్రమార్కులు గడగడలాడిన సందర్భాలు లేకపోలేదు. గతంలో వరంగల్ జిల్లాలో పనిచేసిన ఒక జాయింట్ కలెక్టర్ నల్లబజారుదారుల గుండెల్లో నిద్రపోయారు. ఆయన పేరు చెబితేనే బ్లాక్ మార్కెటీర్లు గడగడలాడారు. అలాంటి అధికారులు నేడు లేరని కాదు. వారి విధులను వారు స్వేచ్ఛగా చేయనీవ్వడం లేదు. అన్నింటిలో మితిమీరిన రాజకీయ జోక్యం, దానిని మించిన అవినీతి పెరిగిపోయింది. తమ సిఫారసులకు, ఒత్తిళ్లకు లొంగని సమర్థులైన అధికారులను బదలీవేటుతో శంకరగిరి మాన్యాలు పట్టిస్తున్నారు. నల్లబజారు వ్యాపారులు కూడా తమను ఇబ్బందులు పెట్టేవారిని బదలీ చేయించి తమకు ఇష్టులైన వారిని పోస్టింగ్ చేయించుకోగలుగుతున్నారు. దాదాపు అన్ని రాష్ట్రాల్లోనూ ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో ఈ సంస్కృతి పెరిగిపోతున్నది. గతంలో ఉన్న భయభక్తులు నేడు కన్పించడం లేదు. ఇందుకు ప్రధాన కారణం రాజకీయాల్లో కీలకపాత్ర వహిస్తున్న కొందరు పెద్దలు, మరి కొందరు అక్రమ వ్యాపారులతో మమేకం కావడమే. వారి అండదండలతో ఈఅక్రమ వ్యాపారస్తులు విజృంభిస్తున్నారు. అసలు రాజకీయమే వ్యాపకంగా జీవనం సాగించేవారి సంఖ్య క్రమేపీ తగ్గిపోతున్నది. డబ్బు సంపాదనే ధ్యేయంగా మారుతున్నది. ఎన్నికలు కూడా అలానే రూపాంతరం చెందుతున్నాయి.ఇందులో ప్రజల బాధ్యత కూడా కొంతమేరకు ఉందని చెప్పకతప్పదు. పెట్టుబడి, సంపాదన, తిరిగి పెట్టుబడి, రాజకీయం ఒక విష వలయంగా మారింది. దీంతో కొందరు బడా వ్యాపారులు మరికొందరు రాజకీయ నాయకులతో అవినాభావ సంబంధాలు ఏర్పర్చుకుంటున్నారు. ఎన్ని వంకలు తిరిగినా కావడి ఇంటికి చేరాల్సిందే అన్నట్టు మొత్తం ఈభారమంతా చివరకు ప్రజలు భరించక తప్పడం లేదు. ధరలు పెరగడానికి ఇదొక ముఖ్యకారణం. ద్రవ్యోల్బణంతోపాటు మార్కెట్ మాయాజాలం కూడా ఉందనేది నిర్వివాదం. రైతుల వద్ద ఉత్పత్తులు ఉన్నప్పుడు ధరలు పెరగకపోగా, తగ్గించే ప్రయత్నం చేస్తారు. రైతులందరూ తమ సరుకులను అమ్ముకున్న తర్వాత గోదాములకు చేర్చుకున్న పిదపనే ఈ ధరలుపెంచే కార్యక్రమం ఊపందుకుంటుంది. కొరత ఎంతగా సృష్టించగలిగితే అంతగా ధరలు పెంచుకోగలుగుతున్నారు. ఉప్పు,

### ఒక్క మాట

పప్పు బెల్లాలే కాదు బియ్యం, నూనెలు,కంది,పెసరులాంటి పప్పు దినుసుల ధరలు కూడా అదుపు లేకుండా పెరుగుతున్నాయి. రైతుల వద్ద సేకరించిన ధరలకు వినియోగదారులకు అమ్ముతున్న ధరలకు తేడాలు పరిశీలిస్తే ఏ ఒక్క సరుకును తీసుకున్నా తేడా కోట్లల్లో ఉంటుంది. వాస్తవంగా చూస్తే ఇటు ధరలను అదుపు చేసి, రైతులకు గిట్టుబాటు ధరను అందించి మరొకపక్క పేద, బడుగు వర్గాలకు సబ్సిడీతో నిత్యావసర వస్తువులను అందించేందుకు రేషనింగ్ పద్ధతిని మన పెద్దలు ఏనాడో ప్రవేశపెట్టారు. ప్రజలకు నిత్యం అవసరమయ్యే సరుకుల కొరత ఏర్పడినప్పుడు సామాన్యులకు అందుబాటులో లేకుండా ధరలు పెరిగినప్పుడు ఒక పద్ధతి ప్రకారం ప్రజలకు కొంతమేరకైనా ప్రభుత్వమే సరుకులను అందించేందుకు ఒక వ్యవస్థను ఏర్పాటు చేసింది.కాలక్రమేణా అది ప్రజాపంపిణీ వ్యవస్థగా మారింది. మన దేశానికి సంబంధించినంతవరకు 1880లో తీవ్ర క్షామం ఏర్పడి సరుకులు లభించకపోవడం, లభించినా కొనేంత ఆర్థిక పరిస్థితి లేకపోవడంతో అనేక మంది ఆకలితో అల్లాడి అసువులుబాసారు. ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం ఒక కమిటీని నియమించింది. ఆహార కొరతలకు మూలకారణమైన కరవులు ఎందుకు వస్తున్నాయి? ఆ కరవులను ఎలా నివారించాలి? ఆహార ధాన్యాలు ప్రజలకు సరసమైన ధరల్లో అందుబాటులో ఎలా ఉంచాలి? తదితర అంశాలపై అధ్యయనం చేసిన ఆ కమిటీ కొన్ని సూచనలు చేసింది. ఆకలి తీర్చుకునేందుకు ప్రజలకు నేరుగా చౌకదుకాణాల ద్వారా కొంత సరుకును అందివ్వడం, ఆదాయం కల్పించేందుకు కరవు కాలంలో ప్రభుత్వపరంగా పని చేపట్టడం, అన్నిటికంటే ముఖ్యంగా సరుకులు కొందరి చేతుల్లో నిల్వ ఉండకుండా చూడడం వంటి సూచనలు చేసింది. ఎందుకో ఏమోకానీ ఆనాటి బ్రిటిష్ పాలకులు ఆ సూచనలను అంతగా పట్టించుకోలేదు. అయితే 1943లో ఏర్పడిన తీవ్ర క్షామం తో దేశవ్యాప్తంగా ఎంతో మంది చనిపోగా ఒక్క బెంగాల్ లోనే ముప్పై లక్షల మందికిపైగా ఆకలితో ప్రాణాలు కోల్పోవడంతో బ్రిటిష్ ప్రభుత్వం బెంబేలెత్తిపోయింది. అప్పుడు గతంలో ఆ కమిటీ చేసిన ప్రతిపాదనలను బయటకు తీశారు. అప్పటినుంచి అంతో ఇంతో అమలు చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా మన పాలకులు కొనసాగిస్తూనే ఉన్నారు. అక్రమ నిల్వలు పెరగడం, కొరత సృష్టించడం, రేషనింగ్ సేకరణ సమస్యగా మారడం,మరొకపక్క రైతులకు గిట్టుబాటు ధర లేక ప్రధానంగా వ్యాపారుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడడం వంటి పరిస్థితులు అధిగమించేందుకు 1965లో భారత్ ఆహార సంస్థను (ఎఫ్‌సిఐ) ఏర్పాటు చేసింది. మార్కెట్‌లో ధరలు పడిపోయినప్పుడు రైతులు నష్టపోకుండా వారి వద్ద నుంచి ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరకు ఎఫ్‌సిఐ కొనుగోలు చేసేది. మిల్లర్లు కొనుగోలు చేసిన ధాన్యంలో కూడా కొంత శాతం విధిగా ఎఫ్‌సిఐకి ప్రభుత్వం ప్రకటించిన ధరలకు లేవీ ఇవ్వాల్సిందిగా నిబంధనలను విధించారు. మరొక పక్క ధరలను అదుపు చేసేందుకు నల్లబజారుకు తరలిపోకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. అందులో భాగంగానే అత్యవసర వస్తువుల చట్టాన్ని ప్రవేశపెట్టారు. ఇలాంటి చర్యలు ఎన్నో తీసుకోవడమేకాక తమ ఉత్పత్తులను వినియోగదారులకు నేరుగా అమ్మేందుకు రైతు బజారు విధానాన్ని ప్రవేశపెట్టారు. ఇన్ని కార్యక్రమాలు చేపట్టినా, మరెన్నో చట్టాలతో కట్టడి చేస్తున్నామని చెప్పుకుంటున్నా ఆశించిన ఫలితాలు ఇవ్వలేకపోతున్నాయి. ఇటీవల కాలంలో ఉత్పత్తు లు ఊహించని రీతిలో పెరిగాయి. గిట్టుబాటు కాకపోయినా అష్టకష్టాలుపడి లక్ష్యాన్ని మించి అన్నదాతలు పండిస్తూనే ఉన్నారు. వాస్తవంగా తెలుగు రాష్ట్రాల్లో వరి ఇబ్బడిముబ్బడి గా పండింది, పండుతున్నది. అయినా బియ్యం ధరలు పెరిగిపోయాయి. అవసరం మేరకు ధాన్యం పండని థాయ్ లాండ్, వియత్నాం లాంటి దేశాల్లోబియ్యం ధరలు పెరిగితే అర్థం చేసుకోవచ్చు. కానీ సమృద్ధిగా దిగుబడులు లభించినా, భారతావనిలో ఇతర సరుకులతోపాటు బియ్యం ధరలు ఆకాశాన్ని అంటడం సామాన్యులకు అంతుబట్టడం లేదు. చివరిగా ఒక్కమాట వ్యాపారులు లాభాల కోసం వ్యాపారాలు చేస్తున్నారనేది వాస్తవం. కమీషన్ల కోసమే దళారీ వ్యవస్థ ఉందనేది కూడా నిజం. అలా వ్యవహరిస్తే వారిని పెద్దగా తప్పుపట్టలేం. కానీ ప్రజాసంక్షేమమే తమ ధ్యేయమంటూ వేదికలెక్కి ఉపన్యాసాలిచ్చి, ప్రజా ఓట్లతో పదవులు పొంది, ప్రజలు కట్టే పన్నులతో సర్వసౌకర్యాలు అనుభవిస్తూ ప్రజానాయకులమని పదేపదే చెప్పుకొంటున్న నేతలు ఒక్కసారి మనసు పెట్టి ఆలోచిస్తే వారికే అర్థమౌతుంది. అలాగే ప్రజాసొమ్మును జీతభత్యాల రూపేణ నెలనెలా వేలాది రూపాయలు తీసుకొంటున్న అధికారగణం కూడా ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకోవాలి.

# క్వాంటం వ్యాలీగా అమరావతి మారేనా?

సి.హెచ్.ప్రతాప్

ఆంధ్రప్రదేశ్‌లో క్వాంటం బయో ఫౌండ్రీల స్థాపన అనేది రాష్ట్ర పారిశ్రామిక, సాంకేతిక చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయంగా నిలుస్తుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం అమరావతిని క్వాంటం వ్యాలీగా తీర్చిదిద్దేందుకు తీసుకున్న నిర్ణయం రాష్ట్ర భవిష్యత్తును సానుకూల దిశలో మార్చేయబోతోంది.అమరావతిలో ప్రపంచ స్థాయి క్వాంటం బయో ఫౌండ్రీని ఏర్పాటు చేయడం ద్వారా ఆంధ్రప్రదేశ్ అత్యాధునిక సాంకేతిక రంగాలలో అగ్రగామిగా ఎదుగుతోంది.ఈ బయోఫౌండ్రీ అనేది క్వాంటం కంప్యూటింగ్, బయోటెక్నాలజీల అపూర్వ సంగమం, ఇది గతంలో ఎన్నడూ లేనివిధంగా శాస్త్రీయ ఆవిష్కరణలకు మార్గం సుగమం చేస్తుంది. సాధారణ కంప్యూటర్లతో అసాధ్యమైన క్లిష్టమైన మాలిక్యులర్ పరిశోధనలను క్వాంటం కంప్యూటర్ల ద్వారా అతి తక్కువ సమయంలో పూర్తి చేయవచ్చు. ఇది ముఖ్యంగా వైద్య ఔషధ రంగాలలో విప్లవాత్మక మార్పులకు దారితీస్తుంది. ఈప్రాజెక్ట్‌వల్ల కలిగే ప్రయోజనాలు అనంతం అని చెప్పవచ్చు. దీనివల్ల ఔషధాల తయారీ ప్రక్రియ అత్యంత వేగవంతం అవుతుంది. క్లిష్టమైన వ్యాధులకు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక రోగాలకు కొత్త చికిత్సా విధానాలను కనిపెట్టడంలో ఈ ఫౌండ్రీ కీలక పాత్ర పోషిస్తుంది. వ్యక్తిగత వైద్యం అందుబాటులోకి రావడంవల్ల ప్రతి రోగికి వారి జన్యువుల ఆధారంగా సరైన చికిత్స అందించడం సాధ్యమవుతుంది. ఇది ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుంది. కేవలం వైద్యరంగమే కాకుండా, మెటీరియల్ సైన్స్, ఎంజైమ్ ఇంజనీరింగ్ వంటి పరిశ్రమలలో కూడా ఆంధ్రప్రదేశ్ తన ముద్ర వేయనుంది. అమరావతిలో ఐబీఎం 133క్విబిట్ క్వాంటం సిస్టమ్ టూనుఏర్పాటు చేయనుండటం మన రాష్ట్రానికి గర్వకారణం.ఎందుకంటే ఇటువంటి సాంకేతికత ప్రపంచంలోనే అతికొద్ది ప్రాంతాల్లోమాత్రమే అందుబాటులో ఉంది. ఆర్థిక దృక్కోణంలో చూస్తే, ఈ నిర్ణయం రాష్ట్రానికి భారీఎత్తున అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షిస్తుంది. సుమారు 60కి పైగా జాతీయ అంతర్జాతీయ సంస్థలు ఇప్పటికే ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో భాగస్వాములయ్యాయి. టీసీఎస్, ఐబీఎం, సీఎస్ఐఆర్ వంటి దిగ్గజ సంస్థలతో కుదుర్చుకున్న ఒప్పందాలు అమరావతిని రాబోయే రోజుల్లో ఒక గ్లోబల్ టెక్ హబ్‌గా మారుస్తాయి. దీనివల్ల వేల సంఖ్యలో ఉన్నత స్థాయి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి,ముఖ్యంగా డీప్‌టెక్, బయోటెక్, డేటాసైన్స్ విభాగాలలో నైపుణ్యం కలిగిన యువతకు స్థానికంగానే ఉపాధి లభిస్తుంది. ఇప్పటికే ప్రభుత్వం లక్షమందికి పైగా యువతకు క్వాంటం టెక్నాలజీలో ప్రత్యేక శిక్షణ ఇస్తోంది, ఇదిరాష్ట్ర మానవ వనరుల సామర్థ్యాన్ని అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా పెంచుతుంది. పర్యావరణం వ్యవసాయరంగాలలో కూడా దీని ప్రభావం అత్యంత సానుకూలంగా ఉంటుంది. నూతన ఎరువుల తయారీ, వాతావరణ మార్పులను అత్యంత కచ్చితత్వంతో అంచనా వేయడం,సుస్థిర శక్తి వనరుల అభివృద్ధిలోక్వాంటం సిమ్యులేషన్స్ ఎంతగానోతోడ్పడతాయి.ఆంధ్రప్రదేశ్ వంటి వ్యవసాయ ఆధారిత రాష్ట్రంలో, పంటల దిగుబడిని పెంచేందుకు పురుగుమందుల వాడకాన్ని తగ్గించేందుకు అవసరమైన జీవ సాంకేతిక పరిశోధనలకు ఈ ఫౌండ్రీ ఒక వరంగా మారుతుంది. రాష్ట్ర ప్రభుత్వం క్వాంటం కంప్యూటింగ్ కోసం ప్రత్యేక పాలసీని (2025-30) తీసుకురావడం, రూ.100 కోట్ల నోబెల్ బహుమతి రివార్డు ప్రకటించడం వంటి సాహసోపేతమైన చర్యలు ఈ రంగం పట్ల ప్రభుత్వానికి ఉన్న విజన్‌ను,చిత్తశుద్ధిని స్పష్టం చేస్తాయి.ఈ టెక్నాలజీ ద్వారా రాష్ట్రపాలనలో కూడా పారదర్శకతను, వేగాన్ని పెంచే అవకాశంఉంది. స్టార్టప్ సంస్కృతికి ఇది కొత్త ఊపిరి పోస్తుంది. తద్వారా స్థానిక యువత పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు అద్భుతమైన వేదిక లభిస్తుంది. మొత్తానికి, క్వాంటం, బయోఫౌండ్రీల స్థాపన ఆంధ్రప్రదేశ్‌ను రాబోయే దశాబ్దాల్లో ప్రపంచ పటంలో ఒక తిరుగులేని ఇన్నోవేషన్ సెంటర్‌గా నిలబెడుతుంది. ఇంతటి దూరదృష్టితో వ్యవహరిస్తున్న ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి బాటలు వేస్తుంది.

# అభివృద్ధి లక్ష్యాల సాధనకు విద్య కీలకం



డా. సునీల్ కుమార్ పోతన

విద్య అనేది మానవ హక్కు, ప్రజా ప్రయోజనం,ప్రజాబాధ్యత. పేదరికం నుండి బయటపడేందుకు విద్య ఒక నిచ్చెన. ఆశాజనకమైన భవిష్యత్తుకు మార్గాన్ని అందిస్తుంది. శాంతి, అభివృద్ధికి విద్య పాత్రను గుర్తిస్తూ జనవరి 24ని అంతర్జాతీయ విద్యా దినోత్సవంగా ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం ప్రకటించింది. విద్యా హక్కును మానవ హక్కుల సార్వత్రిక ప్రకటనలోని ఆర్టికల్26లో పొందుపరిచారు. ఉచిత, తప్పనిసరి ప్రాథమిక విద్యను అందరికీ అందించాలి.సెప్టెంబర్ 2015లో సుస్థిర అభివృద్ధి 2030 ఎజెండాను స్వీకరించినప్పుడు 17 లక్ష్యాల విజయానికి విద్య అవసరమని అంతర్జాతీయ సమాజం గుర్తించింది. ముఖ్యంగా సుస్థిర అభివృద్ధి లక్ష్యం 4 ప్రకారం 2030 నాటికి అందరికీ సమగ్రమైన,సమానమైన నాణ్యమైన విద్య ను అందించాలి.జీవితాంతం నేర్చుకునే అవకాశాలను ప్రోత్స హించాలి.పెరుగుతున్న ప్రపంచీకరణ, సాంకేతికత ఆధారిత ప్రపంచంలో అభివృద్ధి చెందడానికి అవసరమైన ప్రాథమిక నైపుణ్యాలతో యువకులను సన్నద్ధం చేయాలి. భారతదేశం లో, అక్షరాస్యత రేటు దశాబ్దాలుగా గణనీయమైన మెరుగు దలలను చూపించింది. కానీ, సవాళ్లు అలాగే ఉన్నాయి. ముఖ్యంగా విద్యా వనరులు, అవకాశాల సమాన పంపిణీలో అంతరాలు ఉన్నాయి. యువతకు సార్వత్రిక అక్షరాస్యత, సంఖ్యా సామర్థ్యాన్ని సాధించే మార్గం ప్రాంతీయ అసమాన తలు, సామాజిక,ఆర్థిక అంశాలు,లింగ ఆధారిత అడ్డంకులు వంటి అనేక సంక్లిష్టతలతో నిండి ఉంది. ఐక్యరాజ్యసమితి అంచనా ప్రకారం ప్రపంచవ్యాప్తంగా దాదాపు 244 మిలి యన్ల మంది పిల్లలు, కౌమారదశలో ఉన్నవారు పాఠశాలకు దూరంగా ఉన్నారు. 617మిలియన్ల మంది పిల్లలు, కౌమార దశలో ఉన్నవారు ప్రాథమిక గణితాన్ని చేయలేకపోతున్నారు. సబ్‌సహారా ఆఫ్రికాలో 40శాతం కంటే తక్కువ మంది బాలికలు లోయర్ సెకండరీ పాఠశాల పూర్తి చేస్తున్నారు. పాఠశాలకు దాదాపు నాలుగు మిలియన్ల మంది పిల్లలు, యువ శరణార్థులు దూరంగా ఉన్నారు. భారత జాతీయ గణాంక కార్యాలయం, గణాంకాలు కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ తాజా డేటా ప్రకారం భారతదేశంలో 15-24 సంవత్సరాల వయస్సు గల యువత అక్షరాస్యత రేటు గ్రామీణ ప్రాంతాల్లో 94.17శాతం,పట్టణప్రాంతాల్లో98.03 శాతంగా ఉంది. జాతీయ నమూనా సర్వే 2020-21 ప్రకారం భారతదేశంలో మొత్తం అక్షరాస్యతరేటు 74.04శాతం.



యువత అక్షరాస్యత రేటులో గణనీయమైన మెరుగుదల ఉంది. కానీ,లింగ అసమానతలు కొనసాగుతున్నాయి. పురుషుల అక్షరాస్యత 95.4 శాతం ఉండగా, స్త్రీ అక్షరాస్యత 92.6 శాతం ఉంది. రాష్ట్రాల వారీగా వైవిధ్యాలు కూడా స్పష్టంగా కనిపిస్తున్నాయి. జాతీయ సగటు గణనీయమైన ప్రాంతీయ వ్యత్యాసాలను సూచిస్తోంది. కేరళ, హిమాచల్ ప్రదేశ్,ఢిల్లీ వంటి రాష్ట్రాలు అక్షరాస్యత రేట్లను 100 శాతానికి దగ్గరగా నివేదిస్తున్నాయి. కేరళ (99శాతం), ఢిల్లీ (98 శాతం) వంటి రాష్ట్రాలు దాదాపు సార్వత్రిక అక్షరాస్యతను నివేదిస్తుండగా, భారతదేశంలోని ఈశాన్య, మధ్య ప్రాంతాలలోని బీహార్, ఉత్తరప్రదేశ్,మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాలు ఇప్పటికీ వారి యువ జనాభాలో తక్కువ అక్షరాస్యత రేటుతో ఇబ్బంది పడుతున్నాయి. అదనంగా షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, ఇతర వెనుకబడిన తరగతులు సహా అట్టడుగు వర్గాలలో అక్షరాస్యత స్థాయిలు జాతీయ సగటు కంటే తక్కువగా ఉన్నాయి. ఈ గణాంకాలు లోతుగా పాతుకుపోయిన సామాజిక, ఆర్థిక అసమానతలను ప్రతిబింబిస్తొన్నాయి. భారతదేశ విస్తారమైన భౌగోళిక, సామాజికఆర్థిక వైవిధ్యం విద్యలో గణనీయమైన ప్రాంతీయ అసమానతలకు దోహదం చేస్తుంది. పట్టణ ప్రాంతాల్లో, మెరుగైన మౌలిక సదుపాయాలు, నాణ్యమైన పాఠశాలలకు ప్రాప్యత,మరింత ప్రభావవంతమైన పాలన కారణంగా యువత అక్షరాస్యత రేటు సాపేక్షంగా ఎక్కువగా ఉంది. దీనికి విరుద్ధంగా, గ్రామీణ ప్రాంతాలు, ముఖ్యంగా మారుమూల, అభివృద్ధి చెందని ప్రాంతాలలో పేలవమైన పాఠశాల మౌలిక సదుపాయాలు,శిక్షణ పొందిన ఉపాధ్యాయులకు పరిమిత ప్రాప్యత, డిజిటల్ వనరుల కొరత వంటి సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. గ్రామీణ, మారుమూల ప్రాంతాలలో నాణ్యమైన విద్యను అందించే సవాలు రవాణా వంటి సమస్యలతో కూడుకున్నది. గణాంకాలు, కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ తాజా డేటా ప్రకారం గ్రామీణ యువతలో అక్షరాస్యత రేటు సుమారు 90శాతం, పట్టణ యువతలో ఇది దాదాపు 98 శాతం. భారతదేశంలో సార్వత్రిక యువత అక్షరాస్యతను సాధించడంలో అత్యంత ముఖ్యమైన సవాళ్లలో ఒకటి. సామాజిక, ఆర్థిక అంతరం. పేదరికం విద్యకు ఒక ముఖ్యమైన అవరోధంగా కొనసాగుతోంది. ఎందుకంటే అనేక కుటుంబాలు, ముఖ్యంగా గ్రామీణ, అట్టడుగు వర్గాలలో, పాఠశాల విద్యకు సంబంధించిన ఖర్చులను భరించలేవు. విద్య ఉచితంగా ఉన్నప్పటికీ, యూనిఫాంలు, పుస్తకాలు, రవాణా వంటివి పిల్లలను పాఠశాలకు పంపే పరోక్ష ఖర్చులు తక్కువ ఆదాయ కుటుంబాలకు భారమే.ఈ ఆర్థికభారం తరచుగా ముఖ్యంగా బాలికలు,వెనుకబడిన నేపథ్యాలనుండి వచ్చిన పిల్లలలో అధిక డ్రాపౌట్ రేట్లకు దారితీస్తుంది.సార్వత్రిక అక్షరాస్యతను సాధించడంలో లింగ అసమానతమరొక ప్రధాన సవాలు.ఇటీవలి సంవత్సరాలలోఅక్షరాస్యతలోలింగ అంతరం తగ్గినప్పటికీ, ముఖ్యంగా గ్రామీణ, సాంప్రదాయిక ప్రాంతాలలో బాలికలు ఇప్పటికీ విద్యకు గణనీయమైనఅడ్డంకులను ఎదుర్కొంటున్నారు. సామాజిక నిబంధనలు, బాల్య వివాహం, గృహ బాధ్యతలు, భద్రతాసమస్యలు అన్నీ బాలికలు తమ విద్యను పూర్తి చేయకుండా నిరోధిస్తున్నాయి. నేషనల్ శాంపిల్ సర్వేఆఫీస్ డేటా ప్రకారం, భారతదేశంలో యువతులలో అక్షరాస్యత రేటు దాదాపు 92శాతంఉండగా,

24-1Pg5.qxd:24-1Pg5.qxd 1/1/02 5:56 AM Page 1





# కేరళలో మార్పు అనివార్యం

- రాబోయే ఎన్నికలు రాష్ట్ర దిశను మారుస్తాయి
- మునిసిపల్ ఎన్నికల్లో బిజెపి విజయమే తార్కాణం
- ఎల్‌డిఎఫ్, యుడిఎఫ్‌ల అవినీతిని అంతం చేస్తాం
- శబరిమల పసిడి దొంగతనంపై విచారణ జరిపిస్తాం
- తిరువనంతపురం సభలో ప్రధాని మోడీ

**తిరువనంతపురం, జనవరి 23:** "కేరళలో ఎల్‌డిఎఫ్, యుడిఎఫ్ పక్షాలను మాత్రమే చూశారు. ఈ రెండు పక్షాలు వంతుల వారీగా కేరళను నాశనం చేశాయి. కానీ మూడవ పక్షం కూడా ఉంది. అది అభివృద్ధి, సుపరిపాలన పక్షం. అది బిజెపి పక్షం" అని ప్రధానమంత్రి నరేంద్రమోడీ పేర్కొన్నారు. కేరళలో మార్పు అనివార్యం. తిరువనంతపురం మునిసిపల్ ఎన్నికల్లో బిజెపి సాధించిన విషయాన్ని గుర్తుచేస్తూ, రాబోయే ఎన్నికలు కేరళ పరిస్థితిని, దిశను మారుస్తాయని మోడీ ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం తిరువనంతపురంలో నిర్వహించిన సభలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ మాట్లాడుతూ, కేరళలోని 'వామపక్ష వ్యవస్థ'పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఎల్‌డిఎఫ్, యుడిఎఫ్‌ల అవినీతిని బీజేపీ అంతం చేస్తుందని ఆయన అన్నారు, ఎల్‌డిఎఫ్, యుడిఎఫ్‌లపై అవినీతి, దుర్పరిపాలన, బుజ్జగింపు రాజకీయాల చూస్తూ పబ్బంగడుపుకుంటున్నాయని తీవ్రస్థాయిలో ఆరోపణలు గుప్పించారు. సిపిఎం నేతృత్వంలోని ఎల్‌డిఎఫ్, కాంగ్రెస్ నేతృత్వంలోని యుడిఎఫ్ కేరళలోని రెండు ప్రధాన కూటములు కాగా, క్షేత్రస్థాయిలో తన ఎదుగుదలతో ఉత్సాహంగా ఉన్న బిజెపి మూడవ ప్రత్యామ్నాయంగా ఆవిర్భవిస్తోందన్నారు. "ఎల్‌డిఎఫ్, యుడిఎఫ్‌లకు వేర్వేరు జెండాలు ఉన్నప్పటికీ, అజెండా ఒక్కటే. పూర్తి అవినీతి, సున్నా జవాబుదారీతనం. పూర్తి మతతత్వం, సున్నా బాధ్యత. ఐదు లేదా పదేళ్ల తర్వాత తాము అధికారంలోకి వస్తామని వారికి తెలుసు. ప్రభుత్వం మారుతుంది, కానీ వ్యవస్థ మారదు. ఇప్పుడు మీరు ప్రజల పక్షాన, అభివృద్ధి పక్షాన నిలబడే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలి. బిజెపి- ఎన్‌డిఎ అది చేసి చూపిస్తాయి" అని ప్రధాని మోడీ అన్నారు. కేరళ ఆకాంక్షలు స్పష్టంగా కనిపిస్తున్నాయని, రాష్ట్ర ప్రజలకు బిజెపిపై నమ్మకం ఉందని ఆయన అన్నారు. "కేరళ ప్రజలు బిజెపిపై అపారమైన నమ్మకం ఉంచి మాతో చేతులు కలిపారు. బిజెపి విజయం సాధారణమైనది కాదు; ఇది చారిత్రాత్మకమైనది, అపూర్వమైనది. తిరువనంతపురం కేరళలో బిజెపికి పునాది వేసింది. తిరువనంతపురంలో, బిజెపికి సేవ చేసే అవకాశాన్ని ఇచ్చారు" అని ఆయన అన్నారు. శబరిమల ఆలయంలో జరిగిన బంగారం దొంగతనంపై ప్రధాని మోడీ స్పందిస్తూ ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం ఆలయ సంప్రదాయాలను బలహీనపరుస్తోందని ఆరోపించారు, ఈ విషయంపై విచారణ జరిపించడం "మోడీ హామీ" అని పేర్కొన్నారు. కేరళకు కాంగ్రెస్ ద్రోహం చేసిందని ఆరోపిస్తూ, ఎన్‌డిఎ అధికారంలోకి వస్తే డబుల్ ఇంజిన్ ప్రభుత్వం వల్ల రాష్ట్రానికి ప్రయోజనం చేకూరుతుందని ఆయన అన్నారు. "కాంగ్రెస్ మావోయిస్టుల కంటే ఎక్కువ కమ్యూనిస్టుగా, ముస్లిం లీగ్ కంటే ఎక్కువ మతతత్వ పార్టీగా మారింది. ఈ పవిత్ర భూమిని వారి నుండి మనం కాపాడాలి" అని ప్రధాని మోడీ పిలుపునిచ్చారు. బిజెపిని అధికారంలోకి తీసుకురావాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, "కేరళకు కొత్త రాజకీయాలు అవసరం. రాబోయే 25 ఏళ్లలో, అభివృద్ధి చెందిన కేరళను నిర్మించడానికి బిజెపికి నిర్ణయాత్మకమైన తీర్పు అవసరం. ఇప్పుడు 'వికసిత కేరళం'కు సమయం ఆసన్న మైంది. ఇప్పుడు ఎన్‌డిఎ ప్రభుత్వానికి సమయం ఆసన్న మైంది,"అని ఆయన అన్నారు. ఇదిలా ఉండగా, జనసమూహంలో ఒక బాలుడు తన చిత్రపటాన్ని పట్టుకుని ఉండటాన్ని చూసి, దానిని తన తరపున స్వీకరించమని తన భద్రతా సిబ్బందిని కోరారు. ఆ చిత్రపటం వెనుక తన చిరునామా రాయమని ఆ బాలుడిని కోరి, అతనికి ఉత్తరం రాస్తానని హామీ ఇచ్చారు.



# కాశ్మీర్‌ను ముంచెత్తిన మంచువాన

## పర్యాటకులకు కనువిందుచేస్తున్న స్నోఫాల్


**శ్రీనగర్, జనవరి 23:** శీతాకాలం అంటే కశ్మీర్‌లో మంచు కురవాల్సిందే. కానీ గత మూడు నెలల నుంచి కశ్మీర్ లోయల్లో మంచు కురవలేదు. దీంతో అక్కడ టూరిజం ఇండస్ట్రీ దివాళా తీసింది. స్కీయింగ్‌కు గుల్మార్గ్ ఫేమస్. కానీ అక్కడ కొన్ని నెలల నుంచి మంచు ఆనవాళ్లే లేవు. హిమాలయాల్లో చాలా వరకు పర్వతాలు ఈ శీతాకాలంలో మంచు లేకుండానే దర్శనం ఇచ్చాయి. మంచు కరువుతో నిండిన ఆ ప్రాంతంలో రెండురోజులనుంచి పరిస్థితులు మారిపోయాయి. మధ్యప్రాచ్యం పరిణామాలతో అకస్మాత్తుగా ఇప్పుడు కశ్మీర్‌తో పాటు అనేక ప్రాంతాల్లో మంచు, వర్షం కురుస్తున్నది. దీంతో అనేక టూరిస్టు కేంద్రాలు ఇప్పుడు స్నోఫాల్‌తో ఆకట్టుకుంటున్నాయి. జమ్మూ జిల్లాలోని హిల్ రిసార్ట్ బటోట్ పట్టణంలో ఇవాళ భారీగా మంచు కురిసింది. హిమాచల్ ప్రదేశ్‌లోని షిమ్లాలో కూడా ఇవాళ మంచు భీకరంగా కురిసింది. జమ్మూకశ్మీర్‌లోని రాంబన్‌లో దట్టంగా మంచుపడింది. ధర్మశాలలో స్వల్ప స్థాయిలో వర్షం కురిసింది. కశ్మీర్‌లోని బదేర్వా వీధులన్నీ మంచుతో నిండిపోయాయి. అందాలతో కవ్వింపు చేసే ఈ ప్రాంతంలో చాన్నాళ్ల తర్వాత మంచు పడింది. దీంతో ఇక్కడ ఉష్ణోగ్రతలు కూడా పడిపోయాయి. కొండ ప్రాంతాలకు వెళ్లే వారి కోసం బదేర్వా పోలీసులు హెల్ప్‌లైన్ నెంబర్లు జారీ చేశారు. మూడు నెలల తర్వాత దోడాలోని కొండ, లోయ ప్రాంతాల్లో మంచుపడినట్లు స్థానికులు చెబుతున్నారు. ఎంతోకాలం ఎదురుచూసిన స్నో రావడంతో స్థానికులు సంతోషపడ్డారు. బుద్గాం జిల్లాలోనూ తాజాగా మంచు కురిసింది. అనంతనాగ్ జిల్లాలో కూడా ఫ్రేష్‌గా స్నోఫాల్ నమోదు అయ్యింది. దీంతో అక్కడ ల్యాండ్‌స్కేప్ మారిపోయింది. షిమ్లాతో పాటు చంబా, కులు, లాహుల్, స్పిటి, కంగ్రా ప్రాంతాల్లో మంచు కురిసింది. రియాసీ ప్రాంతంలో కూడా మంచు పడింది. పవిత్ర వైష్ణవోదేవి క్షేత్రం ఇప్పుడు స్నోతో నిండిపోయింది. దీంతో త్రికూట పర్వతం ఆకర్షణీయంగా కనిపిస్తున్నది. యాత్రికులు తమ ట్రిప్‌ను ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు. ఉత్తరాది రాష్ట్రాలను మంచు వర్షం కురిపిస్తుంటే దేశరాజధాని నగరం ఢిల్లీలో వర్షం కురిసింది. నరేలా, బవానా, అలిపుర్, బురారి, ఖాంజావాలా, రోహిణి, బద్లీ, మోడల్ టౌన్, ఆజాద్‌పూర్, పీతంపుర, ముండ్కా, పశ్చిమ్, విహార్, పంజాబీ బాగ్, రాజౌరి గార్డెన్, జాఫర్‌పుర్, నజాఫ్‌ఘర్, ద్వారక ప్రాంతాల్లో వర్షం పడనున్నది. అతిశీతల గాలులు కూడా వీయనున్నాయి. వర్షం వల్ల ఢిల్లీతో పాటు సమీప ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు మరింత పడిపోనున్నాయి. తెల్లవారుఝామునుంచి కూడా ఒక మోస్తరు వర్షం కురిసినట్లు వాతావరణశాఖ ప్రకటించింది.

# జపాన్ పార్లమెంటు రద్దు

## ముందస్తు ఎన్నికలకు ప్రధాని తకాయిచీ ఎల్డీపి పార్టీ!

**టోక్యో,జనవరి 23:** జపాన్‌ప్రధాని సానే తకాయిచీ పార్లమెంటు దిగువసభను రద్దుచేసారు. శుక్రవారం ఆమె రద్దుచేస్తున్నట్లు ప్రకటించడంతో ఫిబ్రవరి 8వ తేదీనే పార్లమెంటు ముందస్తు ఎన్నికలకు జపాన్ వెళుతోంది. ఇటీవలి కాలంలో సంభవించిన భారీ నష్టాలనుంచి రికవరీ కావడం, మరోపక్క ఆమె పాపులారిటీని అదేస్థాయిలో కొనసాగిస్తూ ప్రజల్లో పట్టును మెరుగుపరుచుకునేందుకు ముందస్తు ఎన్నికలకు వస్తున్నట్లు తెలుస్తోంది. జపాన్ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం సతమతం అవుతోంది. దీనికితోడు నిత్యావసరాల ధరలు కూడా భారీగాపెరిగాయి. గత ఏడాది అక్టోబరులోనే సానే తకాయిచి జపాన్ మొదటిమహిళాప్రధానమంత్రిగా ఎన్నికయ్యారు. కేవలంమూడునెలలు మాత్రమే ఆమె ప్రధానిగా కొనసాగారు. అయితే ఆమెకు ప్రజల్లోను, రాజకీయపార్టీల్లోకూడా 70శాతం ఆమోదం లభించింది. తకాయిచి లిబరల్ డెమొక్రటిక్‌పార్టీ ఇకపై కొన్ని అవినీతి కుంభకోణాలు కూడా ఎదుర్కోనాల్సి వస్తోంది. వివాదాస్పదమైన యూనిఫికేషన్ చర్చ్ పరంగా పార్టీకి ఉన్న సంబంధాలపై విమర్శలు హోరెత్తాయి. విపక్ష పార్టీలనుంచి అధికార ఎల్డీపీకి ఇదే పెద్ద సమస్యగా ఎదురవుతుందని రాజకీయ పండితులు చెపుతున్నారు. అలాగే తైవాన్‌పై చైనా అనుసరిస్తున్న వైఖరిపై తకాయిచి ప్రతికూల వ్యాఖ్యలుచేసారు. అప్పటినుంచి కూడా చైనాతో శతృత్వం ఎదుర్కొంటూనే ఉన్నారు. అలాగే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ రక్షణ వ్యయం పెంచాలన్న ఒత్తిడి తెస్తున్నారు. ఎందుకంటే అమెరికాతోపాటు చైనా కూడా ఆసియా పసిఫిక్‌ప్రాంతంలో రక్షణ వ్యయాన్ని మరింతగా పెంచుతున్నందున జపాన్‌కూడా పెంచాలని ట్రంప్ ఒత్తిడిని పెంచారు. ఈ ప్రాంతంలో ఆధిపత్యం కోసం ఇపుడు చైనా, అమెరికాలు పోటీపడుతున్న సంగతి తెలిసిందే. 465 మంది సభ్యులున్న దిగువసభ ఎన్నికలకోసం 12 రోజులు ప్రచార గడువు ఉంది. మంగళవారం నుంచి పార్టీప్రచారం చేస్తుంది. హౌస్ స్పీకర్ ఫుకుషిరో నుకాగా పార్లమెంటును రద్దుచేసినట్లుప్రకటించిన వెంటనే ఎంపిలు లేచి నిలుచుని లాంగ్‌లివ్ అంటూ మూడుసార్లు నినాదాలుచేసారు.

# నేతాజీ అస్థికలు తెచ్చేందుకు భారతీయులు మద్దతివ్వండి!



## నేతాజీ కుమార్తె అనితాబోస్ విజ్ఞప్తి

**న్యూఢిల్లీ, జనవరి 23:** స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోసు 129వ జయంతిని ఇవాళ జరుపుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఆయన కుమార్తె అనితా బోసు ఓ డిమాండ్ చేశారు. టోక్యోలోని రెంకోజీ ఆలయంలో ఉన్న సుభాష్ చంద్రబోసు అస్తికలను తీసుకువచ్చేందుకు భారతీయులు మద్దతు ఇవ్వాలని ఆమె కోరారు. భారత స్వాతంత్ర్యం కోసం పోరాడిన నేతాజీ ఎక్కువ కాలం దేశం బయటే ఉన్నట్లు అనితా తెలిపారు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో సింగపూర్‌లో ఉన్న నేతాజీ తైపేయిలో జరిగిన విమాన ప్రమాదంలో మరణించినట్లు భావిస్తున్నారు. అయితే ఆయన అస్తికలను జపాన్‌కు తీసుకెళ్లినట్లు అనుమానిస్తున్నారు. కనీసం ప్రాణాలు పోయిన తర్వాత అయినా నేతాజీ సుభాష్ చంద్రబోసుకు మరణానంతర గౌరవం దక్కాలని అనిత అభిప్రాయపడ్డారు. సక్రమ రీతిలో అంతిమ సంస్కారాలు నిర్వహించేందుకు ఆ అస్తికలను ఇండియాకు తీసుకురావాలని ఆమె కోరారు. జర్మనీలో ఉంటున్న నేతాజీ కుమార్తె ఓ స్టేట్మెంట్ రిలీజ్ చేశారు. మరణానంతర గౌరవం దక్కేందుకు భారతీయులు నేతాజీ అస్తికల కోసం పోరాటం చేయాలని ఆమె అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# కెనడా ఆహ్వానాన్ని వెనక్కి తీసుకున్న అమెరికా

**దావోస్, జనవరి 23:** గాజా శాంతి మండలిలో చేరాలంటూ కెనడాకు పంపిన ఆహ్వానాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెనక్కి తీసుకున్నారు. తన నిర్ణయాన్ని ట్రంప్ తన సొంత సోషల్ మీడియా ట్రూత్‌లో వెల్లడించారు. ఇప్పటివరకు ఏర్పడిన ప్రతిష్ఠాత్మక బోర్డులలో గాజా శాంతి మండలి కూడా ఒకటని ట్రంప్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. కెనడా ప్రధాని మార్క్ కార్నీ దావోస్ వేదికగా అమెరికా గ్రీన్‌లాండ్ సుంకాలను వ్యతిరేకించడంతో ట్రంప్ ఈ ఆహ్వానాన్ని ఉపసంహరించుకున్నారు. దావోస్‌లో జరిగిన సమావేశంలో మార్క్ కార్నీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అమెరికా ఆధిపత్యంలో ప్రపంచం పరివర్తన దిశగా కాకుండా విచ్ఛిన్నం వైపు పయనిస్తోందని ఆయన అన్నారు. ఒకప్పుడు భాగస్వామ్య దేశాల శ్రేయస్సు కోసం చేసుకున్న ఆర్థిక ఒప్పందాలను ఇప్పుడు అగ్రస్థానంలో ఉన్న దేశం ఆయుధంగా ఉపయోగించుకుంటోందని విమర్శించారు. బలవంతులు తమ సొంత ప్రయోజనాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆయన ఆరోపించారు. అందులో భాగంగానే ఇష్టానుసారంగా వాణిజ్య నియమాలను అమలు చేస్తున్నారని ఆయన విమర్శించారు.



## దివ్యాంగులకోటా వైద్యసీటు కోసం పాదం నరుక్కున్న యువకుడు

**జౌన్‌పూర్(యుపి),జనవరి 23:** డాక్టర్‌ని కావాలని కలలుకనే విద్యార్థి ఒకరు దివ్యాంగుల కోటాలో సీటు సాధించాలని ఏకంగా తన పాదాన్నే నరుక్కున్నాడు. నీట్‌ప్రవేశపరీక్ష రాసి విఫలం కావడంతో దివ్యాంగుల కోటాలో తేలిగ్గా సీటు పొందవచ్చని భావించి ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. అయితే ఆతడి ప్రయత్నం బెడిసికొట్టి పోలీసు కేసును ఎదుర్కొంటున్నాడు. యుపిలోని జౌన్‌పూర్‌కుచెందిన సూరజ్‌భాస్కర్ అనే 20 ఏళ్ల విద్యార్థి తీవ్రంగా గాయపడి ఆసుపత్రికి చేరాడు. గుర్తు తెలియని వ్యక్తులు దాడిచేసి పారిపోయారని పాదం తెగిపోయి అపస్మారక స్థితికి వెళ్లిపోయాడని ఆతడి సోదరుడు స్థానిక పోలీసులకు ఫిర్యాదుచేసాడు.

## ప్రభుత్వరంగ బీమాసంస్థలు, నాబార్డు సంస్థల

# ఉద్యోగులకు వేతనం పెంపు

## ఆర్బీఐ రిటైర్డ్ ఉద్యోగులకు కూడా పింఛన్‌పెంపు

## 46వేలమందికిపైగా ఉద్యోగులకు బెనిఫిట్.. ఆర్థికశాఖ ఆమోదం

**న్యూఢిల్లీ,జనవరి 23:** ప్రభుత్వరంగ బీమా కంపెనీలు, నాబార్డు సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం వేతన రివిజన్‌ను ప్రకటించింది. వీరితోపాటే రిజర్వుబ్యాంకు, నాబార్డులోని రిటైర్ అయిన ఉద్యోగులకు కూడా పింఛన్ రివిజన్‌చేసేందుకు ఆమోదం తెలిపింది. ప్రభుత్వరంగ బీమాసంస్థల్లోని ఉద్యోగులకు ఈ వేతన సవరణ అమలు 2022 ఆగస్టు ఒకటినుంచి వర్తింపచేస్తోంది. మొత్తంగా వేతన పెంపు 12.41శాతంగాను 14శాతం వరకూ ఉంటుంది. ప్రస్తుతం ఉన్న మూల వేతనం, కరువుభత్యాలపై ఈ శాతం వర్తిస్తుంది. దీనివల్ల 43,247 మంది ప్రభుత్వరంగ జనరల్ బీమా ఉద్యోగులకు ఎంతోమేలు జరుగుతుంది. అలాగే ఎన్పీఎస్ కంట్రిబ్యూషన్ పదినుంచి 14శాతానికి పెంచింది. దీనివల్ల ఉద్యోగులకు మంచి భవిష్యత్తు కలుగుతుందని, 2020 ఏప్రిల్ ఒకటవతేదీనుంచి ఈ వర్తింపు అమలవుతుందని వెల్లడించింది. ఇక కుటుంబ పింఛన్ రివిజన్‌ను ఏకీకృత రేట్ 30శాతంగా ఉంచింది. అధికార గజిట్‌లో ప్రచురించిన తేదీనుంచి ఈ పింఛన్ వర్తింపు అమలవుతుంది. దీనివల్ల 14,615 మంది కుటుంబ పింఛన్‌దారులకు మేలుజరుగుతుంది. ప్రస్తుతం 15,582 మంది కుటుంబపింఛన్ పొందుతున్నవారున్నారు. ప్రభుత్వరంగ బీమా సంస్థల్లో నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ, న్యూ ఇండియా అస్యూరెన్స్ కంపెనీ, ఓరియంటల్ బీమా కంపెనీ, యునైటెడ్ బీమా కంపెనీ, జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, వ్యవసాయ బీమా కంపెనీలు ఉన్నాయి. ఇక నాబార్డు ఉద్యోగులకు 2022 నవంబరు ఒకటవతేదీనుంచి కొత్తవేతన సవరణ అమలవుతుంది. జీతాలు, భత్యాలు 20శాతం వరకూ గ్రూప్ ఎ, బి సి కేటగిరీ ఉద్యోగులందరికీ వర్తిస్తుంది. సుమారు 3800మందికిపైగా ప్రస్తుత, మాజీ ఉద్యోగులకు ప్రయోజనం కలుగుతుంది. ఇక బేసిక్ పింఛన్, కుటుంబపింఛన్‌పరంగా నాబార్డు రిటైర్ ఉద్యోగులకు 2017 నవంబరు 1వ తేదీకి ముందు రిటైర్ అయినవారిని ఇపుడు ఆర్బీఐ, నాబార్డు మాజీ ఉద్యోగులతో సమానంగా పరిగణిస్తారు. ఇక రిజర్వుబ్యాంకు రిటైర్డ్ ఉద్యోగులకు కూడా పింఛన్ సవరణలుచేసింది. కుటుంబ పింఛన్ బేసిక్ పింఛన్‌పై 10శాతం పెరిగింది. వీటితోపాటు కరువుభత్యం కూడా ఉంటుంది. 2022 నవంబరు 1వ తేదీనుంచి ఈ పెంపు అమలవుతుంది. ఈ పెంపు మొత్తం 30,769 మందికి లబ్ధిచేకూరుతుంది. వీరిలో 22,580 మంది పింఛన్‌దారులు, 8189 మంది కుటుంబపింఛన్‌దారులు కూడా ఉన్నారు. ఈ వేతన సవరణలవల్ల మొత్తంగా 46,322 మంది ఉద్యోగులకు మేలు జరుగుతోంది. 23,570 మంది పెన్షనర్లు, 23,260 మంది కుటుంబ పెన్షనర్లు కూడా ఈ వేతన సవరణతో భారీ ప్రయోజనం పొందుతున్నట్లుత ఆర్థిక మంత్రిత్వశాఖ ప్రకటించింది.

# సంక్షిప్తంగా..

## మిన్నెసోటాలో ఐదేళ్ల బాలుడి అరెస్టు



**సెయింట్‌పాల్‌సిటీ, జనవరి 23:** అమెరికాలో ఐదేళ్ల బాలుడిని ఇమ్మి గ్రేషన్ అధికారులు అదుపులోకి తీసుకోవడం తీవ్ర వివాదాస్పదంగా మారింది. మిన్నెసోటా రాష్ట్రంలో ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్ మెంట్ ఏజెంట్లు ఈ చర్యకు పాల్పడగా, ఈ ఘటనపై రాజకీయంగా పెద్ద దుమారం రేగింది. బాలుడిని ఎరగా వాడుకున్నారని పాఠశాల అధికారులు ఆరోపిస్తుండగా, డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీ (డిహెచ్‌ఎస్) ఈ ఆరోపణలను ఖండించింది. ఈ ఘటనపై అమెరికా మాజీ ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. లియామ్ రామోస్ ఇంకా పసివాడు. అతడిని ఐస్ ఏజెంట్లు ఎరగా వాడటం దారుణం. ఇది నన్ను తీవ్ర ఆవేదనకు గురిచేసిందని ఆమె అన్నారు. అయితే, ఈ ఆపరేషన్‌ను ప్రస్తుత ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ సమర్థించారు.

## యావజ్జీవ శిక్ష.. ఖైదీల ప్రేమ పెళ్లి



**జైపూర్; జనవరి 23:** రాజస్థాన్‌లో రెండు సంచలన హత్య కేసుల్లో యావజ్జీవ శిక్ష అనుభవిస్తున్న ఇద్దరు ఖైదీలు పెళ్లితో ఒక్కటవుతున్నారు. జైపూర్‌లోని ఓపెన్ జైల్లో వీరిద్దరి మధ్య ప్రేమ చిగురించగా, పెళ్లి చేసుకునేందుకు కోర్టు అనుమతితో పెరోల్‌పై బయటకు వచ్చారు. అల్వార్ జిల్లా బరోడామేవ్‌లో ఇవాళ వీరి వివాహం జరగనుంది. హనీట్రాప్ చేసి దుష్యంత్ శర్మ అనే వ్యక్తిని హత్య చేసిన కేసులో ప్రియ సేథ్ (33) యావజ్జీవ శిక్ష అనుభవిస్తోంది. మరోవైపు 2017లో అల్వార్‌లో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురిని దారుణంగా హత్య చేసిన కేసులో హనుమాన్ ప్రసాద్ అలియాస్ జాక్ (32) జీవిత ఖైదీగా ఉన్నాడు. వీరిద్దరినీ ఏడాది క్రితం జైపూర్ సెంట్రల్ జైల్ నుంచి సంగనేర్‌లోని ఓపెన్ జైలుకు మార్చారు. ఓపెన్ జైల్లో వీరి మధ్య పరిచయం ఏర్పడి, ఆరు నెలల క్రితం అది ప్రేమగా మారింది. గత నాలుగు నెలలుగా జైలు ప్రాంగణంలోనే ఇద్దరూ సహజీవనం చేస్తున్నట్లు సమాచారం.

## చీలిపోనున్న ఆఫ్రికా ఖండం!

**న్యూఢిల్లీ,జనవరి 23:** ప్రపంచ పటాన్ని శాశ్వతంగా మార్చివేసేలా ఆఫ్రికా ఖండం చీలిపోతున్నది. తూర్పు ఆఫ్రికాలో భౌగోళిక మార్పులు వేగంగా సంభవిస్తున్నాయి. టెక్టానిక్ ప్లేట్ల (భూమి ఫలకాల) కదలికల వల్ల ఆఫ్రికా ఖండం చీలిపోయి అక్కడ కొత్తగా మరో మహా సముద్రం ఏర్పడబోతున్నట్టు ఇప్పటికే శాస్త్రవేత్తలు ఓ అంచనాకు వచ్చారు. వారు ఊహించిన దాని కంటే వేగం గా ఈ పరిణామం జరుగుతున్నట్టు శాస్త్రవేత్తల అధ్యయనంలో తేలింది. రానున్న 50 లక్షల ఏండ్ల నుంచి కోటి సంవత్సరాల్లో ఈ ప్రక్రియ పూర్తయ్యి భూగోళంపై ఆరవ మహాసముద్రం ఆవిర్భవించే అవకాశం ఉన్నట్టు నాసా, అమెరికా జియోలాజికల్ సర్వే, యూనివర్సిటీ ఆఫ్ రోచెస్టర్ పరిశోధకుల బృందం వెల్లడించింది. ప్రస్తుతం భూమిపై పసిఫిక్, అట్లాంటిక్, హిందూ, ఆర్కిటిక్, దక్షిణ మహా సముద్రాలు ఉన్నాయి.

## ఖలిస్థాన్ నేత పన్ను విడియోతో దేశరాజధానిలో హై అలర్ట్!

**న్యూఢిల్లీ,జనవరి 23:** దేశ రాజధానిలో గణతంత్ర దినోత్సవ వేడుకలు సమీపిస్తున్న తరుణంలో శాంతి, భద్రతలకు విఘాతం కలిగించేలా బెదిరింపులకు పాల్పడుతున్న ఖలిస్థానీ ఉగ్రవాదిపై ఢిల్లీ పోలీసులు యాక్షన్ తీసుకున్నారు. ముఖ్యంగా భారత సార్వభౌమత్వానికి భంగం కలిగించేలా వ్యవహరిస్తున్న సిక్కు ఫర్ జస్టిస్ (ఎస్ఎఫ్‌జె) నేత గురుపత్వంత్ సింగ్ పన్నూపై ఢిల్లీ పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. అసలు గొడవ పన్నూ సోషల్ మీడియా వేదికగా విడుదల చేసిన ఓ ఆడియోతో మొదలైంది. ఢిల్లీలోని రోహిణి, దాబ్రి వంటి ప్రాంతాల్లో తమ స్లీపర్ సెల్స్ ద్వారా ఖలిస్థానీ అనుకూల పోస్టర్లు అతికించామని పన్నూన్ ప్రగల్భాలు పలికాడు. పోలీసులు ఆ ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీ చేయగా ఎక్కడా అలాంటి పోస్టర్లు కనిపించలేదు. కేవలం భయాందోళనలు సృష్టించేందుకే అతడిలా చేశాడని గుర్తించిన అధికారులు అతడిపై చర్యలకు దిగారు. ఈక్రమంలోనే భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్లు 196, 197, 152, 61 కింద అతనిపై కేసులు నమోదు చేశారు. ఒకవైపు భారత్‌లో బెదిరింపులు చేస్తూనే మరోవైపు అంతర్జాతీయంగా భారత రాయబార కార్యాలయాలే లక్ష్యంగా ఖలిస్థానీ శక్తులు రెచ్చిపోతున్నాయి. జనవరి 22వ తేదీన క్రొయేషియా రాజధాని జాగ్రెబ్‌లోని భారత రాయబార కార్యాలయంలోకి కొందరు ఖలిస్థానీ మద్దతుదారులు అక్రమంగా చొరబడి భారత జాతీయ పతాకాన్ని తొలగించి, అక్కడ ఖలిస్థానీ జెండాను ఎగురవేసేందుకు ప్రయత్నించారు.

## భోజ్‌శాలలో సరస్వతీపూజలు! అదే సమయంలో ముస్లింల ప్రార్థనలు



**ఇండోర్, జనవరి 23:** సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారమే ఇవాళ మధ్యప్రదేశ్‌లోని దార్ జిల్లాలో ఉన్న 11వ శతాబ్ధం నాటి భోజ్‌శాల కమల్ మోలా మసీదు కాంప్లెక్స్‌లో వసంత పంచమి పూజలు నిర్వహించారు. భారీ భద్రత మధ్య పూజా కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. భక్తులు భారీ సంఖ్యలో ఆ పూజలో పాల్గొన్నారు. సుమారు 8 వేల మంది పోలీసు, పారామిలిటరీ భద్రత ఏర్పాటు చేశారు. వివాదస్పదమైన భోజ్‌శాలకమల్ మోలా మసీదులో హిందువులు శుక్రవారం రోజు మొత్తం సరస్వతీ దేవి పూజలు చేసుకోవచ్చు అని గురువారం సుప్రీంకోర్టు తన ఆదేశాల్లో పేర్కొన్నది. అయితే మధ్యాహ్నం వేళలో ముస్లింలు కూడా ప్రార్థనలు చేసుకోవచ్చు అని కోర్టు తీర్పు చెప్పిన విషయం తెలిసిందే. భోజ్ ఉత్సవ కమిటీ ఇవాళ సరస్వతీదేవి విగ్రహాన్ని ప్రతిష్టించిన ప్రత్యేక పూజలు చేశారు. వేదిక మంత్రాల మధ్య అఖండ పూజ నిర్వహించారు. భారీ భద్రత మధ్య పూజలు సజావుగా సాగుతున్నాయని జిల్లా మెజిస్ట్రేట్ ప్రియాంక్ మిశ్రా తెలిపారు.

## కలుషిత నీటితో 24 మందికి అస్వస్థత

**భోపాల్,జనవరి 23:** కలుషిత తాగునీటి కారణంగా 24 మంది అస్వస్థత చెందారు. వీరిలో పిల్లలు కూడా ఉన్నారు. కలుషిత నీరు తాగడంతో కామెర్ల బారినపడి ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. కలుషిత తాగు నీటి వల్ల 25 మంది మరణించిన మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ జిల్లాలోనే ఈ సంఘటన జరిగింది. తాజాగా ఆ జిల్లాలోని ఎమ్హౌ ప్రాంతంలో కలుషిత నీరు తాగిన కారణంగా పిల్లలతో సహా సుమారు 24 మంది అనారోగ్యం పాలయ్యారు. కామెర్ల బారిన పడ్డారు. గురువారం రాత్రి పట్టీ బజార్, చందర్ మార్గ్ ప్రాంతాల్లో కామెర్ల కేసులు వెలుగులోకి వచ్చాయి.

పిల్లలతో సహా పలువురు అనారోగ్యానికి గురయ్యారు. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

మోతీ మహల్ ప్రాంతంలో పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంది.

24-1Pg6exHMNWJQE.qxd:24-1Pg6exHMNWJQE.qxd 1/1/02 6:03 AM Page 1





# రాజధాని రెండో దశ విస్తరణకు మాస్టర్ ప్లాన్

## రూపకల్పన కోసం కన్సల్టెంట్స్, బిడ్ దాఖలుకు ఫిబ్రవరి 6 వరకు గడువు

విజయవాడ, జనవరి 23 ప్రభాతవార్త ప్రతినిధి: రాజధాని అమరావతి రెండవ దశ సమీకృత మాస్టర్‌ప్లాన్ రూపకల్పన్త కోసం కన్సల్టెంట్‌ను నియమించేందుకు రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (సీఆర్డీఏ(క్రడా)) టెండర్లను ఆహ్వానించింది. అమరావతి విస్తరణ ప్రణాళికలో భాగంగా ప్రభుత్వం ఇటీవల ఫేజ్2 భూ సమీకరణ ప్రక్రియను ప్రారంభించింది. తొలి దశలో సింగపూర్‌కు చెందిన సుర్బానా జురాంగ్ సంస్థ 217 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణానికి మాస్టర్‌ప్లాన్‌ను సిద్ధం చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అభ్యర్థన మేరకు సింగపూర్ ప్రభుత్వం మాస్టర్‌ప్లాన్ తయారీ బాధ్యతను ఆ సంస్థలకు అప్పగించింది.

ఇప్పుడు రాజధాని విస్తరణ కోసం మాస్టర్‌ప్లాన్ రూపకల్పనకు సీఆర్డీఏ (రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ) అంతర్జాతీయ బిడ్‌లు ఆహ్వానిస్తూ నోటిఫికేషన్ జారీ చేసింది. సుర్బానా జురాంగ్ సంస్థ కూడా బిడ్ దాఖలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నట్లు చెబుతున్నారు. బిడ్‌ల దాఖలుకు ఫిబ్రవరి 6 వరకు గడువు ఉంది. సుర్బానా నుంచి జురాంగ్ అమరావతి తొలిదశ కోసం సమగ్ర ప్రణాళిక (స్పేషియల్ ప్లాన్), మౌలిక వసతుల అభివృద్ధి ప్రణాళిక (ఇన్‌ఫ్రా ప్లాన్) సిద్ధం చేసింది. ఏ ప్రాంతంలో ఎలాంటి అభివృద్ధి జరగాలి, ఏ సంస్థలు ఎక్కడ ఉండాలి అనే వివరాలను ఈ ప్రణాళికలో పొందు పరిచింది. 2వ దశ మాస్టర్‌ప్లాన్ రూపకల్పనలో భాగంగా కన్సల్టెన్సీ సంస్థ స్పేషియల్, ఇన్‌ఫ్రా ప్లాన్‌తో పాటు ఆర్థిక ప్రణాళికను రూపొందించే బాధ్యతను కలిగి ఉంది. రాజధాని విస్తరణ ప్రణాళికలో ప్రభుత్వ భూములతో సహా మొత్తం 7 గ్రామాల పరిధిలో 20,494 ఎకరాలు ఉంది. వాటిలో అంతర్జాతీయ క్రీడా నగరం, రైల్వేలైన్, రైల్వే స్టేషన్, అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు వంటి ప్రాజెక్టులను ప్లాన్ చేస్తున్నారు. అంతర్జాతీయ విమానాశ్రయం, స్మార్ట్ పరిశ్రమలు వంటి ప్రాజెక్టుల కోసం రాబోయే రోజుల్లో మరింత భూమి సమీకరించే అవకాశం ఉంది. ఈ అంశాలు అన్నింటినీ దృష్టిలో ఉంచుకుని రాజధాని 2వ దశ మాస్టర్ ప్లాన్ రూపొందిస్తారని సమాచారం.

మరోవైపు ఇదిలా ఉండగా ఎపి రాజధానిగా అమరావతి చట్టబద్ధతకు రంగం సిద్ధం అవుతోంది. కేబినెట్ ఆమోదం తర్వాత పార్లమెంటులో బిల్లు ప్రవేశ పెట్టేందుకు కేంద్రం సిద్ధమైనట్లు తెలిసింది. 10 ఏళ్ల పాటు 2 రాష్ట్రాలకు రాజధానిగా ఉన్న హైదరాబాద్ గడువు 2024 జూన్ 2తో ముగిసింది. రాజధానిగా అమరావతిని ప్రకటించాలని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం నివేదించింది. ఈ పార్లమెంటు సమావేశంలో ఆ మేరకు బిల్లు ప్రవేశపెట్టే అవకాశం ఉంది.

# సేఫ్ డ్రైవ్... సేవ్ లైఫ్

## ● హెల్మెట్ ప్రాణానికి కవచం లాంటిది: ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ



విజయవాడ, జనవరి 23 ప్రభాతవార్త ప్రతినిధి: ద్విచక్ర వాహన చోదకుల ప్రాణాలకు హెల్మెట్ రక్షణ కవచం లాంటిదని హెల్మెట్ ధరించి వాహనం నడిపి సురక్షితంగా గమ్యానికి చేరుకోవాలని ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీ శ వాహన చోదకులకు సూచించారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లా రవాణా, పోలీసు శాఖల అధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన మహిళల బైక్ ర్యాలీని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీ శ కలెక్టరేట్ వద్ద నుండి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలలో హెల్మెట్ ధరించి వాహనాలను నడపడంపై పూర్తి అవగాహన కల్పించేందుకు బైక్ ర్యాలీని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జరుగుతున్న రోడ్డు ప్రమాదాలలో ఎక్కువ శాతం వాహనాలు నిరక్ష్యంగా నడవడం, ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించడం వలన జరుగు తున్నట్లు నివేదికలు తెలియజేస్తున్నాయన్నారు. ముఖ్యంగా హెల్మెట్ లేకుండా బైక్ నడపడం సురక్షి తం కాదన్నారు. హెల్మెట్ ద్విచక్ర వాహనదారుల ప్రాణాలకు రక్షణ కవచం లాంటిదనే విషయాన్ని ప్రతి ఒక్కరిలో గుర్తించేలా అవగాహన కల్పించే మరణాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీ శ కోరారు. డిసిపి ఎస్‌కె హసీనా బేగం మాట్లాడుతూ కార్లు ద్విచక్ర వాహనాలు నడిపే వాహన చోదకులు సీటు బెల్టు హెల్మెట్ తప్పక ధరించి వాహనాలను నడపాలన్నారు. మహిళా బైక్ హెల్మెట్ ర్యాలీలో ఎసిపి వంశీధర్ గౌడ్, ఆర్టీఓలు ఆర్ ప్రవీణ్, కె. వెంకటేశ్వరరావు, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు ఎండి అలీ, కె. శివరాం గౌడ్, ఎ.ఉదయ్ శివప్రసాద్, సిహెచ్ గీతాంజలి, కెబిఎన్ కళాశాల ఏవో నారాయణ రావు, పలువురు మహిళాలు పాల్గొన్నారు.



దావోస్‌లో ప్రతినిధులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

# పెట్టుబడుల స్వర్గధామం ఎపి

## దావోస్ పర్యటన విజయవంతం: సుధీర్‌రెడ్డి

శ్రీకాళహస్తి, జనవరి 23 ప్రభాతవార్త: ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటి మంత్రి లోకేస్ దావోస్ పర్యటన విజయవంతమైందని, రాబోవు రోజుల్లో ఆంధ్రప్రదేశ్ పెట్టుబడిదారులకు స్వర్గధామం కాగలదని శ్రీకాళహస్తి శాసన సభ్యుడు సుధీర్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ గ్లోబల్ ప్రస్థానంలో పాల్గొనటం తనకు గర్వకారణంగా ఉందన్నారు. రాష్ట్రానికి భారీ పెట్టుబడులు ఆకర్షించే క్రమంలో తాను కూడా ప్రపంచస్థాయి పారిశ్రామిక వెత్తలను ఆకర్షించేందుకు జరిగిన చర్చల్లో పాల్గొన్నానన్నారు. ఆమెరికాకు చెందిన బిజినెస్ టైకూన్ రాజ్ మంతెన సిఎంఆర్ రాజు, గ్రీన్‌కో ప్రతినిధి అనిల్ చలమలశెట్టి అమర్‌రాజా, రిచ్‌మండ్ సిల్క్స్ వంటి వారిని కలసి చర్చించినట్లు సుధీర్‌రెడ్డి వివరించారు. ముఖ్యమంత్రి దూరదృష్టితో కూడిన నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ మళ్ళీ గ్లోబల్ ఇన్వెస్టిమెంట్ హబ్‌గా అవతరించబోతోందని ఈ అంతర్జాతీయ వేదిక ద్వారా లభించే పెట్టుబడులతో శ్రీకాళహస్తిలో పరిశ్రమలతో పాటు యువతకు ఉపాధి కల్పించే అవకాశం ఉందని వివరించారు. ఇది ఎంతో మహోన్నతమైన పర్యటన అన్నారు. ఇతర రాష్ట్రాల ప్రతినిధులు కూడా హాజరైనప్పటికి మన నాయకుడు చంద్రబాబు నాయుడు పారిశ్రామికవెత్తలను ఆకర్షించినంతగా ఎవరూ అకర్షించలేదన్నారు. ఈ సమావేశంలో కేంద్ర మంత్రి రామమోహన్ నాయుడు, ఎంపి సిఎం రమేష్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, అసోం సిఎం హేమంత్ బిస్వా శర్మ, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ కూడా హాజరయ్యారన్నారు. కానీ మన రాష్ట్రం ముందంజలో ఉందని సుధీర్‌రెడ్డి వివరించారు.



# లోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ

## ● అమ్మ భువనేశ్వరి, చంద్రబాబు ఆశీస్సులు ● రాష్ట్రమంతటా సంబరాలు, రక్తదానాలు, అన్నదానాలు

విజయవాడ, జనవరి 23 ప్రభాతవార్త ప్రతినిధి: మంత్రి నారా లోకేశ్ పుట్టిన రోజు సందర్భంగా డీసీఎం పవన్ కల్యాణ్‌తో సహా పలువురు మంత్రులు ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈ క్రమంలో నారా భువనేశ్వరి లోకేశ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. కొడుకు ఎంత ఎదిగినా తల్లికి పసిబిడ్డగానే కనిపిస్తాడని, లోకేశ్‌ను చూస్తున్నప్పుడు కూడా నిన్న మొన్నటి వరకు తన చేతుల్లో ఆడుకున్న పిల్లాడేనా అనిపిస్తుందని భువనేశ్వరి అన్నారు. ఇప్పుడు మంత్రిగా బాగా పనిచేసి అందరి ప్రశంసలు అందుకుంటుంటే ఎంతో సంతోషంగా ఉంటుందన్నారు. పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ ఆనందంగా, ఆరోగ్యంగా మరెన్నో పుట్టిన రోజులను జరుపుకోవాలని మనసారా ఆశీర్వదిస్తున్నానన్నారు. లోకేశ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ నిరంతరం మార్పు తీసుకురావాలని, నిబద్ధతతో పని చేయడం అందరికీ స్ఫూర్తినిస్తుందని లోకేశ్ సతీమణి నారా బ్రహ్మణి ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఉపముఖ్యమంత్రి పవన్ లోకేశ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. విద్యా వ్యవస్థలో భావితరాల ప్రయోజనాలకు అనుగుణంగా మార్పులు తెస్తున్నారన్నారు. టీచర్స్, పేరెంట్స్ మధ్య సుహృద్భావ వాతావరణం కల్పిస్తున్నారని, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనతో లోకేశ్ ముందడుగు వేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఐటీ సంస్థల స్థాపనకు నిరంతరం కృషి చేస్తున్నారని, యువతకు ఉద్యోగ అవకాశాలు మెరుగుపరిచే దిశగా ప్రణాళికలు సిద్ధం చేశారన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు లోకేశ్‌కు మరింత శక్తి అందించాలని పవన్ అన్నారు.

మంత్రులు అచ్చెన్న, అనిత, సంధ్యారాణి, సుభాష్, రామానాయుడు, కొల్లు రవీంద్ర, గొట్టిపాటి రవి, అనగాని, స్వామి, నారాయణ, కేశవ్, మండిపల్లి, సవిత, బీసీ జనార్దన్‌రెడ్డి, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు లోకేశ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. విద్యా వ్యవస్థలో మంత్రి లోకేశ్ విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని మంత్రుల కితాబిచ్చారు. రాష్ట్రంలో ఐటీ సంస్థల స్థాపనకు లోకేశ్ నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. లోకేశ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి రాయచోటిలో మెగా రక్తదాన శిబిరం, సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజల కోసం, రాష్ట్ర ప్రగతి కోసం పనిచేసే నిరంతర కృషీవలుడు లోకేశ్ అని అన్నారు. రాష్ట్రాన్ని గ్లోబల్ మ్యాప్‌పై నిలబెట్టే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారని, ప్రజల ఆశీర్వాదంతో మరింత ఉన్నత విజయ శిఖరాలను అధిరోహించాలని మంత్రి మండిపల్లి అన్నారు. రైల్వే కోడూరు ఎన్టీఆర్ సర్కిల్ వద్ద సాంస్కృత విభాగం అధ్యక్షుడు నరసింహా ప్రసాద్ ఆధ్వర్యంలో 50 అడుగుల భారీ ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు ఆధ్వర్యంలో జిల్లా ఆస్పత్రిలో రక్తదాన శిబిరం నిర్వహించారు. అన్న క్యాంటీన్‌లో ఉచితంగా ఆహారం పంపిణీ చేశారు. పేదలకు దుస్తులు, దుప్పట్లు అంద జేశారు. పెనమలూరు నియోజక వర్గంలోనూ లోకేశ్ జన్మదిన వేడుకలు జరిపారు. బోరంగి లోని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ కార్యాలయం ఎదుట ఖిహ్యాపీ బర్త్‌డే లోకేశ్ అన్న టీం బోడెఖి అనే స్లోగన్‌తో మానవహారం ఏర్పాటు చేశారు. ప్రకాశం జిల్లా అద్దంకి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి మిఠా యిలు పంచిపెట్టారు. నందిగామలో ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య, కెసిఎల్ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ కొగంటి వెంకటేశ్వరరావు(బాబు) ఆధ్వర్యంలో లోకేశ్ జన్మదినం సందర్భంగా అన్నదానం చేసారు. రక్తదాన శిబిరాలు నిర్వహించారు. అనంతపురం టిడిపి కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేశారు. అర్బన్ టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో సంబరాలు చేశారు. ఎపి మాంసం అభివృద్ధి రాష్ట్ర కార్పొరేషన్ ఛైర్మన్ ప్రకాష్ నాయుడు పేదలకు అన్నదానం చేశారు. లోకేశ్ ఆయురారోగ్యాలతో ఉండాలంటూ మంత్రి సంధ్యారాణి వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు.

### సామాజిక మాధ్యమాల ట్రెండింగ్

ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పుట్టినరోజు సందర్భంగా రాజకీయ ప్రముఖులు, టిడిపి అభిమానులు సోషల్ మీడియా వేదికగా యువనేతకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ పై "హెచ్‌బిడి మన లోకేష్" అనే హ్యాష్‌ట్యాగ్ ప్రభంజనం సృష్టిస్తోంది. ప్రస్తుతం ఈ హ్యాష్‌ట్యాగ్ ఇండియా వైడ్ ట్రెండింగ్‌లో రెండో స్థానంలో కొనసాగుతోంది. కేవలం తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా దేశవ్యాప్తంగా ఉన్న టిడిపి మద్దతుదారులు వేల సంఖ్యలో పోస్టులు చేస్తూ తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు.



# పేదలకు అన్నం పెట్టడమే

## యువనేత లోకేశ్‌కు నిజమైన ఆనందం

తిరుపతి, జనవరి 23 ప్రభాతవార్త ప్రతినిధి: ఆకలితో ఉన్న పేదలకు అన్నం పెట్టడమే యువనేత, రాష్ట్ర మంత్రి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఆకాంక్ష అని, ఆయన ఆశయాన్ని తిరుపతిలో శుభం ఈవెంట్స్ అధినేత ఆవుల ఈశ్వర్‌రెడ్డి, టి.సుమంత్‌చౌదరి అమలుచేశారని తుడ ఛైర్మన్ సి.దివాకర్‌రెడ్డి అన్నారు. శుభం ఈవెంట్స్. తెలుగు ప్రొఫెషనల్ వింగ్ నేత సుమంత్ చౌదరి ఆధ్వర్యంలో శుక్రవారం యువనేత, రాష్ట్రమంత్రి లోకేశ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. పెద్దకాపువీధి కూడలిలో అన్నదాన కార్యక్రమాన్ని తుడ ఛైర్మన్ దివాకర్‌రెడ్డి నిర్వహించారు. యువతకు ఐకాన్, అభివృద్ధికి నిదర్శనం లోకేశ్ అని కొనియాడారు. ఎక్కడా ఆర్భాటం లేకుండా మంత్రిగా ప్రజల అభివృద్ధిని కాంక్షిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆవుల ఈశ్వర్‌రెడ్డి, కంకణాల రజినీకాంత్ నాయుడు, సూరా సుధాకర్‌రెడ్డి, ఆర్కాట్ కృష్ణప్రసాద్, దొడ్డారెడ్డి శ్రీనివాసులురెడ్డి, శంకర్‌రెడ్డి, జలపోతు చంద్ర, భరణియాదవ్ పాల్గొన్నారు.

# సిఎంని కలిసిన ఆర్టీఐ కమీషనర్లు

విజయవాడ, జనవరి 23 ప్రభాతవార్త ప్రతినిధి: ఆర్టీఐకి అత్యున్నతమై గుర్తింపును తీసుకుని వచ్చే విధంగా నూతన నియమితులైన కమీషనర్లు వ్యవహరించాలని సిఎం చంద్రబాబు అన్నారు. రాజ్యాంగబద్ధమైన ఈ బాధ్యతలను అత్యంత హుందాగా నిర్వహించాలన్నారు. ఇటీవల నూతనంగా నియమితులైన ఆర్టీఐ కమిషనర్లు ముఖ్యమంత్రి చంద్రబాబుని మర్యాదపూర్వకంగా కలిశారు. సచివాలయంలో ఆర్టీఐ చీఫ్ కమిషనర్ వజ్జా శ్రీనివాసరావు, కమిషనర్లు వంటేరు రవిబాబు, గాజుల ఆదెన్న, పీఎస్ నాయుడు, వీఎస్‌కే చక్రవర్తి శుక్రవారం సీఎంతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారికి సిఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. సమాచార వ్యవస్థకు అత్యంత విశ్వసనీయతను కలిగించే దిశలో ఆర్టీఐ పనిచేయాలన్నారు.



# హంద్రీనీవా నీటి తరలింపులో రికార్డ్

## చరిత్రలో తొలిసారిగా 40.109 టిఎంసిల నీటి తరలింపు

## సీమను సస్యశ్యామలం చేసినందుకు సిఎంకు సీమ మంత్రుల కృతజ్ఞతలు

విజయవాడ, జనవరి 23 ప్రభాతవార్త ప్రతినిధి: హంద్రీనీవా ప్రాజెక్టును రికార్డ్ స్థాయిలో నీటిని సీమ జిల్లాలకు తరలించి రికార్డ్ సృష్టించింది ఏపీ జలవనరుల శాఖ. హంద్రీనీవా ప్రాజెక్టు నుంచి తొలిసారిగా 40.109 టీఎంసీల నీటిని ఇరిగేషన్ అధికారులు డ్రా చేశారు. ప్రాజెక్ట్ డిజైన్డ్ కెపాసిటీని మించి ఈ స్థాయిలో నీటిని తరలించడం ఇదే తొలిసారి. రికార్డు స్థాయిలో నీటిని తరలించడమే కాకుండా... కేవలం 190 రోజుల్లోనే ఈ స్థాయిలో నీటిని ఇరిగేషన్ అధికారులు రాయలసీమకు తరలించారు. ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయినప్పటి నుంచి ఈ స్థాయిలో నీటి తరలింపు తొలిసారిగా జరగడంతో సీమ జిల్లాల రైతులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా రాయలసీమ జిల్లాలకు చెందిన మంత్రులు పయ్యావుల కేశవ్, బిసి జనార్దన్ రెడ్డి, రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి కృతజ్ఞతలు తెలిపారు. హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా ప్రస్తుతం సీమ రైతులు నీటిని అందుకోగలగడానికి కారణం టిడిపి, కూటమి ప్రభుత్వం, సిఎం చంద్రబాబేనని మంత్రులు వ్యాఖ్యానించారు. గతంలో 1 పంపు నుంచి మాత్రమే నీటిని డ్రా చేసుకునే పరిస్థితి ఉండేదని కానీ ప్రస్తుతం 6 పంపులను వినియోగించేలా సామర్థం పెంచి హంద్రీనీవా పనులను నాడు చేపట్టారని మంత్రి పయ్యావుల గుర్తు చేశారు. ఇక ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 6 పంపుల సామర్థ్యాన్ని 12 పంపుల వరకు పెంచిందని మంత్రి కేశవ్ సీఎంకు గుర్తు చేశారు. అలాగే 100 రోజుల్లో హంద్రీనీవా కాల్వల వెడల్పు పనులను పూర్తి చేశామని, ఇది కూడా ఓ రికార్డేనని మరో మంత్రి బిసి జనార్దన్ రెడ్డి ప్రస్తావించారు. ప్రస్తుతం హంద్రీనీవా నుంచి నీటిని డ్రా చేసే విషయంలో రికార్డ్ సృష్టించామని దీంతో పాటు మరో రికార్డ్ కూడా సృష్టించాలని సిఎం చంద్రబాబు సూచించారు. ఇక్కడితో ఆగకూడదని, 50 టిఎంసిల వరకు నీటిని హంద్రీనీవా ద్వారా సీమ జిల్లాలకు తరలించాలని మంత్రి రామానాయుడును సిఎం ఆదేశించారు. దీంతో పాటు రాయలసీమ ప్రాంతంలోని రిజర్వారయర్లు, చెరువులను నీటితో నింపాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అన్ని చెరువు లు, రిజర్వాయర్లు నిండినప్పుడే తనకు సంతోషమని సిఎం చంద్రబాబు చెప్పారు. ఫిబ్రవరి నెలాఖరు లేదా మార్చి నెల మొదటి వారంలోగా అదనంగా మరో 10 టిఎంసిలను తరలించి మొత్తంగా 50 టిఎంసిల నీటిని తరలించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి నిమ్మల రామానాయుడు ముఖ్యమంత్రికి తెలియచేశారు.

# గోదావరి పుష్కరాల నాటికి 'పోలవరం' పూర్తిచేస్తాం

## ● మంత్రి నిమ్మల రామానాయుడు ● జగన్ పాదయాత్ర కంటే తీర్థయాత్రలు చేయటం మేలు

చిలకలూరిపేట (పల్నాడు జిల్లా), జనవరి 23 ప్రభాతవార్త: గత పాలకుల నిరక్ష్యంతో విధ్వంసమైన ఇరిగేషన్ వ్యవస్థను నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో గాడిన పెట్టామని, గతపాలకులు పోలవరాన్ని ప్రశ్నార్థకం చేస్తే.. నేడు ఎట్టిపరిస్థితుల్లో 2027 గోదావరి పుష్కరాల నాటికే ప్రాజెక్టు పూర్తయ్యేలా పనులు చేయిస్తున్నామని మంత్రి రామానాయుడు పేర్కొన్నారు. 2026లోనే వెలిగొండ ప్రాజెక్టు పూర్తిచేసి, ఉమ్మడి ప్రకాశం జిల్లా వాసుల నీటి కష్టాలు తీరుస్తామన్నారు. ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు నేతృత్వంలో జరుగుతున్న జాతీయస్థాయి ఎడ్ల బలప్రదర్శనలో భాగంగా 5వ రోజు పోటీలకు శుక్రవారం ప్రత్యేక అతిథులుగా మంత్రులు నిమ్మల రామానాయుడు, సత్యకుమార్, లిడ్ క్యాప్ ఛైర్మన్ పిల్లి మాణిక్యరావు విచ్చేశారు. ఈసందర్భంగా మంత్రి నిమ్మల మాట్లాడుతూ, ఒక్కనీటి బొట్టును కూడా వృథా కానివకుండా, కరువు అనేది రాష్ట్రంలో కనిపించకూడదన్న ఆలోచనతో చంద్రబాబు పనిచేస్తున్నారన్నారు. 8 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లిఫ్ట్ వ్యవస్థను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. రీసర్వే పై జగన్ వ్యాఖ్యలు దెయ్యాలు వేదాలు వల్లించినట్టున్నాయని నిమ్మల ఆగ్రహం వ్యక్తం చేశారు. లిక్కర్, శాండ్, మైన్స్, సహా ప్రభుత్వ ఆస్తులు, ప్రకృతి సంపద దోచేసినట్టే, ప్రజల ఆస్తులు కాజేయడానికి జగన్ ల్యాండ్ టైటిల్ యాక్ట్ తీసుకొచ్చాడన్నారు. ప్రజలకు కష్టార్జితం. స్వార్జితంగా



వచ్చిన ఆస్తుల పత్రాలపై జగన్ బొమ్మలు వేయడమేంటని నిమ్మల ప్రశ్నించారు. ఓటమి నుంచి గుణపాఠాలు నేర్చుకోకుండా, ప్రతిపక్ష హోదా లేని నాయకుడు గతంలో ఉన్నట్టుగానే అహంకారంతో మాట్లాడుతున్నాడని, ఆయన రైతాంగం గురించి మాట్లాడుతుంటే ఆశ్చర్యం కలుగుతోందని ఎద్దేవా చేశారు. ఐదేళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసి, ఒక పార్టీ నడుపు తున్న జగన్ మరలా పాదయాత్ర అంటున్నారని, గతంలో ఒక్క ఛాన్స్ అంటే నమ్మి ప్రజలు ముఖ్యమంత్రిని చేశారని, మరలా ఆయన పేరు చెబితేనే నిద్రలో ఉన్నవారు కూడా ఉలిక్కిపడుతున్నారని, జగన్ పాలనంటేనే నియంతృత్వ, నిరంకుశత్వమని బెంబేలెత్తుతున్నారన్నారు. జగన్ పాదయాత్ర చేయకుండా తీర్థయాత్రలు చేసుకోవడమే ఉత్తమమని నిమ్మల సూచించారు.

# కూటమి ప్రభుత్వంలో సంక్షేమ హాస్టళ్లు నిర్వీర్యం

## - వైఎస్సార్సీ ఎమ్మెల్సీ అరుణ్‌కుమార్

విజయవాడ, జనవరి 23 ప్రభాతవార్త ప్రతినిధి: సంక్షేమ హాస్టళ్లను చంద్రబాబు ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని వైయస్ఆర్ కాంగ్రెస్ ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ ఆరోపించారు. విజయవాడలోని బాలోత్సవ భవన్‌లో దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రభుత్వ సంక్షేమ హాస్టల్ స్కాలర్ షిప్‌లపై రాష్ట్రస్థాయి సమాలోచన సమావేశంలో ముఖ్య అతిథిగా అరుణ్‌కుమార్ ప్రసంగిస్తూ మాట్లాడుతూ 18 నెలల్లో బిసి, ఎస్సీ, ఎస్టీ హాస్టళ్లలో 46 మరణాలు ప్రభుత్వ హత్యలే అన్నారు. ఆహారం, తాగునీరు కలుషితం కావడం వల్లే పిల్లల వరుస మరణాలు సంభవిస్తున్నాయి. ప్రభుత్వానికి ఎన్‌సిపిసిఆర్ మార్గదర్శకాలు, హైకోర్టు ఆదేశాలు పట్టడం లేదన్నారు.


విద్యార్థులు ఆకలితో అలమటిస్తున్నారు. పారిశుద్ధం కరవై అనారోగ్యం పాలై చనిపోతున్నారు. ఇది పాలనా వైఫల్యం కాదా?.. ప్రభుత్వ నిరక్ష్యం కాదా?.. జగన్ హయాంలో జీవో 46తో సంక్షేమ హాస్టళ్లకు మహర్దశ పడితే... కేవలం అక్కసుతోనే ఆ జీవోను నిలిపివేసిన చంద్రబాబు... పేద పిల్లల ఉసురు తీస్తున్నారు. దాని ఫలితమే అధ్వాన్న స్థితిలో సంక్షేమ హాస్టళ్లు ఉన్నాయని మండిపడ్డారు.

దళిత, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు ఉన్నత స్థాయికి రావాలనే మా ఆలోచన అన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు. మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# ఉపాధి హామీని పునరుద్ధరించాలి

## ● 30 నుండి ఫిబ్రవరి 5 వరకూ ఇంటింటి ప్రచారం


## ● సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బి.వి. రాఘవులు



విజయవాడ, జనవరి 23 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రధాని నరేంద్రమోడీ ప్రభుత్వం ప్రజలు ఆలోచించేలోపే వేగంగా నిరంకుశ చట్టాలను అమల్లోకి తెస్తోందని సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు అన్నారు. ఇందులో భాగంగానే విబిజీరాంజీ, విద్యుత్ చట్టాల సవరణ, లేబర్ కోడ్లు, సీడ్ బిల్లు, మినీ అణువిద్యుత్ ప్లాంటు బిల్లులను ఒకేసారి తీసుకోస్తోందని అన్నారు. శుక్రవారం విజయవాడ బాలోత్సవ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావుతో కలిసి రాఘవులు మాట్లాడారు. ఈనెల 16 నుండి 18వ తేదీ వరకు కేరళలో సిపిఎం కేంద్ర కమిటీ సమావేశాలు జరిగాయని, 22, 23 తేదీల్లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సమావేశాలు విజయవాడలో జరిగాయన్నారు. వీటిల్లో పలు కీలక అంశాలపైనా, ప్రమాదకరమైన సంస్కరణలపైనా చర్చించినట్లు తెలిపారు. గతంలో ఉన్న ఉపాధి హామీ చట్టాన్నే అమలు చేయాలని కోరుతూ.. ఈ నెల 30వ తేదీ నుండి ఫిబ్రవరి 5వ తేదీ వరకూ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు. జనవరి 30 మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఉపాధి హామీ చట్టం పరిరక్షణకు పోరాడతామని ప్రతిజ్ఞ చేస్తామని, రెండో తేదీ వరకూ సంతకాల సేకరణ చేసి గ్రామ సచివాలయాల్లో మహాజర్లు సమర్పిస్తామని, ఐదో తేదీ వరకూ విస్తృత ప్రచారం చేసి 5న అన్ని మండల కార్యాలయాల ముందు ధర్నాలు నిర్వహిస్తామని వారు తెలిపారు.

# జగన్ ఫొటోను తీసేయడం తప్ప చేసిందేమీ లేదు

## వైసిపి నేత, మాజీ మంత్రి పేర్ని నాని




విజయవాడ. జనవరి 23 ప్రభాతవార్త ప్రతినిధి: చంద్రబాబు చేపట్టిన భూ సర్వే దిక్కుమాలిన సర్వే అంటూ వైసిపి నేత, మాజీ మంత్రి పేర్ని నాని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో రైతులకు ఏ ఒక్క సమస్యనైనా పరిష్కరించిందా అని ప్రశ్నించారు. జగన్ హయాంలో చేపట్టిన సమగ్ర భూ సర్వేనే ఇప్పుడు చంద్రబాబు అనుసరిస్తున్నారని అన్నారు. తాడేపల్లిలో మీడియాతో మాట్లాడిన పేర్ని నాని.. జగన్ హయాంలో ఇచ్చిన పాస్‌బుక్‌లపై మంత్రి అనగాని పచ్చి అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం వచ్చాక సర్వే చేసి ఒక్క కొత్త పాస్‌బుక్ అయినా ఇచ్చిందా అని ప్రశ్నించారు. జగన్ హయాంలో ఇచ్చిన పాస్‌బుక్‌లను తీసుకుని, కేవలం అందులో ఉన్న జగన్ ఫొటోను తీసేయడమే తప్ప ప్రభుత్వం చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. రెవెన్యూ మంత్రికి రెవెన్యూ వ్యవస్థపై కనీస అవగాహన ఉందా అని నిలదీశారు.

1995లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి రైతుల ఇబ్బందులపై ఎప్పుడైనా ఆలోచన చేశారా అని ప్రశ్నించారు. తక్కెళ్లపల్లిలో కూటమి ప్రభుత్వం ప్రారంభించిన సర్వే ఎందుకు ముందుకు సాగడం లేదని నిలదీశారు. జగన్ చేపట్టిన సమగ్ర భూ సర్వేలో ఎలాంటి లోపాలు లేవని, ఆ సర్వేనే ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఫాలో అవుతోందని అన్నారు. జగన్ హయాంలో ఆరు వేల గ్రామాల్లో సమగ్ర భూ సర్వే పూర్తయిందని గుర్తు చేశారు. ఆ సర్వేకు ఉపయోగించిన పరికరాలే ఇప్పుడు చంద్రబాబు ప్రభుత్వం వినియోగిస్తోందని తెలిపారు. సర్వే ఆఫ్ ఇండియా, రెవెన్యూ శాఖ కలిసి ఏపీలో ఆధునిక సాంకేతికతతో భూ సమగ్ర సర్వే నిర్వహించిందన్నారు. డ్రోన్ ఫ్లై డేటా, ఓఆర్ఐ కాపీలు, శాటిలైట్ లింక్ వంటి అత్యాధునిక సాంకేతికతతో జగన్ ప్రభుత్వం చేపట్టిన భూ సర్వే ప్రపంచంలోనే అద్భుతమైనదని పేర్ని నాని స్పష్టం చేశారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
శనివారం 24, జనవరి 2026







# నేటి నుంచి విశాఖ ఉత్సవ్

## ఫిబ్రవరి 1 వరకు కొనసాగనున్న సంబురం
## -ఉత్తరాంధ్ర బ్రాండ్ ఇమేజ్ ను పెంచేలా బిగ్గెస్ట్ బీచ్ ఫెస్టివల్‌కు కూటమి ప్రభుత్వం శ్రీకారం

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

ఎప్పుడెప్పుడా అని ఎదురురచూస్తున్న విశాఖ ఉత్సవ్ కు సర్వత్రా రంగం సిద్ధమైంది. సీఎం నారా చంద్రబాబు నాయుడు దీర్ఘకాలిక అభివృద్ధి దార్శనికతకు అనుగుణంగా, రాష్ట్ర నాయకత్వ చురుకైన సహకారంతో ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ "విశాఖ ఉత్సవం"ను శనివారం ప్రారంభించనుంది. 'సీ టు స్కై' అనే వినూత్న కాన్సెప్ట్?తో రూపొందించిన ఈ ఉత్సవం దేశంలోనే అతిపెద్ద బీచ్, తీరప్రాంత పండుగగా పర్యాటక రంగంలో సరికొత్త చరిత్ర సృష్టించనుంది. విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో శనివారం నుంచి ఫిబ్రవరి 1 వరకు జరిగే ఈ వేడుకలు అతిరథ మహారథుల సమక్షంలో అట్టహాసంగా ప్రారంభం కానున్నాయి. వినోదం, సంస్కృతి, సాహస క్రీడలు, ఆహారం, సామాజిక భాగస్వామ్యం కలగలిసిన భారీ వేడుక ఇది. ఇప్పటికే మైసూర్, కోల్?కతా స్థాయిలో విజయవాడ దసరా ఉత్సవాలను నిర్వహించి ఘన విజయం సాధించిన కూటమి ప్రభుత్వం అమరావతిలో నిర్వహించిన 'ఆవకాయ్ – ఫెస్టివల్ ఆఫ్ సినిమా అండ్ లిటరేచర్' జైపూర్ లిటరేచర్ ఫెస్టివల్ తరహాలో మన సంస్కృతిని ప్రపంచానికి చాటిచెప్పింది. అదే విధంగా గండికోట ఉత్సవ్, ఫ్లెమింగో ఫెస్టివల్, కోనసీమ ప్రభల తీర్థాన్ని నిర్వహించి అదే స్ఫూర్తితో విశాఖ ఉత్సవ్?ను భారతదేశపు అతిపెద్ద కోస్టల్ (తీరప్రాంత) పండుగగా నిర్వహించనుంది కూటమి ప్రభుత్వం. 26 కిలోమీటర్ల సుందరమైన తీరప్రాంతం ప్రధాన కేంద్రంగా సాగే ఈ ఉత్సవం, ప్రాంతీయ అభివృద్ధిని, పర్యాటక గర్వాన్ని చాటిచెబుతూ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపును తీసుకురానుంది. విశాఖ ఉత్సవం కేవలం వేడుక మాత్రమే కాదు, ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థకు ఒక గొప్ప ఊతం. ఇప్పటికే వివిధ మంత్రిత్వ శాఖలతో, అధికారులతో మంత్రి కందుల దుర్గేష్, పర్యాటక శాఖ అధికారులు అజయ్ జైన్, ఆమ్రపాలి కాటలు సమన్వయం చేసుకొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేసేలా ప్రణాళికలు రచించారు. సముద్ర తీరానికి రండి... సంస్కృతిలో ఓలలాడండి... కొండల అందాలను ఆస్వాదించండి అంటూ మంత్రి కందుల దుర్గేష్ ఈ వేడుకకు పిలుపునివ్వడం సర్వత్రా ఆసక్తిని రేకెత్తించింది.

**విశాఖ ఉత్సవ్ - 'సాగరం నుండి శిఖరం వరకు' (సీ టు స్కై)**

విశాఖ ఉత్సవం కేవలం విశాఖ నగరానికే పరిమితం కాదు, ఇది ఒక అద్భుతమైన పర్యాటక ప్రయాణం. విశాఖకు బ్రాండ్ ఇమేజ్‌ను తీసుకొచ్చే విధంగా ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని నిర్ణయించింది కూటమి ప్రభుత్వం. 20 వేదికలు, 500 కు పైగా ఈవెంట్లలో 650 మంది కళాకారులు పాల్గొనేలా అన్ని ఏర్పాట్లు చేసింది. ఈ ఉత్సవం ద్వారా దాదాపు రూ.500 కోట్లకు పైగా ఆర్థిక లావాదేవీలు 8వ పేజీలో

# నర్సీపట్నంలో అట్టహాసంగా లోకేష్ జన్మదిన వేడుకలు

## టీడీపీ కార్యకర్తలకు అండగా ఉంటాం.. : చింతకాయల విజయ్
## - నర్సీపట్నం పెద్ద చెరువులో 108 అడుగుల భారీ శివయ్య విగ్రహం ఏర్పాటు







నర్సీపట్నం, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో ఘనంగా జరిగాయి. టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ స్టేడియం వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం పేదలకు భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చింతకాయల విజయ్ మాట్లాడుతూ.. యువగళం పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకున్న నాయకుడు లోకేష్ అని కొనియాడారు. కార్యకర్తల సంక్షేమం కోసం మొట్టమొదటిసారిగా పార్టీ సభ్యత్వంతో పాటు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించిన ఘనత లోకేష్‌దేనని గుర్తు చేశారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటామని భరోసా ఇచ్చారు. వెన్నుపోటు పొడిచే రాజకీయం తమకు తెలియదని, ధైర్యంగా పోరాడతామని వెన్నుపోటు పొడిచే వారిని విడిచి పెట్టమని హెచ్చరించారు. నర్సీపట్నం ప్రజలకు చింతకాయల విజయ్ ఒక భారీ ఆధ్యాత్మిక ప్రాజెక్టును 8వ పేజీలో

# అప్పుడే పుట్టిన పసి బిడ్డను పొదల్లో వదిలిన కన్న తల్లి

## ఐసిడిఎస్ సహకారంతో ఆసుపత్రికి -వారం రోజుల్లో రెండవ ఘటన -కేసు నమోదు చేసిన చింతూరు పోలీసులు



చింతూరు, జనవరి 23, ప్రభాతవార్త

అప్పుడే పుట్టిన పసిబిడ్డను ముళ్ళపొదల్లో వదిలేసిన అమానుష ఘటన చింతూరులో మరోసారి చోటు చేసుకుంది. ఐసిడిఎస్ అధికారులు జోక్యం చేసుకొని పోలీసులకు సమాచారం అందించడంతో ఆ పసికందును చింతూరు ఏరియా ఆసుపత్రిలోని ఎస్సీఆర్టీ సెంటర్ కు తరలించి 8వ పేజీలో

# సాయికృష్ణ ఆధ్వర్యంలో 150 నిరుపేద కుటుంబాలకు నిత్యావసరాల పంపిణీ



(ప్రభాతవార్త-విశాఖపట్నం)

యువ నాయకుడు, రాష్ట్ర విద్యా--ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ ఆధ్వర్యంలో సుమారు 150 నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు, కూరగాయల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం యలమంచిలి నియోజకవర్గం, మునగపాక మండలం పరిధిలోని 8వ పేజీలో

# టీడీపీ పార్టీ కార్యాలయంలో ఘనంగా మంత్రి నారా లోకేష్ పుట్టిన రోజు వేడుకలు



(ప్రభాతవార్త-విశాఖపట్నం)

రాష్ట్ర మానవ వనరులు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పుట్టిన రోజు వేడుకలు టీడీపీ జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం రామ్ నగర్ జిల్లా టీడీపీ కార్యాలయంలో జిల్లా టీడీపీ అధ్యక్షుడు సి హెచ్ పట్టాభిరామ్, వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ 8వ పేజీలో

# రాజకీయ కక్షలతో ప్రాణాలు తీస్తారా? ఇది వైకాపా ఫ్యాక్షనిజం కాదా?




**అల్లిపూడి ఘటనపై మండిపడ్డ టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, కౌన్సిలర్ చింతకాయల రాజేష్ - బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా**

# సందర్శనీయ మ్యూజియంల మరమ్మతు, సుందరీకరణ పనుల పరిశీలన

## త్వరితగతిన పనులు చేపట్టాలంటూ వీఎంఆర్డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్.తేజ్ భరత్ ఆదేశం










# వీఎంఆర్డీఏలో ఏఐ ఆధారిత కోర్టు కేసుల మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను వినియోగించేందుకు చర్యలు




# శ్రీ ప్రకాష్ విద్యానికేతన్‌లో వల్లభ భాయ్ పటేల్ జీవితవిశేషాలతో కూడిన చిత్రకళ ప్రదర్శన





విశాఖపట్నం, జనవరి 23, ప్రభాతవార్త:

సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150 సంవత్సరాల జయంతోత్సవాలలో భాగంగా నగరంలో వున్న శ్రీ ప్రకాష్ విద్యానికేతన్ లో శుక్రవారం వల్లభ భాయ్ పటేల్ జీవిత విశేషాలతో కూడిన చిత్రకళ ప్రదర్శనను నిర్వహించారు. ఈ కళా ప్రదర్శనలో 9 నుంచి 16 సంవత్సరముల వయస్సు కలిగిన విద్యార్థులు 81 మంది రూపొందించిన 150 అద్భుత కళాకృతులు ప్రదర్శించారు. వీటిని చిత్రీకరించడానికి చార్కోల్, వాటర్ కలర్, అ క్రిలిక్ వంటి వాటిని ఉపయోగించి,సర్దార్ జీవితంలో ముఖ్య ఘట్టాలను చిత్రీకరించారు. భారతదేశ ఉక్కుమనిషిగా ప్రసిద్ధి చెందిన సర్దార్ పటేల్ దేశానికి చేసిన మహత్తర సేవలను 8వ పేజీలో

## నర్సీపట్నంలో అట్టహాసంగా..

7వ పేజీ తరువాయి ..

ప్రకటించారు. నర్సీపట్నంలోని పెద్ద చెరువు మధ్యలో కేరళలోని తరహాలో 108 అడుగుల ఎత్తైన పార్వతీ పరమేశ్వరుల (శివుడి) విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. 2028 నాటికి ఈ ప్రాజెక్టును పూర్తి చేసి, నర్సీపట్నాన్ని ప్రముఖ పర్యాటక, ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దుతామని సంకల్పం చెప్పారు. ఇందుకోసం త్వరలోనే పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు, సీనియర్ నేతలు, యువత, వేలాదిగా కార్యకర్తలు పాల్గొని లోకేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## నేటి నుంచి..

7వ పేజీ తరువాయి ..

జరిగేందుకు అవకాశం ఉంది. జీడీపై ప్రభావం చూపనుంది ఈ వేడుక. తద్వారా హోటల్స్, ట్రాన్స్?పోర్ట్, ఫుడ్ మరియు క్రియేటివ్ రంగాల్లో 3000 మందికి పైగా ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి కలిగే అవకాశం ఉంది. 1,800 మంది సహాయక సిబ్బందికి ఉపాధి లభిస్తుంది. ఇది స్థానిక జీవనోపాధిని, హాస్పిటాలిటీ రంగాన్ని గణనీయంగా మెరుగుపరుస్తుందని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. అంతేగాక 500 మందికి పైగా చిన్న వ్యాపారులు, కళాకారులు తమ ఉత్పత్తులను ప్రదర్శించుకునే అవకాశం ఇచ్చింది పర్యాటకశాఖ. వైజాగ్ -- అనకాపల్లి –అరకు అభివృద్ధి కారిడార్ "సీ టు స్కై" అనే కాన్సెప్ట్ ఈ మూడు ప్రాంతాలను ఒకే పర్యాటక అభివృద్ధి వారధిగా అనుసంధానిస్తుంది. సీ టూ స్కై స్లోగన్ తో జరిగే ఈ ఉత్సవంలో భాగంగా సముద్ర తీర అందాలతో అలరారుతున్న విశాఖపట్నం గ్లోబల్ కోస్టల్ ఎకాలజీకి వేదికగా, అనకాపల్లి వారసత్వం, హస్తకళలు, ఎకో–టూరిజం, లైవ్ ఎంటర్?టైన్?మెంట్ హబ్?లు, లాజిస్టిక్స్ కనెక్టివిటీ, సంస్కృతి, రుచికర మైన వంటకాలు, ఎంఎస్ఎంఈలకు చిరునామాగా, అల్లూరి సీతారామరాజు జిల్లాలోని అరకు, లంబసింగి వంటి ప్రాంతాల్లో గిరిజన సంస్కృతి, గిరిజన వారసత్వం, ఎకో–టూరిజం, సాహస క్రీడలు, సాంస్కృతిక వినోదం, స్థిరమైన జీవనోపాధి, ప్రకృతి రమణీయతకు నిదర్శనంగా ఈ ఉత్సవాలు సాగనున్నాయి. స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా కార్యక్రమం జరుగనుంది. ఈ ప్రాంతాలన్నీ కలిసి ఒక సమతుల్య, సమగ్రమైన, ప్రపంచ స్థాయి పోటీతత్వం కలిగిన పర్యాటక కారిడార్‌గా రూపుదిద్దుకుంటున్నాయి.

**విశాఖ ఉత్సవ్ కు దాదాపు 10 లక్షల మంది పర్యాటకులు వస్తారని అంచనా**

శనివారం నుంచి వచ్చే నెల ఒకటవ తేదీ వరకు (9 రోజుల పాటు) జరిగే ఈ వేడుకకు సుమారు 10 లక్షల మంది పర్యాటకులు వస్తారని అంచనా.. ఉదయం వేళల్లో పరేడ్లు, బోటింగ్, బీచ్ వాలీబాల్, కబడ్డీ, హెలికాప్టర్ రైడ్స్, హాట్ ఎయిర్ బెలూన్ అనుభవాలు, సైక్లింగ్, బోట్ రైడ్స్ తదితర అడ్వెంచర్ స్పోర్ట్స్, యోగా, ఆర్ట్ ఇన్?స్టాలేషన్స్, పిల్లల కోసం ప్రత్యేక పోటీలు, ముగ్గుల పోటీలు వంటల పోటీలు, పాటలు మరియు నృత్య పోటీలు తదితర ఫ్యామిలీ యాక్టివిటీస్ ఉంటాయి. అదే విధంగా ధ్యాన శిబిరాలు మరియు దేవాలయ జాతర వేడుకలు ఉంటాయి. సాయంత్రం స్థానిక కళాకారులు, జాతీయ స్థాయి సినీ తారలు మరియు లైవ్ బ్యాండ్?ల చేత అద్భుత ప్రదర్శనలు, విభిన్న సాంస్కృతిక ప్రదర్శనలు, కామెడీ షోలు, నైట్ మార్కెట్లు, సంగీత విభావరిలు, ఫ్లీ మార్కెట్, ఫుడ్ స్టాల్స్, ఎక్స్?పీరియన్స్ సెంటర్లు, విజిటర్ మార్కెట్లు మరియు బీచ్ షాక్స్ తదితర ప్రజలను అలరించే కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ప్రత్యేక ఆకర్షణగా డ్రోన్ షోలు, బాణసంచా ప్రదర్శనలు మరియు ఏరియల్ యాక్ట్స్ ఉంటాయి.

**వేదికలు, ప్రాంతాలు.. కార్యక్రమాలు**

విశాఖపట్నంలో జనవరి 24 నుండి 31 వరకు కార్యక్రమాలు జరుగనున్నాయి. ఆర్.కె. బీచ్ ప్రధాన వినోద వేదిక కానుంది. ఇక్కడ ప్రతిరోజూ సాయంత్రం 6:00 నుండి రాత్రి 10:00 గంటల వరకు లైవ్ కచేరీలు మరియు డ్రోన్ షోలు నిర్వహించబడుతాయి. ఎంజీఎం గ్రౌండ్స్ లో ప్రారంభ వేడుక, పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, పుష్ప ప్రదర్శన, కిడ్స్ జోన్?లు, ఆహార, షాపింగ్ స్టాల్స్ ఉండనున్నాయి. రుషికొండ బీచ్ లో సాహస, జల క్రీడలు, స్కూబా డైవింగ్, హెలికాప్టర్ రైడ్స్ జరుగుతాయి. పోర్ట్ స్టేడియం లో 50% తగ్గింపు ధరతో వినోద క్రీడలు, వాటర్ స్పోర్ట్స్ జరుగుతాయి. సాగర్ నగర్ బీచ్ లో లైఫ్ స్టైల్, విశ్రాంతి జోన్?లు ఉండనున్నాయి. జనవరి 27,28లో భీమిలి బీచ్ లో సాంస్కృతిక ప్రదర్శనలు, బోట్ రేసులు జరుగుతాయి. జనవరి 31న కార్నివాల్ వాక్ జరుగుతుంది. విశాఖలోని సన్ ఇంటర్నేషనల్ కాలేజ్ లో జనవరి 28,29న ఉదయం 10:00 గంటల నుండి వంటల పోటీలు జరుగుతాయి. అనకాపల్లి జిల్లా బొజ్జన కొండలో జనవరి 29, 30 తేదీల్లో ధ్యానం, వారసత్వ కార్యక్రమాలు జరుగుతాయి. స్థానిక ఉపమాక, నూకాంబిక ఆలయాల్లో జానపద నృత్య కార్యక్రమాలు జరుగుతాయి. కొండకర్ల ఆవ లో ఎకో–టూరిజం వర్క్?షాప్?లు, హస్తకళలు మరియు బోటింగ్ నిర్వహించబడుతాయి. ముత్యాలంపాలెం, రేవు పోలవరం బీచ్?లో పారామోటార్ రైడ్స్ జరుగుతాయి. బెల్లం మార్కెట్ యార్డ్ లో ఫ్లీ మార్కెట్ మరియు సామాజిక వినోద కార్యక్రమాలు జరుగుతాయి. స్థానిక ఎన్.టి.ఆర్ స్టేడియం సాంస్కృతిక ప్రదర్శనలు మరియు స్టార్ కన్సర్ట్ నిర్వహించబడుతాయి. జనవరి 28 నుండి 30 రామ్ మిరియాల లైవ్ ఫర్ఫార్మెన్స్ జరుగుతుంది. 30 జనవరిన సింగర్స్ సునీత / భీమ్స్ సిసిరోలియో సంగీత విభావరి జరుగనుంది. అరకు లో 30 జనవరి, 1 ఫిబ్రవరిన సైక్లింగ్ ట్రైల్స్, గిరిజన ఊరేగింపులు, జానపద ప్రదర్శనలు, నేచర్ వాక్స్, కాఫీ ఫెస్టివల్స్, ఎకో–టూరిజం, అరకు పరిసర ప్రాంతాల్లో ప్రతిరోజూ సాంస్కృతిక వినోద కార్యక్రమాలు జరుగుతాయి.

## సందర్శనీయ మ్యూజియంల మరమ్మతు, సుందరీకరణ పనుల పరిశీలన

(ప్రభాతవార్త–విశాఖపట్నం)

వచ్చే నెలలో జరగనున్న అంతర్జాతీయ నౌకాదళ సమీక్ష (ఐ ఎఫ్ ఆర్ )ను పురస్కరించుకొని బీచ్ రోడ్ లో వీఎంఆర్డీఏ నిర్వహిస్తున్న సబ్ మెరైన్ మ్యూజియం టీయూ–142 యుద్ధ విమాన మ్యూజియం, యూహెచ్3హెచ్ హెలికాప్టర్ మ్యూజియం, సీ–హారియర్ మ్యూజియంలలో చేపట్టిన మరమ్మత్తు, సుందరీకరణ పనుల పురోగతిని వీఎంఆర్డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్. తేజ్ భరత్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మ్యూజియంలలో జరుగుతున్న సివిల్, ఎలెక్ట్రికల్, సుందరీకరణ పనుల ప్రస్తుత స్థితిని వివరంగా సమీక్షించారు. ఐ ఎఫ్ ఆర్ --2026ను దృష్టిలో ఉంచుకొని మ్యూజియంలలో పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని ఈ సందర్భంగా తెలిపారు. ఐ ఎఫ్ ఆర్ --2026ను దృష్టిలో ఉంచుకొని, నాలుగు మ్యూజియంలలో ప్రస్తుతం చేపట్టిన అన్ని పనులను ఎట్టిపరిస్థితుల్లో నిర్దేశించిన గడువు 31వ జనవరిలోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల నాణ్యత, ఆమోదిత డిజైన్?లకు అనుగుణంగా అమలు, అలాగే నిర్ణీత కాలపరిమితి పనులు వేగవంతంగా పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని, గుత్తేదారు సంస్థలు, సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ పర్యటనలో జాయింట్ కమిషనర్ రమేష్, కార్యదర్శి మురళీకృష్ణ, సూపరింటెండింగ్ ఇంజనీర్ భవానీ శంకర్, కార్యనిర్వాహక ఇంజనీర్ రామారావు, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ మురళీకృష్ణ, ఇంచార్జ్ రేంజ్ ఆఫీసర్ మూర్తి ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.


## వీఎంఆర్డీఏలో ఏఐ ఆధారిత కోర్టు కేసుల మేనేజ్మెంట్ సిస్టమ్ వినియోగించేందుకు చర్యలు

విశాఖపట్నం, జనవరి 23, ప్రభాతవార్త:

వీఎంఆర్డీఏలో నడుస్తున్న కోర్టు కేసుల నిర్వహణను మరింత సమర్థవంతంగా, వేగవంతంగా చేయుటకు కృత్రిమ మేధ (ఏ ఐ) ఆధారిత కోర్టు కేసుల మేనేజ్మెంట్ సిస్టమ్‌ను వినూత్నంగా వినియోగించేందుకు మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్. తేజ్ భరత్ చర్యలు ప్రారంభించారు. ఈ ఏఐ ఆధారిత వ్యవస్థ ద్వారా వీఎంఆర్డీఏకి కు సంబంధించిన కోర్టు కేసుల వివరాల సేకరణ, కేసుల ప్రస్తుత స్థితిగతుల పర్యవేక్షణ, డాక్యుమెంట్ల నిర్వహణ, అలాగే కౌంటర్ అఫిడవిట్లు/ కౌంటర్ కేసుల దాఖలుకు అవసరమైన ముసాయిదా తయారీని వేగవంతంగా, ఖచ్చితంగా నిర్వహించేందుకు వీలు కలుగనుంది. ఈ సందర్భంగా తేజ్ భరత్ మాట్లాడుతూ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి న్యాయ వ్యవహారాల్లో సమయపాలన, పారదర్శకత, అంతర్విభాగ సమన్వయం మరింత మెరుగుపరచడమే లక్ష్యమని తెలిపారు. ఏఐ వినియోగంతో కేసుల నిర్వహణలో ఆలస్యం తగ్గి, వీఎంఆర్డీఏ ప్రయోజనాలను న్యాయస్థానాల్లో సమర్థంగా ప్రాతినిధ్యం వహించేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ రమేష్, కార్యదర్శి మురళీకృష్ణ, ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్ ఎస్టేట్ ఆఫీసర్ దయానిధి, చీఫ్ అర్బన్ ప్లానర్ శిల్పా తో పాటు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాజకీయ కక్షలతో ప్రాణాలు తీస్తారా? ఇది వైకాపా ఫ్యాక్షనిజం కాదా?

విశాఖపట్నం, జనవరి 23, ప్రభాతవార్త:



రాజకీయ కక్షలతో నిండు ప్రాణాలను బలి తీసుకోవడం అత్యంత హేయమని, రాజకీయాలు ఎన్నికలకే పరిమితం కావాలి తప్ప.. ఇలా కక్షలు, కార్పణ్యాలకు దారి తీయకూడదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశాంతతకు మారుపేరైన అల్లిపూడి గ్రామం నేడు వైకాపా దాష్టీకం వల్ల అల్లకల్లోలంగా మారిందని వాపోయారు. ఇటీవల వైకాపా వర్గీయుల దాడిలో హత్యకు గురైన లాలం బంగారయ్య, గాయపడిన శ్రీరామ్?లను పరామర్శించేందుకు గురువారం చింతకాయల విజయ్, రాజేష్ అల్లిపూడి గ్రామానికి వచ్చారు. తొలుత గాయపడిన శ్రీరామ్ ఇంటికి వెళ్లి పరామర్శించారు. అనంతరం వైకాపా దాడిలో అసువులు బాసిన లాలం బంగారయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బంగారయ్య తల్లిదండ్రులను ఓదార్చి, బాధిత కుటుంబానికి పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

**హంతకులను బహిష్కరించాలి**

ఈ సందర్భంగా చింతకాయల విజయ్ మీడియాతో మాట్లాడుతూ.. ముద్దాయిలు పథకం ప్రకారమే ఈ హత్యకు పాల్పడ్డారని ఆరోపించారు. పక్కా ఆధారాలు సేకరించిన పోలీసు యంత్రాంగం, నిందితులను నడిరోడ్డుపై నడిపించిన తీరును అందరూ స్వాగతిస్తున్నారని అన్నారు. తప్పు చేస్తే ఫలితం ఇలాగే ఉంటుం దన్న సంకేతాలు వెళ్లాలని, భవిష్యత్తులో ఎవరైనా ఇలాంటి హత్యలకు ఒడిగట్టాలన్నా భయపడేలా తుని పోలీసులు కేసును సమర్థవంతంగా నమోదు చేశారని కొనియాడారు. బంగారయ్య హంతకులు బయటకు రాకూడదని, ఒకవేళ బెయిల్ వచ్చినా ఆలాంటి వారిని గ్రామ బహిష్కరణ చేయాలని ఆయన అభిప్రాయపడ్డారు. అయ్యన్న తనయుల వెంట తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ, టీడీపీ సీనియర్ నేత గాడి రాజబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ అంకంరెడ్డి రమేష్, మండల టీడీపీ అధ్యక్షుడు పోతల సూరిబాబు, వెలగా మోహన్ కృష్ణాప్రావు, అల్లిపూడి నాయకులు అంకంరెడ్డి బుల్లిబాబు, రుత్తల శ్రీనివాస్, అంకంరెడ్డి గోపి, చింతకాయల కొండబాబు, వైస్ చైర్మన్ మేడపురెడ్డి జోగిబాబు పాల్గొన్నారు.



## టీడీపీ పార్టీ కార్యాలయంలో..

7వ పేజీ తరువాయి ..

నేతృత్వంలో మంత్రి నారా లోకేష్ జన్మ దిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిపారు. విఎంఆర్డీఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్త దాన శిబిరానికి విశేష స్పందన కనిపించింది. ఈ రక్త దాన శిబిరాన్ని ఎమ్మెల్యే , ప్రభుత్వ విప్ గణబాబు, తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు, మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, వి ఎంఆర్డిఏ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు సి హెచ్ పట్టాభిరామ్, టీడీపీ సీనియర్ నాయకులు కోరాడ రాజబాబు, లోడగల కృష్ణ, ఎస్ ఎ రెహ్మాన్‌లు ప్రారంభించారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు సిహెచ్ గోపి, బుడుమూరి గోవింద్, పోతన్న రెడ్డి, ముత్యాల నాయుడు, అక్కిరెడ్డి జగదీష్, బర్ల బాలకృష్ణ, తాతాజీ, నక్కా కనకరాజు, పలు కార్పొరేషన్ల డైరెక్టర్లు ఈతలపాక సుజాత, సంతోష్ కుమార్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. విఎంఆర్డీఏ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్ నేతృత్వంలో నిర్వహించిన రక్త దాన శిబిరంలో పెద్ద ఎత్తున యువత, టిఎన్ఎస్ ఎఫ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని రక్త దానం చేశారు. ఈ శిబిరంలో 300 యూనిట్ల రక్తం సేకరించారు. జిల్లా టీడీపీ అధ్యక్షుడు సి హెచ్ పట్టాభిరామ్ నేతృత్వంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించగా, టీడీపీ నేతలు, కార్యకర్తలు ఉచిత వైద్య సేవలు పొందారు.

## శ్రీ ప్రకాష్ విద్యానికేతన్‌లో వల్లభ భాయ్ పటేల్ జీవితవిశేషాలతో కూడిన చిత్రకళ ప్రదర్శన

7వ పేజీ తరువాయి ..

స్మరించుకోవడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్గదర్శి చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శైలజ కిరణ్, ఆంధ్ర విశ్వవిద్యాలయం ఫైన్ ఆర్ట్స్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ వి.రమేష్, అగాట ఎనర్జీ రీఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ డైరెక్టర్ మాదాల శ్రీనివాసులు పాల్గొని విద్యార్థులకు పలు సూచనలను ఇచ్చారు. కార్యక్రమంలో భాగంగా శ్రీ ప్రకాష్ బ్యాండ్ బృందం అద్భుతమైన సంగీతంతో అలరించారు. పాఠశాల డైరెక్టర్ చిట్టూరి వాసు ప్రకాష్, శైలజా కిరణ్ ని వేదమంత్రాలతో ఘనంగా సత్కరించారు. ప్రదర్శన నిర్వహించిన విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు సర్దార్ వల్లభభాయ్ పటేల్ గురించి అవగాహన కల్పిస్తూ క్విజ్ కాంపిటేషన్ నిర్వహించారు. ఈ క్విజ్ కాంపిటీషన్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న శైలజ కిరణ్ మాట్లాడుతూ, నిరంతర కృషి, కష్టపడడానికి ఇష్ట పడడమే మన విజయరహస్యమని అన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్, సర్దార్ వల్లభబాయ్ పటేల్ జాతికి చేసిన సేవలను గూర్చి విద్యార్థులకు వివరించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఫైన్ ఆర్ట్స్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ వి.రమేష్ మాట్లాడుతూ, విద్యార్థులు ఆర్ట్ లో చక్కని ప్రావీణ్యతను కనబరిచారన్నారు. శ్రీప్రకాష్ విద్యానికేతన్ చక్కని అవకాశాలిస్తోందని అన్నారు. మాదాల శ్రీనివాసు మాట్లాడుతూ, మీ మొదటి అవకాశమే, చివరి అవకాశం గా భావించి సాదించాలని, గోల్డ్ మెడల్ తో బాటు సిల్వర్ మెడల్ కూడా ముఖ్యమే అని గ్రహించాలన్నారు. ఈ కార్యక్రమం ఆద్యంతము ఎంతగానో అలరించింది.

## విశాఖ ఉత్సవ్-2026ను ఘనంగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు

### ఆర్‌కే బీచ్?లో ప్రధాన వేదిక.. ఈ నెల 31 వరకు విభిన్న కార్యక్రమాలు

### విలేకరుల సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



విశాఖపట్నం, జనవరి 23, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న విశాఖ ఉత్సవ్ 2026ను క్రీడలు, సంస్కృతి, వినోద కార్యక్రమాలతో ప్రజల భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శనివారం నుంచి ఈ నెల 31వ తేదీ వరకు విశాఖ ఉత్సవాలను నిర్వహిస్తున్నామని, ఆర్‌కే బీచ్ కాళీమాత ఆలయం వద్ద ప్రధాన వేదికను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇక్కడ ప్రతి రోజూ సాయంత్రం 6 నుంచి రాత్రి 10 గంటల వరకు కార్యక్రమాలు జరుగుతాయన్నారు. స్థానిక కళాకారులకు ప్రోత్సాహకంగా నోవాటెల్ ఎదురుగా గోకుల్ పార్క్ వద్ద ప్రత్యేకంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని, ఇక్కడ సాయంత్రం 5 నుంచి 7.30 గంటల వరకు వివిధ కార్యక్రమాలు ఉంటాయన్నారు. 24న జరిగే ప్రారంభ వేడుకలను జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి డి.బి.వి. స్వామి, పర్యాటక శాఖ మంత్రి, ఇతర ప్రముఖులు ప్రారంభిస్తారని, ఆ రోజు ప్రముఖ గాయని సునీత లైవ్ కాన్సెర్ట్, డ్రోన్ షో, ఫైర్ వర్క్స్, కార్నివాల్ ఉంటుందని వివరించారు. ఉత్సవాల్లో భాగంగా ఫుడ్ స్టాల్స్, సాహస క్రీడలు, హెలికాప్టర్ రైడ్, పారా మోటరింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. శనివారం నుంచి 31వ తేదీ వరకు రుషికొండ బీచ్‌లో ప్రత్యేక కార్యక్రమాలు, భీమిలి బీచ్‌లో 25 నుంచి బోట్ రేసింగ్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 27 నుంచి 29వ తేది వరకు కోస్టల్ ఫుట్‌బాల్ లీగ్, కోస్టల్ వాలీబాల్ లీగ్, కోస్టల్ కబడ్డీ లీగ్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఫుట్‌బాల్ లీగ్‌లో 40 జట్లు పాల్గొంటాయని చెప్పారు. రంగోలి పోటీలు ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించనున్నట్లు, వంటల పోటీలు సన్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆధ్వర్యంలో జరుగుతాయని తెలిపారు. రంగోలి, క్యులినరీ కాంపిటీషన్‌కు నమోదు చివరి తేదీ జనవరి 27 కాగా, ఫైనల్ పోటీలు జనవరి 30న నిర్వహిస్తామని వెల్లడించారు. జనవరి 31న స్వర్ణభారతి స్టేడియంలో, క్రీడా ప్రాధికార సంస్థ సహకారంతో చిల్డ్రన్ ఒలింపియాడ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. అదనంగా చిన్నారుల కోసం బేబీ క్రాలింగ్, రన్నింగ్ రేస్, జంపింగ్ బాల్, స్కేటింగ్ వంటి పోటీలు వయసులు వారీగా ఉంటాయని చెప్పారు. ఈ నెల 29న కళాశాలల నుంచి 25 జట్లతో ట్రెజర్ హంట్ పోటీ నిర్వహించనున్నట్లు వివరించారు. అలాగే ఆర్‌కే బీచ్‌లో 70, గోకుల్ పార్క్‌లో 15 స్టాళ్లతో ఫ్లీ మార్కెట్ ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. విశాఖ ఉత్సవాల్లో భాగంగా క్రౌన్ ఆఫ్ వైజాగ్ పేరుతో, మిస్టర్ వైజాగ్, మిస్ వైజాగ్, మిసెస్ వైజాగ్, చైల్డ్ ప్రాడాగీ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వీటికి సంబంధించిన ఆడిషన్లు, వీఎంఆర్డీఏ చిల్డ్రన్ ఎరీనాలో ఉంటాయన్నారు. ఈ ఉత్సవాలను విశాఖపట్నంతో పాటు అనకాపల్లి, అరకు ప్రాంతాల్లోనూ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. విశాఖ ఉత్సవాల నిర్వహణకు సుమారు రూ.8 కోట్ల బడ్జెట్ కేటాయించినట్లు విలేకరుల ప్రశ్నకు బదులుగా చెప్పారు. వీఎంఆర్డీఏ సిటీ సెంట్రల్ పార్కులో ఈ నెల 29, 30, 31 తేదీల్లో ఫ్లవర్ షోలను నిర్వహించనున్నట్లు తెలిపారు. విశాఖ ఉత్సవాల ద్వారా లక్షలాది మంది సందర్శకులు నగరానికి వచ్చే అవకాశం ఉందని, పర్యాటకం, హోటల్ రంగం, రవాణా, వ్యాపార రంగాల్లో భారీ ఆర్థిక చలనం ఏర్పడి వేలాది ఉపాధి అవకాశాలు కలుగుతాయని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. విశాఖ, అనకాపల్లి, అరకు ప్రాంతాన్ని అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా నిలిపే దిశగా ఈ ఉత్సవం దోహదపడుతుందని అన్నారు. వివిధ పోటీలకు ఆసక్తి గల వారు https://www.visakhautsav.com వెబ్‌సైట్‌లలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ విలేకరుల సమావేశంలో కలెక్టర్ తో పాటు, జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, టూరిజం అధికారిణి జె. మాధవి పాల్గొన్నారు.

## సాయికృష్ణ ఆధ్వర్యంలో..

7వ పేజీ తరువాయి ..


తిమ్మరాజుపేట, వాడ్రపల్లి, అరబుపాలెం గ్రామాల్లో చేపట్టబడింది. ఆయా గ్రామాల్లోని నిరుపేద కుటుంబాల ఇంటింటికి వెళ్లి నిత్యావసర సరుకులను పంపిణీ చేయడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా కర్రి సాయికృష్ణ మాట్లాడుతూ, ప్రజల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ప్రధాన ధ్యేయమని, సమాజంలోని పేద మరియు బలహీన వర్గాలకు అండగా నిలవడమే పార్టీ విధానమని తెలిపారు. యువ నాయకుడు నారా లోకేష్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు, ప్రజల పట్ల చూపిస్తున్న ఆప్యాయత తమకు ఎప్పటికీ స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. లోకేష్ జన్మదినం సందర్భంగా ఆయనకు ప్రజల ఆశీర్వాదాలు మరింతగా లభించాలని, ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో ముందుండాలని ఆకాంక్షిస్తూ ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించి నట్లు సాయికృష్ణ తెలిపారు. భవిష్యత్తులో కూడా నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాస్, తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు అడారి మంజు, క్లస్టర్ ఇన్?చార్జ్ కంద్రేగుల శంకర్, పీఏసీఎస్ అధ్యక్షుడు విల్లూరి నర్సింగరావులతో పాటు నాయకులు మల్ల నరసింహారావు, మల్ల శేషు, యెదురు రాము, బీవీ రమణ, సురిసెట్టి రాము, దాడి శివ, దొడ్డి బుజ్జి, దాడి గంగాజీ, అడారి బాలాజీ, మల్ల శంకర్, సూరిసెట్టి అప్పల నాయుడు, పారునాయుడు తదితరులు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగా, నిత్యావసర సరుకులు అందుకున్న నిరుపేద కుటుంబాలు సాయికృష్ణ కి, తెలుగుదేశం పార్టీకి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే, లోకేష్ జన్మదిన సందర్భంగా ఆయనకు ప్రజలు హృదయపూర్వక ఆశీస్సులు అందజేశారు.

## అప్పుడే పుట్టిన పసి బిడ్డను పొదల్లో వదిలిన కన్న తల్లి

7వ పేజీ తరువాయి ..

వైద్య సేవలు అందిస్తున్నారు. వారం రోజుల వ్యవధిలో ఇది రెండవ ఘటన కావటం మరో విశేషం. వారి కన్నతల్లికి ఏ కష్టం వచ్చి పడిందో తెలియదు కానీ అప్పుడే పుట్టిన పసికందులను మానవత్వం మరిచి ముళ్ళపదలో వదిలేయడం మాత్రం క్షమించరాని నేరం. గతంలో కూడా ఇటువంటి అవమానుష ఘటనలు చోటు చేసుకుంటే పోలీసులు కేసు నమోదు చేసి కొన్ని నెలల తర్వాత ఆ పసికందును కన్నతల్లి ఒడికి చర్చిన ఘటన కూడా గతంలో చింతూరులో చోటు చేసుకుంది. ఒకవైపు ప్రతి గ్రామంలో ఆశా వర్కర్లు, ఏఎన్ఎం, అంగన్వాడీ టీచర్లు పనిచేస్తున్న వారి దృష్టికి కూడా రాకుండా ఇటువంటి ఘటనలు చోటు చేసుకోవడం మాత్రం సంచలనం సృష్టిస్తుంది. ప్రతి గ్రామంలో ఉన్న గర్భిణీ స్త్రీలు, బాలింతల వివరాలు వారి వద్ద క్షుణ్ణంగా ఉంటాయి. శుక్రవారం చింతూరు మండలం కల్లేరు (ఒరిస్సా బోర్డర్ ) జంక్షన్ సమీపంలో భోజన హోటల్స్ వెనుక గల ఖాళీ ప్రదేశంలో పొదల చాటున గుర్తుతెలియని వ్యక్తులు అప్పుడే పుట్టిన నవజాత మగ శిశువును వదిలేసి వెళ్లారు. సమీపంలో గల హోటల్ యజమాని అటుగా వెళ్తూ,శిశువు ఏడుపు విని చుట్టుపక్కల పరిశీలించగా, నవజాత శిశువు కనిపించినది. దాంతో ఈ విషయం ఐ సి డి ఎస్ అధికారులకు తెలపటంతో ఆ పసి బిడ్డను చింతూరు హాస్పటల్ కు తరలించి వైద్యచికిత్సలు అందిస్తున్నారు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పసి కన్నులు వదిలేసిన ప్రదేశాన్ని చింతూరు ఏఎస్పీ బొడ్డు హేమంత్, చింతూరు సిఐ గోపాలకృష్ణ,ఎస్ఐ రమేష్ పరిశీలించారు

## తృటిలో తప్పిన ప్రమాదం



ఆనందపురం, జనవరి 23, ప్రభాతవార్త:

మండలంలోని వెల్లంకి జాతీయ రహదారి వద్ద శుక్రవారం ట్రాలర్ అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న కాఫీ షాపులోకి దూసుకు పోయింది. అయితే ఈ ప్రమాదంలో ఎటువంటి నష్టం జరగక పోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. తగరపువలస వైపు నుంచి పెందుర్తి వైపు ఐరన్ లోడుతో వెళ్తున్న ట్రాలర్ వెల్లంకి జాతీయ రహదారి వద్దకు చేరుకునే సరికి అదుపు తప్పి రోడ్డు డివైడర్ ని ఢీకొని కుడివైపున గల కాఫీ షాపు షెడ్డులోకి దూసుకు పోయింది. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేక పోవడంతో పెద్ద ప్రమాదం తప్పి పోయింది. హైవే పెట్రోలింగ్ అధికారి సంగ్రాం ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆనందపురం పోలీసులు కేసుని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి

ఆనందపురం, జనవరి 23, ప్రభాతవార్త:

ఆనందపురం మండలంలోని గంభీరం ఐఐఎం రోడ్లో జరిగిన ప్రమాదంలో గాయ పడ్డ వ్యక్తి మృతి చెందినట్టు పోలీసులు తెలిపారు. వ్యాన్ బోల్తా పడిన సంఘటనలో ముగ్గురు గాయపడగా అందులో ముగడ రామునాయుడు అస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మిగతా ఇద్దరు చికిత్స పొందుతున్నారు. కేసుని ఆనందపురం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.


CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, UGGINA TRINATH S/O UGGINA VARAHALU, previously called UGGINA TRINADHA R/O 1-168, NEAR RAMALAYAM, A. BHEEMAVARAM, KOTHAPENTA, ANAKAPALLI, now changed my name from UGGINA TRINADHA to UGGINA TRINATH. Henceforth I will be called as UGGINA TRINATH for all purposes. (Ro.No.40086)

★ I, KONATALA RAMESH KUMAR REDDY S/O KONATALA KANAKARAJU, previously called KONTALA RAMESH KUMAR REDDY R/O 23-264/3, FF-101, DVR RESIDENCY, SRI SURYA TULASI NAGAR, PM PALEM, VIZAG, now changed my name from KONTALA RAMESH KUMAR REDDY to KONATALA RAMESH KUMAR REDDY. Henceforth I will be called as KONATALA RAMESH KUMAR REDDY for all purposes. (Ro.No.40089)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



ఇండియన్ బ్యాంక్ | సరస్వతి పార్క్ శాఖ

డోర్ నెం.30-15-175, సరస్వతీ పార్క్ జంక్షన్, డాబాగార్డెన్స్, విశాఖపట్నం-530020. ఫోన్: 0891-2732511

**డిమాండ్ నోటీసు**

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం నోటీసు)

టు : **1.శ్రీ టక్కల్లపల్లి కుమార్ రావు (పార్టనర్)** మెస్సర్స్ సంజయ్ ఎంటర్‌ప్రైజెస్, డి.నెం.5-9-22/84, ఆదర్శ్‌నగర్, బిర్లా మందిర్ దగ్గర, హిల్ ఫోర్ట్, హిమయత్‌నగర్, ఎల్ఐసి డివిజన్, హైదరాబాద్-500063. **2.శ్రీ సుసర్ల విజయకుమార్ (పార్టనర్),** మెస్సర్స్ సంజయ్ ఎంటర్‌ప్రైజెస్, ఫ్లాట్ నెం.4ఎఫ్-1, 4ఎఫ్-2, 4ఎఫ్-3, నాల్గవ అంతస్తు, ఎస్‌విఎంఎస్ ధర్మయ్య రెసిడెన్సీ, డి.నెం.1-165, సుసర్ల కాలనీ, సర్వే నెం.44/1, బాజీ జంక్షన్, గోపాలపట్నం, విశాఖపట్నం-530027. **3.శ్రీమతి కామేశ్వరి సుసర్ల (హామీదారు)** మెస్సర్స్ సంజయ్ ఎంటర్‌ప్రైజెస్, **1)** డి.నెం.10-385/1/137, శ్రీకౌస్తుభం, శ్రీ షిర్డీసాయి వెటర్నరీ కాలనీ, విశాలాక్షినగర్, విశాఖపట్నం-530043. **2)** ఫ్లాట్ నెం.4ఎఫ్-1, 4ఎఫ్-2, 4ఎఫ్-3, నాల్గవ అంతస్తు, ఎస్‌విఎంఎస్ ధర్మయ్య రెసిడెన్సీ, డి.నెం.1-165, సుసర్ల కాలనీ, సర్వే నెం.44/1, బాజీ జంక్షన్, గోపాలపట్నం, విశాఖపట్నం-530027. **4.శ్రీ సుసర్ల వికాస్ (హామీదారు)** మెస్సర్స్ సంజయ్ ఎంటర్‌ప్రైజెస్, **1)** డి.నెం.10-385/1/137, శ్రీకౌస్తుభం, శ్రీ షిర్డీసాయి వెటర్నరీ కాలనీ, విశాలాక్షినగర్, విశాఖపట్నం-530043. **2)** ఫ్లాట్ నెం.4ఎఫ్-1, 4ఎఫ్-2, 4ఎఫ్-3, నాల్గవ అంతస్తు, ఎస్‌విఎంఎస్ ధర్మయ్య రెసిడెన్సీ, డి.నెం.1-165, సుసర్ల కాలనీ, సర్వే నెం.44/1, బాజీ జంక్షన్, గోపాలపట్నం, విశాఖపట్నం-530027. **5.మెస్సర్స్ సంజయ్ ఎంటర్‌ప్రైజెస్ పార్టనర్‌షిప్ ఫర్మ్,** ఫ్లాట్ నెం.బి1, శ్రీ సాయి ఎలైట్ విల్లా, ఎపిఎస్ఇబి కాలనీ, బుచ్చిరాజుపాలెం, విశాఖపట్నం-530027.

డియర్ సర్ / మేడమ్

విషయం : మీ లోన్ అక్కౌంట్ నెంలు. **Home** లోన్ ఖాతా నెం.7779966761 ఇండియన్ బ్యాంక్, సరస్వతీ పార్క్ బ్రాంచ్ - గురించి.

| వ. నెం. | సౌకర్యం యొక్క స్వభావం | అక్కౌంట్ నెం | పరిమితి (రూ.లక్షలలో) | తేది:19-01-2026 నాటికి బకాయి |
|---|---|---|---|---|
| 1 | Open Cash Credit | 7779966761 | రూ.310.00 | రూ.3,12,40,880/- |

మీరో చెల్లించవలసిన బకాయి **తేది:19-01-2026 నాటికి రూ.3,12,40,880/-** (అక్షరాల మూడు కోట్ల పన్నెండు లక్షల నలభై వేల ఎనిమిది వందల ఎనభై రూపాయలు మాత్రమే) సదరు సొమ్ము పై **తేది:20-01-2026** నుండి ఒప్పందం చేసుకొనిన రేటు ప్రకారం తదుపరి జమకూడు వడ్డీతో సహా చెల్లించుటలో విఫలమైనారు.

ఇందుమూలంగా **తేది:20-01-2026** నోటీసు ద్వారా చెల్లించవలసిన బకాయి మొత్తం **తేది:19-01-2026 నాటికి రూ.3,12,40,880/-** (అక్షరాల మూడు కోట్ల పన్నెండు లక్షల నలభై వేల ఎనిమిది వందల ఎనభై రూపాయలు మాత్రమే) చెల్లించవలెనని ఈ నోటీసు **తేది.22.01.2026న** రిజిస్టర్డ్ పోస్టు ద్వారా మీకు పంపినసూ మాకు తిరిగి వచ్చినది. **తేది:20.01.2026** నుండి అంగీకరించబడిన వడ్డీ మరియు ఇతర ఖర్చులు నోటీసు తేదీ నుండి 60 రోజులలో **తేది:19-01-2026 నాటికి రూ.3,12,40,880/-** (అక్షరాల మూడు కోట్ల పన్నెండు లక్షల నలభై వేల ఎనిమిది వందల ఎనభై రూపాయలు మాత్రమే) బకాయి చెల్లించుటలో విఫలమైన యెడల బ్యాంక్ వారు ఎన్‌ఫోర్స్‌మెంట్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం ప్రకారం తమ అధికారములను ఉపయోగించి క్రింద ఇవ్వబడిన షెడ్యూలులలోని వివరముల ప్రకారం స్వాధీనం చేసుకొను అధికారం కల్గియున్నారు.

సదరు చట్టంలో సెక్షన్ 13(8) ప్రకారం ఋణగ్రహీతలు తనఖా ఆస్తిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసియున్నది.

ఈ నోటీసు బ్యాంకు వారికి ప్రస్తుతము అమలులో వున్న ఇతర చట్టబద్ధమైన హక్కులకు భంగం వాటిల్లకుండా జారీచేయడమైనది.

**స్థిరాస్తి యొక్క వివరములు**

**తనఖా ఆస్తులు** : గోపాలపట్నం యస్ఆర్ఓ, జివిఎంసి విశాఖపట్నం పరిధిలో, గోపాలపట్నం గ్రామం, సర్వే నెం.44/1 పార్టులోని, డోర్ నెం.1-165తో గల మొత్తం 700.14 చ॥గ॥లలో 140.028 చ॥గ॥లు విస్తీర్ణంలో 4ఎఫ్-1 47.922 చ॥గ॥లు, 4ఎఫ్-2 34.438 చ॥గ॥లు, 4ఎఫ్-3 57.668 చ॥గ॥లు అవిభాజ్య మరియు అనిర్దేశపు వాటాతో నాల్గవ అంతస్తులోని 1475 చ॥అ॥లు, 1060 చ॥అ॥లు, 1775 చ॥అ॥ల ప్లింత్ ఏరియాలతో (కామన్ ఏరియాలు మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 80 చ॥అ॥ల కార్‌పార్కింగ్‌తో సహా) గల ఫ్లాట్ నెంలు. 4ఎఫ్-1, 4ఎఫ్-2, మరియు 4ఎఫ్-3లకు యజమానులు అనగా శ్రీ సుసర్ల విజయ్‌కుమార్ (4ఎఫ్-1), శ్రీ సుసర్ల వికాస్ (4ఎఫ్-2) మరియు శ్రీమతి సుసర్ల కామేశ్వరి (4ఎఫ్-3)లకు చెందినవి. **మొత్తం భూమికి హద్దులు: తూర్పు** : ముకరాల వారి ఇల్లు, **దక్షిణం** : వింజమూరి వారి ఆస్తి, **పడమర** : సుసర్ల పెద ధర్మయ్య గారి ఆస్తి, **ఉత్తరం** : రోడ్డు. **ఫ్లాట్ నెం.4ఎఫ్-1కు హద్దులు: తూర్పు** : ఓపెన్ స్పేస్, **దక్షిణం** : ఓపెన్ స్పేస్, **పడమర** : ఓపెన్ స్పేస్, **ఉత్తరం** : కామన్ కారిడార్ & ఫ్లాట్ నెం.4ఎఫ్-2. **ఫ్లాట్ నెం.4ఎఫ్-2కు హద్దులు: తూర్పు** : కామన్ కారిడార్, మెట్లు & లిఫ్ట్, **దక్షిణం** : ఫ్లాట్ నెం.4ఎఫ్1, **పడమర** : ఓపెన్ స్పేస్, **ఉత్తరం** : ఫ్లాట్ నెం.4ఎఫ్-3. **ఫ్లాట్ నెం.4ఎఫ్-3కు హద్దులు: తూర్పు** : ఓపెన్ టు సెట్ బ్యాక్‌స్పేస్, **దక్షిణం** : కామన్‌కారిడార్ మరియు ఫ్లాట్ నెం.4ఎఫ్2, **పడమర** : ఓపెన్ టు సెట్‌బ్యాక్ స్పేస్, **ఉత్తరం** : ఓపెన్ టు సెట్‌బ్యాక్ స్పేస్. **ఉమ్మడి హద్దులు: తూర్పు** : ఓపెన్ స్పేస్, లిఫ్ట్, మెట్లు మరియు కామన్ కారిడార్, **దక్షిణం** : ఓపెన్ టు సెట్‌బ్యాక్ స్పేస్, **పడమర** : ఓపెన్ టు సెట్‌బ్యాక్ స్పేస్, **ఉత్తరం** : ఓపెన్‌టు సెట్‌బ్యాక్ స్పేస్

తేది : **20-01-2026** సం/- అధీకృత అధికారి

ప్రదేశం : విశాఖపట్నం ఇండియన్ బ్యాంక్



యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
NGGOS కాలనీ బ్రాంచ్

డి.నెం. 37-10-123/1, అయ్యప్పనగర్, NGGOS కాలనీ, విశాఖపట్నం - 530027, ఫోన్. 9653630661, ఇమెయిల్: UBIN0811564@unionbankofindia.bank.in

**డిమాండ్ నోటీసు**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ అమలుచేయుటకు సర్ఫేసీ చట్టము, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీచేయబడినది

To :

ఋణగ్రహీత: శ్రీ రవ్వా వెంకట దుర్గారావు, తండ్రి: రవ్వా గురువులు, డి.నెం: 46-11-60/1, అల్లూరి వారి వీధి, దొండపర్తి, విశాఖపట్నం – 530016. మరొక చిరునామా: డి.నెం: 46-11-28, సీరపు వారి వీధి, రామాలయం దగ్గర, దొండపర్తి, విశాఖపట్నం – 530016. మరొక చిరునామా: ఫ్లాట్ నెం: FF-1, మొదటి అంతస్తు, డి.నెం: 46-9-51, అల్లిపురం గ్రామం, దొండపర్తి ఏరియా, విశాఖపట్నం - 530016.

డియర్ సర్ / మేడమ్

**సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం 2002, సెక్షన్ 13 (3)తో చదవబడు సెక్షన్ 13 (2) క్రింద నోటీసు జారీచేయబడినది.**

పైన తెలిపిన చిరునామాదారు నెం. 1 అయిన మీరు మా NGGOS **కాలనీ బ్రాంచ్‌లలో** దిగువ తెలిపిన ఋణసౌకర్యాలను పొందినారు మరియు చెల్లించవలసిన బకాయి/వడ్డీ/వాయిదా మొత్తములు తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఆదాయ గుర్తింపు మరియు ప్రుడెన్షియల్ అకౌంటింగ్ నిబంధనలకు సంబంధించి ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం మీ ఋణఖాతాను **తేది 29.12.2025**న నిరర్ధక ఆస్తి (NPA) ఖాతాగా వర్గీకరించబడినది. నెం.1&2 నుండి క్రింద చూపిన విధముగా ఖాతా/లు నందు **తేది 31.12.2025 నాటికి రూ. 23,50,434.00 (అక్షరాల ఇరవై మూడు లక్షల యాభై వేల నాలుగు వందల ముప్పై నాలుగు రూపాయలు మాత్రమే)** మా బ్యాంక్‌కు బకాయి పడి ఉన్నది. వివరములు దిగువున తెలుపబడినవి:

| ఋణ స్వభావం | లిమిట్ (రూ॥) | మొత్తం బకాయి (వసూలు కాని వడ్డీతో) (మొత్తం రూపాయల్లో) |
|---|---|---|
| హోమ్ లోన్ (306616650000005) | రూ. 23,20,000/- | రూ. 23,50,434.00/- |

బకాయి పడిన సొమ్ములు లేదా బ్యాంకుకు చెల్లించాల్సిన సొమ్మును తిరిగి చెల్లించేందుకు **శ్రీ రవ్వా వెంకట దుర్గా రావు, తండ్రి: రవ్వా గురువులు** ఈ క్రింది షెడ్యూల్‌లో పేర్కొన్న విధంగా **తేది 31.07.2023న** పత్రాలను అమలు చేశారు మరియు దీని ద్వారా భద్రతా ఆసక్తిని కల్పించారు.

**తనఖా పెట్టబడిన స్థిరాస్తుల వివరములు దిగువున తెలుపబడినవి:**

షెడ్యూల్-ఎ: విశాఖపట్నం, ద్వారకానగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ మరియు దొండపర్తి గ్రామం, అల్లిపురం వార్డ్, సర్వే నెం. 560 లో విస్తీర్ణం 59.24 చ॥గ॥ల స్థలం. **మొత్తం ఆస్తి హద్దులు: స్థలం హద్దులు: తూర్పు:** జయరామ్ చౌదరి & చింతామణి చౌదరి ఆస్తి, **దక్షిణం:** సి.సి. రోడ్డు, పడమర: పి. వెంకటరావు, **ఉత్తరం:** సి.సి. లేన్.

షెడ్యూల్-బి: మొత్తం విస్తీర్ణం 59.24 చ॥గ॥ల స్థలంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా 13.5 చ॥గ॥తో మొదటి అంతస్తులో 533 చ॥అ॥ల విస్తీర్ణం గల **ఫ్లాట్ నెం. FF-1,** డోర్ నెం.46-9-51, మున్సిపల్ టాక్స్ అసెస్‌మెంట్ నెం. 10861 22944. ఫ్లాట్ ఎలక్ట్రికల్ సర్వీస్ కనెక్షన్ నెం.112311D004235238. **మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం. FF-1 హద్దులు: తూర్పు:** ఓపెన్ స్పేస్, దక్షిణం: ఓపెన్ స్పేస్, పడమర: ఓపెన్ స్పేస్, ఉత్తరం: ఎంట్రన్స్ & మెట్లు

**(ద్వారకానగర్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, డాక్యుమెంట్ నెం. 4412/2023 తేది: 26.07.2023, శ్రీ రవ్వా వెంకట దుర్గారావు, తండ్రి: రవ్వా గురువులు పేరున ఆస్తి)**

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) పరిధిలో మీరు చెల్లించవలసిన **రూ. 23,50,434.00 (ఇరవై మూడు లక్షల యాభై వేల నాలుగు వందల ముప్పై నాలుగు రూపాయలు)** తో పాటు మీరు లోన్ డాక్యుమెంట్ల నందు నిర్వర్తించిన నియమ నిబంధనల ప్రకారం ఒప్పందపు రేటు వడ్డీని కలిపి ఈ నోటీసు తేదీ నుండి 60 దినములలోగా చెల్లించవలసినదిగాను మరియు మీ బాధ్యతలు నిర్వర్తించవలసినదిగాను అట్లు చేయుటలో విఫలమైనచో, మీరు బ్యాంకు పేరున సెక్యూరిటీలుగా ఇచ్చిన ఈ క్రింది ఆస్తులు సదరు చట్టంలోని ఏదైనా లేదా అన్ని హక్కులు వినియోగించుకుని బ్యాంకు బకాయిని రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమవుతుంది.

సదరు చట్టం నందలి సెక్షన్ 13(13) ప్రకారం, ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి పైన సూచించిన ఆస్తులకు సంబంధించి బ్యాంక్ వారి సమ్మతి లేకుండా అమ్మకం లేదా లావాదేవీలు జరుపుట నుండి మిమ్మల్ని నిరోధించటమైనది / నివారించడమైనది. సదరు చట్టం నందలి సెక్షన్ 13(8) ప్రకారం, సెక్యూర్డ్ ఆస్తులను లీజు, అప్పగించుట లేదా విక్రయించుట ద్వారా బదిలీచేయుట కొరకు బహిరంగ వేలం లేదా ప్రజల నుండి కొటేషన్లు లేదా టెండర్లు కోరుట లేదా ప్రైవేటు ఒప్పందం కొరకు **అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకు** ముందుగా ఏ సమయంలోనైనా పైన తెలిపిన మొత్తంతో పాటు అన్ని ఖర్చులు, ఛార్జీలు అన్నింటినీ చెల్లించి మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవలసినదిగా దయచేసి గమనించగలరు.

**తేది: 20.01.2026, స్థలం: విశాఖపట్నం** సం/-అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

# ఘనంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

అగనంపూడి, ప్రభాతవార్త.



ఐటి మరియు విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా 85వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కర్రి దశేంద్ర ఆధ్వర్యంలో పెదమడక సంపత్ వినాయక గుడిలో ప్రత్యేక పూజలు చేయించి కేక్ కట్ చేయడం జరిగింది. దశేంద్ర మాట్లాడుతూ నారా లోకేష్ కార్యకర్తల సంక్షేమం కోసం టిడిపి సభ్యత్వం కార్డు ద్వారా ప్రమాదవశాత్తు ఎవరైనా మరణించిన తో 5 లక్షల రూపాయలను ఇన్సూరెన్స్ ద్వారా అందేలాగా ప్రవేశపెట్టారని, అలాగే ఆంధ్రప్రదేశ్ ఐటి కంపెనీలు రావడంలో ప్రత్యేక పాత్ర పోషిస్తున్నారని, నాయకులను కార్యకర్తలను సమన్వయం చేస్తూ తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడంలో ప్రత్యేక పాత్ర పోషిస్తూ ముందుకు వెళు తున్నారని, అన్నారు. పార్లమెంట్ ఉపాధ్యక్షులు కరణం సత్యారావు, ఇల్లపు ప్రసాదు, డొక్కా రమేష్, బలిరెడ్డి సత్యనారాయణ,శీరంశెట్టి బాబ్జి, గొల్లవిల్లి నూకరాజు, గజ్జల నూకరాజు, గుదే శంకర్, తలారి శ్రీను, దుల్ల చెల్లారావు, సర్వశుద్ధి అప్పారావు, ఎలమంచిలి రమణ, జవాదుల ప్రసాదు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

**79వ పరిధిలో......**

79 వ వార్డు పరిధి అగనంపూడిలో రాష్ట్ర మంత్రి, తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు జన్మదిన సందర్భంగా స్థానిక వార్డు అధ్యక్షులు కరణం జగదీష్ ఆధ్వర్యంలో కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని ముందుగా దుర్గమాంబ గుడిలో నారా లోకేష్ బాబు పేరు మీద పూజలు చేసి తదుపరి అగనంపూడి ఏరియా ఆసుపత్రిలో పాలు రొట్టెలు బిస్కెట్లు రోగులకుపంపిణీ చేశారు. ఆసుపత్రి సూపరిండెంట్ గోపికృష్ణ, ఏఓ రవిరాజు విశాఖపట్నం తెలుగుదేశం పార్టీ మాజీ ఉపాధ్యక్షులు కర్ణ సత్యారావు, మాజీ హాస్పిటల్ చైర్మన్ కొర్రాయి జగదీశ్వరరావు,సీనియర్ నాయకులు మాడిస వెంకట రావు, దంతులూరి సుబ్బరాజు, బోయిన హరిబాబు, కరణం పైడి రాజు, భరత్ కర్రీ దశంద్ర, బాబ్జి, రామ నాయుడు డొక్కా రమేష్, సూర్య, నాగేష్, ఆసుపత్రి సిబ్బంది. నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**అగనంపూడి మెయిన్ రోడ్‌లో...**

అగనంపూడి సత్రం నందు మహాత్మా గాంధీ సేవా సంస్థ ఆవరణలో గాజువాక నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు గొల్లవిల్లి కనక భవాని ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్యా శాఖ మంత్రులు నారా లోకేష్ గారు జన్మదిన పురస్కరించుకొని పేదలకు ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం గురించి మాట్లాడుతూ లోకేష్ టిడిపిలో కార్యకర్త అధినేత అను ప్రోగ్రాంతో కార్యకర్తలకు పార్టీలో సముచిత స్థానం కల్పించినందుకు, యువ గళం పాదయాత్ర ద్వారా ఇచ్చిన హామీలన్నీ అమలుపరుస్తూ, మహిళా భద్రత విషయంలో మరియు మహిళలకు పార్టీలో సముచిత స్థానం కల్పించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నారు. అన్న లోకేష్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని కోరుకుంటున్నాను. మహాత్మ గాంధీ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు చిత్త రామారావు, టిడిపి నాయకులు గొల్లవిల్లి వెంకట్రావు, రేవతి, బిజెపి కుమారి తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన విహార లో ఘనంగా వసంత పంచమి

ఆనందపురం, జనవరి 23, ప్రభాతవార్త:



మండలంలోని గుడిలోవలో ఉన్న విజ్ఞాన విహార విద్యార్థుల వసంత పంచమి సందర్భంగా వేద పారాయణం చేస్తూ సరస్వతి హోమం నిర్వహించారు. సామూహిక ప్రార్థన వలన చదువుల తల్లి ప్రతి ఒక్క విద్యార్థికి మంచి జ్ఞానం, చదువు కలిగించి జీవితంలో ఉన్నత శిఖరాలకు తీసుకొని వెళ్తుందని రుత్వికులు తెలియజేసారు. గత 40 ఏళ్లుగా ప్రతి ఏడాది పాఠశాల ప్రాంగణంలో ఉన్న సరస్వతి మాత విగ్రహం వద్ద సామూహిక పూజ, హోమాలను నిర్వహిస్తున్నారు. సైక్షనిక ప్రముఖ్, పాఠశాల సిబ్బంది వివిధ గ్రామాల ప్రజలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నేడు పలు ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేత

ఆనందపురం, జనవరి 23, ప్రభాతవార్త:

పరదేశి పాలెం 33/11 కేవి (బోయపాలెం) సబ్ స్టేషన్ మెయింటెనెన్స్ కొరకు శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందని ఆపరేషన్, జోన్ - 3 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. సింహాచలం నాయుడుతెలిపారు. మండలంలోని గంభీరం ఎస్సీ కాలని, బీసి కాలని, జే ఎన్ ఎన్ ఆర్ యు ఎం కాలని, యాత పేట, కల్లివానిపాలెం, బోయి పాలెం గ్రామం, బోయిపాలెం ఇండస్ట్రియల్ ఏరియా తదితర ప్రాంతాల గృహ వినియోగదారులు, పారిశ్రామిక వినియోగదారులకు విద్యుత్ అంతరాయం కలగనుందని సింహాచలం నాయుడు ఈ సందర్భంగా తెలిపారు.



# సుభాష్ చంద్రబోస్‌కు ఘన నివాళులు

ఆనందపురం, జనవరి 23, ప్రభాతవార్త:

సుభాష్ చంద్రబోస్ జయంతిని ఆనందపురం పోలీస్ స్టేషన్?లో శుక్రవారం ఓఎస్‌జి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ వాసునాయుడు సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జననం తప్ప మరణం లేని యోధుడు సుభాష్ చంద్రబోస్ అని పేర్కొన్నారు. స్వరాజ్యం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి ఆయన అని కొనియాడారు. యువత భవిష్యత్తే దేశ సేవ చేయాలన్నదే సుభాష్ చంద్రబోస్ కల అని చెప్పారు. యువ శక్తి వలనే దేశానికి స్వాతంత్ర్యం సాధ్యమైందని ఆయన ఆశయాలు, ఆలోచనలు నేటి యువతకు ఎంతో స్ఫూర్తిదాయకమని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ఓ ఎస్ జి ఫౌండేషన్ శివ దశాయి, సాయి జ్ఞానేశ్వర్, సంతోష్, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# లోకేష్ జన్మదినం సందర్భంగా పళ్ళు, రొట్టెలు పంపిణీ

ఆనందపురం, జనవరి 23, ప్రభాతవార్త:



ఆనందపురంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్య, ఐటి శాఖా మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనందపురం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు తాట్రాజు అప్పారావు ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, పాలు, రొట్టెలు పంపిణీ చేశారు. నాయకులు లొడగల వెంకట్రావు, సూరాలు రాజు, సుకాన సత్య వరప్రసాద్, మీసాల సత్య నారాయణ, లొడగల రమణ, బలి రెడ్డి చంటి, మహంతి శివాజీ, లక్ష్మణ్ రావు, అంగిటి రాము, పాండ్రంకి అప్పలరాజు, మదపాడ శ్రీను, రౌతు వెంకట్రావు, మరుపల్లి సాయి, లంక సాయిరాం పాల్గొన్నారు.

# నాయకత్వ లక్షణాలతో లోకేష్ ప్రత్యేకం

గాజువాక,జనవరి 23,ప్రభాతవార్త



యువగళం పాదయాత్రతో ప్రజల ఆదరణ పొందిన యువనేత నారా లోకేష్ అని జీవీఎంసీ 65వ వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు అన్నారు. కాకతీయ కూడలిలో వార్డు అధ్యక్షుడు రట్టి వాసు ఆధ్వర్యంలో లోకేష్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా మహానేత ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించి కేక్ కట్ చేశారు. పేదలకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరసింహ పాత్రుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ఏర్పాటులో చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ తర్వాత కీలక పాత్ర పోషించిన నాయకుడు లోకేష్ అని పేర్కొన్నారు. దావోస్ పర్యటన ద్వారా రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షిస్తున్నారని చెప్పారు. పార్టీ బలోపేతంలో ఆయన కృషి అమూల్యమన్నారు. పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేతాజీ యువతకు ఆదర్శం

గాజువాక,జనవరి23,ప్రభాతవార్త



నేతాజీ సుభాష్ చంద్రబోస్ యువతకు ఆదర్శమని జాతీయ సేవా పథకం జిల్లా నోడల్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో నిర్వహించిన నేతాజీ జయంతి క్విజ్ పోటీని ఆమె ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ఇండియన్ నేషనల్ ఆర్మీ, ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలు భారత స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక ఘట్టాలన్నారు. ప్రెసిడెన్సీ కాలేజ్, కేంబ్రిడ్జ్ యూనివర్సిటీల్లో చదివి ఐసీఎస్?లో ఉత్తమ ర్యాంకు సాధించిన నేతాజీ విద్యార్థులకు మార్గదర్శి అని పేర్కొన్నారు. అనంతరం ఎన్?ఎస్ సీనియర్ ప్రోగ్రామ్ అధికారి వై. అనసూయ దేవి ఆధ్వర్యంలో క్విజ్ నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు.

# మధ్యవర్తిత్వంతో వేగవంతమైన న్యాయం

## - విశాఖలో 40 గంటల మెడియేషన్ శిక్షణ ముగింపు

(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త)

కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను సామరస్య పూర్వకంగా, వేగంగా పరిష్కరించడంలో మధ్యవర్తిత్వ ప్రక్రియ కీలక పాత్ర పోషిస్తుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు అన్నారు. సుప్రీం కోర్టు మెడియేషన్ అండ్ కన్సిలియేషన్ ప్రాజెక్ట్ కమిటీ ఆదేశాలు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ (అమరావతి) మార్గదర్శకాల మేరకు, విశాఖపట్నం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన 40 గంటల మధ్యవర్తిత్వ శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశం శుక్రవారం జరిగింది. జనవరి 19 నుంచి 23, 2026 వరకు ఐదు రోజుల పాటు నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమానికి చైర్మన్-కం-జిల్లా ప్రధాన న్యాయమూర్తి హోదాలో చిన్నంశెట్టి రాజు మార్గనిర్దేశం చేశారు. ఆయన మాట్లాడుతూ, న్యాయవాదులు మరియు మధ్యవర్తులు ఆధునిక మధ్యవర్తిత్వ మెళకువలను నేర్చుకుని ద్వారా సామాన్య ప్రజలకు తక్కువ ఖర్చుతో, తక్కువ సమయంలో న్యాయం అందించవచ్చని తెలిపారు. జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ (డిఎల్ఎస్ఏ) కార్యదర్శి ఆర్. సన్యాసి నాయుడు, ఎం.సి.పి.సి (ఎంసీపీసీ) శిక్షకులు వి.పి. తంకచ్చన్,ఏ.జె. సురేష్ పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు. వివాదాల పరిష్కారంలో మెడియేషన్ వల్ల పక్షాలకు కలిగే ప్రయోజనాలను వారు వివరించారు. ఇప్పటికే శిక్షణ పొందిన మధ్యవర్తులు కూడా పాల్గొని, అనుభవాలపై చర్చించారని నిర్వాహకులు తెలిపారు.

# వైసీపీ కమిటీ నిర్మాణంపై సమీక్ష

విశాఖపట్నం, ప్రభాతవార్త.



వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీతమ్మధార కార్యాలయంలో విశాఖ పశ్చిమ నియోజకవర్గం వైసీపీ కమిటీ నిర్మాణంపై శుక్రవారం సమీక్షసమావేశం నిర్వహించారు. మాజీ శాసనసభ్యులు, పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త డా. మళ్ల విజయప్రసాద్ ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. పార్టీ సంస్థాగత కమిటీ నిర్మాణాన్ని క్రమపద్ధతిగా, పారదర్శకంగా పూర్తి చేయాలని కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, పార్టీ పరిశీలకులకు సూచించారు. కమిటీ ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# లోకేష్ జన్మదినం సందర్బంగా సేవా కార్యక్రమాలు

ఆనందపురం, జనవరి 23, ప్రభాతవార్త:



తెలుగుదేశ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాస రావు, యువ నాయకులు గంటా రవితేజ పిలుపు మేరకు వారి అభిమానులు పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. వృక్ష ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కాకర సురేష్ కుమార్ వెల్లంకి అంగన్వాడీ కేంద్రంలో ఉన్న పిల్లలకు కుర్చీలు, బల్లలు, ఆడుకునే వస్తువులు ఏర్పాటు చేశారు. యువనేత లోకేష్ స్ఫూర్తి తో వివిధ రకాల సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని అయన చెప్పారు.

# విజయవాడ బీజేపీ సభలో కేఎన్ఆర్

గాజువాక,జనవరి 23,ప్రభాతవార్త



విజయవాడ శ్రీ కృష్ణదేవరాయ నగర్ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ అధ్యక్షతన ఏకాత్మ మానవదర్శన పునఃస్మరణ సభ శుక్రవారం ప్రారంభమైంది. రెండు రోజులుగా సాగనున్న ఈ కార్యక్రమంలో గాజువాక అసెంబ్లీ ఇంచార్జి, రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్ కరణంరెడ్డి నరసింగరావు (కేఎన్ఆర్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 60 ఏళ్ల క్రితం ఇదే వేదికపై దీన్?దయాల్ ఉపాధ్యాయుడు ఏకాత్మ మానవదర్శన ప్రాముఖ్యతను వివరించారని గుర్తు చేశారు. ఆయన సిద్ధాంతాలే నేడు ప్రధాని నరేంద్ర మోదీ పాలనకు మార్గదర్శకమని అన్నారు. ఈ సభకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీఎల్ సంతోష్, విష్ణుకుమార్ రాజు, సోము వీర్రాజు తదితరులు హాజరయ్యారు.

# గుడిలోవలో సామూహిక అక్షరభ్యాసాలు

ఆనందపురం, జనవరి 23, ప్రభాతవార్త:




మండలంలోని గుడిలోవలో ఉన్న శ్రీ సరస్వతీ విద్యా విహార లో వసంత పంచమి సందర్భంగా సామూహిక అక్షరాభ్యాసాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సరస్వతి హోమం నిర్వహించి 20 మంది చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించి ప్రసాద వితరణ చేశారు.

# వివాహితకు ఆన్లైన్ వేధింపులు

## - సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించిన బాధితురాలు - నిందితుడి అరెస్ట్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



ఆన్లైన్ మాధ్యమాల ద్వారా ఒక వివాహిత మహిళను అసభ్యకరంగా వేధిస్తున్న నిందితుడిని విశాఖపట్నం సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. విజయవాడ జిల్లా కు చెందిన వ్యక్తిగా గుర్తించి, రిమాండ్‌కు తరలించారు. విశాఖపట్నం పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ పోలీసులు ఈ కేసును దర్యాప్తు చేశారు. వ్యాపార అవసరాల కోసం అప్పుగా తీసుకున్న డబ్బును తిరిగి ఇవ్వమని అడిగినందుకు, మహిళ వద్ద తనకు పర్సనల్ వీడియోలు ఉన్నాయని, అవి సోషల్ మీడియాలో పెడతానని బెదిరింపులకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు.

### కేసు వివరాల్లోకి వెళితే..

విశాఖపట్నం నగరానికి చెందిన ఒక వివాహిత మహిళకు ఓ వ్యక్తి వాట్సాప్ ద్వారా అసభ్యకరమైన వీడియో కాల్స్ చేయడంతో పాటు, తరచూ ఫోన్ కాల్స్ చేసి వేధింపులకు గురి చేశాడు. దీనిపై బాధితురాలు సిటీ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో నిందితుడు విజయవాడ జిల్లా కు చెందిన వనరాసి శంకర్ రావుగా గుర్తించారు. అనంతరం 22-01-2026న అతడిని అరెస్ట్ చేసి, చట్టపరమైన ప్రక్రియలు పూర్తి చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ పోలీసులు ప్రజలకు పలు సూచనలు చేశారు. అపరిచిత వ్యక్తుల నుంచి టెలిగ్రామ్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, వాట్సాప్ వంటి సోషల్ మీడియా మాధ్యమాల్లో వచ్చే రిక్వెస్టులను స్వీకరించవద్దని సూచించారు. సోషల్ మీడియా ఖాతాలను ప్రైవేట్?లో ఉంచుకోవాలని, తెలియని లింక్‌లపై క్లిక్ చేయకుండా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. సైబర్ నేరాలపై ఫిర్యాదుల కోసం www.cyber-crime.gov.in వెబ్‌సైట్ ద్వారా లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1930కు కాల్ చేయవచ్చని తెలిపారు. అలాగే పోలీస్ కమిషనర్ నెంబర్ 7995095799 కు కూడా సమాచారం ఇవ్వవచ్చని పేర్కొన్నారు.

# 8 మందికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు

ఆనందపురం, జనవరి 23, ప్రభాతవార్త:

ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 8 మంది మహిళలకు శుక్రవారం కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేశారు. వైద్యాధికారి షబీనా భాను ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. పురుషులు, మహిళలు ఈ శస్త్రచికిత్సలు చేయించుకోవచ్చని వైద్యులు సూచించారు. బ్రెస్ట్ కేన్సర్, సర్వైకల్ కేన్సర్ తో బాధపడుతున్న వారు కూడా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. చికిత్స కోసం రాబోయే ప్రతి వ్యక్తి తన ఆధార్ నంబర్, ఆధార్ లింక్ చేసిన మొబైల్ ను తప్పనిసరిగా తీసుకుని రావాలన్నారు.



# అనాధకు ఆశ్రయం.. జీవితం వెలుగులు

## - మానవీయత చాటిన పెందుర్తి పోలీసులు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

మానసిక స్థిమితం కోల్పోయి అనాధగా తిరుగుతున్న వ్యక్తికి వైద్య చికిత్స అందించి, గౌరవమైన జీవితం కల్పించిన పెందుర్తి పోలీసుల మానవీయ చొరవ ప్రజల ప్రశంసలు అందుకుంటోంది. విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి ఆధ్వర్యంలో అమలవుతున్న "మిషన్ తమ సోమా జ్యోతిర్గమయ" కార్యక్రమంలో భాగంగా ఈ ఆదర్శప్రాయ ఘటన చోటుచేసుకుంది. గత ఏడాది సెప్టెంబర్ నెలలో, పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో మానసిక స్థిమితం కోల్పోయి వీధుల్లో తిరుగుతున్న ఓ వ్యక్తిని గమనించిన పెందుర్తి సీఐ కె.వి. సతీష్ కుమార్ మానవతా దృక్పథంతో స్పందించారు. వెంటనే అతడిని విశాఖపట్నం ప్రభుత్వ మానసిక ఆసుపత్రికి తరలించి చికిత్స అందేలా చర్యలు చేపట్టారు. అప్పటి నుంచి అతడి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన వైద్య సేవలు అందించారు. వైద్య చికిత్స ఫలితంగా అతడి మానసిక స్థితి పూర్తిగా మెరుగుపడింది. దర్యాప్తులో అతడు ఎస్.కోటకు చెందిన ఎడువక శ్రీనివాస్ (55)గా పోలీసులు గుర్తించారు. తనకు ఎవరూ లేరని, అనాధనని చెప్పడంతో, పెందుర్తి ఇన్స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ పర్యవేక్షణలో, హెడ్ కానిస్టేబుల్ జి. అప్పారావు సహకారంతో అతడిని పెందుర్తిలోని లయోలా ఓల్డ్ ఏజ్ హోమ్లో సంరక్షణ నిమిత్తం చేర్పించారు. ఈ మానవీయ చర్యలతో ఒకప్పుడు దారి తప్పిన జీవితం నేడు సురక్షితంగా, గౌరవంగా కొనసాగుతుండటం పోలీసుల అంకితభావానికి నిదర్శనమని స్థానికులు కొనియాడుతున్నారు. పెందుర్తి పోలీసుల చొరవ, బాధ్యతాభావం ప్రశంసనీయం అని పేర్కొంటూ, పోలీసు శాఖ కేవలం చట్ట అమలు సంస్థ మాత్రమే కాకుండా సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తుందనే విషయానికి ఈ ఘటన ఉత్తమ ఉదాహరణగా నిలుస్తోందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# జాతీయ బాలిక దినోత్సవం..

## లింగ వివక్ష రూపుమాపాలి.. బ్రూణ హత్యలను అరికట్టాలి. రూపాకుల రవికుమార్, కన్వీనర్ భారతీయ జనతా పార్టీ, వైద్య విభాగము ఆంధ్ర ప్రదేశ్

విశాఖపట్నం, జనవరి 23, ప్రభాతవార్త:





భారతీయ సంస్కృతిలో మహిళలకు ప్రథమ స్థానము కలదు. దేవత శక్తిగా, ప్రకృతి దేవతగా, తల్లి, సోదరిగా, అభిమానించి పూజిస్తారు. మహిళ సృష్టికి మూలం. నేడు బాలికలపై జరుగుతున్న లైంగిక వేధింపులు, అత్యాచారాలు, అనర్థాలు నివారించి, వారి హక్కులను కాపాడవలసిన బాధ్యత సమాజంలోని ప్రతి ఒక్కరిది, ముఖ్యంగా ప్రభుత్వ అధికారుల ది. సమానత్వాన్ని పెంపొందించాలి. లింగ వివక్షతను, అసమానతలను, విద్య, పోషణ, హక్కులు, వైద్య సంరక్షణ, బలవంతపు బాల్య వివాహాలపై అవగాహన కల్పించాలి . ప్రపంచవ్యాప్తంగా 2014 సంవత్సర వివరాల ప్రకారం 62 మిలియన్లకు పైగా బాలికలకు విద్య అందటం లేదు. ఇదే వయసు గల బాలురు కన్నా బాలికలు అధికముగా ఇంటి పనులకు సమయాన్ని ఇస్తున్నారు. ప్రతి నలుగురు బాలికలలో ఒకరికి బాల్య వివాహాలు జరుగుతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాల్య వివాహాల నిర్మూలనకై కఠిన చట్టాలను చేశారు. బాలికలకు విద్యలోనూ, క్రీడలలోనూ ప్రోత్సహించి అధిక వేతనముతో ఉద్యోగ ఉపాధి అవకాశాలను పెంపొందించి మహిళల ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసి, మహిళా సాధికారతకు ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని, ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని అన్నారు ప్రతి సంవత్సరము అంతర్జాతీయ, జాతీయస్థాయిలలో బాలిక దినోత్సవం ఘనముగా జరుపుకుంటున్నామని అన్నారు. 2008 సంవత్సరము నుంచి కేంద్ర ప్రభుత్వ స్త్రీ ,శిశు సంక్షేమ శాఖ జాతీయ బాలిక దినోత్సవం ప్రారంభించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో చిరంజీవులు జయంతి ఫణి కాత్య, ఎస్. క్షీరాబ్దిదుతి, ఎస్. పూజిత, ఎస్. నీరజ. మొదలగువారు వేషధారణ చేశారు.

# డిజిటల్ అరెస్ట్ మోసానికి చెక్

## - మ్యూల్ అకౌంట్ల దందా గుట్టురట్టు - ముగ్గురు నిందితుల అరెస్ట్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)




డిజిటల్ అరెస్ట్ పేరుతో జరిగిన సైబర్ మోసం కేసులో కీలకంగా వ్యవహరించిన మ్యూల్ అకౌంట్లు సరఫరా చేసిన ముగ్గురు వ్యక్తులను విశాఖపట్నం సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు చేపట్టిన దర్యాప్తులో ఈ అరెస్టులు జరిగినట్లు అధికారులు తెలిపారు. విశాఖపట్నం సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఈ కేసులో, అధిక కమిషన్ ఆశతో తమ బ్యాంక్ అకౌంట్?ను సైబర్ నేరగాళ్లకు మ్యూల్ అకౌంట్‌గా అందజేసిన ముగ్గురిని అత్యంత సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తించి అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. జుడ్జి సదరు నిందితులకు 15 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించినట్లు పోలీసులు తెలిపారు.

### కేసు వివరాల్లోకి వెళితే..

విశాఖపట్నానికి చెందిన 81 ఎక్క రిటైర్డ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్?కు గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసి, తాము ప్రభుత్వ అధికారులు అని నటిస్తూ భయపెట్టారు. ఆర్‌బీఐ ఆడిట్ వెరిఫికేషన్ పేరుతో అతడిని 'డిజిటల్ అరెస్ట్' చేస్తున్నామని చెప్పి, రూ.11 లక్షలను ఆర్‌టిజి ఎస్ ద్వారా బదిలీ చేయించుకున్నట్లు దర్యాప్తులో తేలింది. ఈ మొత్తం వరంగల్ జిల్లా ఐసిఐసిఐ బ్యాంక్‌లోని రాధిక ఎంటర్ప్రైజెస్ పేరిట ఉన్న కరెంట్ అకౌంట్?కు బదిలీ అయినట్లు గుర్తించారు. దర్యాప్తులో వెల్లడైన వివరాల ప్రకారం, నిందితులు వరంగల్ కు చెందిన మోరా రమేష్ (54), కనకం పరశురాములు (48), గనిశెట్టి సుమంత్ (35) లు నిందితుడు ఏ-6 వద్ద ఉన్న అదే అకౌంట్?ను సైబర్ నేరాలకు ఉపయోగిస్తే ఎక్కువ కమిషన్ వస్తుందని ప్రలోభపెట్టారు. దీంతో ఏ-6 అంగీకరించడంతో, ఆ అకౌంట్?ను నిందితుడు ఏ-1 కు అందజేశారు. అనంతరం, ఆ అకౌంట్ ద్వారా భారీ మొత్తంలో లావాదేవీలు జరిగినట్లు, బాధితుడి నుంచి వచ్చిన రూ.11 లక్షలు కూడా అదే అకౌంట్‌లో జమ అయినట్లు పోలీసులు గుర్తించారు. దీంతో ఈ నేరానికి నిందితులు ఏ-2,ఏ-3, ఏ-5 , ఏ-6 నేరుగా సంబంధం ఉన్నట్లు నిర్ధారణైంది. ఈ కేసులో ఏ-6 ను గతంలోనే అరెస్ట్ చేసి రిమాండ్?కు పంపినట్లు తెలిపారు.

### ఇటీవల అరెస్ట్ చేసిన నిందితులు

ఏ-2: మోర రమేష్ , ఏ-3: కనకం పరశురాములు , ఏ-5: గనిశెట్టి సుమంత్‌లు

అధిక కమిషన్ ఆశతో బ్యాంక్ అకౌంట్‌ను మ్యూల్ అకౌంట్‌గా ఇచ్చి, డిజిటల్ అరెస్ట్ సైబర్ నేరానికి సహకరించినందుకు వీరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు స్పష్టం చేశారు.

### ప్రజలకు హెచ్చరిక

డిజిటల్ అరెస్ట్, సిబిఐ/ఈడి/ఆర్బిఐ/ఎన్ఎస్ఏ అధికారులమని చెప్పే ఫోన్ కాల్స్‌ను నమ్మవద్దని విశాఖపట్నం సిటీ పోలీసులు ప్రజలను హెచ్చరించారు. బ్యాంక్ అకౌంట్ వివరాలు, ఓటిపిలు, డెబిట్ కార్డుల సమాచారం ఎవరికీ ఇవ్వవద్దని సూచించారు. ఇలాంటి కాల్స్ వస్తే వెంటనే విశాఖపట్నం సిటీ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్?ను సంప్రదించాలని తెలిపారు.

# 71వ వార్డులో నారా లోకేష్ జన్మదిన వేడుకలు

గాజువాక,జనవరి23,ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యా,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకుని 71వ వార్డులో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిధిగా 71వ వార్డు కార్పొరేటర్ రాజాన రామారావుతో పాటు చంద్రబాబు, క్లస్టర్ ఇంచార్జ్ ప్రతాపరావు శ్రీనివాసరావు పాల్గొని మహిళలకు చీరలు, పాఠశాల విద్యార్థులకు పెన్సిళ్లు, పెన్లు, స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఏపీ కి పెట్టుబడులు తేవడంలో నారా లోకేష్ చేస్తున్న కృషిని కొనియాడారు. తండ్రి ఏపీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకు తగ్గ తనయుడు నారా లోకేష్ అని కొనియాడుతూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసారు. 71వ వార్డు ఇంచార్జ్ పప్పు శంకర్ రావు, వార్డు ఉపాధ్యక్షులు నక్క రాజారావు, ప్రధాన కార్యదర్శి పైడి గాజువాక వాణిజ్య విభాగం డైరెక్టర్ చంద్ర రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ రమణ, తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏపీ ప్రగతి ప్రదాత నారా లోకేష్

విశాఖపట్నం,జనవరి23,ప్రభాతవార్త



స్థానిక విశాఖ దక్షిణ నియోజకవర్గం 29వ వార్డులో శుక్రవారం ఐటీ మంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు కార్పొరేటర్ ఉరికిటి నారాయణ రావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథులుగా విశాఖ జిల్లా పార్లమెంటరీ అధ్యక్షులు చోడే వెంకట పట్టాభిరామ్ మరియు విశాఖ దక్షిణ నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ మరియు రాష్ట్ర ఎన్టీఆర్ వైద్య సేవ చైర్మన్ సీతంరాజు సుధాకర్ మరియు విశాఖ జిల్లా పార్లమెంటరీ జనరల్ సెక్రెటరీ లోడగల కృష్ణ హాజరయ్యారు. వార్డ్ కో క్లస్టర్ రావి వెంకటేశ్వరరావు, వార్డు అధ్యక్షులు కండిపల్లి సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు చొల్లంగి శేఖర్, సెక్రెటరీ కోన బాబురావు, నియోజకవర్గ ఉపాధ్యక్షులు లింగాల జగదీష్, వార్డు యువత అధ్యక్షులు జే ఈశ్వర్, వార్డు తెలుగుదేశం సీనియర్ మహిళా నాయకురాలు గడదాసు నరశియమ్మ, వార్డ్ మహిళా అధ్యక్షురాలు పల్లారాదాలక్ష్మి, ఎస్సీ సెల్ అధ్యక్షురాలు వాకాడ రాధ,తెలుగుదేశం సీనియర్ నాయకులు, మధుపడ చల్లారావు, సింగంపల్లి అప్పలకొండ, బీసీ సెల్ అధ్యక్షులు వెంకటరమణ, సోషల్ మీడియా అధ్యక్షులు కోన గౌతమ్, మరియు బూత్ కన్వీనర్లు, కోకన్వీనర్లు, యూనిట్ సభ్యులు,పసుపులేటి అప్పలరాజు,కోరాడ మాధవి, ఉరికిటి రమజానకి, ఉప్పాడ సుభాషిని, ఆకుల సుమతి, బేసపు రత్నం, సారిపల్లి రేవతి, తెడ్లాపు రమేష్, పడాల శ్రీనివాసరావు, పిల్ల గోవిందరాజు, పూడి షణ్ముఖ, సమ్మింగ దుర్గ, మరియు వార్డ్ తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పెద్ద యెత్తున మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

# రూ 1కోటి తో నిర్మించిన సామాజిక భవనం -పరిశీలన చేసిన కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి

గాజువాక జనవరి23,ప్రభాతవార్త:




జీవీఎంసీ 69వ వార్డ్ నాతయ్యపాలెం గ్రామంలో జీవీఎంసీ నిధులతో సుమారు రూ.1 కోటి వ్యయంతో నిర్మించిన సామాజిక భవనాన్ని వార్డు కార్పొరేటర్ కాకి గోవింద రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ పనుల నాణ్యత, అంతర్గత వసతులు, పారిశుధ్యం, తాగునీటి ఏర్పాట్లు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రజలకు అన్ని విధాలా ఉపయోగపడేలా భవనాన్ని సిద్ధం చేయాలని, వివాహాలు, సమావేశాలు, సామాజిక కార్యక్రమాలకు అనువుగా అన్ని సౌకర్యాలు కల్పించాలని,సకాలంలో ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులకు సూచించారు. గ్రామ అభివృద్ధే లక్ష్యంగా జీవీఎంసీ నిధులతో చేపట్టిన ఈ సామాజిక భవనం నాతయ్యపాలెం ప్రజలకు శాశ్వత ఆస్తిగా నిలుస్తుందని కార్పొరేటర్ కాకి గోవింద రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాతయ్య పాలెం నాయ కులు సంద్రాన వరహలరాజు గొల్లవిల్లినర్సింగరావు మొల్లి హరి, హరిశంకర్ సంద్రానసత్యారావు,గౌరి నాయుడు,జివిఎంసీ అధికారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లోకేష్ నాయకత్వం రాష్ట్రానికి అవసరం

విశాఖపట్నం,జనవరి23,ప్రభాతవార్త



లోకేష్ నాయకత్వం రాష్ట్రానికి అవసరం అని జిల్లా టిడిపి మాజీ కోఆర్డినేటర్ కె గోపాల్ రెడ్డి అన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవ సందర్భంగా శుక్రవారం రైల్వే న్యూ కాలనీలో మసీదు దగ్గరలో గోపాల్ రెడ్డి పేదలకు రొట్టెలు పండ్లు పంపిణీ చేశారు. గోపాల్ రెడ్డి మాట్లాడుతూ జన్మదినోత్సవాన్ని సేవా కార్యక్రమాల ద్వారా చేయాలని పిలుపునిచ్చిన నేపథ్యంలో పేదలకు రొట్టెలు పండ్లు పంపిణీ చేయడం జరిగిందని చెప్పారు. లోకేష్ మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించి తద్వారా ప్రజలకు సేవ చేసే శక్తి ఆ భగవంతుడు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి స్థానిక నాయకురాలు సిహెచ్ రవణమ్మ సత్యవతి తదితరులు పాల్గొన్నారు.



# భీమిలిలో భారీగా అన్నదానం

విశాఖపట్నం,జనవరి23,ప్రభాతవార్త

ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలను భీమిలి నియోజకవర్గం టీడీపీ శ్రేణులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, యువ నాయకుడు గంటా రవితేజ ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని భీమిలి, తగరపువలస, మారికవలస, వాంబే కాలనీలలోని అన్న క్యాంటీన్ లలో ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఒక్కో అన్న క్యాంటీన్ లో వెయ్యి మంది అన్నార్తులకు ఉదయం అల్పాహారం.. మధ్యాహ్నం, రాత్రి భోజనాలను ఉచితంగా అందించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు అందజేశారు. రాష్ట్రంలోని యువతకు ఉద్యోగావకాశాలు విస్తృతం చేయడంలో భాగంగా ప్రపంచ స్థాయి ఐటీ కంపెనీలను విశాఖకు తీసుకువస్తున్న లోకేష్ కు ఈ సందర్భంగా పలువురు నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యా వ్యవస్థలో ఆయన చేపట్టిన సంస్కరణలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని కొనియాడారు. జడ్పీటీసీ గాడు వెంకటప్పుడు, టీడీపీ నాయకులు చిక్కాల విజయ్ బాబు, గంటా నూకరాజు, సరగడ అప్పారావు, తాట్రాజు అప్పారావు, పిల్లా వెంకట్రావు, కె. అచ్యుతరావు, బైపిల్లి శ్రీరామూర్తి, గొలగాని నరేంద్ర, పాండ్రంగి అప్పలరాజు, నాగోతి సూర్య ప్రకాష్, తమ్మిన సూరిబాబు, కొప్పల రమేష్, దండి వెంకటేష్, గరే సదానంద, బలిరెడ్డి మల్లికార్జునరావు, నాగోతి సత్యనారాయణ, బోని ప్రసాద్, ఎం. సాయి జ్ఞానేశ్వర్, జీరు సత్యనారాయణ, నమ్మి రమణ, కె.రాజు, బాబి, కాకర సురేష్ కుమార్, కనకాల హేమంత్ తదితరులు పాల్గొన్నారు

vsp - 11_vsp - 11.qxd 1/23/2026 11:32 PM Page 1






# సీఎం పేషీ పేరుతో భారీ మోసం

- ప్రభుత్వ ఉద్యోగాల ఆశ చూపి లక్షలాది రూపాయలు వసూలు చేసిన ముఠా గుట్టురట్టు ఇద్దరు నిందితుల అరెస్ట్

**అనకాపల్లి, జనవరి 23: (ప్రభాతవార్త)**

ముఖ్యమంత్రి కార్యాలయంలో ఉన్నత స్థాయి పరిచయాలు ఉన్నాయని, ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మించి సామాన్యులను మోసం చేస్తున్న అంతర్ జిల్లా మోసగాళ్ల ముఠాను అనకాపల్లి జిల్లా పోలీసులు అరెస్ట్ చేశారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు రోలుగుంట పోలీసులు ఈ ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలు శుక్రవారం జిల్లా ఎస్పీ తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. రోలుగుంట మండలానికి చెందిన ఒక మహిళ డీఎస్సీ పరీక్షకు సిద్ధమవుతుండగా, ప్రకాశం జిల్లాకు చెందిన ఎరగొర్ల శ్రీను అనే వ్యక్తి ఆమె భర్తకు పరిచయమయ్యాడు. తనకు సీఎం కార్యాలయంలో పెద్దవారితో సంబంధాలు ఉన్నాయని, రూ.15 లక్షలు ఇస్తే ఫిబ్రవరి 2025 డీఎస్సీలో ఎస్జీటీ పోస్టు ఇప్పిస్తానని నమ్మబలికాడు. బాధితులకు నమ్మకం కలిగించేందుకు స్వయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతున్నట్లుగా రూపొందించిన ఒక నకిలీ ఆడియో క్లిప్పింగ్‌ను పంపాడు.



బాధితులకు అనుమానం వచ్చినప్పుడల్లా, మంత్రి నారా లోకేష్ పీఏ భార్గవ్ చౌదరి మాట్లాడుతున్నట్లుగా మరొక వ్యక్తితో కాన్ఫరెన్స్ కాల్ మాట్లాడించాడు. ఉద్యోగం పేరుతో నిందితులు బాధితుల నుంచి విడతల వారీగా దాదాపు రూ.12.13 లక్షలు వసూలు చేశారు. ఉద్యోగం రాకపోవడంతో బాధితులు రోలుగుంట పోలీసులను ఆశ్రయించారు. దీనిపై విచారణ చేపట్టిన పోలీసులు సాంకేతిక ఆధారాలతో నిందితులను పట్టుకున్నారు. ఎరగొర్ల శ్రీను (ప్రధాన నిందితుడు): ప్రకాశం జిల్లాకు చెందిన ఇతడిని ఈ నెల 16న అరెస్ట్ చేశారు. ఇతను గతంలో విజయవాడలో లైన్మెన్ పోస్ట్ పేరుతో రూ.2.50 లక్షలు, అద్దంకిలో ఎస్సై పోస్ట్ పేరుతో రూ.11 లక్షలు వసూలు చేసిన పాత నేరస్తుడు. షేక్ సలీం (రెండవ నిందితుడు) విజయవాడకు చెందిన ఇతను శ్రీను ఇచ్చిన రూ.50,000/ కోసం మంత్రి పీఏ గా నటించి బాధితులను బెదిరించాడు. ఇతడిని ఈనెల 22న విజయవాడలో అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగాలు కేవలం మెరిట్ ప్రాతిపదికన, అధికారిక ప్రక్రియ ద్వారానే భర్తీ చేయబడతాయి. సీఎం పేషీ, మంత్రుల పేషీల పేరు చెప్పి ఎవరైనా డబ్బులు అడిగితే నమ్మవద్దు. ఇటువంటి మోసగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని సూచించారు. సమర్థవంతంగా పని చేసి నిందితులను పట్టుకున్న అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎం.శ్రావణి, కొత్తకోట సీఐ జి.కోటేశ్వరరావు, రోలుగుంట ఎస్సై పి.రామకృష్ణారావు, సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు

## వాడవాడలా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**అనకాపల్లి జనవరి 23:( ప్రభాత వార్త)**



ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు శుక్రవారం అనకాపల్లి పరిసర ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. రక్తదాన శిబిరం, ఎన్టీఆర్ వైద్యాలయంలో గర్భిణీలకు పండ్లు రొట్టెలు పంపిణీ, రైల్వే స్టేషన్ వద్ద అన్న క్యాంటీన్ వద్ద పేదలకు అన్నదానం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సమక్షంలో భారీ కేక్ కటింగ్ చేశారు. టిడిపి జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. స్థానిక లక్ష్మీదేవి నగర్ మాజీ మంత్రి దాడి వీరభద్ర కార్యాలయంలో మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సమాజంలో విశిష్ట సేవలు అందిస్తున్న పలువురిని అభినందించి అవార్డు ప్రదానం చేశారు. గడిచిన రెండేళ్లలో మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో పార్టీ నాయకులకు కార్యకర్తలకు నూతన ఉత్సాహం లభించిందని రత్నాకర్ కొనియాడారు. మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీష్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వైద్యాలయంలో బాలింతలు,రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు.

## సి.పి.ఎస్.ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి ఏ.పి.టి.ఎఫ్ హామీ.!

**(నక్కపల్లి రూరల్, ప్రభాతవార్త)**



సి.పి.ఎస్. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో ఏ.పి.టి.ఎఫ్ ముందుంటుందని ఏ.పి.టి.ఎఫ్. రాష్ట్ర పూర్వకార్యదర్శి వెంకటపతిరాజు (వేణు) అన్నారు. శుక్రవారం నూతన క్యాలెండర్లు ఆవిష్కరణ కార్యక్రమంలో భాగంగా పెదబోదుగల్లం హైస్కూల్లో నిర్వహించిన ఆ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. భోజన విరామ సమయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సి.పి.ఎస్ ఉద్యోగుల కు జీవోల విడుదల చేసిన కరువుభత్యం మంజూరులో వ్యత్యాసాలను పరిష్కరించడానికి కృషిచేస్తామని, ఎవరూ ఆందోళనకు గురికావద్దని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు అడిగిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళతామన్నారు. ప్రభుత్వం జీవోల విడుదలచేసిన పాఠశాలలు విలీన కార్యక్రమాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.పి.టి.ఎఫ్.జిల్లా గౌరవ అధ్యక్షుడు కె.కె.ఎల్.ఎన్.ధర్మారావు, జిల్లా అకడమిక్ సెల్ కన్వీనర్ ఎస్.ఫాల్గుణరావు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు డి.శ్రీనివాసరావు, మండల శాఖ అధ్యక్షులు యేడిద కృష్ణ , పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన.!

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**



జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలు భాగంగా మండలంలోని వేంపాడు టోల్ ప్లాజా ఆధ్వర్యంలో జాతీయ రహదారి ప్రయాణికులకు ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరాన్ని నాని శ్రీనివాసరావు చేతుల మీదుగా శుక్రవారం ప్రారంభించారు. జాతీయ రహదారి వెంబడి వెళ్లే అనేకమంది వాహనదారులతో పాటు అధికారులు, నిర్వాహకులు ఉద్యోగులు పలు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. విశాఖపట్నం కు చెందిన సింహాద్రి హాస్పిటల్, సాగర్ దుర్గ హాస్పిటల్ నుంచి వచ్చిన వైద్యులు ఈ వైద్య శిబిరంలో పాల్గొని ప్రాజెక్టు మేనేజర్ డిజి కృష్ణ సారధ్యంలో వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా జాతీయ రహదారి భద్రతపై కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీజీఎం తోపాటు ఐటీ మేనేజర్ సత్యనారాయణ, పలువురు టోల్ ప్లాజా ఉద్యోగులు ఉన్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన..

- హోంమంత్రికి రుణపడి ఉంటాం: "కొప్పిశెట్టి"

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**



రాష్ట్ర హోం మంత్రివర్యులు వంగలపూడి అనితమ్మ కృషితో టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉప్మాక వెంకటేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధిలో భాగంగా పలు పనులకు శుక్రవారం పిఎసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టిబుజ్జి చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత వినతి మేరకు టీటీడీ ఆలయ అభివృద్ధికి 5.50కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసిన విషయం తెలిసినదే.! ఈ మేరకు కోటి 70 లక్షల రూపాయలతో ముందుగా డార్మెటరీ హాలు పనులు ప్రారంభించేందుకు సిద్ధమయ్యారు. ఆ పనులకు హోంమంత్రి అనిత ఆదేశాల మేరకు బుజ్జి చేతుల మీదుగా ప్రధాన అర్చకులు గొట్టుముక్కల వరప్రసాదాచార్యులు పూజా కార్యక్రమంలో అనంతరం పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా బుజ్జి మాట్లాడుతూ ఎమ్మెల్యేగా అనితమ్మ ఉన్నప్పటి నుంచి దేవస్థానం అభివృద్ధికి ముందడుగు వేస్తూ వస్తున్నారని అందులో భాగంగా మంత్రిగా మరింతగా అభివృద్ధి చేయాలని ఆలోచనతో ముందుకు వచ్చారని, ఊహించిన విధంగా సుమారు 6 కోట్ల రూపాయలు నిధులు తీసుకువచ్చారని అన్నారు. ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న హోం మంత్రి కి రుణపడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్స్పెక్టర్ కుర్మేశ్వరరావు, టీడీపీ యువనాయకులు తోలేటి శ్రీను, కొంకిపూడి స్వామి, మేడిశెట్టి దుర్గ తదితరులు ఉన్నారు.

## రోగులకు దుప్పట్లు పంపిణీ

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**



రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర హోం మంత్రి వంగరపూడి అనిత ఆర్థిక సహాయంతో పేదలకు రోగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. నక్కపల్లి 50 పడకల ఆసుపత్రిలో రోగులకు పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ దేవర సత్యనారాయణ, పిఎసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి, వెలగా శ్రీనివాసరావు , దార్ల కృష్ణ ,జిల్లా పార్టీ కోశాధికారి నానేపల్లి రాఘవులు తదితరులు సూపర్నెంట్ చేతుల మీదుగా అందజేశారు.

## టెక్నికల్ రంగంపై విద్యార్థులకు అవగాహన.!

**( నక్కపల్లి, ప్రభాతవార్త)**




మండలం లోని వేంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 9,10 తరగతుల విద్యార్థులకు ఒకేషనల్ ఎడ్యు కేషన్లో భాగంగా శుక్రవారం పరిశ్రమల పరిశీలన కార్యక్రమంలో భాగంగా అవగాహన కల్పించేందుకు కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ మేరకు నక్కపల్లి మండలంలో గల విద్యుత్ సబ్స్టేషన్ సందర్శించారు. ఆ విలేజ్ లైన్ మ్యాన్ వివిధ రకాల ట్రాన్స్ ఫార్మర్స్, ఓల్టేజ్ ల గురించి వివరించారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు యూ వరలక్ష్మి మాట్లాడుతూ ఒకేషనల్ టెక్నికల్ కోర్సెస్ ద్వారా ఉన్నత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు త్వరగా లభిస్తాయన్నారు. ఎలక్ట్రానిక్స్ వృత్తి విద్య ఉపాధ్యాయులు పి . గంగాధర్, ఆటో మోటివ్ ఇన్స్ట్రక్టర్ విజయకృప, రిటైల్ మార్కెటింగ్ ఇన్స్ట్రక్టర్ మహేశ్వరి, పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు ఏ. మోహన రావు లుపాల్గొన్నారు.

## నేడు ఐసిడిఎస్ సదస్సు.!

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**

జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా నక్కపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో కిశోర్ బాలికలకు శనివారం అవగాహన సదస్సు పిఓ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని సూపర్వైజర్ సత్యవతి ప్రకటనలో శుక్రవారం తెలిపారు. నక్కపల్లి అంబేద్కర్ గురుకుల పాఠశాల సమావేశ మందిరంలో ఈ సదస్సు నిర్వహిస్తున్నామని విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## రథసప్తమి వేడుకలు పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే కొణతాల

**అనకాపల్లి రూరల్ జనవరి 23 :(ప్రభాతవార్త)**



స్థానిక సుంకరమెట్ట జంక్షన్ వద్ద కొలువై ఉన్న శ్రీ సత్యనారాయణ స్వామి శ్రీ సూర్యనారాయణ స్వామి వారి దేవస్థానం రథసప్తమి వేడుకల్లో భాగంగా శుక్రవారం జన సేన పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ సూర్యనారాయణ స్వామి రథసప్తమి వేడుకల గోడ పోస్టర్ను ఆవిష్కరించారు. దేవస్థాన కమిటీ చైర్మన్ బొడ్డేడ మురళి ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ అనకాపల్లి ఈశాన్యంలో ఉన్న శ్రీ సత్యనారాయణ స్వామి శ్రీ సూర్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ఈనెల 25న మొదటి ఆదివారం రథసప్తమి (సూర్యజయంతి పర్వదినం) సందర్భంగా భక్తులకు ఎటువంటి ఆటంకాలు జరగకుండా వచ్చిన భక్తులకు త్రాగునీరు, ప్రసాద సౌకర్యాలను ఏర్పాటు చేయాలని దేవస్థానంలో వివిధ సంస్కృతిక కార్యక్రమాలను అత్యంత ఘనముగా ఏర్పాట్లు నిర్వహించాలని కమిటీ వారికి ఎమ్మెల్యే రామకృష్ణ సూచించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు సూరిశెట్టి బల్లమ్మ, తురకలపూడి ఈశ్వరరావు, రేబాక వరలక్ష్మి, ఈశ్వరరావు, మారిశెట్టి అరుణ భాస్కరరావు, తిమ్మరాజు మల్లికార్జునరావు, దొడ్డి భరత్, కర్రి లక్ష్మీ నూకరాజు,కైచర్ల నరసమ్మ,80వ వార్డు జనసేన పార్టీ నాయకులు బుద్ధ శ్రీనివాసరావు, సూరిశెట్టి రాముడు బుద్ధ రాజేష్ పీలా హరి పాల్గొన్నారు.

## ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యం: ఎస్పీ తుహిన్ సిన్హా

**అనకాపల్లి రూరల్ జనవరి 23 : ( ప్రభాత వార్త)**



ప్రజలకు భద్రత కల్పించడమే పోలీసులకు ఏకైక లక్ష్యం కావాలని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆకాంక్షించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా అనకాపల్లి పట్టణ పోలీస్ స్టేషన్, సబ్ డివిజన్ కార్యాలయాన్ని ఆయన శుక్రవారం సందర్శించారు. స్టేషన్ రికార్డులు, శాంతిభద్రతల నిర్వహణ, కేసుల దర్యాప్తు పురోగతిని ఆయన నిశితంగా పరిశీలించి, సిబ్బందికి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యం కావాలని ఆకాంక్షించారు. మాదకద్రవ్యాల నిర్మూలన, గంజాయి ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణాపై పటిష్ట చర్యలు చేపట్టాలి. యువత పెడదారి పట్టకుండా విద్యాసంస్థల్లో అవగాహన సదస్సులు నిర్వహించి, డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చాలని ఆదేశించారు. విధుల నిర్వహణలో క్రమశిక్షణతో పాటు సిబ్బంది ఆరోగ్యం, వ్యక్తిగత సమస్యల పట్ల ఎస్పీ ప్రత్యేక శ్రద్ధ చూపారు. సిబ్బందితో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, తగిన పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి సబ్‌డివిజన్ డీఎస్పీ ఎం.శ్రావణి, పట్టణ ఇన్స్పెక్టర్ ప్రేమ్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకట నారాయణ, ఎస్సైలు శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించి నఎమ్మెల్యే సుందరపు

**అనకాపల్లి,జనవరి23:( ప్రభాత వార్త)**



జిల్లా.. లోని అచ్యుతాపురం మండలం కొండకర్ల ఆవ పరిసరాలలో యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ శుక్రవారం పర్యటించి ఈ నెల 29,30 తేదీలలో జరగనున్న అనకాపల్లి ఉత్సవ్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అనకాపల్లి జిల్లా ఉత్సవాలు కొండకర్లలో ప్రారంభంకానున్న సందర్భాన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ గ ఆవ పరిసర ప్రాంతాల్లో ఉత్సవ ఏర్పాట్లపై అధికారులతో కలిసి పర్యటించారు. ఆవ చరిత్రను వివరించడానికి ఎల్ ఈ డి స్క్రీన్ లు ఉపయోగించనున్నారు. వాటిని ఎక్కడ అమార్చాలి అనే దానిపై చర్చించారు. అలాగే బయో టాయిలెట్స్ ను కూడా ఎక్కడ ఏర్పాటు చేయాలి? ఎక్కడెక్కడ విద్యుత్ దీపాలంకరణలు పెట్టాలి?,సెల్ఫీ పాయింట్లు ఎక్కడ ఏర్పాటు చేయాలి?,స్వాగత బ్యానర్లు ఎక్కడ ఏర్పాటు చేయలి?విజ్ఞాన వంతంగా స్టాల్స్ ఉండబోతున్న నేపథ్యంలో ప్రజలు వాటిని తిలకించనుండడం వలన అవి ఎక్కడెక్కడ పెట్టాలి? రెండు రోజులు పారిశుద్ధ్య పనుల నిర్వహణపై కూడా సూచనిలిచ్చారు. పలు విషయాలపై అధికారులకు ఎమ్మెల్యే అనేక సూచనలిచ్చారు. . ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు. కూటమి నాయకులు. తదుర్లు. పాల్గొన్నారు.

## లోకేష్‌కు జన్మదిన కానుక..
## 100 కుటుంబాలు వైసీపీ నుండి టిడిపిలో చేరిక..

**ఎలమంచిలి జనవరి 23, ప్రభాతవార్త**



పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు, నియోజవర్గ పరిశీలికలు బోండా జగన్నాథం, రాష్ట్ర కార్యదర్శి దూళి రంగనాయకులు ఆధ్వర్యంలో రామన్నపాలెం గ్రామం నుండి వైసిపి కి చెందిన అచ్యుతాపురం మండల వైసీపీ ఉపాధ్యక్షులు ధర్మిరెడ్డి నాయుడు బాబు తో పాటు ధర్మిరెడ్డీ సన్నిబాబు, ధర్మిరెడ్డీ సన్యాసిరావు, ధర్మిరెడ్డీ అప్పలనాయుడు, ధర్మిరెడ్డి సన్యాసినాయుడు (ఎస్ కె ఎం ఎల్) తో కలిసి 100 కుటుంబాలు చెందిన తెలుగుదేశం పార్టీలో చేరారు.. వీరికి పప్పల చలపతిరావు పసుపు కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పప్పల చలపతిరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచిందని, సిఎం చంద్రబాబు చేస్తున్న మంచి పనులు, అభివృద్ధి , నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కార్యక్రమాలను చూసి తెలుగుదేశం పార్టీలో చేరడం ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గొర్లె శివన్నారాయణ మూర్తి,పీలా తులసీరామ్ ,మండల అధ్యక్షులు లాలం భరత్, ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, లక్కవరం పిఎసిఎస్ చైర్మన్ కోలుకులూరు విజయరామరాజు, జిల్లా ఉపాధ్యక్షులు కొటారు సాంబశివరావు, జిల్లా అధికార ప్రతినిధి దాడి రమేష్, క్లస్టర్ ఇంచార్జ్ కరణం రవికుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొర్లి బాబురావు, రామన్నపాలెం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ధర్మిరెడ్డి అప్పారావు, ధర్మ రెడ్డి సన్యాసినాయుడు (ట్రావెల్), ధర్మ రెడ్డి సన్యాసినాయుడు (ఎంపీటీసీ), లాలం సత్తిబాబు, ధర్మ రెడ్డి రామకృష్ణ , పాల్గొన్నారు.

## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు..

**ఎలమంచిలి, జనవరి 23, ప్రభాతవార్త**



పట్టణంలోని ప్రేమ సమాజం లో, ప్రభుత్వ ఆసుపత్రి, బ్రాహ్మణ వేద పాఠశాలలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీ పప్పల చలపతిరావు, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ధూళి రంగనాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పళ్ళు, రొట్టెలు పంపిణీ చేశారు. అనంతరం కొక్కిరాపల్లి వద్దగల ప్రేమ సమాజంలోనూ, పట్టణంలోని భవనం వీధిలో ఉన్న వేద పాఠశాలలకు కాయగూరలు, నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు గొర్లె శివన్నారాయణ మూర్తి, మండల అధ్యక్షులు, యువ నాయకులు ప్రగడ రాజు, లక్కవరం పిఎసిఎస్ చైర్మన్ కొలుకులూరి విజయరామరాజు, జిల్లా ఉపాధ్యక్షులు ఇత్తంశెట్టి రాజు, కొటారు సాంబశివరావు, జిల్లా అధికార ప్రతినిధి దాడి రమేష్, సీనియర్ నాయకులు ఆడారి రమణబాబు, గొన్నబత్తుల శేషు, మజ్జి రామకృష్ణ, పందూరి శ్రీనివాసరావు, క్లస్టర్ ఇంచార్జ్ కరణం రవికుమార్,బోద్దపు శ్రీనివాసరావు, ఊడి రామకృష్ణ,నమ్మి రమణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొర్లె బాబురావు, తెలుగుదేశం పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు దంట్ల వెంకటస్వామి, వార్డు అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు..

**ఎలమంచిలి, జనవరి 23, ప్రభాతవార్త**



మండలంలోని పేట బయ్యవరం లోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలోని ప్రధానోపాధ్యాయిని బివి ధనలక్ష్మి ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ సంబర యోధులు సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా పరాక్రమ దివాస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు మాజీ సైనికులు పి శంకర్రావు సుభాష్ చంద్రబోస్ జీవిత చరిత్రను వివరించారు. అతని ఆశయాలకు మనం కూడా ఆచరించాలని సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు బి.సత్యనారాయణ విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే వీరభద్రరావు, కే గౌతమి, కే శోభారాణి, జి కన్యాకుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.

## వక్తృత్వ పోటీల్లో ఎలమంచిలి పాఠశాల విద్యార్థి ప్రథమ స్థానం

**ఎలమంచిలి ,జనవరి 23, ప్రభాతవార్త:**



జాతీయ ఓటరు దినోత్సవ సందర్భంగా శుక్రవారం అనకాపల్లి పట్టణంలోని జీవీఎంసీ పాఠశాలలోని నిర్వహించిన వక్తృత్వ పోటీలలో పట్టణంలో గల బాలికోన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థిని పక్కుర్తి తులసి ప్రథమ స్థానం పొందిందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే సుశీల తెలిపారు. జాతీయ ఓటర్స్ దినోత్సవ ఆదివారం అనకాపల్లిలో జరిగే కార్యక్రమంలోని జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతి ప్రధానం జరుగుతుందని తెలిపారు. అనకాపల్లి జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ప్రథమ స్థానం పొందిన తులసిని ప్రధానోపాధ్యాయురాలు కే సుశీల ఉపాధ్యాయులు , సిబ్బంది విద్యార్థినిని అభ్యర్థించారు.

## నూకాంబిక ఆలయంలో వసంత పంచమి ప్రత్యేక పూజలు

**అనకాపల్లి జనవరి 23 : (ప్రభాత వార్త)**



ఉత్తరాంధ్ర ఇలవేల్పు అనకాపల్లి గవరపాలెం లో వెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో మాఘ మాసం శ్యామల దేవి నవరాత్రుల సందర్భంగా వసంత పంచమి తిది శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన సందర్భంగా ఆలయ మండపంలో శ్రీ రాజా శ్యామలదేవి హోమం ఘనంగా జరిగింది. మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ప్రత్యేక పూజలు చేసి పూర్ణహౌతిలో పాల్గొన్నారు. ఈ హోమంలో పాల్గొన్న దూలం గోపి దంపతులు, యర్రవరపు సంతోష్ కుమారి దంపతులు హోమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ పీలా నాగశ్రీను (గొల్ల బాబు), ఆలయ సహా కమిషనర్ యళ్ళశ్రీధర్,ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్, దాడి రవికుమార్ పొలిమేర స్వాతి ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాండ్రేగుల రాజారావు ,మజ్జి జానకి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్, వద్దాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి, యర్రవరపు సంతోష్ కుమారి భక్తులు పాల్గొన్నారు.

## ఓటుహక్కును దుర్వినియోగం చేయొద్దు

**(నక్కపల్లి ,ప్రభాతవార్త)**



జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా నక్కపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ప్రిన్సిపాల్ డా ఎం. శివయ్య, అధ్యాపకులు కిరణ్ కుమార్, పృథ్వీరాజ్ ఓటు హక్కు వినియోగం రాజ్యాంగంలో ఓటుకున్న విశిష్టత తెలియజేశారు. దేశ భవిష్యత్తును మార్చగల శక్తి కేవలం ఓటుకు మాత్రమే ఉందని ఏమాత్రం దుర్వినియోగం చేయవద్దని విద్యార్థులకు సూచించారు. 18 సంవత్సరాల నుండి ప్రతి ఒక్కరూ నమోదు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులందరూ చేత ప్రతిజ్ఞ చేశారు.

## వేల్పుల వీధి గౌరమ్మ జాతర చూతము రారండి

**అనకాపల్లి,జనవరి23:( ప్రభాతవార్త)**



ప్రసిద్ధి చెందిన 171 సంవత్సరాల చరిత్ర కలిగిన అనకాపల్లి వేల్పుల వీధి శ్రీ గౌరీ పరమేశ్వరి జాతర మహోత్సవాన్ని అత్యంత వైభవంగా శనివారం నిర్వహించేందుకు నిర్వాహకులు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశారు. పట్టణంలోని అన్ని ప్రదానం కూడళ్ల లో భారీ విద్యుద్దీకరణ సెట్టింగ్ లు ఏర్పాటు చేశారు.ప్రదాన మార్గాలన్నీ విద్యుద్దీకరణ సెట్టింగ్ లతో అలరిస్తున్నాయి. ప్రతి ఏటా సంక్రాంతి పండగ తరువాత వచ్చే శనివారం విదిగా ఈ జాతరను నిర్వహిస్తుంటారు. అమ్మవారి చరిత్ర,: ప్రఖ్యాతిగాంచిన వేల్పుల వీధి శ్రీ గౌరీ పరమేశ్వరులు మహోత్సవం. సుమారు 170 సంవత్సరాలు క్రితం స్థానిక వేల్పుల వీధిలో వేల్పుల రామారావు కుటుంబానికి చెందిన స్థలంలో వేల్పుల ఆదెమ్మ గౌరమ్మ అనే ఇరువురు బాలికలు బాల గౌరమ్మ ను ప్రతిష్టించి పూజలు నిర్వహించే వారు. తదుపరి వీధి ప్రజలు అందరూ కలిసి చిన్న పండగలా చేసేవారు. దరిమళా నాటి వీధి పెద్దలు వేల్పుల కుటుంబం కలిసి శ్రీ వాకాడ దాలప్ప ఆధ్వర్యంలో జిల్లా ఉత్సవంగా ప్రతిష్టను తీసుకు వచ్చారు. వీరు సుమారు 50 సంవత్సరాలు నిర్వహించి తదుపరి వయోభారంతో 1973 సంవతసరం లో నాటి వీధి పెద్దలు యువకులుకు నిర్వహణ బాధ్యతలు అప్పగించారు. ఈ ఏడాది భారీ స్టేజ్ ప్రోగ్రాములు, భారీ విద్యుత్ అలంకరణ, మందు గుండు సీతారామయ్య అతి భారీ బాణాసంచా హంగామా ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతుందని తెలియజేశారు. నేల వేషాలు, పలు సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేశామని, భక్తులు సహకారంతో ఉచిత ప్రసాదం పంపిణీ జరుగుతుంది ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నానే పల్లి రవి, కోశాధికారి పోతల రమణ, ఉత్సవకమిటీ సభ్యులు వేల్పుల వీధి పెద్దలు, మహిళలు పాల్గొన్నారు




## బ్లాక్ మెయిల్ రాజకీయాలు మానుకోవాలి :ఎంపిపి బడుగు

**కొయ్యూరు జనవరి 23 (ప్రభాతవార్త)**



లేని అధికారాన్ని ఉన్నట్లుగా భ్రమలో ఉన్న నియోజకవర్గ, మండల కూటమి నేతలు బ్లాక్ మెయిల్ రాజకీయాలు మానుకోవాలని వైసిపి నేత, ఎంపీపీ బడుగు రమేష్ బాబు హితవు పలికారు. శుక్రవారం మండల కేంద్రంలోని జడ్పీ గెస్ట్ హౌస్ లో నిర్వహించిన వైసీపీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్నామన్న అహంకారంతో, నియోజకవర్గ, మండలానికి చెందిన కొంతమంది కూటమి నేతలు గ్రామాలలో అభివృద్ధికి దోహద పడకపోగా, ప్రజల నుండి గెలిచిన స్థానిక వైసిపి ప్రజాప్రతినిధులను కాదని స్వలాభాని కై పైరవీలు చేస్తున్నారన్నారని ఆరోపించారు. గ్రామాలలో ప్రజల మధ్య లేనిపోని వివాదాలు సృష్టిస్తున్నారని, ఎం మాకవరం మొదలుకొని అన్ని పంచాయతీలలో కొంతమంది చోట నేతలు ఏ పని లేకపోయినా వచ్చి బొక్కా లేసుకొని రోడ్డెక్కి హడావుడి చేస్తున్నారని, వీరికి వెనక కనీసం ఒకటి బ్యాంకు లేదని, ఇటువంటి నేతలు ఎప్పుడైనా మారుమూల గ్రామాలను సందర్శించారా? ఆ గ్రామాలు ఎక్కడున్నాయో వీరికి తెలుసా? అని ప్రశ్నించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు తో పాటు స్థానిక నేతలు బిడిజన, అంబటి నూకాలమ్మ, అచ్యుత్, జల్లిబాబులు, జైతి రాజులమ్మ, బండి సుధాకర్, రేమేల చంద్రరావు, దడాల రమేష్, సుర్ల చంద్ర రావు, నేమని నూకాలమ్మ, నత్తారు సోమన్న దొర, సుమర్ల సూరిబాబు, నర్సి కృష్ణ, సడ్డా సావిత్రి, దేపూరి రాజబాబు, నీలాపు సూరిబాబు, ముసిలి నాయుడు, పెట్ల గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## డౌనూరులో మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు

**కొయ్యూరు, జనవరి 23 (ప్రభాతవార్త)**



మండలంలోని డౌనూరులో నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు మండల మహిళా అధ్యక్షురాలు బొంగిని సత్యవతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రజాసేవే పరమావధిగా రాష్ట్ర పురోభివృద్ధే లక్ష్యంగా అహర్నిశలు శ్రమిస్తున్న యువనేత, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.సాంకేతికతతో యువత భవిష్యత్తును, విజ్ఞానంతో విద్యార్థుల బాటలను తీర్చిదిద్దుతున్న లోకేష్ బాబు అంకితభావం అభినందనీయమని, ఆయన మరిన్ని విజయాలు అందుకోవాలని, సంపూర్ణ ఆరోగ్యంతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తోకల దేవి, యువనేతలు సురేష్ పట్నాయక్, ఆది లక్ష్మీ భద్రమ్మ, శ్రీను రాజులమ్మ, జోగారావు, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదులకు సకాలంలో పరిష్కారం చూపాలి

**: జిల్లా ఇంచార్జి జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజా..**

**పాడేరు, జనవరి 23, (ప్రభాతవార్త):**



ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును అధికారులు వ్యక్తిగత బాధ్యతగా తీసుకుని, నిర్ణీత గడువులోగా నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజా ఆదేశించారు. శుక్రవారం పాడేరులోని ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో ఆమె పాల్గొని బాధితుల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్జీలు పదేపదే రీఓపెన్ కాకుండా చూడాలని, ప్రజలతో అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకమైన ప్రవర్తనతో వ్యవహరించాలని స్పష్టం చేశారు. వినతుల పరిష్కారంలో అలసత్వం ప్రదర్శించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జి.మడుగుల మండలం బిలకల పాలెం గ్రామానికి చెందిన కింతర్ల చిట్టిబాబు కుల ధ్రువీకరణ పత్రం కోసం దరఖాస్తు చేసుకోగా, జేసీ ఆదేశం మేరకు అధికారులు తక్షణమే పరిశీలించి ధ్రువపత్రాన్ని అందజేశారు. ఈ సమావేశంలో మొత్తం 102 వినతులు అందాయి. అందులో రెవెన్యూ విభాగానికి 11, గ్రామీణ నీటి సరఫరాకు 5, పింఛన్లకు 3, మైన్స్ శాఖకు 2, ఇతర శాఖలకు 81 వినతులు వచ్చాయి. ముంచంగిపుట్టు మండలంలో నాటు సారా, గంజాయి విక్రయాలను అరికట్టాలని గ్రామస్తులు కోరారు. అనంతగిరి, హుకుంపేట, పెదబయలు మండలాల నుంచి రహదారులు, వంతెనలు, త్రాగునీరు మరియు బస్సు సౌకర్యాల కోసం ప్రజలు విన్నవించుకున్నారు. రెవెన్యూ క్లినిక్ ద్వారా క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించడమే తహశీల్దార్లు, వీఆర్వోలు ప్రత్యేకంగా అందుబాటులో ఉన్నారని జేసీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ కె. సాహిత్, ఇన్చార్జి డీఆర్వో అంబేడ్కర్, ఆర్డీవో లోకేశ్వరరావు, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంపై తీవ్ర ప్రజా వ్యతిరేకత..

**- సంస్థాగతంగా మరింతగా వైఎస్ఆర్సీపీని బలోపేతం చేద్దాం..**

**- జడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర**

**ముంచంగి పుట్టు జనవరి 23 (ప్రభాతవార్త)**




కూటమి ప్రభుత్వం ఏర్పడి 19 నెలల కాలవ్యవధిలో ప్రజల్లో తీవ్ర స్థాయిలో వ్యతిరేకత వ్యక్తం అవుతుందని ఈ పరిస్థితుల్లో ఏ ఎన్నికలు వచ్చినా ఆ మూడు పార్టీలు తుడిచిపెట్టుకుపోవడం ఖాయమని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర మహిళ విభాగం అధ్యక్షురాలు, ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ ..శ్రీమతి జల్లిపల్లి సుభద్ర పేర్కొన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముంచంగిపుట్టు మండల స్థాయి విస్తృత సమావేశం శుక్రవారం ముంచంగిపుట్టులోని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి పార్టీ పాడేరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు, పాడేరు మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, అరకు, పాడేరు నియోజకవర్గాల పరిశీలకులు ఏడవక సత్య రావు, అరకు శాసనసభ్యులు రేగం మత్స్యలింగం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సమావేశంలో సుభద్ర మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు అండగా ఉండేందుకు జగన్మోహన్ రెడ్డి నిరంతరం ఆలోచనలు చేస్తున్నారన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేసే ప్రతి ఒక్కరికి తగిన సమయంలో గుర్తింపు లభిస్తుందని చెప్పారు. కార్యకర్తలకు భరోసాగా బీమా (ఇన్సూరెన్స్)ను జగన్ తీసుకొస్తున్నారని ఆమె ఈ సందర్భంగా వెల్లడించారు. సంస్థాగతంగా బలోపేతం అవుదాం కూటమి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో వ్యతిరేకత వ్యక్తం అవుతున్న నేపథ్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని స్థానికంగా బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సంస్థాగతంగా మండల స్థాయి నుంచి వార్డు స్థాయి వరకు అన్ని కమిటీలను ఏర్పాటు చేసుకొని మరింత బలోపేతం అయ్యే దిశగా స్థానిక ఎన్నికలు ఎదుర్కొనేలా నిలబడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సతీష్ కుమార్ శుభాకాంక్షలు తెలిపిన దివ్యలత

**పాడేరు,జనవరి23, ప్రభాతవార్త**




ఉమ్మడి విశాఖపట్నం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వన్నెంరెడ్డి సతీష్ కుమార్ పదవీ బాధ్యత స్వీకరణ కార్యక్రమంలో పాడేరు జనసేన పార్టీ అధికార ప్రతినిధి బొంకుల.దివ్య లత,అరకు జనసేన పార్టీ నాయకులు కొన్నెడి. లక్ష్మణ రావు (ఉమ్మడి జిల్లా సంయుక్త కార్యదర్శి), బంగారు. రామదాసు (ఉమ్మడి జిల్లా సంయుక్త కార్యదర్శి), సమర్థి.రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన వన్నెంరెడ్డి సతీష్ కుమార్ కు అధికార ప్రతినిధి బొంకుల.దివ్య లత పూల గుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా మంత్రి నారాలోకేష్ జన్మదిన వేడుకలు

***- కిడారి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం***

**పాడేరు, జనవరి 23, ప్రభాతవార్త:**





రాష్ట్ర మానవ వనరులు,ఐటీ శాఖ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు మాజీ మంత్రి,జిసిసి రాష్ట్ర చైర్మన్ కిడారీ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో పాడేరులో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.మంత్రి నారాలోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని చైర్మన్ క్యాంప్ కార్యాలయంలో చైర్మన్ శ్రావణ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించగా యువకులు స్వచ్ఛంగా దారేల సర్పంచ్ పాండురంగ స్వామి,మురళీ,యువకులు ముందుకు వచ్చి రక్తాన్ని దానం చేసి లోకేష్ పై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ రక్తదాన శిబిరానికి విశేష స్ ధన వచ్చింది. అనంతరం మంత్రి లోకేష్ బర్త్ డే కేకును పార్టీ నాయకులతో కలిసి చైర్మన్ శ్రావణ్ కుమార్ కేకును కట్ చేసి లోకేష్ కు శుభాకాంక్షలు తెలియజేస్తూ అందరికీ తినిపించి సంబరాలు జరుపుకున్నారు. రక్తదాన శిబిరానికి ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రజల్లో విశేష స్పందనను పొందింది.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. నారా లోకేష్ జన్మదిన వేడుకలు సేవా కార్యక్రమాలతో మరింత ప్రత్యేకంగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో జిసి సి చైర్మన్ శ్రావణ్ కుమార్,జి సి సి డైరెక్టర్,టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు,సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజేషన్ సెక్రటరీ సాగర సుబ్బారావు, గూడ సర్పంచ్ కంబిడి జ్ఞాన ప్రకాష్, దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, అండీభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ, శోభకోట సర్పంచ్ పలాసి శశి భూషణం నాయుడు, హుకుంపేట ఎంపీటీసీ కొమ్మ రమ, గిన్నెలకోట ఎంపీటీసీ గదుతురి నిర్మల, మాజీ ఎంపీటీసీ కంబిడి రాంబాబు, మాజీ సర్పంచ్ కూడ వెంకటరావు, మాజీ సర్పంచ్ పెల్లమల రామలింగం, టీడీపీ నాయకులు మాంద్యగురు స్వామి, త్రినాధ్ మురళి, మల్లేష్, మహేష్, రవికుమార్, రెడ్ క్రాస్ ప్రతినిధులు జి.గౌరీ శంకర్,సూర్యం, రవి,సుబ్రమణ్యం,వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

**హుకుంపేట, జనవరి 23,ప్రభాతవార్త:**



మండలంలో మత్యపురం పంచాయతి, ఉప్ప గ్రామంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామస్థులతో కలిసి కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి. మహిళలకు చీరల పంపిణీ, మెడికల్ క్యాంప్ నిర్వహణ, అంగన్వాడీ కేంద్రం ద్వారా సీమంతం కార్యక్రమం, గ్రామ ప్రజలకు అన్నదాన వితరణ కార్యక్రమం చేపట్టారు.లోకేష్ జన్మదినాన్ని కేవలం వేడుకగా కాకుండా ప్రజాసేవా పర్వంగా నిర్వహించడం విశేషంగా నిలిచింది. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సాగిన ఈ కార్యక్రమాలు గిరిజన ప్రాంత ప్రజల నుంచి విశేష ఆదరణ పొందాయి. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, నాయ కులు, కార్యకర్తలు, గ్రామస్థులు లోకేష్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజేషన్ సెక్రటరీ సాగర సుబ్బారావు, దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, అండీభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ, శోభకోట సర్పంచ్ పలాసి శశిభూషణం నాయుడు, బూర్జ సర్పంచ్ బొంజుబాబు, హుకుంపేట ఎంపీటీసీ కొమ్మ రమ, గిన్నెలకోట ఎంపీటీసీ గడుతురి నిర్మల, మండల పీఏసీఎస్ డైరెక్టర్ కోటేశ్వరావు పడాల్, గూడ మాజీ ఎంపీటీసీ కంబిడి రాంబాబు, అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి మండ్యాగురు స్వామి, పీసా మండల అధ్యక్షులు చప్పాలి శంకర్ రావు, అనంతగిరి మండల ప్రధాన కార్యదర్శి నరేంద్ర, మాజీ ఎంపీటీసీ దూరియా నూకరాజు, అరకు పార్లమెంట్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పెనుమాల నిర్మల, పెదబయలు మండల మహిళా ప్రధాన కార్యదర్శి కిముడు మహేశ్వరీ, అరకు పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి నెగెలా సుందర్‌రావు పాల్గొన్నారు.

## మంత్రి లోకేష్‌కు పద్మాపురం పంచాయతీ ప్రజలు శుభాకాంక్షలు

**అరకులోయ, జనవరి 23, ప్రభాతవార్త :**




రాష్ట్ర మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా అరకులోయ మండలంలోని పద్మాపురం పంచాయతీకి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు తమ శుభాకాంక్షలు తెలియజేసారు. దీనిలో భాగంగా పద్మాపురం పంచాయతీ సెగ్మెంట్ 2 ఎంపీటీసీ కిల్లో ముక్త ఆధ్వర్యంలో వేడుక ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ కిల్లో ముక్క మాట్లాడుతూ మంత్రి లోకేష్ కు దేవుని ఆశీస్సులు ఉండాలని భగవంతుని కోరారు. ప్రజల దీవెనలతో రాష్ట్రంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ పుట్టిన రోజు వేడుకలో పద్మాపురం పంచాయతీ నాయకులు శీలం తాత బాబు, జోజి రావు, ఎరబంటి కన్నయ్య ఎరబంటి సరోజ లక్ష్మి, లోక్కోయి గాసి, పూజారి లక్ష్మీపతి, టిడిపి మహిళా కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మళ్లీ వచ్చేది జగనన్న ప్రభుత్వమే..!

**- పార్టీ అనుబంధ కమిటీలు త్వరిగతి పూర్తి చేయాలి: పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు**

**కొయ్యూరు, జనవరి 23 ప్రభాతవార్త**



రాష్ట్రంలో రానున్నది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని పాడేరు ఎమ్మెల్యే, అల్లూరి జిల్లా వైసీపీ అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు జోష్యం చెప్పారు. మండల కేంద్రంలోని జడ్పీ గెస్ట్ హౌస్ లో మండల నాయకులు నిర్వహించిన మండల స్థాయి సంస్థాగత కమిటీల నిర్మాణం సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అధిక సంఖ్యలో పాల్గొన్న పార్టీ శ్రేణులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన శాసన సభ్యులు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూవైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లో క్రియాశీలకులు కార్యకర్తలే బలం, ఆ కార్యకర్తలకు గుర్తింపు ఉండాలన్నదే జగనన్న ఒక లక్ష్యమన్నారు. రాష్ట్రంలో కూటమి నాయకులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు, సోషల్ మీడియా కార్యకర్తలు మీద లేనిపోని తప్పుడు కేసులు పెట్టి చంద్రబాబు నాయుడు కొడుకు లోకేష్ పెట్టుకున్న రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేసి అరాచకాలు ,రాక్షస పరిపాలన కొనసాగిస్తూ ఇబ్బందులు పెడుతున్నారన్నారు, పంచాయితీ, గ్రామ స్థాయిలో కమిటీలు త్వరిగతి పూర్తి చేసుకుని గ్రామాల్లో విస్తృతస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసి మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవడానికి ప్రతి ఒక్కరూ కష్టపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బడుగు రమేష్ బాబు, మండల పార్టీ అధ్యక్షుడు బిడిజన అప్పారావు,వైస్ ఎంపీపీ అంబటి నూకాలమ్మ,రాష్ట్ర యువజన విభాగం జాయింట్ సెక్రటరీ అచ్యుత్, రాష్ట్ర మహిళా విభాగం జాయింట్ సెక్రటరీ జైతి రాజులమ్మ,రాష్ట్ర ఆర్టీఐ విభాగం జాయింట్ సెక్రటరీ నీలపు సూరిబాబు,జిల్లా సంయుక్త కార్యదర్శి సుమర్ల సూరిబాబు,సర్పంచ్ ఫోరం అధ్యక్షులు ముసిలినాయుడు,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు జల్లి బాబులు, వివిధ అనుబంధ విభాగాల నాయకులు, వివిధ పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేయించండి : సిపిఎం


**వి.ఆర్.పురం,జనవరి 23,ప్రభాతవార్త**



మండలంలోని వివిధ గ్రామాల్లో పెండింగ్ లో ఉన్న రహదారుల నిర్మాణం, అన్నవరం వాగుపై వంతెన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయించాలని, రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టి సంక్షేమ కమిటి చైర్పర్సన్ మిరియాల.శిరీష దేవి ని సిపిఎం నాయకులు కోరారు. శుక్రవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో ప్రజాదర్బార్ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ఎమ్మెల్యే శిరీషదేవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు వివిధ సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే కు దరఖాస్తులను అందజేశారు. ఇందులో భాగంగా సిపిఎం నాయకుల బృందం సభ్యులు ఎమ్మెల్యే ని కలిశారు. మండలంలోని అన్నవరం వాగుపై హైలెవల్ వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి, పనులను వెంటనే ప్రారంభించేటట్లు చర్యలు తీసుకోవాలని, అలాగే 2020 సంవత్సరంలో మండలంలోని పెద్దమట్టపల్లి నుండి చింతూరు మండలం నర్సింగపేట వరకు ఉన్న రోడ్డు తవ్వి వదిలేసిన రోడ్డుకు నిధులు మంజూరు చేయాలని కోరారు. వీటితోపాటు వివిధ గ్రామాల్లో పెండింగ్ లో ఉన్న రహదారులకు నిధులు మంజూరు చేసి నిర్మించాలని వారు వినతి పత్రంలో పొందపర్చారు. ఎమ్మెల్యే కు దరఖాస్తును అందించిన వారిలో స్థానిక సర్పంచ్ పూనెం.సరోజిని, ఎంపిపి కారం.లక్ష్మీ, జడ్.పి.టి.సి వాళ్ళ.రంగారెడ్డి, సిపిఎం రంపచోడవరం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సున్నం.రాజులు, ఆ పార్టీ మండల కార్యదర్శి పులి.సంతోష్ కుమార్, నాయకులు సోయం.చిన్నబాబు, పంకు.శ్రీరామూర్తి, తదితరులు ఉన్నారు.

## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**ఎటపాక : జనవరి 23 ( ప్రభాత వార్త):**



మండల పరిధిలోని ఎటపాక గ్రామంలో టీడీపీ సీనియర్ నాయకులు పాటి చలపతి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువగలం పాదయాత్ర తో రెండువందల ఇరవై ఆరు రోజులు మూడు వేల నూట ముప్పై రెండు కిలోమీటర్ల పాదయాత్ర చేసి ప్రజల సమస్యల తెలుసుకొని నిరంతరం కృషి చేసి విజయం సాధించారు అని అన్నారు. ప్రజల కోసం రాష్ట్ర ప్రగతి కోసం అలుపెరగని శ్రామికుడు నారా లోకేష్ అని కొనియాడారు. పాలనాలో ఆయన ఆలోచనలు ఎంత వేగంగా ఉంటాయో సాటి మనిషి కష్టం వచ్చింది అని తెలిసినప్పుడు కూడా అదే విధంగా స్పందించడం లోకేష్ లో ఉన్న గొప్ప గుణం అని అన్నారు.రాష్ట్ర ప్రజల ఆశీర్వాదాలు తో ఆయన పది కాలాలు పాటు చల్లగా ఉండాలని కోరుకుంటూ నారా లోకేష్ కు పార్టీ మండల నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు .అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు యువత మాజీ వైస్ ప్రెసిడెంట్ నల జాల శ్రీకాంత్ మండల మాజీ అధ్యక్షులు పుట్టి రమేష్, తెలుగు యువత నాయకులు పాటి సంపత్, మండల నాయకులు కణితి మధు, చేకూరి రమేష్, యువ నాయకులు విజ్జగిరి రవితేజ, గుమ్మడి నరసయ్య, వార్డ్ నెంబర్ సిర్రా వెంకన్న, గ్రామ కమిటీ అధ్యక్షులు సరిహద్దు వెంకన్న , సగుర్తి ప్రసాద్, రాయపాటి అప్పారావు, గార్లపాటి రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే గిరి గ్రామాల అభివృద్ధి సాధ్యం

**- విశాఖ రూరల్ జిల్లా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి రామదాసు**

**డుంబ్రిగూడ: జనవరి: 23:( ప్రభాతవార్త)**



కూటమి ప్రభుత్వంతోనే మారుమూల గిరి గ్రామాలు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయని జనసేన పార్టీ ఉమ్మడి విశాఖ జిల్లా రూరల్ సంయుక్త కార్యదర్శి బగురు. రామదాసు చెప్పారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయంతో కూటమి ప్రభుత్వం పల్లెలే దేశానికి వెన్నుముక అనే నినాదంతో అడవి తల్లి బాట కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్క గిరి గ్రామంలోని మౌలిక సౌకర్యాలు కల్పనకు దృఢ సంకల్పంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ గిరి ప్రాంతాలు అభివృద్ధి పథంలో ముందుండాలనే సంకల్పంతోనే, గిరి పుత్రుల జీవన ప్రమాణాలు మెరుగుపరచడం ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకొని అభివృద్ధి పనులను వేగవంతం చేస్తుందని ఆయన అన్నారు. ప్రతి గ్రామంలో రోడ్లు వివిధ భవనాలు సిసి రోడ్లు వంటి మౌలిక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఆయన చెప్పారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో వచ్చిన పెట్టుబడుదారులను వెనక్కి పంపి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టిందని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వాలు, పార్టీలు మారిన పరిపాలన పరమైన విధా నాలు మాత్రం స్థిరంగా ఉండాలన్నది కుటుంబ ప్రభుత్వ లక్ష్యమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో అ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో మంత్రి లోకేష్ పేరిట అర్చన

**వి.ఆర్.పురం,జనవరి 23,ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటి, మానవ వనరులు, విద్యాశాఖ మంత్రి నారా.లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని, శుక్రవారం రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టి సంక్షేమ కమిటి చైర్పర్సన్ మిరియాల.శిరీష దేవి, మండలంలోని శ్రీరామగిరి కొండపైగల ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ సుందర సీతారామచంద్ర స్వామి వారి ఆలయాన్ని సందర్శించారు. మంత్రి నారా.లోకేష్ పేరిట ఆమె ఆలయ ప్రధాన అర్చకులు సౌమిత్రి.పురుషోత్తమా చార్యులు వేద మంత్రోచ్చరాణాలతో అర్చన చేపించారు. ఈ సందర్భంగా ఆమె అర్చకులతో మాట్లాడారు. స్వామివారి ఆలయ చరిత్రను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి వెంట, స్థానిక జడ్.పి.టి.సి వాళ్ళ.రంగారెడ్డి, ఆలయ కమిటి ఛైర్మెన్ పెందుర్తి.సుదర్శన్ (సుధా), టిడిపి నియోజక వర్గ నాయకులు, శ్రీనివాస్ యాదవ్, కో.ఆపరేటివ్ సొసైటి అధ్యక్షులు గొంది.చంద్రయ్య, ఆ పార్టీ మండల అధ్యక్షులు బొర్రా.నరేష్ కుమార్, సీనియర్ నాయకులు ముత్యాల.రామారావు, బొర్రా.నరసింహారావు, ఆచంట.శ్రీను, బిరక.సూర్యప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి లోకేష్ జన్మదినోత్సవ వేడుకలు

**- చైర్మన్ దొన్ను దొర ఆధ్వర్యంలో ర్యాలీ, గుడిలో ప్రత్యేక పూజలు**

**అరకులోయ, జనవరి 23, ప్రభాతవార్త :**



అరకులోయ లో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్, టి డి పి అరకులోయ నియోజకవర్గ ఇన్చార్జి సియ్యారి దొన్ను దొర ఆధ్వర్యం లో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు లోకేష్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని టిడిపి శ్రేణులు ఆనందోత్సవాల మధ్య కేక్ కటింగ్, భారీ ర్యాలీ, ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసారు. అలాగే స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మంత్రి నారా లోకేష్ గోత్రనామాలతో చైర్మన్ దొన్ను దొర ప్రత్యేక పూజలు జరిపారు. కాగా టిడిపి నాయకులు ప్రధాన రహదారిలో ప్రదర్శించిన దింస్సా నృత్యం అందరిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా చైర్మన్ దొన్ను దొర మాట్లాడుతూ ముందుగా మంత్రి నారా లోకేష్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆధునిక ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో మంత్రి లోకేష్ పాత్ర అనిర్వచనీయమని అన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అరకులోయ మండల అధ్యక్షుడు లోకోయి మహదేవ్ , ఏఎంసి చైర్మన్ బిబి లక్ష్మి, సీనియర్ నాయకుడు శెట్టి లక్ష్మణుడు, మహిళా సీనియర్ నాయకురాలు, మాజీ ఫైనాన్షియల్ డైరెక్టర్ బూర్జలక్ష్మి, పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి దాసు బాబు, ఉపసర్పంచ్ విజయనిర్మల, పార్టీ డుంబ్రి గుడ మండల అధ్యక్షుడు ఆనంద్, మాజీ మండల అధ్యక్షుడు శెట్టి బాబురావు, సీనియర్ నాయకులు రెహమాన్ , వెంకట్, బాలుదొర, ఒనాది, మోహన్ దాస్, చందు పాడి, కిల్లో నాగరాజు, ద్రౌపది, నూక రత్నం, పాడి మినోతి, అరకు నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సరస్వతి దేవిపూజ, సామూహిక అక్షరాభ్యాసం

**కొయ్యూరు జనవరి 23 ప్రభాతవార్త**

వసంత్ పంచమి పురస్కరించుకొని కొయ్యూరు బీవీకే పాఠశాలలో విద్యార్థులతో సరస్వతి పూజ ఘనంగా నిర్వహించి, అటుపై సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. బీవీకే స్కూల్ సహ ప్రధానాచార్య అనంతలక్ష్మి, కరస్పాండెంట్ మేడిబోయిన చక్రరావు, సత్యలక్ష్మి దంపతులతో కుంకుమ పూజ నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో విద్యార్థులు సరస్వతి పూజ, హోమం చేశారు. ఈ కార్యక్రమంలో పూజారి నాగశర్మ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం

**చోడవరం, జనవరి 23, ప్రభాతవార్త**

శ్రీ పంచమి పురస్కరించుకొని శుక్రవారం చోడవరం విజ్ఞాన పబ్లిక్ స్కూల్లో నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా జరిగింది. గత 13ఏళ్లుగా విద్యార్థులకు సామూహిక ఉచిత అక్షరాభ్యాసం పి ఎస్ పేట ఏవిఎన్ ఆచార్యులు నేతృత్వంలో అర్చక బృందం సామూహిక ఉచిత అక్షరాభ్యాసం విజ్ఞాన్ స్కూల్ డైరెక్టర్ ఎంఎంకే రాజు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం కూడా విద్యార్థులకు ఉచిత సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. మండలంలో గల 300 మంది విద్యార్థులు ఈ కార్యక్రమానికి తరలిరాగా పూజకు కావలసిన సామగ్రి స్కూలు యాజమాన్యం సమకూర్చి కార్యక్రమాన్ని నిర్వహించింది. అనంతరం విద్యార్థులకు తల్లిదండ్రులకు ప్రసాద వితరణ చేశారు.

## వీధి వ్యాపారస్తులకు 30000 లిమిట్ తో క్రెడిట్ కార్డు

**ఎలమంచిలి, జనవరి 23, ప్రభాతవార్త:**

వీధి వ్యాపారస్తులకు వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకునేందుకు వీలుగా 30000 లిమిట్ తో క్రెడిట్ కార్డులను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణంలోనే మున్సిపల్ కార్యాలయంలో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ పిల్లా రమాకుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిల్లా రమాకుమారి మాట్లాడుతూ వీధి వ్యాపారస్తులకు వారి వ్యాపారాన్ని మరింత అభివృద్ధి చేసుకునే విధంగా వారికి చేదోడుగా ఉండేందుకే 30 వేల రూపాయల లిమిట్ తో క్రెడిట్ కార్డ్ సౌకర్యాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించారని అన్నారు. ఈ సందర్భంగా వీధి వ్యాపారస్తులకు వివిధ బ్యాంకుల నుంచి మంజూరైన క్రెడిట్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాదరాజు, మెప్మా సి ఎం ఎం పద్మావతి, మున్సిపల్ ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## ఈనెల 25న గణిత ప్రతిభ పరీక్ష

**చోడవరం, జనవరి 23, ప్రభాతవార్త:**

చోడవరం ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలికోనత పాఠశాలలో ఈనెల 25వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు పదవ తరగతి విద్యార్థులకు ఘనత ప్రతిభ పరీక్ష నిర్వహించినట్టు చెల్లూరు త్యాగరాజు మెమోరియల్ ట్రస్ట్ ప్రతినిధి న్యాయవాది చెల్లూరి కృష్ణమూర్తి శుక్రవారం తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన అభ్యర్థులకు మొదటి బహుమతి 5000, రెండవ బహుమతి 3000, మూడవ బహుమతి 2000 చొప్పున వరుసగా మూడు బహుమతులతో పాటు 5 కన్సిలేషన్ బహుమతులు కూడా అందించబడినని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు ఆర్గనైజర్ చెల్లూరు రాజేశ్వరి 949419 2272 నెంబర్ను సంప్రదించాలన్నారు.

## విద్యార్థులు అందరూ విద్యను అభ్యసించాలి

**ఎస్ రాయవరం జనవరి 23 ప్రభాతవార్త**



మండలంలోని ధర్మవరం అగ్రహారం గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వసంత పంచమి పురస్కరించుకొని పాఠశాల ఆవరణలో ఉన్న సరస్వతీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు స్వచ్ఛంద సేవా కార్యక్రమంలో అనునిత్యం పాల్గొంటున్నటువంటి ఉప సర్పంచ్ సియ్యాదుల అచ్యుత కుమార్ (నాని) మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ లక్ష్మీ కటాక్షం కావాలన్నా ఉద్యోగం కావాలన్నా చదువుల తల్లి సరస్వతి కటాక్షం ఉంటేనే అన్నిట్లో రాణించగలమని ఆయన అన్నారు. చీకటి పోవాలంటే దీపం కావాలి. ఆ దీపం ఇచ్చే వెలుగే విద్యఅని అందుచేత ప్రతి ఒక్క విద్యార్థి విద్యను అభ్యసించాలన్నారు. కార్యక్రమం లో పాఠ శాల ప్రధానోపాధ్యాయురాలు ఎం ఎన్ ఎస్ ప్రశాంతి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అనకాపల్లి జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యునిగా "కోరాడ" నియామకం.!


**(నక్కపల్లి/ అడ్డు రోడ్డు, ప్రభాతవార్త)**



అనకాపల్లి జిల్లా అక్రిడేషన్ కమిటీ ఎంపికను సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్, ప్రిన్సిపల్ కార్యదర్శి నుంచి శుక్రవారం ప్రకటించారు. జిల్లా కలెక్టర్ చైర్మన్ గా వ్యవహరించే కమిటీలో సభ్యులుగా ఎంపిక చేశారు. ఎంపిక చేసిన కమిటీలో అనకాపల్లి (వార్త స్టాఫ్ రిపోర్టర్), సీనియర్ జర్నలిస్ట్, ఏపీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి కోరాడ చంద్రరావును రెండో సారి ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ సిఫార్సు మేరకు నియమించారు. ఈ సందర్భంగా చంద్రరావు మాట్లాడుతూ జిల్లా అక్రిడేషన్ కమిటీలో చోటు కల్పించిన జిల్లా మంత్రులకు, జిల్లా కలెక్టర్, సమాచార శాఖ అధికారులకు, డిపిఆర్ లతో పాటు జిల్లా యూనియన్ అధ్యక్షులు పెంటకోట జోగినాయుడు పాటు రాష్ట్ర కార్యదర్శు సిహెచ్ఎల్వి స్వామి, ఎలక్ట్రాన్ మీడియా రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల కిషోర్, కార్యవర్గ సభ్యులు వెంకట అప్పారావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు లకు ,జిల్లాలో ఉన్న పాత్రికేయులు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. జర్నలిస్టుల ఆక్రిడేషన్ విషయమై ఉమ్మడి జిల్లాలుగా ఉన్న సమయంలో నాలుగు దఫాలుగా జిల్లా సభ్యులుగా కొనసాగారు. దాని పరిగణలోని తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం జిల్లా. కలెక్టర్ అధ్యక్షతన కమిటీలో చోటు దక్కింది. తన ఎంపిక పట్ల పలువురు పాత్రికేయులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**కసింకోట, జనవరి 23, ప్రభాతవార్త;**



మండలంలోని చింతలపాలెం గ్రామంలో విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు గొంతిన శ్రీనివాసరావు, నర్సింగపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు మజ్జి నిరంజన్ కుమార్, అనకాపల్లి ఎన్టీఆర్ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యుడు ఉల్లింగల రమేష్, నాయకులు ఉగ్గిన రమణమూర్తి, ఆంధ్ర ప్రసాద్, తదితరులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ప్రభుత్వం నిర్వీర్యం చేయాలన్న ప్రయత్నాలను సిపిఎం తీవ్రంగా ఖండిస్తోంది: సిపిఎం జిల్లా కార్యదర్శి జి కోటేశ్వరరావు

**ఎస్ రాయవరం, జనవరి 23, ప్రభాతవార్త**

శుక్రవారం రామయ్యపట్నం గ్రామంలో గోడ పత్రిక ఆవిష్కరణ భాగంగా అయన మాట్లాడుతూ. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం గ్రామీణ పేదలు, వ్యవసాయ కూలీలు, రైతులకు జీవనాధారంగా మారిందని తెలిపారు. ఇలాంటి కీలకమైన పథకాన్ని క్రమంగా నిర్వీర్యం చేయాలని ప్రభుత్వం ప్రయత్నించడం తీవ్ర ఆందోళన కలిగించే విషయమన్నారు. పెరిగిన నిత్యావసర ధరలు, జీవన వ్యయాల నేపథ్యంలో ఉపాధి కూలీలకు రోజుకు కనీసం 600 రూపాయల కూలి చెల్లించి, సంవత్సరానికి 200 రోజుల పని హామీ కల్పించాలని స్పష్టంగా డిమాండ్ చేస్తోందన్నారు. రైతులు, కూలీల హక్కుల కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం సత్యనారాయణ, పి వరలక్ష్మి, కారెడ్డి అమ్మాజీ, గంధం నాగమణి, తోట వరహాలు, నాగేశ్వరరావు, నాగరత్నం తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలు నిర్మూలిద్దాం... సి డి పి ఓ శ్రీ గౌరీ

**గొలుగొండ జనవరి 23, ప్రభాతవా ర్త**



బాల్యవివాహాల నిర్మూలనతోనే మెరుగైన సమాజం సంపూర్ణ మహిళగా ఎదిగేందుకు దోహదపడుతుందని ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీ గౌరీ అన్నారు. బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం లో బాగముగా జోగంపేట హైస్కూల్లో ఆవగహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సి డి పి ఓ శ్రీ గౌరి మాట్లాడుతూ బాల్యవివాహాల రహిత ఆంధ్ర ప్రదేశ్ ను తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. బాల్యవివాహాలు ఒక సాంఘిక దురాచారంగా భావించి బాలికలకు సరైన బద్రత కల్పించాలన్నారు. బాల్యని అవగహన తో పెరిగే లా చూడాలి అన్నారు. బాలికలు దృఢమైన మహిళగా ఎదిగేందుకు విద్యా, వైద్యం, ఆరోగ్యం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. బాల్యవివాహాల నిర్మూలనకు గ్రామస్థాయి నుండి అవగాహన పెంచాలని ఇందుకు పంచాయతీ కార్యదర్శి, గ్రామ పోలీస్, అంగన్వాడీ సిబ్బంది పనిచేయాలన్నారు. కార్యక్రమంలో హెచ్ ఎం నాగభూషణం, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

## కొరుప్రోలు విద్యార్థి స్పెల్ బి పోటీల్లో జిల్లాలో ప్రథమ స్థానం

**యస్ రాయవరం. జనవరి 23 ప్రభాతవార్త**



మండలంలోని కొరుప్రోలు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎం. లోకేష్ స్పెల్‌బీ పోటీల్లో అనకాపల్లి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించి డివిజనల్ స్థాయికి ఎంపికయినట్లు డిప్యూటీ డి ఈ ఓ పి. అప్పారావు తెలిపారు. శుక్రవారం ఉదయం కొరుప్రోలు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన అభినందన సభలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పెల్ బి పోటీల్లో జిల్లాలో ప్రథమస్థానం పొందిన విద్యార్థి లోకేష్ ను ఇతర విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కప్పల ప్రసాద్, పాఠశాల సిబ్బంది, స్కూల్ కమిటీ ఛైర్మన్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొని విద్యార్థికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## పి వి రమణ నిస్వార్ధ సేవలకు తగిన గుర్తింపు తీసుకువస్తా

**- అభివృద్ధిలో మునగపాకకు అగ్రపీఠం ఎమ్మెల్యే విజయకుమార్ భరోసా**

**అనకాపల్లి, జనవరి 23: ప్రభాతవార్త**



సమాజానికి నిస్వార్థమైన సేవలు అందించి అనకాపల్లి శాసనసభ పూర్వపు సభ్యులు దివంగత పివి రమణ ప్రజల గుండెలలో చెరగని ముద్రవేసుకున్నారని యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ కొనియాడారు. పివి రమ ణఅభిమాన సంఘ సభ్యులు మునగపాకలోని జనసేన కార్యాలయంలో సుందరపు విజయ్ కుమార్ ను ఆదివారం రాత్రి మర్యాద పూర్వకంగా కలిసారు. రైతాంగానికి మునగపాక ప్రాంత అభివృద్ధికి పివి రమణ అందించిన సేవలకు తగుగుర్తింపు కల్పించాలన్న లక్ష్యంతో ఉన్నానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అబిమానం సంఘం సభ్యులకు స్పష్టం చేశారు.మునగపాక హైస్కూల్‌కు పివి రమణ హైస్కూల్‌గా నామకరణం చేయడం. అనకాపల్లిఅచ్యుతాపురం మార్గానికి పి వి రమణ మార్గంగా నామకరణం, బైపాస్ జంక్షన్‌లో పివి రమణ విగ్రహం ఏర్పాటు తదితర అంశాలను పివిరమణ అబిమానసంఘ సభ్యులతో ఎమ్మెల్యే సుందరపు చర్చించారు. మునగపాక గ్రామ సమస్యలపై స్పందిస్తూ రమణ స్వగ్రామమైన మునిగిపోయారు గ్రామం అంటే తనకు అపారమైన అబిమానమని ఇక్కడి ప్రజలు కష్టకాలంలో తనకు అండగా నిలిచిన విషయం జీవితాంతం గుర్తింటుందని అన్నారు. పి వి రమణ అబిమాన సంఘం అద్యక్షులు సీనియర్ జర్నలిస్ట్ ఆడారి దేవకి ఆద్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం ప్రదాన కార్యదర్శి మెల్లేటి సత్యన్నారాయణ,రాష్ట్ర తెలుగురైతు కార్యదర్శి దాడి ముసిలి నాయుడు,మునగపాక మండల జనసేన పార్టీ అద్యక్షులు టెక్కలి పరశురామ్,ఏ వి సత్యనారాయణ, ఆడారి గణేశ్,గ్రామీణ యువజన మందిరం అద్యక్షులు ఆడారి శ్రీకాంత్, జనసేన నాయకులు బొడ్డేడ అప్పలనాయుడు,అల్లవరపు రమణ ,పూసర్ల సత్యన్నారాయణ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**ఎస్ రాయవరం జనవరి 23 ప్రభాతవార్త**



మండలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ శాఖ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పెనుగొల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో రోగులకు రోట్లు. దుప్పట్లు భోజనం అందజేశారు. ఎస్ రాయవరం ప్రధాన కూడలిలో తెలుగుదేశం పార్టీసీనియర్ నాయకులు కందుల వెంకటేశ్వరరావు కేక్ కట్ చేసి. స్వీట్స్ పంచి పెట్టారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అమలకంటి అబద్ధం, అల్లు నరసింహమూర్తి, గుర్రం రామకృష్ణ,కె లోవరాజు, ఆశ, కాశి, సమ్మంగి నానాజీ,కర్రి శ్రీను.ఏ బి శ్రీనివాస్ మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులచే ప్రతిజ్ఞ.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**

జాతీయ ఓటరు దినోత్సవము సందర్భంగా తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి ఆధ్వర్యంలో మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఉన్న పోలింగ్ కేంద్రాల వద్ద జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఓటు హక్కు పై ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ జీవి నారాయణరావు, ఆర్ఐ రవి విఆర్వోలు ఉన్నారు.

## ప్రజాస్వామ్యంలో సామాన్యుడి బలం ఓటు

**(రాంబిల్లి జనవరి 23 ప్రభాతవార్త)**

రాంబిల్లి మండలంలో 51 పోలింగ్ కేంద్రాల్లో శుక్రవారం ఓటరుగా చేరడం మరియు ఓటు హక్కు వినియోగించుకోవడం పై అవగాహన కల్పించారు, ఎన్నికల్లో మంచి పాలకులను ఎన్నుకోవటానికి సామాన్యులకు ఓటు ఒక ఆయుధమని స్థానిక తహసిల్దార్ ఏ. శ్రీనివాసరావు అన్నారు, 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఆన్లైన్ లో ఓటర్ గా నమోదు చేసుకోవాలని కోరారు, అనంతరం ఓటర్లను చైతన్యం చేయడంపై ర్యాలీ నిర్వహించారు, ఓటు హక్కు వినియోగంపై ప్రతిజ్ఞ చేశారు, జడ్. చింతువా పంచాయితీలో ఉన్న 103,104 కేంద్రాలలో సచివాలయం సిబ్బంది వెల్ఫేర్ అసిస్టెంట్ అప్పలరాజు,విఆర్ఓ, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడి కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వేంపాడులో మంత్రి "లోకేష్" పుట్టినరోజు వేడుకలు

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**



రాష్ట్ర విద్యా శాఖ మంత్రి జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలను మండలంలోని వేంపాడు గ్రామంలో శుక్రవారం రాత్రి నిర్వహించారు.మండల పార్టీ నాయకులు పళ్ళ రాంబాబు నాయకత్వంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అయినంపూడి అప్పలరాజు,ఎంపీటీసీ కుంచె మధు, కల్లేపల్లి వెంకటపతి రాజు, వరహాల రాజు, మండల తెలుగు యువత అధ్యక్షులు కమ్మేళ శివరామ కృష్ణంరాజు, నాగరాజు, అప్పారావు ,దారబాల బుజ్జి, స్కూల్ చైర్మన్ బాబురావు, యువకులు ఉన్నారు.

## ఆర్డీవో దృష్టికి బుచ్చిరాజుపేట గ్రామస్తులు సమస్యలు.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**

మండలంలోని బుచ్చిరాజుపేట గ్రామానికి సంబంధించిన భూ నిర్వాసితుల సమస్యలను సర్పంచ్ కాళ్ళ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆర్డీవో వివి రమణ స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం కలసి సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ ద్వారా నిర్వాసితులు కోసం మండలంలోని పెద్ద బోధిగల్లం వద్ద కేటాయించిన స్థలాల్లో ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని నిర్వాసితులకు సూచించారు. ఇల్లును ఖాళీ చేసి పునరావాస కాలనీకి వెళ్లేందుకు నిర్మాణాలను వేగవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఉన్న ప్రస్తుత పరిస్థితులను నిర్వాసితులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలు తెలుసుకున్నా ఆయన జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని ఆమె ఇచ్చారు.

## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**మాకవరపాలెం జనవరి 23 ప్రభాతవార్త :**



మాకవరపాలెం మండలంలో పలు గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు నారా లోకేష్ 43వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈమేరకు శుక్రవారం పొద్దుపోయిన తర్వాత మాకవరపాలెం శెట్టిపాలెం గ్రామాలలో సందర్భంగా కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చారు. కార్యక్రమంలో మాకవరపాలెం టిడిపి నాయకులు రుత్తల చినరాంబాబు, యువ నాయకులు రుత్తల నాని, శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు, తెలుగుదేశం పార్టీ అభిమానులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని, కేరింతల కొట్టారు.

## కొణతాల కేంప్ కార్యాలయంలో లోకేష్ జన్మదిన వేడుకలు

**అనకాపల్లి, జనవరి 23, ప్రభాతవార్త**



రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన సందర్భంగా అనకాపల్లి జనసేన కార్యాలయంలో మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ నేతృత్వంలో అనకాపల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ భీమరశెట్టి రాంకీ కూటమి నాయకులు చేతుల మీదుగా నారా లోకేష్ జన్మదిన శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాంకీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ విద్యా విధానంలో నూతన సంస్కరణలతో మెరుగైన విద్యను అందించే విధంగా, ఆంధ్ర ప్రదేశ్ ఐటీ రంగంలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తూ ఆంధ్రప్రదేశ్లో పెద్దపెద్ద ఐటీ కంపెనీలను తీసుకువచ్చి మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ యువతకు అండగా రాష్ట్ర రాజకీయాలలో ముఖ్యపాత్ర వహిస్తున్న నారా లోకేష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు అండదండలుగా ఉంటుందని తెలియజేశారు. కూటమిపార్టీల నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పాడేరు ఆర్అండ్‌బి ఈఈ బాలసుందరం బాబు ఆకస్మిక మరణం

**పాడేరు,జనవరి23: ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా రహదారులు మరియు భవనాలు శాఖ (అర్ అండ్ బి) సూపరిండెంట్ ఆఫ్ ఇంజినీర్ పాడేరు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ గా విధులు నిర్వహిస్తున్న బాల సుందరం బాబు కు గుండెనొప్పి రావడంతో విశాఖ ప్రైవేట్ పినాకిల్ ఆస్పత్రిలో గత కొద్దిరోజులుగా క్రితం చేరి అత్యవసర చికిత్సలు పొందుతూ శుక్రవారం సాయంత్రం మధ్యాహ్నం ఆకస్మికంగా మృతి చెందారు.ఈ ఈ రహదారులు మరియు భవనాలు మరణవార్త తెలియగానే జిల్లా కలెక్టర్ మరియు జిల్లా యంత్రాంగం మృతుని కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని తెలిపారు.

## ఆదివాసీ కాఫీ రైతులకు బెర్రీ బొర్రర్ నష్టపరిహారం వెంటనే చెల్లించాలి

**- ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్**

**పాడేరు,జనవరి23, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా పాడేరు ఏజెన్సీ పరిధిలో ప్రపంచ ప్రాఖ్యాతిగాంచిన ఆర్గానిక్ కాఫీ పండిస్తున్న ఆదివాసీ కాఫీ రైతులకు బెర్రీ బొర్రర్ నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో పాడేరు ఐటీడీఏ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి సబ్ కలెక్టర్ కు డిమాండ్ తో కూడిన వినతి పత్రం అందజేశారు. ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా అరకువేలి డుంబ్రిగుడ మండలల్లో 10 పంచాయితీలు 38 గ్రామాల పరిధిలో 151 ఎకరాల 50 సెంటు విస్తీర్ణంలో కాఫీ తోటలకు బెర్రీ బొర్రర్ వ్యాధి సోకి 176 మంది ఆదివాసీ కాఫీ రైతులు తీవ్రంగా నష్టపోయారని జిల్లా కలెక్టర్ కాఫీ బోర్డు ఆదేశాలతో కాఫీ బోర్డు శాఖ అధికారుల ఆధ్వర్యంలో సెప్టెంబర్ నెలలో పచ్చికాయల సమయంలో సుమారు 8 టన్నులు కాఫీ గింజలు సేకరించి ఉడకబెట్టి పాతిపెట్టారని నష్టపోయిన ఆదివాసీ కాఫీ రైతులకు ప్రభుత్వం అరకొరగా నష్ట పరిహారంప్రకటించి కేజీ పచ్చి కాఫీ కాయలకు 50 రూపాయలు ఎకరా కాఫీ తోటకు 5 వేలు ఇస్తామని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, జిల్లా కలెక్టర్ ప్రకటించారని నేటికి ఆదివాసీ కాఫీ రైతులకు చెల్లించలేదని ప్రభుత్వం ప్రకటించిన నష్టపరిహారం ఆదివాసీ కాఫీ రైతులకు గిట్టుబాటు కావడం లేదని పచ్చికాయలు కిలో 200 రూపాయలు ఎకరానికి లక్ష రూపాయలు చెల్లించాలన్నారు. లేని పక్షంలో అరకు ఉత్సవాల్లో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు మొద్దు,సహదేవ్, మాజీ ఎం పీటీసీ దొన్ను కొండలరావు ఒనాది గురుమూర్తి దొమిని రామ్మూర్తి చంద్రయ్య ఆనందరావు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత, సైబర్ నేరాలపై అవగాహన అవసరం: సీఐ, ఎస్సై

**కొయ్యూరు జనవరి 23 ప్రభాతవార్త**



నేటి సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలు, మహిళలపై జరుగుతున్న నేరాలు దృష్ట్యా శుక్రవారం కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు, కాకరపాడు గ్రామంలో ప్రజలతో సమావేశమయ్యారు. గంజాయి వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, సారా సేవించడం తయారు చేయడం నేరమని, అలాగే గంజాయి అక్రమ రవాణా చేయడం చట్ట వ్యతిరేకమని ప్రజలతో అన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సంఘ విద్రోహ చర్యలకు దూరంగా ఉండాలని, ప్రతి ఒక్కరు సత్ప్రవర్తన కలిగి ఉండాలని చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదని హెచ్చరించారు. వాహనదారులు ప్రతి ఒక్కరు రికార్డు కలిగి ఉండాలని, హెల్మెట్ ధారణ తప్పనిసరి అని అన్నారు.హైవేపై ప్రయాణించేటప్పుడు వాహనదారులు రోడ్డు పై భద్రతగా వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పొదల్లో అప్పుడే పుట్టిన పసి బిడ్డను వదిలిన కన్న తల్లి

**- ఐసిడిఎస్ సహకారంతో ఆసుపత్రికి..వారం రోజుల్లో రెండోవ ఘటన**

**చింతూరు జనవరి 23 ప్రభాతవార్త**



అప్పుడే పుట్టిన పసిబిడ్డను ముళ్ళపొదల్లో వదిలేసిన అమానుష ఘటన చింతూరులో మరోసారి చోటు చేసుకుంది. ఐసిడిఎస్ అధికారులు జోక్యం చేసుకొని పోలీసులకు సమాచారం అందించడంతో ఆ పసికందును చింతూరు ఏరియా ఆసుపత్రిలోని ఎన్సీఆర్టీ సెంటర్ కు తరలించి వైద్య సేవలు అందిస్తున్నారు. వారం రోజుల వ్యవధిలో ఇది రెండవ ఘటన కావటం మరో విశేషం. వారి కన్నతల్లికి ఏ కష్టం వచ్చి పడిందో తెలియదు కానీ అప్పుడే పుట్టిన పసికందులను మానవత్వం మరిచి ముళ్ళపదలో వదిలేయడం మాత్రం క్షమించరాని నేరం. గతంలో కూడా ఇటువంటి అవమానుష ఘటనలు చోటు చేసుకుంటే పోలీసులు కేసు నమోదు చేసి కొన్ని నెలల తర్వాత ఆ పసికందును కన్నతల్లి ఒడికి చర్చిన ఘటన కూడా గతంలో చింతూరులో చోటు చేసుకుంది. ఒకవైపు ప్రతి గ్రామంలో ఆశా వర్కర్లు, ఏఎన్ఎం, అంగన్వాడీ టీచర్లు పనిచేస్తున్న వారి దృష్టికి కూడా రాకుండా ఇటువంటి ఘటనలు చోటు చేసుకోవడం మాత్రం సంచలనం సృష్టిస్తుంది. ప్రతి గ్రామంలో ఉన్న గర్భిణీ స్త్రీలు, బాలింతల వివరాలు వారి వద్ద క్షుణ్ణంగా ఉంటాయి. శుక్రవారం చింతూరు మండలం కల్లేరు (ఒరిస్సా బోర్డర్) జంక్షన్ సమీపంలో భోజన హోటల్స్ వెనుక గల ఖాళీ ప్రదేశంలో పొదల చాటున గుర్తుతెలియని వ్యక్తులు అప్పుడే పుట్టిన నవజాత మగ శిశువును వదిలేసి వెళ్లారు. సమీపంలో గల హోటల్ యజమాని అటుగా వెళ్తూ,శిశువు ఏడుపు విని చుట్టుపక్కల పరిశీలించగా, నవజాత శిశువు కనిపించినది. దాంతో ఈ విషయం ఐసిడిఎస్ అధికారులకు తెలపటంతో ఆ పసి బిడ్డను చింతూరు హాస్పటల్‌కు తరలించి వైద్యచికిత్సలు అందిస్తున్నారు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పసి కన్నులు వదిలేసిన ప్రదేశాన్ని చింతూరు ఏఎస్పీ బొడ్డు హేమంత్, చింతూరు సిఐ గోపాలకృష్ణ,ఎస్ఐ రమేష్ పరిశీలించారు.

## అటవీ శాఖ ఉద్యోగి మృతి

**రాజవొమ్మంగి, జనవరి 23, ప్రభాతవార్త**



పోలవరం జిల్లా దేవీపట్నం మండలం ఇందుకూరు లో అటవీశాఖ బీట్ ఆఫీసర్ గా రెడ్డి విజయదుర్గ (33)సం.అస్వస్థతతో వైద్య సేవలు పొంది గురువారం రాత్రి మరణించారు. గత సం.మార్చి ఏడో తేదీన గోకవరం మండలం కొత్తపల్లి గ్రామ శివారున జరిగిన ప్రమాదంలో లో విజయదుర్గతీవ్రగాయాలు అయ్యి వై ద్య సేవలను పొందటం జరిగింది. గోకవరం పోలీసు స్టేషన్ నందు కేసు నమోదు అయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. భర్త కె. లక్ష్మణస్వామి అల్లూరి జిల్లా కొయ్యురులో ఉపాధిహామీ టెక్నికల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్నారు. తనుష్ రెడ్డి అబ్బాయి కూడా సంతానం కలదు. ఉద్యోగి మృతి పట్ల రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, తంటికొండ సర్పంచ్ అగూరి సుబ్బలక్ష్మీ, మాజీ యం.పి టి. సి. కొంగర సావిత్రి పలువురు సంతాపం తెలిపారు.

## రహదారి సమస్యపై రెండో రోజు తీవ్ర స్థాయి నిరసన

**- లిఖితపూర్వకత హామీ ఇచ్చిన ఆర్ అండ్ బి అధికారులు.**

**రాజవొమ్మంగి, జనవరి 23, ప్రభాతవార్త**



కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం, రమణయ్యపేట జె. అన్నవరం ఆర్ అండ్ బి రహదారి సమస్యపై గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, సిఐటియు, సంఘాలు, ప్రజలు సంయుక్తంగా చేపట్టిన నిరవధిక నిరసన శుక్రవారం రెండో రోజు తీవ్రస్థాయికి చేరింది. రహదారికి అడ్డంగా గిరిజనులు బైఠాయించారు.



రాకపోకలు నిలిచిపోయాయి. పెద్దాపురం ఆర్ అండ్ బి ఇఇ రాఘవరావు వచ్చేనెల మొదటి వారంలో రహదారి పనులను మొదలుపెడతామని లిఖితపూర్వకంగా వ్రాసి నిరసన చేస్తున్న వారికి వివరించారు. నీరసనను విరమించారు. గిరిజనులు రామారావును పూలమాలలు వేసి సన్మానించారు. మండల ప్రజా ప్రతినిధులు, సిఐటియు, గిరిజన సంఘాలు, ప్రజల పోరాటమే ఈ విజయమని రామారావు అన్నారు. పెద్దాపురం డి.ఎస్.పి ఆధ్వర్యంలో ఏలేశ్వరం, ప్రత్తిపాడు, అడ్డతీగల పోలీసులు విధులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్, ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు, జడ్పిటిసి వడుగుల జ్యోతి, ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, దాట్ల వెంకటేష్ రాజు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ఎం వాణిశ్రీ, సర్పంచులు. కొంగర మురళికృష్ణ, సవిరాల చంద్రుడు, కొన్ల సూరిబాబు, కుంజం జగన్నాదం, మిరియాల గణలక్ష్మి, ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు సిరిమల్లె రెడ్డి, గిరిజన సంఘం నేతలు కాళ్ళ రాజబాబు, పాండవులు సత్యనారాయణ, జర్తా రాజు, గిరిజన ప్రజలు పాల్గొన్నారు.

## తాళ్లపాలెంలో తిరిగి ఆశ్రమ పాఠశాలను ప్రారంభించేలా కృషి..

**- ఎస్టీ కమీషన్ ఛైర్మన్ చోళ్ల బొజ్జిరెడ్డి**

**రాజవొమ్మంగి, జనవరి 23, ప్రభాతవార్త**



తాళ్లపాలెం ఆశ్రమ పాఠశాలను ఎందుకు మూసి వేసారో తెలుసుకొని తిరిగి ప్రారంభం అయ్యేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళతానని ఎస్టీ కమీషన్ ఛైర్మన్ చోళ్ల బొజ్జిరెడ్డి అన్నారు. శుక్రవారం రాజవొమ్మంగి మండలంలో పాఠశాలలు, వసతిగృహాలు, రాజవొమ్మంగి, లాగరాయి ప్రభుత్వ ఆసుపత్రులను ఆకస్మిక తనిఖీలను చేశారు. కింద్ర స్కూల్ కు అదనపు గదులు కావాలని, లాగరాయిలో హాస్టల్ తిరిగి ప్రారంభించాలని ప్రజలు కోరారు. ఏకలవ్య పాఠశాలలో మెనూ, స్టోర్ రూమ్ పరిశీలించారు. టెన్త్ విద్యార్థులతో మాట్లాడుతూ మంచి ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఏ. పి.



ఆర్ ప్రాథమికొన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు తమ సమస్యను పరిష్కరించాలని వినతిపత్రం ఇచ్చారు. ఐ. సి. డి. ఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంను కూడా చూసారు. ఈకార్యక్రమంలో లొసుల రాజబాబు, వంతు బాలకృష్ణ, వజ్రపు అప్పారావు, గంపా నాగరాజు, బొరగా రామకృష్ణ, పూసం గోపి, ఈకా పవన్ పాల్గొన్నారు.

## అన్నమరాజు పేట లో ఆత్మీయ రక్షణ ఉజ్జీవ మహాసభలు

**క్రీస్తు ఆరాధకులందరు తరలి రావాలి -జామి మండల పాస్టర్స్ ఫెలోషిఫ్ అధ్యక్షుడు రెవ. కోటాన దేవిడ్**

విజయనగరం, జనవరి 22 ప్రభాతవార్త ప్రతినిధి



జామి మండలం అన్నమరాజుపేట గ్రామంలో ఈ నెల 23, 24, 25 తేదిలలో క్రైస్తవ ఆత్మీయరక్షణ ఉజ్జీవ సభలు నిర్వహిస్తున్నట్లు అన్నమరాజు పేట యేసు క్రీస్తు ప్రార్ధన మందిరం పాస్టరు, జామి మండల పాస్టర్స్ ఫెల్ షిఫ్ ప్రెసిడెంటు రెవ.కోటాన దేవిడ్ బుధవారం తెలిపారు. యేసు క్రీస్తు ప్రార్ధన మందిరం సంఘ వ్యవస్థాపకులు, జామి కి చెందిన కి.శే. రెవ. చిప్పాడ జోసఫ్ రామారావు జ్ఞాపకర్ధం ప్రతి సంవత్సరం మూడురోజులు క్రైస్తవ ఆత్మీయరక్షణ ఉజ్జీవ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జామి పాస్టర్స్ మండల ఫెలోషిప్,యు.పి.యం, దేవ సేవకుల సంపూర్ణ రాత్రి ప్రార్ధన సహవాసం సౌజన్యంలో కుమారులు చిప్పాడ అమృతరావు (రిటైర్డు పోలీసు అధికారి), చిప్పాడ ప్రభుదాస్ (సహాయ పౌరసంబంధాల అధికారి, విజయనగరం) వారి సహకారంతో సభలు నిర్వహిస్తున్నట్లు దేవిడ్ తెలిపారు. ఈ సభలలో ఎస్.కోట జీసస్ ఇవాంజికల్ మినిస్ట్రీస్ ఆర్చ్ బిషఫ్ డా.రెవ.డి.ఎస్.దేవ ప్రసాద్, విశాపట్నం గ్లోరియస్ మినిస్ట్రస్ పాస్టరు చంద్రశేఖర్, అంతర్జాతీయ క్రైస్తవ ప్రసంగీకులు డా.వి.స్టీవెన్ తదితరులు వాక్య సందేశంలు అందిస్తారని దేవిడ్ వివరించారు. ప్రతిరోజు సాయంత్రం 6 గంటలకు సభలు ప్రారంభమవుతాయని, అందరికి భోజన సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. ఈ సభలకు విశాఖపట్నం, విజయనగరం ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున క్రీస్తు ఆరాధకులు హాజరవుతారని తెలిపారు. ఈ సభలలో క్రీస్తు ఆరాధకులందరు ఆహ్వానితులేనని, పెద్ద ఎత్తున హాజరై సభలను జయప్రదం చేయాలని దేవిడ్ కోరారు.

## వృద్ధులకు పండ్లు పంపిణీ చేసిన దేశీయులు

**గరివిడి లో ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు**

గరివిడి జనవరి,23 ప్రభాత వార్త



రాష్ట్ర విద్యాశాఖామంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు గరివిడి ఎన్టీఆర్ బృందావనంలో టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు.కేకు కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు.బాపూజీ వృద్ధాశ్రమం లో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. పట్టణ టిడిపి అధ్యక్షుడు తూట శ్రీనివాసరావు, మండల టిడిపి కార్యదర్శి శీరపు శ్రీను,చీపురుపల్లి ఏ ఎం సి డైరెక్టర్లు గొట్టిముక్కల సత్తిరాజు, దొర దేశం నాయకులు దుక్క రామకృష్ణ,వెంకట పతి రాజు,సూరప్పడు పాల్గొన్నారు.

## భక్తి ప్రపత్తులతో సరస్వతి పూజ, సామూహిక అక్షరాభ్యాసాలు

గరివిడి జనవరి,23 ప్రభాత వార్త



వసంత పంచమి సందర్భంగా శుక్రవారం గరివిడి లో భక్తి ప్రపత్తులతో సరస్వతి పూజ ,సామూహిక అక్షరాభ్యాస్య కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. శ్రీరాం నగర్ స్త్రీ శిశు సంక్షేమ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంధ, బుద్ధిమాంద్యం,వికలాంగుల పాఠశాల లో సరస్వతి దేవి విగ్రహానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఫేకర్ జనరల్ మేనేజర్ జి వి ఎన్ రామ కృష్ణ నేతృత్వంలో వైభవంగా పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఓం శాంతి ఇంచార్జి లత, పి.కుమార్, ఎం.రామకృష్ణ, అప్పలనాయుడు, పాత్రుడు తదితరులు పాల్గొన్నారు. గరివిడి ఉన్నత పాఠశాలలో సరస్వతి దేవి విగ్రహానికి పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎం.నిర్మల,ఆంగ్ల ఉపాధ్యాయులు ఏ.సత్య శ్రీనివాస్ పలువురు ఉపాధ్యాయులు పూలమాలలు వేసి సరస్వతి దేవి ఆశీస్సులు పొందారు. శ్రీరాం విద్యాపీఠ్ డీన్ పి సత్యనారాయణ, శ్రీరాం విద్యాపీఠ్ పూర్వ కార్యదర్శి కె వి ఎస్ ఎస్ ఎన్ మూర్తి, పాఠశాల ప్రిన్సిపాల్ బలిజేపల్లి రవి, శ్రీరాం నగర్ లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షుడు బొడ్డేపల్లి ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరాలపై వరుస దాడులు..

**మొత్తం 20మంది జూదరులు అరెస్ట్.. సుమారు 54వేల నగదు స్వాధీనం.. పేకాట రాయుళ్లుకు టెర్రర్ సీఐ వీఎన్ మూర్తి..**

శృంగవరపుకోట,జనవరి23,ప్రభాతవార్త..



ఎస్.కోట మండలంలో పేకాట స్థావరాలపై వరుసగా దాడులు కొనసాగుతున్నాయి.పేకాట రాయుళ్లుకు టెర్రర్ గా కనిపిస్తూ హడలెత్తుస్తున్న సీఐ వివిఎన్ మూర్తి అని చెప్పుకోవాలి.ఈనెలలోనే నాలుగు పేకాట స్థావరాలపై సీఐ మూర్తి సిబ్బందితో దాడులు నిర్వహించారు.మూల బొడ్డవర పంచాయతీ అమ్మపాలెం, లచ్చందొరపాలెం గ్రామ పరిధిలో అలాగే వెంకటరమణపేట పంచాయతీలో అదేవిధంగా ఎస్.కోట పట్టణ ప్రాంతంలో వరుసగా పేకాట స్థావరాలపై దాడులు కొనసాగాయి.ఇరవై మంది జూదరులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి సుమారు 54వేల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు.ఎన్ని సార్లు హెచ్చరించినా జూదరులలో మార్పు లేకపోవడంతో జూదం,కోడి పందాలు,అసంఘటిత కార్యక్రమాలపై ఆయన ప్రత్యేక దృష్టి పెట్టారు.దీంతో సీఐ మూర్తి గట్టి నిఘాతో పేకాట స్థావరాలపై మెరుపు దాడులు కొనసాగిస్తున్నారు.మొత్తం మీద సీఐ వీఎన్ మూర్తి పేకాట రాయుళ్లను హడలెత్తుస్తున్నట్లు తెలుస్తుంది.

## తెదాపా కార్యాలయంలో లోకేష్ జన్మదిన వేడుకలు

రామభద్రపురం,జనవరి23,ప్రభాతవార్త



రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు శుక్రవారం రామభద్రపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు తెదేపా రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి చింతల రామకృష్ణ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కరణం భాస్కరరావు మండల ప్రధాన కార్యదర్శి చింతల చిన్నమ్మ తల్లి పార్టీ కార్యాలయంలో కేక్ ని కోసి వేడుకలు నిర్వహించారు రామభద్రపు రం ప్రభుత్వాసుపత్రుల్లో రోగులకు పళ్ళు రొట్లు పంపిణీ చేశారు చిన్నమ్మ తల్లి గుడి వద్ద లోకేష్ ఆరోగ్యంగా ఉండాలని పూజలు నిర్వహించారు మంత్రి లోకేష్ రాష్ట్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పూడి రామనాయుడు పత్తి గళ్ళ యోగినాయుడు సిరిపురం శ్రీనివాసరావు రవ్వ ఈశ్వరరావు అగ్గి రాముడు వసంతుల సన్యాసినాయుడు చింతల వాసు చింతల రవి పోల వెంకట్రావు పాల్గొన్నారు.

## ఈనెల 29న కొండకెంగువ గ్రామంలో దేవుడు బాబు యాత్ర

రామభద్రపురం, జనవరి23,ప్రభాతవార్త



రామభద్రపురం. ఈనెల 29న భీష్మ ఏకాదశి సందర్భంగా కొండకెంగువ గ్రామంలో నిత్యానంద స్వామి (దేవుడు బాబు) యాత్ర జరుగునున్నట్లు గ్రామ సర్పంచ్ కంచుపల్లి సుజాత తెలిపారు. ఈ యాత్రకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశామని, అలాగే భక్తులకు అన్న సంతర్పణ కార్యక్రమం భారీగా ఉంటుందని, అదే రోజు రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలతో బ్యాండు మేళా లతో దేవుడి బాబుకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగింపు కార్యక్రమం చేపడతారని తెలిపారు. అలాగే పోలీస్ బందోబస్తు కూడా ఏర్పాటు చేశామని, చుట్టుపక్కల ప్రాంతాల భక్తులు యాత్రలో పాల్గొని దేవుడు బాబు తీర్థ ప్రసాదమును స్వీకరించాలని కోరారు.

## చీపురుపల్లిలో ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు..

చీపురుపల్లి జనవరి 23, ప్రభాతవార్త



రాష్ట్ర మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు శుక్రవారం చీపురుపల్లి నియోజకవర్గ పార్టీ కార్యాలయం లో ఘనంగా నిర్వహించారు. స్థానిక శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు ఆధ్వర్యంలో, రాష్ట్ర పార్టీ కార్యదర్శి కిమిడి మల్లిక్ నాయుడు సారాధ్యంలో నియోజకవర్గ నాయకులు రక్తదానాలు జరిపి లోకేష్ నకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. చీపురుపల్లి నియోజకవర్గ మండల స్థాయి నాయకులు స్వచ్ఛందంగా రక్తదానం జరిపి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు తొలుత తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీక స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాష్ట్ర మంత్రి నారా లోకేష్ పుట్టినరోజును పురస్కరించుకొని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ బ్లడ్ సెంటర్ సహకారంతో టీడీపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు రౌతు నాయుడు, కే త్రిమూర్తుల రాజు, గవిడి నాగరాజు, దన్నాన రామచంద్రుడు, ముల్లు రమణ, గరివిడి మండలం నుండి పైల బలరాం, సురేష్, గుర్ల మెరకముడుదాం మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## కిసాన్ డ్రోన్ యాప్ సేవలు బుకింగ్ ఇక సులభతరం

**అన్నదాతలకు ఒకే యాప్లో అనేక సేవలు - మండల వ్యవసాయ శాఖ అధికారి తుమ్మనపల్లి జ్యోత్స్న**

గరుగుబిల్లి, జనవరి 23, ప్రభాతవార్త





వ్యవసాయ రంగంలో సాంకేతికతను ప్రోత్సహించే దిశగా కూటమి ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. రైతులు తమ పొలాల్లో పురుగుమందుల పిచికారి మరియు ఇతర అవసరాల కోసం డ్రోన్ సేవలను సులభంగా పొందేలా కిసాన్ డ్రోన్ మొబైల్ యాప్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. ప్రభుత్వం తీసుకువచ్చిన ఈనూతన యాప్ ద్వారా డ్రోన్ సేవలను బుక్ చేసుకునే విధానంపై రైతులకు మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పించేం దుకు తగు చర్యలు చేపడుతున్నా మని మండల వ్యవసాయ శాఖ అధికారి తుమ్మనపల్లి జోత్స్న తెలిపారు. రైతులు గూగుల్ ప్లే స్టోర్ నుండి కిసాన్ డ్రోన్ యాప్ ను నేరుగా డౌన్ లోడ్ చేసుకోవచ్చన్నారు. ఈ యాప్లో రిజిస్టర్ అయిన డ్రోన్ల వివరాలు మరియు వాటి యజమా నుల మొబైల్ నెంబర్లు అందుబాటులో ఉంటాయని మండల వ్యవసాయ శాఖ అధికారి తుమ్మనపల్లి జ్యోత్స్న వెల్లడించారు. ఈ విషయంపై రైతు సేవా కేంద్రాల అగ్రికల్చర్ అసిస్టెంట్లు లకు తగు సూచనలు సలహాలను అందజేశామని ఏవో తుమ్మనపల్లి జోత్స్న వెల్లడించారు.

## ఘనంగా మంత్రి జన్మదిన వేడుకలు

కొమరాడ, జనవరి 23 ( ప్రభాతవార్త)



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు శుక్రవారం కొమరాడలో ఘనంగా నిర్వహించారు. కూటమి నాయకులు,కార్యకర్తలు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ గౌరీ శంకర్రావు తెదేపా క్లస్టర్ కన్వీనర్లు బొంగు భాను,హిమరిక బలరాం, వప్పంగి రాఘవేంద్రరావు, యూనిట్ ఇన్చార్జీలు బత్తిలి శ్రీనివాసరావు జి మురళి జనసేన పార్టీ నాయకులు వాన ఉపేంద్ర తోపాటు పలువురు బూత్ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నారిలతో మహిళా సంఘాలు బలోపేతం. ఏటీఎం రెడ్డి శ్రీరాములు

పాచిపెంట, జనవరి 23 ( ప్రభాతవార్త)



ఈ నారి, సిఆర్పి వ్యవస్థతో మహిళా సంఘాలు మరింత బలోపేతం అవుతాయని వెలుగు ఏపిఎం రెడ్డి శ్రీరాములు తెలిపారు. వెలుగు కార్యాలయంలో ఈ నారిలకు సిఆర్పి లకు శుక్రవారం శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి 10 మహిళా సంఘాలు కు ఒక ఈ నారి ఉంటుందని పేర్కున్నారు. ఈ నారి కి కేటాయించిన 10 సంఘాలకు ప్రతి నెల సమావేశాలు నిర్వహించడంతో పాటు, వారి ఆర్థిక లావాదేవీలు తీర్మానం పుస్తకాలలో నమోదు చెయ్యాలని, నెలలో 7 రోజులు మాత్రమే పని కల్పించడం జరుగుతుందని వివరించారు. సి ఆర్ పి లు మహిళా సంఘాలు సభ్యులు జీవినోపదులు కల్పన కోసం పని చెయ్యాల్సి ఉంటుందన్నారు. మహిళా సంఘాలు ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కార్పొరేట్ బడులు వద్దు ప్రభుత్వ బడులు ముద్దు

మెరకముడిదాం, జనవరి 23 ( ప్రభాతవార్త)



వసంతి పంచమి పురస్కరించుకొని మండలంలో బాడాం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు అంగన్వాడి సెంటర్ల పిల్లల తల్లిదండ్రులతో శుక్రవారం సమావేశం అయ్యారు. ప్రభుత్వ బడుల్లో పిల్లలను చేర్పించడం వలన పౌష్టికాహారం లభ్యమవడమే కాకుండా, పిల్లలకు గుణాత్మక విద్య అందించడానికి అవకాశం ఉందని తెలిపారు. ప్రైవేట్ మరియు కార్పొరేట్ పాఠశాలలో పిల్లలను చేర్పించడం వలన ఒరిగేది ఏమీ లేదని అన్నారు. పిల్లలుకు అసలైన పునాది ప్రభుత్వం బడుల్లోనే లభ్యమవుతుందని, ప్రతి ఒక్క తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించి వారి భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో సిఆర్ఎంటి రెడ్డి శంకర్రావు, అంగన్వాడీ టీచర్ ఉమ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## టీడీపీ పార్టీకే లెజెండ్ లోకేష్ బాబు..

**డీసీఎంఎస్ చైర్మన్ గొంప క్రిష్ణ.. లోకేష్ పుట్టినరోజు సందర్భంగా వెయ్యి చీరలు పంపిణీ..**

శృంగవరపుకోట,జనవరి23,ప్రభాతవార్త



టీడీపీ పార్టీకే లోకేష్ బాబు ఒక లెజెండ్ అని డీసీఎంఎస్ చైర్మన్ గొంప క్రిష్ణ తెలిపారు.శుక్రవారం రాష్ట్ర ఐటీ,విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు పుట్టినరోజు వేడుకలు గొంప క్రిష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మండలంలోని దారపర్తి,దబ్బగుంట, రాయవానిపాలెం,దెప్పూరు, ముషిడిపల్లి, బందవలస,చీడిపాలెం,ఖండిపల్లి తదితర గిరిజన గ్రామాల్లో సుమారు వెయ్యి మంది గిరిజన మహిళలకు గొంప క్రిష్ణ చేతులు మీదుగా చీరలు పంపిణీ చేశారు.అలాగే పురుషులకు తువ్వాల్లు లుంగీలు పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో భాగంగా ముందుగా భారీ ఎత్తున కేక్ ను గొంప క్రిష్ణ కట్ చేశారు.లోకేష్ బాబు సారధ్యంలో పార్టీలో కొత్త యువ రక్తం పుట్టుకొస్తుందని చైర్మన్ గొంప క్రిష్ణ తెలిపారు.కార్యక్రమంలోరాష్ట్ర టీడీపీ కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్,పీఏసీఎస్ చైర్మన్ మేడపురెడ్డి శ్రీను,టీడీపీ నాయకులు ఐ.శ్రీనురాజు, చిరంజీవి రాజు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామతీర్థంలో ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవ వేడుకలు

**దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహణ -మార్క్ఫెడ్ చైర్మన్ బంగారు రాజు, ఎంపీ కలిశెట్టి హాజరు**

నెల్లిమర్ల, జనవరి 23, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన దినోత్సవ వేడుకలను తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రామతీర్థం రామస్వామి వారి దేవస్థానంలో నారా లోకేష్ పేరిట ప్రత్యేక పూజా కార్యక్రమాలు అర్చనలు నిర్వహించారు. పార్టీ సీనియర్ నాయకుడు విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిశీలకుడు సువ్వాడ రవి శేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాలకు ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు, విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిసేటి అప్పలనాయుడు తో పాటు పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాలను విజయవంతం చేశారు. సువ్వాడ రవి శేఖర్ తో పాటు పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు కడగల ఆనంద్ కుమార్, జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి, రాష్ట్ర నాగవంశం సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ కాళ్ళ సత్యవతి, పంచాయతీరాజ్ ఛాంబర్స్ కార్యదర్శి గేదెల రాజారావు, జిల్లా అధికార ప్రతినిధి తాడ్డి సత్య నారాయణ, పార్టీ నాయకులు లెంక అప్పలనాయుడు, అవనాపు సత్యనారాయణ,కోటపాటి తిరుపతిరావు, రెడ్డి వేణు,పోతల రాజప్పన్న, గురాన చక్రధర్, తెలుగు యువత అధ్యక్షుడు నల్లం శ్రీనివాసరావు, కింతాడ కళావతి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నెల్లిమర్లలో ఘనంగా శ్రీ పంచమి పూజలు

నెల్లిమర్ల, జనవరి 23, ప్రభాతవార్త



చదువు తల్లి, విజ్ఞానాన్ని అందించే మాత సరస్వతి దేవి జన్మదినోత్సవం వసంత పంచమి సందర్భంగా నెల్లిమర్లలోని శ్రీ ఆదిత్య పబ్లిక్ స్కూల్ ఆవరణలో ఆ పాఠశాల యాజమాన్యం, చిన్నమాంబ సేవా యువజన సంఘం సంయుక్తంగా సరస్వతి దేవి పూజలు నిర్వహించారు. అలాగే సామూహిక అక్షరాభ్యాసాలు, కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. ముందుగా మూలమూర్తులైన విఘ్నేశ్వరుడు, సరస్వతి, లక్ష్మి కి పాఠశాల ఫౌండర్ డాక్టర్ వి.సూరిబాబు, ప్రిన్సిపల్ అమృత అర్చకులు సంతోష్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నూతన విద్యార్థులకు అక్షరాభ్యాసాల తో పాటు, ప్రతి విద్యార్థి చేత కుంకుమ పూజలు నిర్వహించారు. తదనంతరం తీర్థప్రసాదాలను విద్యార్థులకు అందజేశారు. అంగన్వాడి సూపర్వైజర్ త్రినాథ ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్త చిట్టితల్లి ఈ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో చిట్టితల్లి తో పాటు అంగన్వాడి కార్యకర్తలు పుష్ప, జగదాంబ, సునీత, భవాని, మంగ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

బొబ్బిలి జనవరి24 ప్రభాతవార్త



బొబ్బిలిలో ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కేకే రంగారావు ఆదేశాల మేరకు నియోజకవర్గ తెలుగుదేశం శ్రేణులు మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు శుక్రవారం మున్సిపల్ చైర్మన్ రాంబరిక శరత్. పట్టణ టిడిపి అధ్యక్షులు జంబలక శ్రీనివాసరావు అన్న క్యాంటీన్లో పేదలకు ఉచితంగా భోజనం ఏర్పాటు చేశారు వృద్ధులకు చేతి కర్రలు పంపిణీ చేశారు వీరితోపాటు రాష్ట్ర కళింగ వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ సుంకర సాయి రమేష్ నర్సు పల్లి వెంకట్ నాయుడు బొబ్బిలి సిహెచ్ అభివృద్ధి కమిటీ సభ్యులు రాయప్ రెడ్డి సుగుణశీలరావు టిడిపి కౌన్సిలర్లు నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని నారా లోకేష్ జన్మదిన ఘనంగా నిర్వహించుకున్నారు ఎయిమ్స్ పర్ సేవా కార్యాలయంలో విద్యార్థులకు అల్పాహారము ప్రభుత్వాసుపత్రిలో పళ్ళు రొట్లు పంపిణీ చేశారు.

## ఎం వి జి ఆర్ కళాశాలలో ఆన్లైన్ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం

విజయనగరం జనవరి 23 ప్రభాతవార్త





ఎం.వీ.జీ.ఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ (ఎ) మేనేజ్మెంట్ స్టడీస్ విభాగం, ఆధ్వర్యంలో లి"బిజినెస్ మేనేజ్మెంట్లో ఉద్భవిస్తున్న సాంకేతికతలు" అనే అంశంపై శుక్రవారం ఆన్లైన్ ఎఫ్.డీ.పీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఎఫ్.డీ.పీ కార్యక్రమం భావనాత్మక స్పష్టత, ఆచరణాత్మక బహిర్గతం అందించడం ద్వారా సాంకేతికత,నిర్వహణ విద్య మధ్య అంతరాన్ని తగ్గించడానికి రూపొందించబడిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి, బెంగళూరులోని సి ఏ ఎస్ టి సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ ప్రొడక్ట్ మేనేజర్ శ భావన రాజేష్ ముఖ్య అతిథిగా, హైదరాబాద్లోని ఒరాకిల్ కార్పొరేషన్లోని మాస్టర్ ప్రిన్సిపల్ క్లౌడ్ ఆర్కిటెక్ట్ పి. దిలీప్ గౌరవ అతిథిగా హాజరయ్యారు. భావన రాజేష్ మాట్లాడుతూ భవిష్యత్ సాంకేతిక మార్పులకు సంస్థాగత సంసిద్ధతపై ఎక్కువ దృష్టి పెట్టాలని సూచించారు. డిజిటల్ పరివర్తన, ఆధునీకరణ – 2030కి వ్యాపారాలను సిద్ధం చేయడం అనే అంశంపై ఆమె ప్రసంగించారు. ఎం.వి.జి.ఆర్ ప్రొఫెసర్ కె.శోభా రాణి,డా. పి.సతీష్, డా. పి.శ్రీనివాసరావు తదితరులు వివిధ అంశాలపై ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో వివిధ సంస్థల నుండి 138 మందికి పైగా అధ్యాపకులు పాల్గొన్నారు. ఎం.బీ.ఏ విభాగం హెచ్.ఓ.డి డా. ఈ.వీ.పీ.ఏ.ఎస్ పల్లవి, ఎం.బీ.ఏ విభాగం అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25

## శ్రీ పోలమాంబ జాతరకు స్పెషల్ బస్సులు : డిపో మేనేజర్

సాలూరు జనవరి 22 ప్రభాతవార్త

ఈ నెల 26, 27, 28 తేదీలలో శ్రీ పోలమాంబ అమ్మవారి జాతర సందర్భంగా 222 బస్సులు నడపటానికి జిల్లా డీపీటీవో పి.వెంకటేశ్వరరావు ప్రణాళిక సిద్ధం చేశారని సాలూరు ఆర్టీసీ డిపో మేనేజర్ పి.ఆచారి తెలిపారు. గురువారం ఆయన తెలియజేసిన వివరాల ప్రకారం సాలూరు, పార్వతీపురం పాలకొండ, విజయనగరం,శ్రీకాకుళం-2, ఎస్.కోట డిపోల నుండి స్పెషల్ బస్సులు నడుస్తాయని క్లారిటీ ఇచ్చారు.అలాగే ఇక్కడ నుంచి వచ్చే భక్తులకు శంబర వనం గుడి వద్ద, పార్వతీపురం బొబ్బిలి నుండి వచ్చే భక్తుల బస్సులకు శంబర హైస్కూల్ వద్ద పార్కింగ్ స్థలములు కేటాయించామని స్పష్టం చేసారు. అంతేకాకుండా విజయనగరం నుండి గజపతినగరం,రాజాం, రామభద్రపురం సాలూరు మీదుగా శంబర స్పెషల్ బస్సులు నడుస్తాయని తెలియజేసారు.

## ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

కురుపాం, జనవరి 23ప్రభాతవార్త.



కురుపాం నియోజకవర్గ కేంద్రంలో శుక్రవారం తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటీ ఐ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ విప్ , కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరికేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, నిస్వార్థంగా ప్రజాసేవలో ముందుండే లోకేష్ మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించి, ఆయురారోగ్యాలతో ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు. కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్ర దేవ్ , రాష్ట్ర ట్రైకర్ డైరెక్టర్ లావణ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ దొంకాడ రామకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ కళావతి, పార్టీ సీనియర్ నాయకులు దత్తి లక్ష్మణరావు కోలా రంజిత్ కుమార్ నియోజకవర్గానికి చెందిన ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నేడు ఎంపీడీఓ కార్యలయంలో కలక్టర్ ప్రత్యేక గ్రీవెన్స్


సాలూరు జనవరి 23 ప్రభాతవార్త :



జిల్లా కలెక్టర్ ఎన్.ప్రభాకరరెడ్డి నేతృత్వంలో మండల ప్రజా పర్షిత్ కార్యలయంలో ప్రత్యేక గ్రీవెన్స్ (పీజిఆర్ఎస్) జరుగుతుందని ఎంపీడీఓ గొల్లపల్లి పార్వతి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సాలూరు ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం ఉదయం10 గంటల నుంచి జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి, సమస్యలను తెలుసుకుంటారని క్లారిటీ ఇచ్చారు.కావున అన్ని శాఖలకు చెందిన అధికారులు పూర్తి సమాచారంతో ఈ కార్యక్రమానికి హాజరవ్వాలని పేర్కొన్నారు అందువలన ప్రజలందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ఒలింపియాడ్ పరీక్షల్లో "సాయి గౌతమి" విద్యార్థుల సత్తా...

గజపతినగరం జనవరి 23 (ప్రభాతవార్త)



యూనిఫైడ్ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి ఒలింపియాడ్ పరీక్షలో స్థానిక సాయి గౌతమ్ స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. ఏకంగా ఈ స్కూల్ నుంచి 17 మంది విద్యార్థులు జాతీయ ర్యాంకులు సాధించినట్లు ప్రిన్సిపల్ ఎస్.ఎస్. నాయుడు గురువారం తెలిపారు. దేశవ్యాప్తంగా జరిగిన ఈ పరీక్షల్లో లక్షలాది మంది విద్యార్థులు పాల్గొనగా తమ విద్యార్థులు 17 మంది ఉత్తమ ర్యాంకుల సాధించడం ఆనందదాయకమని పేర్కొన్నారు.జాతీయ స్తాయిలో హార్లీ ఝాన్సీ 23 వ ర్యాంకు, ఒకటవ, రెండవ తరగతి విభాగంలో రాష్ట్ర స్తాయిలో ప్రధమ ర్యాంకులు సాధించిన బుర జయదేవ్, టి.అన్విత్ లను అభినందించారు. విజయంలో కీలకపాత్ర పోషించిన ఉపాధ్యాయులను ప్రిన్సిపల్ ఎస్.ఎస్. నాయుడు ప్రత్యేకంగా అభినందించారు.

## మండలంలో ఘనంగా వసంత పంచమి వేడుకలు

కురుపాం జనవరి 23 ప్రభాతవార్త



మండలంలో పలు పాఠశాలలో ఘనంగా వసంత పంచమి వేడుకలు నిర్వహించారు. శుక్రవారం వసంత పంచమి సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ప్రధానోపాధ్యాయులు శంకర రావు ఆధ్వర్యంలో స్థానిక విజ్ఞాన భారతి పాఠశాలలో డైరెక్టర్ టి. పాండురంగ ఆధ్వర్యంలో 32 మంది చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేశారు.సరస్వతి విజ్ఞాన భారతి పాఠశాలలో వసంత పంచమి వేడుకల్లో భాగంగా పలువురు పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. వసంత పంచమి సందర్భంగా కురుపాం లోని గాయత్రి శక్తి పీఠంలో ఏక కుండీ గాయత్రి మహా యజ్ఞము జరిగింది. 8 మంది చిన్నారులకు అక్షరాభ్యాసం జరిగింది. భక్తులకు అన్న ప్రసాదం పెట్టారు. పరివార్ సీర సావిత్రమ్మ, ముప్పర్తి రూపవాని, చప్పటి వెంకటరమణ, సీర తవిటి నాయుడు, వారణాసి ఉష ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.

## పంచాయతీరాజ్ ఇంజనీర్స్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ


విజయనగరం, జనవరి 23 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఇంజనీర్స్ అసోసియేషన్ డైరీ 2026 ను పంచాయతీరాజ్ విజయనగరం సర్కిల్ పర్యవేక్షక ఇంజనీర్ ఎం. శ్రీనివాసరావు శుక్రవారం లాంఛనంగా ఆవిష్కరించారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ సర్కిల్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పర్యవేక్షక ఇంజనీర్ శ్రీనివాసరావు తో పాటు అసోసియేషన్ ప్రస్తుత అధ్యక్షుడు సి. హెచ్. వి అప్పారావు ( డిఇ ఇ, బొబ్బిలి), ఉపాధ్యక్షురాలు ఎస్. శారద ( డి ఇ ఇ, పీపి టు ఎస్ఇ), ప్రధాన కార్యదర్శి ఏ. శ్రీనివాసరావు (డీఈఈ, చీపురుపల్లి), కోశాధికారి ఏ ఇ ఇ పాలూరు శ్రీనివాస్(ఎంఈఓ, నెల్లిమర్ల), కార్యనిర్వాహక కార్యదర్శి ఏఈఈ గౌతమ్ (ఎంఈఓ, మెంటాడ) పాల్గొన్నారు.

## కొత్తవలసలో ప్రభంజనంలా లోకేష్ 43వ జన్మదిన వేడుకలు..

కొత్తవలస, జనవరి 23. (ప్రబాతవార్త)




మంత్రి, నారా లోకేష్ జన్మదినం సందర్భంగా ఎస్.కోట నియోజకవర్గంలో పండుగ వాతావర ణం నెలకొందని ఎస్.కోట శాసనసభ్యురాలు కోళ్ల లలిత కుమారి తెలిపారు. మండలం పార్టీ అధ్యక్షులు కోళ్ల శ్రీను ఆధ్వర్యంలో మండల కేంద్రంలో కళ్యాణమండపం లో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి అభిమానంతో రక్తదానం చేయడానికి వచ్చిన తెలుగు తమ్ముళ్లకు, పార్టీ శ్రేణులకు, అభిమానులకు శుభాకాంక్షలు తెలియపరచి రక్తదానం చేసిన వారందరికీ ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా సర్టిఫికెట్లు వారి చేతుల మీదుగా 85 యూనిట్ల రక్తదానం చేసిరి.దాసరి కార్పొరేషన్ చైర్మన్ పొట్నూరు రత్నాజీ, మండల పార్టీ అధ్యక్షులు కోళ్ల వెంకటరమణ (శ్రీను), పార్లమెంట్ ఉపాధ్యక్షులు గొరపల్లి రాము, సర్పంచ్ మాకేన నవీన్,బొబ్బిలి అప్పారావు అయ్యారక సమితి కన్వీనర్ బంగారు రమేష్,గొంప దుర్గా ఉమేష్, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేడుకగా "నారా లోకేష్" జన్మదిన వేడుకలు.....

## 500 మంది రక్తదానం.....

గజపతినగరం, జనవరి 23 (ప్రభాతవార్త)



తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంత్రి తండ్రి ,మాజీ ఎంపీపీ కొండపల్లి కొండలరావు ఆధ్వర్యం లో శుక్రవారం ఘనంగా వేడుకగా జరిగాయి. అభిమానుల కేరింతల నడుమ కొండలరావు కేక్ కట్ చేసి లోకేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ శిబిరంలో సుమారు 500 మంది టీడీపీ కార్యకర్తలు పాల్గొని రక్తదానం చేశారు. అనంతరం రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పి.వి.వి.గోపాలరాజు, మండల పార్టీ అధ్యక్షులు గంట్యాడ శ్రీదేవి, కొండపల్లి భాస్కరరావు, పిఏసిఎస్ అధ్యక్షులు లెంక బంగారు నాయుడు, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా పరాక్రమ దినోత్సవం

కంచిలి, జనవరి 23 ప్రభాతవార్త: మహా పరాక్రమ యోధుడు నేతాజీ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగింది. కంచిలి మండలం బూరగాం గ్రామంలో ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు ఎం.సోమేశ్వరరావు అధ్యక్షతన ర్యాలీని నిర్వహించారు. ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ ర్యాలీలో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ 1943లోనే అండమాన్ దీవుల్లో మొదటి దేశ స్వాతంత్ర పతాకాన్ని ఎగురవేసి బ్రిటిష్ వారి వెన్నులో వణుకు పుట్టించిన మహా సాహసి, త్యాగశీలి నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు. అలాగే చదువుల తల్లి సరస్వతి దేవి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి కృషి చేయాలని గ్రామ సర్పంచ్ ప్రతినిధి అప్పారావుతో కలిసి వీధులలో విద్యార్థులను ఎక్కువ సంఖ్యలో ప్రభుత్వ బడిలో చేర్పించాలని ప్రభుత్వ బడిని రక్షించుకోవాలని ఉపాధ్యాయులు కోరారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపడుతున్న అనేక సదుపాయాలను వివరించారు. విద్యార్థులు అక్షరం నమస్తుభ్యం మువ్వన్నెల జెండాను ఎగురవేస్తూ దేశభక్తిని చాటుకున్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి వారి బాగోగులను చర్చించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రోజా రాణి, కాంతారావు, చలపతి, రమణ, నిరంజన్ కడంగా, చంద్రశేఖర్, సోమేశ్, గణేష్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు

సంతకవిటి, జనవరి 23 ప్రభాతవార్త: మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మామిడిపల్లిలో వసంత పంచమి సందర్భంగా పాఠశాల ఆవరణలో కొలువై ఉన్న చదువుల తల్లి సరస్వతి దేవి మాతకు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. వసంత పంచమి సందర్భంగా హెచ్ఎం సరస్వతి దేవి విగ్రహానికి పూలమాల



వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. విద్యార్థులందరూ సరస్వతి దేవిని పూజించారు. శుక్రవారం సరస్వతి దేవిని ఆరాధించడం వల్ల చదువు బాగా వచ్చి మంచి బుద్ధులు కలుగుతాయని నమ్మకం. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.పార్వతి, పాఠశాల ఉపాధ్యాయులు గడే అప్పలనాయుడు, వివి కామేశ్వరరావు, నాగేశ్వరరావు, ఆదినారాయణ, రవిబాబు, గోవింద నాయుడు, చిన్నారావు, జనార్ధనరావు తదితర ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.


## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

### మొక్కలు నాటిన కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎమ్మెల్యే గొండు శంకర్



శ్రీకాకుళం, జనవరి 23 ప్రభాతవార్త పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. స్థానిక 80 అడుగుల రోడ్డు కూడలిలో రథసప్తమి వేడుకల సందర్భంగా లయన్స్ క్లబ్ జిల్లా ఎన్విరాన్మెంట్ ఛైర్మన్ పొన్నాడ రవికుమార్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెసి ఫర్మాన్ అహ్మద్ ఖాన్‌తో కలసి వారు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు ప్లాస్టిక్ సంచులకు బదులు గుడ్డ సంచులను వాడాలని పిలుపునిచ్చారు. రథసప్తమికి వచ్చే భక్తులు ప్లాస్టిక్ బాటిల్స్, కవర్లు ఉపయోగించకుండా నగరాన్ని సుందరంగా ఉంచడంలో సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సాయి ప్రత్యూష, డీపిఓ భారతి సౌజన్య, మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ పైడిశెట్టి జయంతి, ఉంగటి రమణ, లయన్స్ క్లబ్ మెంటార్ నటుకుల మోహన్, ఉపాధ్యక్షులు ఉర్లం శివతేజ, సభ్యులు రమ్య, చౌదరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చొట్రాయిపురం పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం



కంచిలి, జనవరి 23 ప్రభాతవార్త: వసంత పంచమి సందర్భంగా కంచిలి మండలం, చొట్రాయిపురం ఎంపీపీ స్కూలు ఆవరణలో చదువులమ్మ తల్లి శ్రీ సరస్వతి దేవి విగ్రహం సన్నిధిలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా ప్రధానోపాధ్యాయులు మద్దు తిరుపతిరావు అధ్యక్షతన జరిగింది. తొమ్మిది మంది విద్యార్దులు వినీత్, అఖిల్, శ్రావణి, ఖగేష్, మురళి క్రిష్ణ, సహస్ర, దీపిక, రాణిలకు అక్షరభ్యాసం కృష్ణారావు పురోహితులు వేదచ్చారణలతో చేయించారు. ఈ కార్యక్రమంలో చల్ల లింగమూర్తి, కర్రి దుర్యోధన, బడ్డీ కామరాజు, బడ్డీ డిల్లీరావు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు కోరాడ శేషమ్మ, అందాల సుమలత, బర్రి అన్నపూర్ణ, బడ్డీ తేజమ్మ, పిన్నింటి మీన, బడ్డీ జయమ్మ, అందాల హేమలత, బర్రి గాయిత్రి పాల్గొన్నారు.



## నేతాజీ చరిత భారత భవిత

కవిటి, జనవరి 23 ప్రభాతవార్త: భారతదేశ చరిత్రలో స్వతంత్ర సాధనకై బ్రిటిష్ వారిపై అలుపెరుగని పోరాటం చేసిన నేత నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని నేతాజీ చరిత్ర తెలుసుకుంటే భారత భవిష్యత్తు అర్థమైనట్లేనని ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు ఆనింగి నాగేశ్వరరావు అన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముత్యాలపేట ఆవరణలో ఉన్న నేతాజీ విగ్రహానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు, తల్లిదండ్రుల కమిటీ చైర్పర్సన్ ప్రతినిధి రెయ్యి లోకేశ్వరం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. విద్యార్థులకు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవిత విశేషాలు స్కూల్ అసిస్టెంట్ సోషల్ స్టడీస్ ఉపాధ్యాయురాలు సంతోషి కుమారి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణ మేడం, అప్పలరాజు, సింహాచలం, యోహాన్, మొర్రి గోపి పాల్గొన్నారు.

## జనన మరణ రికార్డులు పరిశీలన

కవిటి, జనవరి 23 (ప్రభాతవార్త) జనన మరణ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించే కార్యక్రమం శుక్రవారం కవిటి మండల పరిషత్ కార్యాలయంలో జరిగింది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జనన మరణాలు 50కు పైగా నమోదు కాబడిన గ్రామ పంచాయతీల రికార్డులను పరిశీలించే కార్యక్రమం మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయానికి చెందిన ఘనన శాఖ అధికారులు సమక్షంలో ప్రత్యేకంగా పరిశీలించారు. స్టాటిస్టికల్ ఆఫీసర్ వి.రామ నాగేశ్వరరావు, డిప్యూటీ స్టాటిస్టికల్ ఆఫీసర్ పి.రామకృష్ణ, అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ కే.శ్రీనివాసరావు, ప్రాసెసింగ్ అసిస్టెంట్ కే.కాంతారావులతో పాటు మండలానికి చెందిన కార్యదర్శులు పాల్గొన్నారు.



## వివేకానంద విద్యాభారతిలో ఘనంగా అక్షరభ్యాసం



సీతంపేట, జనవరి 23 ప్రభాతవార్త శ్రీపంచమి సందర్భంగా సీతంపేటలో వివేకానంద విద్యాభారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో అక్షరాభ్యాసం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం వసంత పంచమి కావడంతో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలలో చేర్పించడానికి ఆసక్తి చూపించారు. మండలం నలుమూలల నుంచి 50 మంది విద్యార్థులకు అక్షరాభ్యాసం చేస్తూ పాఠశాలలో చేర్పించారు. వీరికి వేమకోటి సాయి శర్మ ప్రత్యేక సరస్వతీ పూజ నిర్వహించి అక్షరాభ్యాసం నేర్పించారు.

## అగ్నిప్రమాదం బాధితురాలు చంద్రమ్మకు సహాయం

సీతంపేట, జనవరి 23 ప్రభాతవార్త సవర గొయిది గ్రామంలో గురువారం రాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన సవర చంద్రమ్మ కుటుంబానికి టిడిపి ఇంచార్జ్ పడాల భూదేవి ఆధ్వర్యంలో తూర్పుకాపు కార్పొరేషన్ డైరెక్టర్ గండి రామినాయుడు పాలకొండ టౌన్ మాజీ అధ్యక్షులు గుమ్మడి సింహాద్రి సహకారంతో నూతన వస్త్రాలు అందజేశారు. శుక్రవారం చంద్రమ్మ కుటుంబానికి టిడిపి సభ్యులు ఓదార్పి నూతన వస్త్రాలు బియ్యం అందించారు. అలాగే వెయ్యి రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలా ఆదుకుంటామని టీడీపీ ఇంచార్జ్ భూదేవి హామీ ఇచ్చారు.



## బలరాంపురంలో పశుఆరోగ్య వైద్య శిబిరం



సంతబొమ్మాళి, జనవరి 23 ప్రభాతవార్త మండలంలోని తోటాడ పంచాయతీ బలరాంపురం గ్రామంలో శుక్రవారం ఉచిత పశు ఆరోగ్య వైద్య శిబిరం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈశిబిరంలో గ్రామ పాడి రైతులకు ఉచిత పశు ఆరోగ్య వైద్య శిబిరంతో పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా పశుసంవర్ధక సిబ్బంది పర్యవేక్షణలో 55 పశువులకు చికిత్స, 35 దూడలకు 150 గొర్రెలు మరియు మేకలకు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యర్రాగుల సునీత రామారావు, డాక్టర్ గౌతమి, చిరంజీవి, ఏహెచ్ఏ, పశుసంవర్ధక సిబ్బంది, పాడి రైతులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు వినియోగించుకోవాలి-జూనియర్ సివిల్ జడ్జి ఎస్ వాణి



పాతపట్నం, జనవరి 23 ప్రభాతవార్త: మార్చి 14వ తేదీన జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌ను అందరూ కక్షిదారులు వినియోగించుకోవాలని నరసన్నపేట జూనియర్ సివిల్ జడ్జి పాతపట్నం ఎఫ్ఎసి ఎస్.వాణి శుక్రవారం తెలియజేశారు. భార్యాభర్తల గొడవలు, సివిల్ కేసులు, భూ వివాదాలు చట్టరీత్యా రాజీకి అర్హమైన అన్ని రకాల క్రిమినల్ కేసులు, మొదలైన కేసులను లోక్ అదాలత్ ద్వారా ఎలాంటి ఫీజు ఖర్చులు లేకుండా శాశ్వతమైన మరియు అంగీకారయోగ్యమైన సత్వర పరిష్కారాలను పొందవచ్చునని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలుమార్లు తిరగవలసిన పని లేకుండా సుహృద్భావ వాతావరణంలో అప్పీలు లేని న్యాయబద్ధమైన అంతిమ తీర్పు పొందాలంటే లోక్ అదాలత్‌ను వినియోగించుకొని, తమ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆమె సూచించారు.

## అమరజ్యోతి పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసాలు

పాతపట్నం, జనవరి 23 ప్రభాతవార్త: స్థానిక అమరజ్యోతి పాఠశాలలో శుక్రవారం వసంత పంచమి సందర్భంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని పాఠశాల ప్రిన్సిపల్ ఎం.సోమేశ్వర రావు, వైస్ ప్రిన్సిపల్ ఇప్పిలి మురళీకృష్ణ ఆధ్వర్యంలో తల్లిదండ్రుల సమక్షంలో చిన్నారులకు అక్షరాభ్యాసాన్ని చేయించారు. వసంత పంచమి యొక్క గొప్పతనాన్ని కూడా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం మరియు తల్లిదండ్రులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే ఈ ఆదివారం (రథసప్తమి) రోజు కూడా అక్షరాభ్యాస కార్యక్రమం ఉంటుందని, తల్లిదండ్రులు సదరు విషయాన్ని గమనించి తమ పిల్లలకు అక్షరాభ్యాసం చేయించుకోవచ్చని వారు తెలియజేశారు.



## రాష్ట్ర ప్రశంసలు అందుకున్న కొత్తపల్లి విద్యార్థులు



కోటబొమ్మాళి, జనవరి 23 (ప్రభాతవార్త): విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి రంగోత్సవ్ 25-26 పోటీలలో కోటబొమ్మాళి మండలం పాఠశాల విద్యార్థులు రోల్ ప్లే విభాగం లో వికసించాలి భారత్‌కు ప్రత్యేక ప్రశంసా బహుమతి లభించింది. రోల్ ప్లేలో పంగ హారిక, పి.శిరీష, డి.రోహిణి మరియు ఏ.సుగుణశ్రీలు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు పొందారు. సమగ్ర శిక్షణ రవీంద్ర రెడ్డి, ప్రోగ్రామ్ డైరెక్టర్ కల్పనలు ఈ జ్ఞాపికలను అందజేశారు. గైడ్ టీచర్ షణ్ముఖరావును పిల్లలను పాఠశాల శాంతకుమారి, తల్లి దండ్రులు మరియు ఉపాధ్యాయ సిబ్బంది ప్రశంసలు కురిపించారు.

## జిల్లా సుడా చైర్మన్ రవికుమార్‌ను కలిసిన కేఎంఆర్

ఆమదాలవలస, జనవరి 23 (ప్రభాతవార్త) శ్రీకాకుళం జిల్లా సుడా చైర్మన్ కొరికాన రవికుమార్‌ని తన నివాసంలో జనసేన పార్టీ జిల్లా కోరుకొండ మల్లేశ్వరరావు (కే ఎం ఆర్) శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. రవికుమార్ మాట్లాడుతూ ఆమదాలవలస నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. జనసేన సభ్యత్వాన్ని నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా పెంచాలని సూచించారు. నియోజవర్గంలో ఉన్న సమస్యలను చైర్మన్ రవికుమార్‌కు కె ఎమ్ ఆర్ వివరించారు. అనంతరం జనసేన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కొంచాడ చిన్నమనాయుడు, గార బాబురావు, దాళేశ్వరరావు, దాసరి సురేష్, తదితరులు పాల్గొన్నారు.





## సంతబొమ్మాళిలో ప్రత్యేక పారిశుద్ధ్యం

సంతబొమ్మాళి, జనవరి 23 ప్రభాతవార్త మండల కేంద్రం సంతబొమ్మాళి మేజర్ పంచాయతీ కండ్ర వీధిలో పారిశుద్ధ్యం శుక్రవారం ప్రత్యేక పారిశుద్ధ్యం కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ కళింగపట్నం లక్ష్మి అప్పారావు ఆధ్వర్యంలో మురికి కాలువలలో పేరుకు పోయిన పూడికను పారిశుద్ధ్యం పనివారితో శుభ్రం చేయించి బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. అలాగే మురికి కాలువలు పైన ఉన్న ప్లేట్లు తొలగించి శుభ్రం చేశారు. అలాగే తాగు నీటి కొళాయి పైపులను బాగుచేసి తాగు నీటిని పునరుద్దరణ చేశారు. ఈ పారిశుద్యం కార్యక్రమంను పంచాయతీ కార్యదర్శి దుంపల శ్రీనివాస్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మహేష్ పర్యవేక్షణ చేశారు.

## ఘనంగా జగదీశ్వర స్వామికి పూజలు

కవిటి, జనవరి 23 (ప్రభాతవార్త) మండలం జగతి పంచాయతీ కేంద్రంలో వెలసి ఉన్న శ్రీ జగదీశ్వర స్వామి ఆలయం స్వర్ణోత్సవంలో భాగంగా ఈశ్వరుని పూజలు ఘనంగా భక్తిశ్రద్ధలతో వేద పండితుల మంత్రోచరణ మధ్య శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం శ్రీ జగదీశ్వర స్వామి ఆలయం జగతిలో వేద పండితులు బోసుబాబు శిష్య బృందం మంత్రోచ్ఛరణల మధ్య విఘ్నేశ్వర పూజ, పుణ్యాహ వచనం, సహస్ర కలప స్థాపన, మండప ఆవాహన, అగ్ని ప్రతిష్ట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగతి పంచాయతీకి చెందిన వందలాది మంది దంపతులు ఈ పూజారి కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి విశేష పూజలు చేపట్టి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



## ఘనంగా ఐటీ మంత్రి లోకేష్ పుట్టినరోజు వేడుకలు



ఆముదాలవలస, జనవరి 23 (ప్రభాతవార్త) ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ మరియు ఐటీ శాఖ మంత్రివర్యులు, యువనేత నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా ఆమదాలవలస పట్టణంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత, రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి తమ్మినేని విద్యాసాగర్ 13వ వార్డు పరిధిలో వృద్ధులకు, వికలాంగులకు, పళ్ళు, వస్త్ర దానం చేశారు. శుక్రవారం యువనేత నారా లోకేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా ప్రతి ఏటా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తమ్మినేని గీత తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్రాన్ని ముందంజలో ఉంచాలని నిబద్ధతతో పనిచేస్తూ, ప్రతి కార్యకర్త నాయకునిగా ఎదిగి రాష్ట్ర అభివృద్ధికి దిక్సూచి కావాలని పిలుపునిచ్చిన రాష్ట్ర విద్య శాఖ మంత్రి, యువనేత ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత ఆకాంక్షించారు.

## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

వీరఘట్టం, జనవరి 23 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ ముద్దుబిడ్డ, యువ నాయకులు, రాష్ట్ర ఐటీ మరియు విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్‌బాబు జన్మదిన వేడుకలను శుక్రవారం వీరఘట్టంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వీరఘట్టం పట్టణ వాసుల ఆరాధ్య దైవం పైడితల్లి అమ్మవారికి లోకేష్ పేరిట ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి అక్కడ రోగులకు పండ్లు, రొట్టెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి పట్టణ శాఖ అధ్యక్షులు జామి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ టిడిపి నాయకత్వాన్ని గర్వంగా మోస్తూ, ఆధునిక రాజకీయాలకు కొత్త వరవడిని సృష్టిస్తున్న యువ నాయకులు మంత్రి లోకేష్ అని ఆయన కొనియాడారు. విద్యా, ఐటి, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి కల్పన వంటి కీలక రంగాల్లో స్పష్టమైన దృష్టితో ముందుకు సాగుతూ రాష్ట్ర భవిష్యత్తు నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కళింగ వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ తూముల రమేష్, పార్టీ సీనియర్ నాయకులు భోగి నారాయణరావు, కర్రి నాగభూషణరావు, జంపు శేఖర్, చుక్క శ్రీనివాసరావు, మురళి ప్రముఖులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండండి

వీరఘట్టం, జనవరి 23 ప్రభాతవార్త :



సైబర్ నేరాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పోలీస్ శాఖ సూచనలను పాటిస్తూ ముందుకు సాగాలని స్థానిక ఎస్సై షణ్ముఖరావు అన్నారు. శుక్రవారం మండలంలోని కుమ్మరి గుంట గ్రామంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మైనర్ వివాహాలు, చైన్ స్నాచింగ్, రోడ్ సేఫ్టీ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఏదేమైనా అన్ని విషయాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అడాప్షన్, హెడ్ కానిస్టేబుల్ కృష్ణం నాయుడు, ప్రజలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మందు బాబుకి ఏడు రోజులు రిమాండ్

వీరఘట్టం, జనవరి 23 ప్రభాతవార్త డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన వ్యక్తికి పాలకొండ ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ సిహెచ్ హరిప్రియ ఏడు రోజులు రిమాండ్ విధిస్తూ తీర్పు చెప్పినట్లు స్థానిక ఎస్సై షణ్ముఖరావు విలేకరులకు తెలిపారు. మద్యం సేవించి వాహనం నడిపి పట్టుబడిన వ్యక్తిపై కేసు నమోదు చేసామన్నారు. శుక్రవారం పాలకొండ కోర్టులో హాజరు పరచగా ఏడు రోజులు రిమాండ్ విధిస్తూ మెజిస్ట్రేట్ తీర్పు చెప్పారని ఎస్సై తెలిపారు.

# శ్రీకాకుళం వార్త



## ఏడేళ్ల నిరీక్షణకు తెర



కొత్తూరు, జనవరి 23 (ప్రభాతవార్త): కొత్తూరు మండల పరిధిలోని నివగాం నుండి సోమరాజుపురం పంచాయతీ వరకు దశాబ్ద కాలంగా అపరిష్కృతంగా ఉన్న ప్రధాన రహదారి సమస్య ఎట్టకేలకు పరిష్కారమైంది. గత ఏడేళ్లుగా ఈ రహదారి పూర్తిగా పాడైపోయి, గుంతలమయంగా మారి వాహనదారులు, స్థానిక ప్రజలు నరకయాతన అనుభవించేవారు. ఈ సమస్యను గుర్తించిన కొత్తూరు మండల నాయకులు, ఎమ్మెల్యే మామిడి గోవిందరావుకు వినతిపత్రం అందజేయగా, ఆయన తక్షణమే స్పందించి నిధులు మంజూరు చేయించడమే కాకుండా యుద్ధ ప్రాతిపదికన రోడ్డు నిర్మాణం పూర్తి చేయించారు. శుక్రవారం కొత్తూరు మండల నాయకులు సమావేశమై ప్రజల కష్టాలను గుర్తించి త్వరితగతిన రోడ్డు సౌకర్యాన్ని కల్పించిన ఎమ్మెల్యే మామిడి గోవిందరావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత పాలకులు ఈ రోడ్డును పట్టించుకోలేదని, ఎమ్మెల్యే గోవిందరావు అధికారంలోకి వచ్చిన స్వల్ప కాలంలోనే హామీని నెరవేర్చడం పట్ల ఈ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో టీడీపీ మండల ఉపాధ్యక్షులు స్థానిక ఎంపిటిసి ప్రతినిధి బిల్లింగి సంజీవరావు, లోతుగెడ్డ ఇందిర రామ్, కోయిలాపు శ్రీనివాసరావు, సవర ఫల్గుణరావు, నిమ్మక రామక్రిష్ణ, బిల్లింగి కృష్ణారావు, గెడ్డం గోవిందరావు, వాడ త్రినాథ్, దాట్ల గణేష్, బూరాడ వెంకట్రావు, బూరాడ రాకేష్, బూరాడ కమలహాసన్ మరియు కూటమి నాయకులు హాజరయ్యారు.

## డి.జి.పురంలో ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు

సంతబొమ్మాళి, జనవరి 23 ప్రభాతవార్త మండలంలోని దండుగోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నేతాజీ జయంతి పరాక్రమ దినోత్సవము నిర్వహించారు పాఠశాల ఆవరణలో గల సుభాష్ చంద్ర బోస్ విగ్రహానికి ప్రధానో పాధ్యాయులు పిట్ట గంగన్న పూలమాలలు వేసి, ఉపాధ్యాయులు పుష్పాంజలి ఘటించారు. విద్యార్థులు సుభాష్ చంద్రబోస్ వేషధారణ ధరించడం అందరినీ ఆకట్టుకుంది. విద్యార్థుల నుద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిట్ట గంగన్న మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్ర బోస్ వీరత్వానికి నిలువుటద్దమన్నారు. భారత స్వతంత్ర సంగ్రామ చరిత్రలో ఒక ఉప్పెనలా దూసుకొచ్చిన పేరు సుభాష్ చంద్ర బోస్. 'మీరు నాకు రక్తాన్ని ఇవ్వండి, నేను మీకు స్వేచ్ఛను ఇస్తాను' అంటూ గర్జించి, భారతీయులలో నిద్రాణమై ఉన్న దేశభక్తిని రగిల్చిన మహోన్నత నాయకుడు అన్నారు. నేడు ఆయన జయంతిని పురస్కరించుకుని భారత ప్రభుత్వం దీనిని 'పరాక్రమ్ దివస్'గా నిర్వహిస్తోందన్నారు. 'మనకు స్వతంత్రం ఎవరూ ఇవ్వరు, మనం దానిని సాధించుకోవాలి' అని ఆయన చెప్పిన మాటలు నేటి తరానికి నిరంతర స్ఫూర్తి. దేశం పట్ల భక్తి, సమాజం పట్ల బాధ్యత కలిగి ఉండటమే మనం నేతాజీకి ఇచ్చే నిజమైన నివాళి అని తెలిపారు. ఉపాధ్యాయులు భాస్కరరావు, తిరుపతిరావు, లక్ష్మీనారాయణ, నాగేశ్వర రావు, బి.శ్రీనివాసరావు, శారదాంబ, అన్నాజీరావు, జె.శ్రీనివాసరావు, మురళీధరరాజు, రాము, సూర్య ప్రకాష్, ఉమ, శ్రీధర్, విజయలక్ష్మి, లక్ష్మన్నాయుడు, కె.శ్రీనివాసరావు, డి.శ్రీనివాసరావు, దయాసాగర్, శ్రీధర్, మార్కండేయులు పాల్గొన్నారు.





## ఘనంగా వసంత పంచమి వేడుకలు

ఇచ్ఛాపురం, జనవరి 23 ప్రభాతవార్త: వసంత పంచమి సందర్భంగా కొన్ని పాఠశాలల్లో ఘనంగా సరస్వతిదేవి పూజ నిర్వహించారు. శ్రీపంచమి వేడుకలు పురస్కరించుకుని స్వర్ణభారతి విద్యాసంస్థల ఆధ్వర్యంలో చైర్మన్ తులసీదాస్‌రెడ్డి ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చాట్ల సుజాత, లయశ్రీ, నీలిమ తదితరులు పాల్గొన్నారు. తేలుకుంచి ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఎంపీటీసీ మేరుగు సూర్యనారాయణరెడ్డి, సర్పంచ్ పాతిర్ల రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. రవీంద్రభారతి స్కూల్‌లో ప్రిన్సిపాల్ జీకే నాయుడు ఆధ్వర్యంలో రావి జయకృష్ణ సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. శాంతినికేతన్ ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌లో స్కూల్ చైర్మన్ దక్కత కృష్ణమూర్తిరెడ్డి ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఇందిరారెడ్డి, సురేఖ, శంకర్, తదితరులు పాల్గొన్నారు. పంజావీధి పాఠశాలలో సరస్వతీదేవి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం భాస్కరరావు, కాళ్ల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు. జ్ఞానభారతి ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌లో సెక్రటరీ జోహార్‌ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ట్రస్టీ వజ్రపు రమణమూర్తి, సయ్యద్ సుల్తానా, ప్రమోద్‌కుమార్, అలీంఖాన్, తదితరులు పాల్గొన్నారు. స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయంలో మూర్తి ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం ఘనంగా జరిగింది.

## సరిహద్దు చెక్‌పోస్టు తనిఖీ చేసిన ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్

ఇచ్ఛాపురం, జనవరి 23 ప్రభాతవార్త: ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ డి.శ్రీకాంత్‌రెడ్డి పురుషోత్తపురం చెక్‌పోస్టు వద్ద తనిఖీలు నిర్వహించారు. ఒరిస్సా నుంచి నాటుసారా, మద్యం, గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలు అక్రమ రవాణా జరగకుండా తనిఖీ చేయాలని ఆదేశించారు. అనంతరం ఎక్సైజ్ కేసుల్లో రికార్డులు తనిఖీ చేశారు. గస్తీ పెంచాలని, పెండింగ్ కేసులు చార్జి షీట్ దాఖలు చేయాలని ఎక్సైజ్ సీఐ దుర్గాప్రసాద్‌కు సూచించారు.



## ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



ఇచ్ఛాపురం, జనవరి 23 ప్రభాతవార్త నేతాజీ సుభాష్ చంద్రబోస్ 109వ జయంతి వేడుకలు సందర్భంగా పరాక్రమ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. శాంతినికేతన్ ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌లో స్కూల్ చైర్మన్ దక్కత కృష్ణమూర్తిరెడ్డి నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఉపాధ్యాయులకు, విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఇందిరారెడ్డి, సురేఖ, పద్మజ, శాంతి, రవిశంకర్, శ్రీధర్, జయలక్ష్మి, మీన, పార్వతి, సునీత, ప్రమీల, శిరీష, నిహారిక, యువశ్రీ, మోహన్‌ప్రియ, హర్షవర్ధన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. స్వర్ణభారతి ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌లో చైర్మన్ చాట్ల తులసీదాస్‌రెడ్డి నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అజాద్ హింద్ ఫౌజ్ విశిష్టత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో చాట్ల మహేశ్వరరెడ్డి, చాట్ల నీలిమరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగాన్ని బలోపేతం చేయడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

### ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన

ఆమదాలవలస, జనవరి 23 (ప్రభాతవార్త)




విద్యారంగాన్ని బలోపేతం చేయడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే, రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో పియుసి కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ మాట్లాడుతూ యూనివర్సిటీలకు సంబంధించి నిధుల వినియోగం, విధులు, బాధ్యతలు, బోధనాబోధనేతర సిబ్బంది నియామకాలు, ఆదాయ వ్యయాల వివరాలు, పరిపాలనా పనితీరు అంశాలపై అధికారులతో విస్తృతంగా చర్చ జరిగింది. ప్రభుత్వం యూనివర్సిటీలకు కేటాయిస్తున్న నిధులు పూర్తిస్థాయిలో విద్యార్థుల మేలు కోసం ఉపయోగపడాలని, ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. నియామకాల విషయంలో స్పష్టమైన విధానాలు పాటించాలని, విద్యా ప్రమాణాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు పియుసి చైర్మన్ రవికుమార్ ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, పరిశోధన అవకాశాలు, మౌలిక వసతుల మెరుగుదల ప్రధాన లక్ష్యంగా యూనివర్సిటీలు పని చేయాలని, ప్రభుత్వ ఉద్దేశ్యాలకు అనుగుణంగా పనితీరు మెరుగుపరచాలని తెలిపారు. రాష్ట్ర ఉన్నత విద్యాభివృద్ధికి అవసరమైన అన్ని సహాయ, సహకారాలు అందిస్తామని అధికారులకు భరోసా కల్పించారు. పియుసి సభ్యులు పలాస శాసనసభ్యులు గౌతు శిరీష, ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ ఈశ్వరరావు, పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, యూనివర్సిటీ ఉన్నత అధికారులు, అసెంబ్లీ కమిటీ అధికారులు, ఉన్నత విద్యాశాఖ ప్రతినిధులు పాల్గొన్నారు.

24-1 pg 9.qxd:24-1 pg 9.qxd 1/1/02 6:08 AM Page 1



# త్రివర్ణ సోయగం

ఫ్యాషన్ ఫ్యాషన్



త్రివర్ణ పతాకాన్ని గర్వంగా ప్రదరిశంచే రోజున ఆ రంగులనే పోలి ఉండే దుస్తులను ధరిస్తే? ఆ ఆలోచన జనవరి 26 మరింత వేడుకగా మార్చుతోంది.

తెలుపు, నారింజ ఆకుపచ్చ రంగుల కాంబినేషన్‌తో కూడిన మనదైన సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రదర్శించరడానికి గణతంత్రదినోత్సవం సరైన అవకాశాన్ని అందిస్తుంది. చీరలు, లెహంగా, దుపట్టాలు, ఫ్రాక్‌లు, సల్వార్ సూట్‌లతో మన దేశ సంస్కృతి, సంప్రదాయాలను ప్రదర్శిస్తూనే దేశాభివృద్ధి, విజయాలపై దృష్టిపెట్టాలనే స్ఫూర్తినీ మది నిండి నింపు తుంది. ట్రెండీ, స్టైలిష్ సౌకర్యవంతమైన సంప్రదాయదుస్తులను గణతంత్రదినోత్సవ స్ఫూర్తిని లవ్ స్టోరీ' ఫి రి

# దక్షణ ధ్రువంపై కాలిడిన పిన్న వయస్కురాలు..



ఎక్స్‌ప్లోరర్స్ గ్రాండ్‌స్లామ్. ఏడు ఖండాల్లో ఏడు ఎత్తైన శిఖరాలు అధిరోహించడం తో పాటు ఉత్తర, దక్షి ణ ధ్రువాలకు చేరుకోవడంతో పూర్తయ్యే సాహస యాత్ర ఇది. ఈ ఘనతకు అడుగు దూరంలో ఉంది 18 ఏళ్ల కామ్ కార్తికేయ. ఇటీవలే దక్షి ణ ధ్రువానికి చేరుకొన్న ఆమె.. ఈ ఘనత సాధించిన అతి పిన్న భారతీయురాలిగా, ప్రపంచంలోనే రెండో అతి పిన్న వయస్కురాలిగా చరిత్రకెక్కింది. మైనస్ ఉష్ణోగ్రత, గడ్డ కట్టుకుపోయే చలినీ లెక్కచేయకుండా ముందుకు సాగి సాహసాలంటే తనకెంత మక్కువో మరోసారి చాటిచెప్పింది. దీంతో కామ్య పేరు మరోసారి వార్తల్లో నిలిచింది.

**మూడేళ్ల వయసులోనే..!** కామ్యది వైజాగ్. ఆమె తండ్రి ఎస్. కార్తికేయ భారతీయ నావికా దళంలో కమాండర్‌గా పనిచేస్తున్నారు. ఆయన వృత్తిరీత్యా గత కొన్నేళ్లుగా మహారాష్ట్రలోని లోనావాలలో నివాసముంటోంది కుటుంబం. ముంబయి, పుణేల మధ్య ఉన్న హిల్ స్టేషన్ ఇది. పచ్చటి ప్రకృతికి, ట్రెక్కింగ్‌కి స్వర్గధామమైన ఈ ప్రదేశమే తాను సాహసాలతో ప్రేమలో పడేలా చేసిందంటోంది మా నాన్నకు సాహసాలంటే ప్రాణం. ఈ ఇష్టంతోనే నాకు మూడేళ్ల వయసున్నప్పుడు తన నేవీ బృందంతో కలిసి తరచూ పర్వతారోహణకు వెళ్లేవారు. ఈ వంటినే నెలల తరబడి ఇంటికి దూరంగా ఉండేవారు. అమ్మా.. నాన్న ఎందుకు మనల్ని వదిలి పర్వతారోహణకు వెళ్తున్నారు? అంతగా ఆ పర్వతాల్లో ఏం ఉంది? అని ఓ రోజు అమ్మనడిగా. ఆదేంటో నీ ప్రయత్నంతో నువ్వే తెలుసుకో.. అంది అమ్మ. దాంతో నాకూ పర్వతాలెక్కాలన్న మక్కువ కలిగింది. ఏడేళ్లొచ్చాక అమ్మానాన్నలతో కలిసి ఉత్తరాబండ్లలోని చంద్రశిల పర్వతం పైకి ట్రెక్కింగ్‌కు వెళ్లా. ఈ సాహసం, అక్కడి ఆహ్లాదకరమైన వాతావరణం



నాకెంతో నచ్చింది. ఇక అప్పట్నుంచి ఏటా పర్వతారోహణే నా వెకేషన్‌గా మారిపోయింది. అలా క్రమక్రమంగా నా ట్రెక్కింగ్ నైపుణ్యాలు పెంచుకుంటూ ముందుకు సాగాను.. అని అంటోన్న కామ్య ఆపై స్కీయింగ్ నైపుణ్యాన్ని ఒంటబట్టించుకుంది.

**నాలుగేళ్లలో ఏడు పర్వతాలు!** చిన్న వయసులోనే పర్వతా రోహణను తన ప్రవృత్తిగా చేసుకున్న కామ్య.. మొదట తన తండ్రితో కలిసి ఎవరెస్ట్ బేస్ క్యాంప్ పైకి చేరుకుంది. ఆపై ఉత్తరాఖండ్లోని కేదార్కాంతా రూప్‌కుండ్ సరస్సు ఇతర ఎత్తైన శిఖరాలను అధిరోహించి తన నైపుణ్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని మరింతగా పెంచుకుంది. ఈ కోరికనే 7 సమీట్ ఛాలెంజ్పై కన్నేసింది కామ్య. ప్రపంచంలోని ఏడు ఖండాల్లో ఉన్న ఏడు ఎత్తైన శిఖరాల్ని అది. రోహించాలని లక్ష్యంగా పెట్టుకున్న మోంట్ కిలిమంజారో పర్వతారోహణతో ఈ ఛాలెంజ్‌ను ప్రతి పర్వతారోహణ నాకెన్నో పాఠాలు నేర్పింది. ధైర్యం, ఓర్పు సహనం.. వంటి జీవితానికి ఉపయోగపడే వియాలెన్నో నేర్చుకున్నా. ఈ భూమిపై ఉన్న అందమంతా పర్వతాల పైనే దాగుందేమో అనిపించింది. అంటూ తన అనుభవాల్ని ఎప్పటికప్పుడు సోషల్ మీడియా వేదికగా పంచుకుంటుంది కామ్య. ▫

# దయాస్వరూపిణి



**కోల్‌కత్తా సమీపంలోని ఆ ఊరు కరవుకాటకాలతో** విలవిల్లాడుతోంది. గ్రామస్థుల ఆకలి బాధలు చూసి పల్లెలోని రామచంద్రముఖర్జీ, శ్యామసుందరీదేవి దంపతులు చలించి పోయారు. రామభక్తులైన వాళ్లిద్దరూ తమకు పండిన ధాన్యంతో అన్నార్తులకు భోజన ఏర్పాట్లు చేశారు. వేడివేడిగా పులగం వండి కుటుంబసభ్యులతో కలసి వడ్డించసాగారు. గ్రామస్థులు ఆవురావురుమంటూ విస్తళ్ల వద్దకు వచ్చారు. ఆకలితో నకనకలాడుతూ ఉండటంతో పులగం వడ్డించిన వెంటనే గబగబా తినబోయారు. కానీ అది చాలా వేడిగా ఉండటంతో తినటం ఇబ్బందిగా ఉంది. వాళ్ల పరిస్థితిని రామచంద్ర పదేళ్ల కూతురు దూరం నుంచి గమనించింది. పరుగున లోనికెళ్లి విసనకర్ర తెచ్చి, పదార్థాలు చల్లబడేందుకు విసరసాగింది. అది చూసి అంతా ఉద్రిగతకు లోనయ్యారు. చిన్ననాటి నుంచే ఇలా తన మాతృ హృదయాన్ని, కరుణాంతరంగాన్ని ఆవిష్కరించిన ఆ దయామయి మరెవరో కాదు. రామకృష్ణపరమహంస ధర్మపత్ని, రామకృష్ణ సంఘజనని అయిన శారదాదేవి. పరుల కష్టాన్ని తన కష్టంగా భావించి పరితపించే సానుభూతి ఆధ్యాత్మిక జీవనానికి ప్రథమ అర్హత అని పసివయసులోనే నిరూపించారామె. తదనంతర కాలంలో ఆమె అన్నపూర్ణాదేవి అయ్యారు. పరమహంస శిష్యుల క్షుద్బాధనే కాదు. ఆధ్యాత్మిక పిపాసను కూడా తీర్చారు. స్థాయీ భేదం లేకుండా అందరూ శారదాదేవి మాతృప్రేమను ఆస్వాదించినవారే! ఎందరో విదేశీయులు కూడా ఆ ప్రేమమూర్తికి ప్రియశిష్యులయ్యారు. ఎవరు తనను ఆశ్రయించినా నీకొక అమ్మ ఉందని గుర్తుంచుకో! అమ్మను నేనుండగా.. ఇక భయమెందుకు? మంచివాళ్లే కాదు, తెలిసీ తెలియక చెడు నడత నడిచినవాళ్లు కూడా నా బిడ్డలే. పిల్లవాడు బట్టల్ని మురికి చేసుకుంటే. తల్లి దూరం పెడుతుందా? అంటూ అమిత ఆదరణతో అందరికీ సాంత్వననిచ్చేవారు. అందుకే రామకృష్ణ పరమహంస ప్రత్యక్ష శిష్యుడు స్వామి అభేదానంద శారదాదేవిని. శరణన్న ఆర్తుల దుఃఖాలను ఉపశమింపజేసే తల్లి, యోగేంద్రుడైన రామకృష్ణులతో పూజలందుకున్న జగజ్జనని, యుగధర్మాన్ని ఆవిష్కరించిన తల్లి, భక్తి విజ్ఞానాలను ప్రసాదించే దయాస్వరూపిణి అయిన శారదాదేవికి నిత్యం నమస్కరిస్తున్నాను అంటూ కీర్తించారు. ▫

# మొక్కజొన్న పాయసం



**తయారీ** మొక్కజొన్న, గుజలను కూర్పవచ్చారా మిక్సీ పట్టాలి కడాయిలో నీళ్ల పోసి సందింది. మొక్కజొన్న చేను క్యాబేజీ తురుము చేసి పది నిమిషాలు ఉడికించాలి. ఇప్పుడు దపు మ్యాప్‌గా అవు తుంది. పేట్ల పోసిగా చేసి మిశ్రమాన్ని పోయాలి. ఉల్లిపారక తురుము జతచేసి బాగా కలపాలి తర్వాత ఎనిమోగా నాగేయడమ్వేరుగా ఉన్నప్పుడు ఏమీ తినాలనిపించదు కల లాబప్పుడు ఇది మహిగా ఉంటుంది. ఇరువు తగ్గాలనుకునేవాళ్ళ ఈ సూడక్కు తరచుగా తీసుకోవచ్చు. ▫

# ఉప్పు రుచి

ఆరోగ్య భాగ్యం



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

ఉప్పు స్లోపాయిజన్ ప్యూర్ పాయిజన్, వైట్ పాయిజన్ అని అంటారు. అందుకే ఉప్పు తిననివాడు ఉత్తముడు అని అంటారు. ఇది సాలరీ అనే లాటిన్ పదం నుండి వచ్చింది. దీని అర్థం సాల్ట్. ఉప్పు రుచిని తెలిపే రుచి మొగ్గలు నాలుక రెండు వైపులా ముందు భాగంలో ఉంటాయి. ఇది వాతం తగ్గించి, పిత్త, కఫాన్ని పెంచుతుంది. దీని ప్రభావం రక్తం, కండరాలు, క్రొవ్వు, సర్వస్ టిష్యూ, కిడ్నీలపై ఎక్కువగా ఉంటుంది. సోడియం, లిథియం మాత్రమే ఉప్పు రుచిని ఉత్పత్తి చేయడానికి తెలిసిన అయాన్లు. ఆరోగ్య కణం బైట 1 శాతం ఉప్పుంటే, లోపం 8% పొటాషియం ఉంది. 1.8 నిష్పత్తిలో ఉంటుంది. మనం ఆహారం ఎక్కువగా సోడియం వాడడం వల్ల వీటి నిష్పత్తిలో రావడం వల్లనే రోగాలు వస్తున్నాయి. శరీరంలో ఉప్పు మాత్రం, రక్తం ద్వారా బైటికి పోవడం వల్ల కిడ్నీల్లో వ్యర్థపదార్థాలు చేరి కిడ్నీ వ్యాధులు, రక్తదోషలు ఏర్పడుతుంది. వీటివల్ల శరీరంలోని కణాలు బిరుసెక్కి గట్టిపడడం జరుగుతుంది.

**లాభాలు:** ఉప్పు రోజుకి 3-4 గ్రాములు అవసరం. ఇది శరీరంలో నీటిశాతాన్ని కాపాడుతూ ఉంటుంది. ఆహారం జీర్ణం కావడానికి, ప్రేవుల్లో మంట, పండ్లు రాకుండా రక్షిస్తుంది. ఇది కణాల వ్యర్థాల్ని బైటికి పంపి జీవకార్యాల్ని సక్రమంగా నిర్వహించేలా చేస్తుంది. కణం లోపం శక్తి ఉత్పత్తికి, కండరాలు శక్తివంతంగా పనిచేయడానికి ఉప్పు అవసరం. ఉప్పు, కణాలు, కండరాల పని తీరుకు అవసనం. ఉప్పు సున్నితత్వం: ఉప్పు ఎక్కువగా ఉన్న ప్రతి ఒక్కరికి అధిక రక్తపోటు ఏర్పడదు. దీనికి కారణం సోడియం కాకుండా ఇతర కారకాల వల్ల బి.పి. ఏర్పడవచ్చు. కాబట్టి ప్రతి వ్యక్తికి వారి ఉప్పు సున్నితత్వం కారణంగా రక్తపోటుపై సోడియం ప్రభావం భిన్నంగా ఉంటుంది. ఉప్పును తట్టుకునేవారి కంటే ఉప్పు పట్ల సున్నితంత్వం ఉన్నవారిలో అధిక రక్తపోటు వచ్చే అవకాశం ఉంది. శరీరంలో సోడియం హోమియోస్టాసిస్ ప్రధానంగా రెనిన్, అంజయోటెన్సిన్, ఆల్డోస్టెరాన్ ద్వారా నియంత్రించ బడుతుంది. ఇది కిడ్నీలో వాస్కులార్ మృదుకండర కణాల్లో పనిచేస్తుంది. ఉప్పు సున్నితత్వంలో ఎసిఇ, ఎన్ఒఎస్3, ఎజిఐ జన్యువులు పాల్గొంటాయి. ఇది ఆహారానికి రుచిని, శరీరానికి తేమ కల్గిస్తాయి. ఇది అయానిక్ సమ్మేళనం అని చెప్పవచ్చు.

**కారణాలు :** నోరు పొడారిపోవడం, డీహైడ్రేషన్, కాల్షియం, జింక్‌లోపం, పోషకాహారలోపం, బి 12 లోపం, సైనస్ ఇన్ఫెక్షన్స్, ఎలర్జీలు, పోస్ట్ నాసల్ డ్రిప్‌కి కారణమవుతాయి. కావడం, నోటి ఇన్ఫెక్షన్స్, నోటి పుండ్లు రావడం విటమిన్ సి లోపం గర్భధారణ, మెనోపాజ్‌లో హార్మోన్ల ఇంబాలెన్స్, ఫోలేట్ లోపం ఉన్నప్పుడు శస్త్రచికిత్స నోటిలో రక్తం కారడం, (చిగుళ్ళవాపు, హెచ్‌పివి) ఉన్న ఎలర్జీలు, హైపో థైరాయిడిజమ్, షుగర్, కాలేయం, మూత్రపిండాల వైఫల్యం ఏర్పడినా, డయూరిటిక్స్, సెడెటివ్స్, పెయిన్‌కిల్లర్స్, ఆంటి హిస్టమైన్స్ అంటి డిప్రెసెంట్స్, కేన్సర్ చికిత్సకుపయోగించే కీమోథిరపీ మందులు, కేడియేషన్ థిరపీ వల్ల జలుబు ఫ్లూ మందుల, ఆంటి బయాటిక్స్ మొదలైన మందులు కూడా ఉప్పు రుచికి తోడ్పడతాయి. స్ట్రోక్, హెచ్ఐవి, ఆల్జీమర్స్ డిసీజ్. ఆటో ఇమ్యూన్ డిపస్ఆర్డర్స్ అయిన ల్యూపస్, రుమాటాయిడ్ ఆర్థ్రయిటిస్, స్జొగ్రెన్స్ సింద్రోమ్‌లో కూడా ఉప్పు రుచి ఏర్పడుతుంది. ▫

# చిరస్థాయిగా నిలిచిపోయే చిత్రరాజం



ఈనెల 25 నుంచి ఈటీవీ విన్‌లో! తాళ్ళూరి రామేశ్వరి టైటిల్ పాత్ర పోషించిన "గొల్ల రామవ్వ" తెలుగువారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని ఈ చిత్ర ట్రైలర్ ఆవిష్కరణ వేడుకలో పాల్గొన్న ముఖ్య అతిథులు పేర్కొన్నారు. స్వర్గీయ భారత ప్రధాని పి.వి.నరసింహారావు రాసిన తెలంగాణ సాయుధ పోరాట గాథకు దృశ్యరూపంగా ముళ్లపూడి వరా దర్శకత్వంలో తెరకెక్కిన ఈ రోమాంఛిత వీరగాథను సుచేత డ్రీమ్ వర్క్స్ ప్రొడక్షన్ వర్మ డ్రీమ్ క్రియేషన్స్ పతాకాలపై రామ్ విశ్వాస్ హనూర్కర్ రాఘవేంద్రవర్మ (బుజ్జి) సంయుక్తంగా నిర్మించారు. యువ ప్రతిభాశాలి అజహర్ షేక్ ఈ చిత్రానికి కార్యనిర్వాహక నిర్మాతగా కీలక బాధ్యతలు నిర్వహించడంతోపాటు సాహిత్యం సమకూర్చడం విశేషం!! ఇంతకుముందు ఈటీవీ విన్ కోసం "మౌనమే నీ భాష" చిత్రాన్ని నిర్మించి, వీక్షకుల నుంచి విశేష ఆదరణ పొందిన టీమ్ నుంచి వస్తున్న "గొల్ల రామవ్వ" ఈనెల 25 (జనవరి 25) నుంచి ఈటీవీ విన్‌లో స్ట్రీమింగ్ కానుంది. "తెలుగు సీతామాలక్షి ్మ" తాళ్ళూరి రామేశ్వరి టైటిల్ పాత్రలో తెరకెక్కిన ఈ చిత్రం ట్రైలర్ లాంచ్ వేడుకలో పి.వి. నరసింహారావు తనయులు పి.వి.ప్రభాకరరావు, తనయ బారాస ఎమ్.ఎల్.సి. సురభి వాణీదేవి, ప్రముఖ గీత రచయితలు కాసర్ల శ్యామ్, మోనశ్రీ మల్లిక్, ప్రముఖ నటులు రాజీవ్ కనకాల, "రజాకార్" దర్శకులు యాటా సత్యనారాయణ, సీనియర్ దర్శకులు ఉదయ భాస్కర్ పాల్గొని చిత్ర దర్శకుడు ముళ్ళపూడి వరా, నిర్మాతలు రామ్ విశ్వాస్ హనూర్కార్, రాఘవేంద్రవర్మలను అభినందించారు. మా నాన్నగారు రాసిన గొప్ప కథల్లో ఒకటైన "గొల్ల రామవ్వ"ను ఎంతో గొప్పగా తెరకెక్కించారని వాణీదేవి ప్రశంసించారు. చిత్రబృందం పెద్ద సంఖ్యలో ఈ వేడుకలో పాలు పంచుకుని ఈ సినిమాకి పనిచేసే అదృష్టం లభించడం పట్ల గర్వం వ్యక్తం చేశారు. ఈనెల 25 నుంచి ఈటీవీ విన్‌లో ప్రసారం కానున్న ఈ చిత్రం తెలుగువారి గుండెల్లో శాశ్వత స్థానం దక్కించుకుంటుందని పేర్కొన్నారు!

# 'కానిస్టేబుల్ కనకం కాల్ ఘాట్ చాప్టర్ 3' సూపర్ హిట్ అవుతుంది



వర్ష బొల్లమ్మ ప్రధాన పాత్రలో నటించిన బ్లాక్ బస్టర్ సిరీస్ కానిస్టేబుల్ కనకం. ప్రశాంత్ కుమార్ దిమ్మల దర్శకత్వం వహించారు. మేఘ లేఖ, రాజీవ్ కనకాల, శ్రీనివాస్ అవసరాల కీలక పాత్రలు పోషించారు. కోవెలమూడి సత్య సాయిబాబా, వేమూరి హేమంత్ కుమార్ నిర్మించారు. ఈ సిరీస్‌కి వచ్చిన రెండు సీజన్స్ బ్లాక్ బస్టర్ హిట్‌అయ్యాయి. తాజాగా మేకర్స్ బిగ్ అనౌన్స్ మెంట్ చేశారు. కానిస్టేబుల్ కనకం చాప్టర్ 3 కాల్ ఘాట్ సినిమాగా థియేటర్స్‌లో రిలీజ్ చేయబోతున్నారు. అలాగే రెండు సీజన్స్ కలిపి థియేటర్స్‌లో సినిమాగా రిలీజ్ చేయబోతున్నారు. కాల్ ఘాట్ చాప్టర్3 గ్లింప్స్‌ని ప్రముఖ దర్శకుడు రాఘవేంద్రరావు, నిర్మాత అశ్వినిదత్ లాంచ్ చేశారు. బిగ్ అనౌన్స్మెంట్ ప్రెస్ మీట్‌లో దర్శకేంద్రుడు కె. రాఘవేంద్రరావు మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. నేను అశ్వినిదత్ కలిసి ఫస్ట్ ప్రిన్స్ మహేష్ బాబుని పరిచయం చేశాం. దానికి సాయిబాబానే ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా ఉన్నారు.. తన అనుభవాన్ని అంతా కలబోసి కానిస్టేబుల్ కనకం అనే సక్సెస్ఫుల్ ఫిల్మ్ చేశారు. ఈ వేడుకలో వారిని కలుసుకోవడం చాలా ఆనందంగా ఉంది. మళ్ళీ వెనక్కి తిరిగి చూసుకోలేదు. వాళ్లిద్దరి ముందు కానిస్టేబుల్ కనకం సక్సెస్‌ని సెలబ్రేట్ చేసుకోవడం చాలా ఆనందంగా ఉంది.

# చిరుతో వర్క్ చేయడం మైండ్‌బ్లోయింగ్‌ఎక్స్‌పీరియన్స్

డైరెక్టర్ అనిల్ రావిపూడి



మెగాస్టార్ చిరంజీవి, హిట్ మెషిన్ అనిల్ రావిపూడిల ఇండస్ట్రీ బ్లాక్ బస్టర్ 'మన శంకర వర ప్రసాద్ గారు'. విక్టరీవెంకటేష్ కీలక పాత్రలో అలరించారు. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్ మెంట్స్ బ్యానర్లపై సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మించిన ఈ చిత్రంలో నయనతార కథానాయిక నటించారు.

అర్చన ఈ చిత్రాన్ని ప్రజెంట్ చేశారు. సంక్రాంతి కానుకగా ప్రపంచ వ్యాప్తంగా జనవరి 12న విడుదలైన ఈ చిత్రం మెగా బ్లాక్ బస్టర్ సక్సెస్‌ని అందుకొని రికార్డ్ బ్రేకింగ్ కలెక్షన్స్‌తో హౌస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా డైరెక్టర్ అనిల్ రావిపూడి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**పవన్ కళ్యాణ్ చిత్రాన్ని అభినందించారు.. ఎలా అనిపించింది?**

కళ్యాణ్ అభినందించడం చాలా ఆనందాన్నిచ్చింది. ఈసక్సెస్‌ని ఇండస్ట్రీ సెలబ్రేట్ చేసుకోవడం చాలా హ్యాపీనెస్ ఇచ్చింది.

**చిరంజీవికి ఈ కథ చేసినప్పుడు మీ ప్రిపరేషన్ ఏమిటి?**

చిరంజీవితో కచ్చితంగా సినిమా చేయాలనే కాన్ఫిడెన్స్‌తో ఎక్స్ట్రా ఎఫర్ట్ పెట్టి ఈ కథని సిద్ధం చేశాను. నా కెరీర్ లో చాలా ఫాస్ట్‌గా రాసిన స్క్రిప్ట్ ఇది.

**మీ పదో సినిమాకి ఎంత జాగ్రత్త తీసుకోబోతున్నారు?**

నిజానికి ఇది నాకు కాస్త కృషియల్ ఫేజ్. నెక్స్ట్ ఏం చేయాలనే దానికి గురించి ఒక రెండు పాజ్ ఇచ్చాను. మొన్న ఒక ఐడియా క్రాక్ చేసాము. ఈసారి టైటిల్ అనౌన్స్మెంట్ నుంచి ఒక విచిత్రమైన జర్నీ స్టార్ట్ కాబోతోంది.

**సినిమా కలెక్షన్స్ 300 కోట్లు దాటింది నెక్స్‌టార్గెట్ 400కో?**

అది అవ్వాలని కోరుకుంటున్నా.

# 'నారీ నారీ నడుమ మురారి' ఈవెంట్‌లో చార్మింగ్ స్టార్ శర్వా

సంక్రాంతి బ్లాక్ బస్టర్ 'నారీ నారీ నడుమ మురారి'. రామ్ అబ్బరాజు దర్శకత్వంలో ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అడ్వెంచర్స్ ఇంటర్నేషన్నల్ ప్రై. లిమిటెడ్‌తో కలిసి అనిల్ సుంకర, రామబ్రహ్మం సుంకర నిర్మించారు. సంయుక్త, సాక్షి వైద్య కథానాయికలుగా నటించారు. జనవరి 14న విడుదలైన ఈ చిత్రం బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకుని సంక్రాంతి విన్నర్‌గానిలిచి హౌస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ సంక్రాంతి విన్నర్ బ్లాక్ బస్టర్ ఈవెంట్‌ని గ్రాండ్‌గా నిర్వహించారు. ఈ వేడుకలో టీం అందరినీ షీల్డ్స్ అందించారు. సంక్రాంతి విన్నర్ బ్లాక్ బస్టర్ ఈవెంట్‌లో చార్మింగ్ స్టార్ శర్వా మాట్లాడుతూ, అందరికి నమస్కారం. మీడియా మిత్రులకు, ఈ సినిమాని అద్భుతంగా ఆదరించిన ప్రేక్షకులకు, ఈ టైటిల్ ఇచ్చి ముహూర్తం పెట్టిన మా బాలయ్య బాబుకి హృదయపూర్వక ధన్యవాదాలుఆరేళ్ల తర్వాత మళ్లీ ఈ సక్సెస్‌కి షీల్డ్స్ ఇవ్వడమనేది నాకు ఎంతో ఆనందాన్ని ఇచ్చింది. ఇది అందరూ మెచ్చిన బ్లాక్ బస్టర్ సినిమాగా ప్రశంసలు అందుకోవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చింది. శర్వా ఈ సినిమా బ్లాక్ బస్టర్ అవుతుందని మొదటి నుంచి నమ్మకంగా చెప్పారు. ఆ నమ్మకం నిజమైంది. నెక్స్ట్ సంక్రాంతికి ఆయన మళ్లీ వస్తున్నారు. ఆయన రావాలని అందరు కోరుకుంటున్నారు. ఆయన సీన్స్‌కి థియేటర్స్‌లో పడి పడి నవ్వుతున్నారు. . ఈ సినిమా విజయం మా టీంకి అంకితం చేస్తున్నాను.



# తెర

# లవ్ స్టోరీ' ఫిబ్రవరి 14న రీ రిలీజ్



యువ సామ్రాట్ నాగ చైతన్య కెరీర్‌లో మరపురాని మైల్ స్టోన్ మూవీ ఖిలవ్ స్టోరీ. ఈ చిత్రంలో నాగ చైతన్య తెలంగాణ గ్రామానికి చెందిన ఫోక్ డాన్సర్‌గా పూర్తిగా కొత్త పాత్రలో కనిపించి అందరినీ ఆకట్టుకున్నారు. దర్శకుడు శేఖర్ కమ్ముల చైని అద్భుతంగా ప్రజెంట్ చేశారు. ఈ చిత్రంలో చై తన నటనలోని భావోద్వేగాల అందరినీ హత్తుకున్నాయి. ఆయన నటనకు విమర్శకులు, ప్రేక్షకులు, అభిమానులు ప్రశంసల వర్షం కురిపించారు. హీరోయిన్‌గా సాయిపల్లవి అద్భుతమైన నటనతో ఆకట్టుకున్నారు. చైతన్య-సాయి పల్లవి మధ్య కెమిస్ట్రీ, కుల-వర్గ భేదాలను దాటిన ప్రేమ కథను మరింత హృదయాన్ని తాకేలా చేసింది. గ్రామీణ తెలంగాణ జీవనశైలిని నిజాయితీగా, సున్నితంగా తెరపై ఆవిష్కరించారు. ఇప్పుడు, మేకర్స్ ఈ ఆల్ టైమ్ క్లాసిక్ రొమాంటిక్ సాగా ఫిబ్రవరి 14న ప్రేమికుల దినోత్సవం సందర్భంగా రీరిలీజ్ చేస్తున్నారు. ఇప్పుడు వాలెంటైన్స్ డే రోజున లవ్ స్టోరీ మళ్లీ థియేటర్లలో సందడి చేయనుంది. చైతన్య- సాయి పల్లవి అభిమానులు సినీ ప్రేమికులు ఈ ఆల్‌టైమ్ క్లాసిక్ ని మరోసారి బిగ్ స్క్రీన్ పై ఆస్వాదించేందుకు గెట్ రెడీ.

# ఫిబ్రవరి 6న 'శ్రీ చిదంబరం గారు' విడుదల

చింతా వరలక్షీ ్మ సమర్పణలో శ్రీ చక్రాస్ ఎంటర్టైన్మెంట్ బ్యానర్ మీద చింతా వినీష రెడ్డి, చింతా గోపాల కృష్ణా రెడ్డి నిర్మాతలుగా చింతా రాజశేఖర్ రెడ్డి సహ నిర్మాతగా వినయ్ రత్నం తెరకెక్కించిన చిత్రం శ్రీ చిదంబరం. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాత వంశీ నందిపాటి థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. వంశీ తుమ్మల, సంధ్యా వశిష్ట జంటగా నటించిన ఈ చిత్రం నుంచి ఇటీవల టీజర్‌ను విడుదల చేశారు. టీజర్‌కు వచ్చిన అనూహ్య స్పందన గురించి తెలిసిందే. కాగా ఈ చిత్రంలో ప్రముఖ సంగీత దర్శకుడు ఎమ్ఎమ్ కీరవాణి ఆలపించిన వెళ్లేదారిలో అనే ఓ పాట బ్యూటిఫుల్ పాటను ఇటీవల విడుదల చేసిన సంగతి తెలిసిందే. చందు, రవి సంగీతం అందించిన ఈ పాటకు చంద్రశేఖర్ సాహిత్యాన్ని సమ కూర్చారు. ఈపాట ట్యూన్‌తో పాటు లిరిక్స్ అందరి హృదయాలను హత్తుకుంటున్నాయి. ముఖ్యంగా కీరవాణి గాత్రం ఈ పాటకు ప్రాణం పోసింది. కాగా ఈ పాట సక్సెస్ సెలబ్రేషన్స్‌తో పాటు చిత్ర విడుదల తేది ప్రకటన ప్రెస్‌మీట్ శుక్రవారం హైదరాబాద్‌లో జరిగింది. ఈ సందర్భంగా చిత్రాన్ని ఫిబ్రవరి 6న ప్రపంచ వ్యాప్తంగా థ్రియేట్రికల్ విడుదల చేస్తున్నట్లుగా ప్రకటించారు మేకర్స్. ఈ సందర్భంగా ఈ వేడుకకు ముఖ్య అథిగా విచ్చేసిన ఆర్‌పీ పట్నాయక్ మాట్లాడుతూ, యంగ్ టీమ్ చేసిన బ్యూటిఫుల్ సినిమా ఇది. ఈ రోజు వేదిక మీద ఇంత మంది మ్యూజిక్ డైరెక్టర్లును చూస్తుంటే ముచ్చటగా ఉంది. ఈ రోజు రవి, చందులు కీరవాణి లాంటి గొప్ప సంగీత దర్శకుడిని ఒప్పించి పాడించడం ఎంతో ఆనందంగా ఉంది. చాలా మెచ్యూర్డ్ అండ్ ఇన్‌స్పిరేషన్ స్టోరీతో రాబోతున్న సినిమా ఇది. నేటి సమాజానికి ఎంతో అవసరమైన కథ ఇది అని అన్నారు.



24-01pg10.qxd:24-01pg10.qxd 1/1/02 6:11 AM Page 1



# టీమిండియాలోకి రీఎంట్రీ కష్టమే

## ఈ యేడాది ఐదుగురు ప్లేయర్లు రిటైర్







**న్యూఢిల్లీ:** సీనియర్ స్టార్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుండి వైదొలిగిన తర్వాత ఇదే ట్రెండ్ టీమిండియాలో కొనసాగుతోంది. టీమిండియాలో ఓ వెలుగు వెలిగిన చాలా మంది స్టార్ క్రికెటర్లు ఆటకు గుడ్‌బై చెప్పనున్నారు. ఈ ఏడాది ఐదుగురు భారత ప్లేయర్లు అంతర్జాతీయ క్రికెట్ నుంచి వీడ్కోలు పలుకనున్నారు. వారిలో టీమిండియా ఫాస్ట్ బౌలర్, పేస్ బౌలర్లకు కీలక పాత్ర పోషించిన ఇషాంత్ శర్మ 2007లో అరంగేట్రం చేశాడు.

2021లో తన చివరి అంతర్జాతీయ మ్యాచ్ ఆడిన ఇషాంత్ మళ్లీ టీమ్‌లో రాలేదు. ప్రస్తుతం ఇషాంత్ వయసు 37 ఏళ్లు. టెస్టుల్లో 311 వికెట్లు, వన్డేల్లో 115 వికెట్లు, 8 టి20 వికెట్లు తీసిన అతడు ఐపిఎల్, దేశీయ సర్క్యూట్‌లలో మెంటర్ లాంటి పాత్రలోకి మారాడు. ఇతడు అన్ని ఫార్మేట్లకు ఈ ఏడాది గుడ్‌బై చెప్పనున్నాడు. అలాగే గబ్బా హీరో, భారత్ అత్యుత్తమ స్లిప్ క్యాచర్లలో అజింక్యా రహానే అంతర్జాతీయ మ్యాచ్‌లో రీఎంట్రీ కోసం ఇప్పటికీ శ్రమిస్తున్నాడు. ముంబై తరపున దేశవాళీలో ఆడుతూ టెస్టుల్లో స్థానం కోసం ఎదురుచూస్తున్నాడు. 85 టెస్టులు, 90 వన్డేలు, 20 టీ20 మ్యాచ్‌ల్లో టీమిండియాకు ప్రాతినిధ్యం వహించాడు. 2023లో పునరాగమనం చేసినా ప్రస్తుత టెస్ట్ సెటప్‌లో చోటు సంపాదించడానికి రహానే చాలా కష్టపడ్డాడు. అతను దేశీయ క్రికెట్‌లో ముంబై జట్టుకు నాయకత్వం వహిస్తూనే ఉన్నప్పటికీ, అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో అవకాశం రావడంలేదు. ఈ ఏడాది ఎప్పుడైనా అతను ఆట నుండి నిష్క్రమించనున్నాడు.

ఐపిఎల్‌లో సెంచరీ చేసిన తొలి భారతీయుడిగా మనీష్ పాండే చరిత్రలో తన పేరును లిఖించుకున్నా అతని అంతర్జాతీయ కెరీర్ ఎప్పుడూ అంత ఎత్తుకు చేరుకోలేదు. టీమిండియా తరుపున 20 వన్డేలు, 39 టీ20 మ్యాచ్‌లు ఆడిన మనీష్ ఐపిఎల్ మాత్రమే ఆడుతున్నాడు. ఈ సీజన్‌లో దేశవాళీకు కూడా దూరమైన అతడు ఈ ఏడాది రిటైర్‌మెంట్ ప్రకటించనున్నాడు.

ఫాస్ట్ బౌలర్ ఉమేష్ యాదవ్‌ను సెలక్టర్లు అసలు పరిగణలోకి తీసుకోవడం లేదు. దేశవాళీలో విదర్భ తరపున కొన్ని మ్యాచ్‌లు ఆడాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో టీమిండియా తరపున 288 వికెట్లు తీసిన ఉమేష్ ఒకప్పుడు అత్యంత వేగవంతమైన బౌలర్‌గా కొనసాగాడు. 38 ఏళ్ల ఉమేష్ యాదవ్ రీఎంట్రీ ఇవ్వడం కష్టమే. టీమిండియాకు ప్రధాన స్పిన్నర్‌గా అదరగొట్టిన యుజ్వేంద్ర చాహల్ ప్రస్తుతం జట్టుకు దూరంగా ఉన్నాడు. 2024 టీ20 ప్రపంచ కప్ గెలిచిన జట్టులో చాహల్ సభ్యుడు.

2026 సీజన్ కోసం ఇటీవలే ఇంగ్లాండ్‌లో ఆడేందుకు ఒప్పందంపై సంతకం చేసినప్పటికీ సెలెక్టర్లు రవి బిష్ణోయ్, కుల్దీప్‌యాదవ్ వంటి యువ స్పిన్నర్ల వైపు మళ్లడంతో అతడికి అవకాశం రాలేదు. ఐపీఎల్‌లో అద్భుత ప్రదర్శన చేస్తే చాహల్ రీఎంట్రీ ఇచ్చే అవకాశం ఉంది. లేదంటే టీమిండియా దారులు దాదాపు క్లోజ్ అయినట్లే.




### వరల్డ్ టేబుల్ టెన్నిస్ కంటెండర్‌లో..

# ఫైనల్స్‌కు దియా జోడీ

**న్యూఢిల్లీ:** వరల్డ్ టేబుల్ టెన్నిస్ కంటెండర్-2026 మస్కట్‌లో భారత్ మిక్స్‌డ్ డబుల్స్ జోడీ దియా చిటాలే-మనుష్ షా చిరస్మరణీయమైన విజయాన్ని సాధించి ఫైనల్‌కు చేరుకుంది. పురుషుల డబుల్స్‌లో మనుష్-మానవ్, మహిళల డబుల్స్‌లో యశస్విని-ఐహిక జోడీ సెమీస్‌కు చేరుకున్నాయి. మిక్స్‌డ్ డబుల్స్‌లో అత్యున్నత ర్యాంక్‌లో ఉన్న దియా, మనుష్ ద్వయం తొలి గేమ్‌లలో ఫ్రెంచ్ క్వాలిఫయర్లు థిబాల్ట్ పోరెట్-షార్లెట్ లూట్జ్ చేతిలో ఓడిపోయి 2-0 ఆధిక్యంలోకి వెళ్లింది. సెమీఫైనల్ నిష్క్రమణ తరుణంలో దియా-షా తిరిగి జట్టు కట్టి, తదుపరి మూడు ఆటలను గెలిచి 3-2 తేడాతో విజయం సాధించి టైటిల్ పోరులో తమ స్థానాన్ని బుక్ చేసుకున్నారు. 45 నిమిషాల పాటు జరిగిన ఈ హోరాహోరీ పోరులో దియా, షా జోడీ 10-12, 8-11, 11-8, 11-8, 11-8 ఆధిక్యంలో నిలిచింది. అలాగే పురుషుల డబుల్స్ ద్వయం మానవ్ ఠక్కర్-మనుష్ షా, మహిళల డబుల్స్ ద్వయం యశస్విని ఘోర్పడే-ఐహికా ముఖర్జీ కూడా వారి వారి ఈవెంట్లలో సెమీఫైనల్‌కు చేరుకున్నారు. మూడో సీడ్ ఠక్కర్-షా 3-1 తేడాతో నోషాద్ అలామియన్-నవిద్ షమ్స్‌ను ఓడించగా, ఘోర్పాడే-ముఖర్జీ అదే స్కోరుతో చైనీస్ తైపీ ద్వయం త్సాయ్ యున్‌ఎన్-హువాంగ్ యుజీని ఓడించారు. మరోవైపు, మరో భారత మహిళల డబుల్స్ తనీషా కోటేచా-స్వస్తిక ఘోష్ క్వార్టర్ ఫైనల్స్‌లో 0-3 తేడాతో ఓడిపోగా, మిక్స్‌డ్ డబుల్స్‌లో సత్యన్ జ్ఞానశేఖరన్-ఘోర్పడే జత కూడా 2-3 తేడాతో ఓడి క్వార్టర్ ఫైనల్ నుంచి నిష్క్రమించింది. ఇక పురుషుల సింగిల్స్‌లో మనుష్ షా ప్రీక్వార్టర్స్‌లో ఐదో సీడ్ డార్కో జోర్జిక్ చేతిలో 0-3 తేడాతో ఓడిపోయాడు. మహిళల సింగిల్స్‌లో సీనియర్ మణికా బాత్రా కూడా రౌండ్ ఆఫ్ 16లో చైనాకు చెందిన టాప్ సీడ్ షి జున్యావో చేతిలో 2-3 తేడాతో ఓడిపోయింది.

# ఆస్ట్రేలియా ఘన విజయం

## 58 రన్స్‌కే కుప్పకూలిన శ్రీలంక



**న్యూఢిల్లీ:** అండర్19 ప్రపంచ కప్-2026లో భాగంగా జరిగిన మ్యాచ్‌లో ఆస్ట్రేలియా ఘనవిజయం సాధించింది. నమీబియాలో శుక్రవారం జరిగిన తమ చివరి గ్రూప్ (ఎ) మ్యాచ్‌లో శ్రీలంకను 18.5 ఓవర్లలో 58 పరుగులకే కుప్పకూల్చి ఒక్క వికెట్ కోల్పోయి 9 వికెట్ల తేడాతో కేవలం 12 ఓవర్లలోనే 62 పరుగులు చేసి విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ స్వల్ప లక్ష్యాన్ని ఆస్ట్రేలియా సునాయాసంగా అధిగమించింది. ఆసిస్ ఓపెనర్ విల్ మలాజ్‌చుక్ 5 బంతుల్లో 4 పరుగులకే రాసిత్ నిమ్‌సారా చేతిలో ఔటయ్యాడు. మరో ఓపెనర్ నితీష్ శామ్యూల్ 40 బంతుల్లో 19 పరుగులు చేసి అజే యంగా నిలవగా, స్టీవన్ హోగన్ నాటౌట్‌గా 27 బంతుల్లో 28 పరుగులు చేసేటప్పటికే ఆస్ట్రేలియా స్కోరు 51కి చేరింది. వీటికి తోడు అదనంగా మరో 11 పరుగులు చేరేటప్పటికి ఆసిస్ స్కోరు 62కి చేరుకుని శ్రీలంకపై గెలుపొందింది. అంతకు ముందు మ్యాచ్ ప్రారంభంలో టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న ఆస్ట్రే లియా పేసర్ విల్ బైఓమ్‌చెలరేగడంతో 18.5 ఓవర్లలో 58 పరుగులకే ఆలౌట్ అయింది. బైరోమ్‌కు జతగా ఛార్లెస్ లచ్‌మండ్ (5-1-19-2), కేసీ బార్టన్ (4-0-13-2). హేడెన్ ష్కిల్లర్ (3-0-11-1) కూడా రాణించారు. ఆస్ట్రేలియా బౌలర్ల ధాటికి లంక ఇన్నింగ్స్‌లో కవిజ గమగే(10), చమిక హీనతగల(14) మాత్రమే రెండంకెల స్కోరు చేశారు. మిగిలిన వారంతా సింగిల్ డిజిట్ స్కోర్లకే పరిమితమయ్యారు.




### ఇండోనేసియా మాస్టర్స్‌లో..

# సింధు ఓటమి

**అధికారుల పట్ల దుష్ప్రవర్తనకు రెడ్ కార్డ్**

**న్యూఢిల్లీ:** ఇండోనేషియా మాస్టర్స్‌లో భారత్ స్టార్ షట్లర్ పివి సింధు ఘోర ఓటమి పాలైంది. దీనికి తోడు అధికారులతో వాగ్వాదం చేయడంతో ఆమెకు రెడ్ కార్డు జారీ అయింది. ఇస్టోరా సెనాయన్‌లో శుక్రవారం జరిగిన 2026 ఇండోనేషియా మాస్టర్స్ సూపర్ 500 క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో భారత డబుల్ ఒలింపిక్ పతక విజేత సింధు చైనాకుచెందిన టాప్ సీడ్ చెన్ యు ఫీ చేతిలో 13-21, 17-21 తేడాతో ఓడిపోయింది. రెండో గేమ్‌లో సింధు 12-11తో ఆధిక్యంలో ఉన్నప్పుడు, చెన్ యు ఫీనుండి వచ్చిన షాట్‌ను లైన్ అంపైర్ ఆమె ఫోర్‌హ్యాండ్ వైపునుండి ఇన్ చేయడంతో కథ మొదలైంది. ర్యాలీలో ఇంతకు ముందు తన ఏకైక సవాలును కోల్పోయిన సింధు ఈ నిర్ణయంపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసింది. కానీ ఎటువంటి సాక్ష్యాలు, ఆధారాలు లేకపోవడంతో ఆమె రిఫెరల్‌కోసం అడగలేకపోయింది. దీంతో అధికారులతో వ్యవహరించిన తీరు, దుష్ప్రవర్తనకు సింధుకు పసుపుకార్డు లభించింది. కొన్ని నిమిషాల తర్వాత సింధు 12-16తో వెనుకబడినప్పుడు, ఆట ఆలస్యం చేసినందుకు చైర్ అంపైర్ ఆమెకు రెడ్ కార్డ్ చూపించాడు. ఈ సమయంలోనే సింధు ఆ నిర్ణయం పట్ల విసుగు చెంది మ్యాచ్ అధికారులను మధ్యలోకి పిలిపించడంతో పరిస్థితులు వేడెక్కాయి. సింధు విషయంలో, ఆమెకు చూపించబడిన దుష్ప్రవర్తనకు పసుపు రంగు కార్డు మరియు ఆలస్యానికి సంబంధించిన ప్రశ్నార్థకమైన కార్డు రెండూ కలిపి ఎరుపు రంగు కార్డును ఇచ్చాయి. ఒక షట్లర్‌కు రెడ్ కార్డ్ చూపిస్తే, ప్రత్యర్థికి ఒక పాయింట్ ఇవ్వబడుతుంది, ఈ సందర్భంలో కూడా అదే జరిగింది. దీంతో 12-16తో వెనుకబడిన సింధు చివరికి పోటీ నుండి నిష్క్రమించింది.

# గెలిచినా క్వాలిఫై కాని సూర్మా

## 6-1తో ఎస్జీ పైపర్స్ ఓటమి

**న్యూఢిల్లీ:** పురుషుల హాకీ ఇండియా లీగ్-2026లోని తమ చివరి గ్రూప్ దశ మ్యాచ్‌లో సూర్మా హాకీక్లబ్ ఎస్జీ పైపర్స్‌ను 6-1 తేడాతో ఓడించినా క్వాలిఫయర్స్‌కు చేరుకోలేకపోయింది. క్వాలిఫయర్ 2లో తమ స్థానాన్ని పదిలం చేసుకోవడానికి 7 గోల్స్‌తో కూడిన విజయం అవసరమైన సమయంలో, సూర్మా జెరెమీ హేవార్డ్ (2వ నిముషం, 7,34,45) డ్రాగ్ ఫ్లిక్‌లు, లూకాస్ మార్టినెజ్ (11) చేసిన ఎదురుదాడి స్ట్రైక్‌తో హైఇంటెన్సిటీ ఆరంభాన్ని ఇచ్చింది. ఆ తర్వాత నికోలస్ కీనన్ (47) చివరి క్వార్టర్‌లో సూర్మా అర్హత సాధించేందుకు సహాయంచేశాడు. హేవార్డ్ ఫ్లిక్‌ను పంపి సూర్మాకు అద్భుతమైన ఆరంభాన్నిచ్చాడు. కొన్ని క్షణాలకే మరో పెనాల్టీ కార్నర్‌తో హేవార్డ్ మరోసారి పైపర్స్ ఆధిక్యాన్ని రెట్టింపు చేశాడు. పైపర్స్ సూర్మాను అడ్డుకునే ప్రయత్నం చేసినా, గుర్జంత్ సింగ్ బంతిని లూకాస్ మార్టినెజ్‌కు అందించగా, అతను ఓపెన్ గోల్ చేసి స్కోరును 3-0తో ముగించాడు. రెండో క్వార్టర్‌లో సూర్మా గోల్ పొజిషన్‌లో ఆధిపత్యం చెలాయించడం కొనసాగించింది. మూడో క్వార్టర్ ముగిసే సమయానికి పైపర్స్ అరుదైన గోల్స్ సాధించింది. పవన్ చేసిన ఫౌల్ కారణంగా సూర్మాకు చివరిలో నాలుగు గోల్స్ ఆధిక్యంలోకి తెచ్చాడు. నాల్గవ క్వార్టర్‌లో మ్యాచ్ చివరి క్షణాలకు చేరుకునే వరకు రెండు జట్లు తీవ్రంగా కృషి చేస్తూనే ఉన్నాయి. కానీ సూర్మ 6-1 తేడాతో విజయం సాధించడంతో పైపర్స్‌కు ఓటమి తప్పలేదు.

# కుప్పకూలిన స్టాక్ మార్కెట్లు

## రూ.6లక్షల కోట్ల టర్నోవర్ నష్టం

**ముంబయి,జనవరి 23:** దేశీయ స్టాక్ మార్కెట్లు వారాంతంలో భారీ నష్టాలను చవిచూశాయి. శుక్రవారం ఉదయం గ్లోబల్ సానుకూల సంకేతాలతో లాభాల్లో ప్రారంభమైనప్పటికీ విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు భారీగా అమ్మకాలకు మొగ్గుచూపడంతో సూచీలు కుప్పకూలాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 769 పాయింట్లు నష్టపోయి 81,537 వద్ద స్థిరపడగా, నిఫ్టీ 241 పాయింట్లు కోల్పోయి 25,048 వద్ద ముగిసింది. స్టాక్స్ 1.5 శాతానికి పైగా నష్టపోయాయి. ఈ భారీ స్టాక్ మార్కెట్ పతనం పెట్టుబడిదారులకు రూ.6 లక్షల కోట్ల నష్టం కలిగించింది. బిఎస్ఇ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.458.50 లక్షల కోట్ల నుంచి రూ.452.52 లక్షల కోట్లకు పడిపోయింది. బెంచ్‌మార్క్ సూచీలతో పోలిస్తే మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ షేర్లలో నష్టాలు తీవ్రంగా ఉన్నాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 ఇండెక్స్ 1.95 శాతం, స్మాల్‌క్యాప్ 100 ఇండెక్స్ 2.06 శాతం మేర పతనమయ్యాయి. ఇక సెక్టార్ల వారీగా చూస్తే అన్ని రంగాలు నష్టాల్లోనే ముగిశాయి. ముఖ్యంగా నిఫ్టీ రియల్టీ 3.42 శాతం, మీడియా 2.79 శాతం, పీఎస్‌యూ బ్యాంక్ సూచీలు 2.43 శాతం మేర డీలాపడ్డాయి. ఆటో, ఆయిల్ అండ్ గ్యాస్ రంగాలు కూడా 1 శాతానికి పైగా నష్టపోయాయి. గ్రీన్‌లాండ్ విషయంలో ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడంతో అంతర్జాతీయ మార్కెట్లు సానుకూలంగా ఉన్నప్పటికీ, దేశీయంగా పరిస్థితులు ప్రతికూలంగా మారాయని నిపుణులు విశ్లేషించారు. ముడి చమురు ధరల పెరుగుదల, కంపెనీల మిశ్రమ త్రైమాసిక ఫలితాలు మార్కెట్‌ను దెబ్బతీశాయి. దీనికి తోడు రూపాయి విలువ భారీగా పతనం కావడం ఇన్వెస్టర్లను ఆందోళనకు గురిచేసింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ ఇంట్రాడేలో ఏకంగా 41 పైసలు తగ్గి 91.99కి చేరింది. రాబోయే




కేంద్ర బడ్జెట్, అమెరికా ఫెడ్ వడ్డీ రేట్ల నిర్ణయాల నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారని మార్కెట్ వర్గాలు తెలిపాయి. అమెరికా ఎస్ఇసి ఆదాని కంపెనీ ప్రతినిధులకు సమన్లు జారీచేసేందుకు యుఎస్ కోర్టులో పిటిషన్ దాఖలుచేసిందన్న వార్త మార్కెట్లను కుదిపివేసింది. ఒక్క ఆదాని గ్రూప్‌షేర్లే 1.4 లక్షలకోట్లమేర నష్టం వాటిల్లింది. అదానీ ఎంటర్‌టైన్‌మెంట్, ఆఫ్కాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్, అక్జో నోబెల్ ఇండియా లిమిటెడ్, అదానీ టోటల్, బాటా ఇండియా లిమిటెడ్, బ్లూ జెట్ హెల్త్‌కేర్ లిమిటెడ్ ఒక సంవత్సరం కనిష్ట స్థాయికి చేరుకున్నాయి. ఇదే టైంలో 69స్టాక్‌లు ఈరోజు ఒక సంవత్సరం గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. విదేశీ పెట్టుబడిదారులు స్టాక్ మార్కెట్ నుంచి నిరంతరం పెట్టుబడులు ఉపసంహరించుకుంటున్నారు. బిఎస్ఇ డేటా ప్రకారం విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు (ఎఫ్ఐఐలు) గత సెషన్‌లో నికర ప్రాతిపదికన రూ.2,144.06 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు. దీనికి విరుద్ధంగా, దేశీయ సంస్థాగత పెట్టుబడిదారులు (డిఐఐ) రూ.3,877.78 కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేయడం ద్వారా మార్కెట్‌కు కొంత మద్దతు లభించింది.




# ఒక్కరోజులోనే రూ.1.4 లక్షలకోట్ల సంపద ఆవిరి

## అదానీ గ్రూప్ కంపెనీలకు యుఎస్ ఎస్ఇసి ఝలక్

**ముంబయి, జనవరి 23:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎఫెక్ట్‌తో ఇప్పటికే భారత స్టాక్ మార్కెట్ కుదుపులకు లోనయింది. తాజాగా అదానీ గ్రూప్‌లో ఒక్కరోజులో రూ.1.4లక్షల కోట్ల సంపద ఆవిరిఅయింది. వారాం తంలో అదానీ గ్రూప్ షేర్లు భారీగా అమ్ముడయ్యాయి. అదానీ గ్రూప్ సీని యర్ నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి యుఎస్ మార్కెట్ నియంత్రణ సంస్థ, సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ కోర్టు అనుమ తికోరిందన్న వార్త గ్రూప్ షేర్లపై ఒత్తిడికి దారితీసింది, అదానీ కంపెనీకి సుమారు రూ.1.4 లక్షల కోట్ల నష్టం వాటిల్లింది. అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ, ఆయన మేనల్లుడు సాగర్ అదానీలపై లీగల్ నోటీసులు అందించడానికి అనుమతి కోరుతూ ఎస్ఇసి యుఎస్ జిల్లా న్యాయమూర్తిని సంప్రదించింది. న్యూయార్క్‌లోని బ్రూక్లిన్‌లో యుఎస్ న్యాయమూర్తి నికోలస్ గరౌఫిస్ ముందు పిటిషన్ దాఖలు చేశారు. సాధారణ మార్గాల ద్వారా ఈ నోటీసు అందజేయలేకపోతే, ఇతర చట్టపరమైన మార్గాల ద్వారా గౌతమ్, సాగర్ అదానీలకు ఈ విషయాన్ని తెలియజేయడానికి అనుమతి కోరుతున్నట్లు ఎస్ఇసి కోర్టుకు తెలిపింది. భారత ప్రభుత్వం నుంచి పదే పదే సహాయం కోరినప్పటికీ ఇప్పటివరకు అది విఫలమైందని ఎస్ఇసి కోర్టుకు తెలియజేసిందన్న వార్తలొచ్చాయి. రెండు పార్టీలకు చట్టబద్ధంగా అధికారిక నోటిఫికేషన్‌ను అనుమతించే పద్ధతిని అనుసరించడానికి యుఎస్ నియం త్రణ సంస్థ ఇప్పుడు కోర్టు అనుమతిని కోరుతోంది. ఈ మొత్తం వ్యవహారం పెట్టుబడిదారుల సెంటిమెంట్‌ను ప్రభావితం చేసింది. దీంతో శుక్రవారం ట్రేడింగ్ సెషన్‌లో అనేక అదానీ గ్రూప్ స్టాక్‌లు తీవ్ర క్షీణతను చవిచూశాయి. ఈరోజు మార్కెట్‌లో దాదాపు అన్ని అదానీ గ్రూప్ స్టాక్‌లు భారీ అమ్మకా లను చూశాయి. అదానీ గ్రీన్ ఎనర్జీ అత్యధికంగా 7.7 తగ్గి, ఇంట్రాడే కనిష్ట స్థాయి రూ.835కి చేరుకుంది. అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ ఎనర్జీ సొల్యూ షన్స్ రెండూకూడా 5.7తగ్గి వరుసగా రూ.1,968.20, రూ.872.10 కని ష్ట స్థాయిలను తాకాయి. అదానీ పోర్ట్స్ 4.5 తగ్గి రూ.1,351కి చేరుకోగా, అదానీ టోటల్ గ్యాస్ 4.1 తగ్గి రూ.525.60కి చేరుకుంది. అదానీ పవర్ కూడా 3 తగ్గి రూ.136.85 కనిష్ట స్థాయికి చేరుకుంది. సిమెంట్ స్టాక్స్ కూడా ఒత్తిడిలోకి వచ్చాయి. అంబుజా సిమెంట్స్ 2.5, ACC 1.4 పడిపో యాయి. గౌతమ్, సాగర్ అదానీలకు ఇమెయిల్ ద్వారా, అమెరికాలోని వారి న్యాయవాదుల ద్వారా లీగల్ నోటీసులు అందజేయడానికి ఎస్ఇసి యుఎస్‌ఫెడరల్ కోర్టు నుంచి అనుమతి కోరింది. యుఎస్ చట్టాల ప్రకారం సాధారణంగా వ్యక్తికి నేరుగా సమన్లు అందజేయవలసి ఉంటుంది. ఈ కేసు 2020-2024 మధ్య సౌర ప్రాజెక్టుల కాంట్రాక్టులను పొందేందుకు అదానీ గ్రూప్ మొత్తం 250 మిలియన్లకు పైగా లంచం చెల్లించారని నవంబర్ 20, 2024 నాటి ఆరోపణలకు సంబంధించినది. యుఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ క్రిమినల్ దర్యాప్తు నిర్వహిస్తుండగా, గౌతమ్ అదానీ, సాగర్ అదానీ, అదానీ గ్రీన్ ఎనర్జీ మాజీ సిఇఒ వినీత్ జైన్‌లపై సివిల్ కేసును కొనసాగిస్తోంది.

# ఒక్కరోజే తులం పసిడిపై రూ.5400 పెరుగుదల

## కిలో వెండి కూడా రూ.3.60 లక్షల వద్ద ట్రేడింగ్

### హడలెత్తిస్తున్న ధరలు

**ముంబయి,జనవరి 23:** బంగారం వెండిధరలు రికార్డుస్థాయిలో దూసుకుపోతున్నాయి. తులం బంగారంపై రూ.5,400 పెరిగితే కిలో వెండిపై రూ.15,000 పెరిగింది. కొనుగోలు దారులు ఈ ధరల పెరుగుదలపై హడలెత్తిపోతున్నారు. తులం బంగారంపై రూ.5,400 పెరగడంతో బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,59,710 దగ్గర ట్రేడ్ అయింది. ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల ధరపై రూ.4,950 పెరగడంతో రూ.1,46,400 దగ్గర అమ్ముడయింది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపైరూ.4,050 పెరగడంతో రూ.1,19,780 దగ్గర ట్రేడ్ అయింది. వెండిధరలు కూడా భారీ గానే షాకిచ్చాయి. శుక్రవారం కిలో వెండిపై రూ.15వేలు పెరిగింది. దీంతో బులియన్ మార్కెట్‌లో కిలో వెండి ధర రూ.3.40లక్షలు దగ్గర అమ్ముడుపోయింది. హైదరాబాద్, చెన్నైలో మాత్రం కిలో వెండి ధర రూ.3.60లక్షలవద్ద ట్రేడ్ అయింది. ఇక ఢిల్లీ, ముంబై, కోల్‌కతాలో మాత్రం కిలో వెండి ధర రూ.3.40లక్షల దగ్గర అమ్ముడవుతోంది. అంతర్జాతీయంగా ఔన్సు బంగారం ధర 4900 డాలర్ల మైలురాయిని దాటగా, వెండి కూడా 96 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతోంది. ఈ ప్రభావం



నేరుగా స్థానిక మార్కె ట్లపై పడింది. దీంతో రికార్డ్ స్థాయిలో వెండి ధర దూసుకుపోతుంది. అతి త్వరలోనే 4 లక్షల మార్కు దాటేస్తుందని బులియన్ నిపుణులు అంచనాలువేస్తున్నారు.

# రెండేళ్లలో ఎన్బీఎఫ్‌సిల టర్నోవర్ రూ.4 లక్షల కోట్లు

**ముంబయి,జనవరి 23:** దేశంలో బంగారంపై రుణాలు అందించే బ్యాంకింగేతర ఆర్థిక సంస్థల వ్యాపారం రాబోయే రెండేళ్లలో మరింత పెరుగుతుందన్న అంచనాలు పెరిగాయి. 2027 మార్చి నాటికి ఈ సంస్థల నిర్వహణ ఆస్తులు రూ.4 లక్షల కోట్లను అధిగమిస్తాయని రేటింగ్ ఏజెన్సీ క్రిసిల్ రేటింగ్స్ అంచనా వేసింది. గత రెండేళ్లలో 27 శాతంగా ఉన్న వృద్ధి రేటు, రాబోయే రెండేళ్లలో ఏకంగా 40 శాతానికి చేరుతుందని సంస్థ వెల్లడించింది. ఈ భారీ వృద్ధికి పలు కారణాలను క్రిసిల్ విశ్లేషించింది. ముఖ్యంగా, బంగారం ధరలు గణనీయంగా పెరగడం ప్రధాన కారణంగా నిలుస్తోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి తొమ్మిది నెలల్లోనే పసిడి ధరలు సుమారు 68 శాతం పెరిగాయి. దీంతో, అధిక విలువ కలిగిన హామీపై ఎక్కువ రుణాలు ఇచ్చేందుకు సంస్థలకు వీలు కలుగుతోంది. అదే సమయంలో, అన్‌సెక్యూర్డ్ రుణాలపై నిబంధనలు కఠినతరం కావడంతో ప్రజలు ఎక్కువగా సురక్షితమైన గోల్డ్ లోన్ల వైపు మొగ్గు చూపుతున్నారు. ఈ అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ఎన్‌బీఎఫ్ సీలు వినూత్న వ్యూహాలను అనుసరిస్తున్నాయి. పెద్ద ఎన్‌బీఎఫ్‌సీలు తమ బ్రాండ్ ఇమేజ్‌తో ప్రస్తుత శాఖల్లోనే వ్యాపారాన్ని విస్తరిస్తున్నాయి. మరోవైపు, మధ్య తరహా సంస్థలు కొత్త బ్రాంచ్‌లను ఏర్పాటు చేయడంతో పాటు, పెద్దసంస్థలకు, బ్యాంకులకు ఒరిజినేటింగ్ పార్టనర్‌లుగానూ వ్యవహరిస్తున్నాయని క్రిసిల్ రేటింగ్స్ డైరెక్టర్ అపర్ణా కిరుబాకరన్ వివరించారు. ఈ క్రమంలోనే, ఒక్కో బ్రాంచ్‌కు సగటు నిర్వహణాస్తులు రెండేళ్లక్రితం రూ.10 కోట్లు ఉండగా, ఈఏడాది ప్రథమార్ధంలో రూ.14 కోట్లకు పెరిగింది. దీనికి తోడు, 2026 ఏప్రిల్ 1 నుంచి చిన్న మొత్తాల గోల్డ్‌లోన్లకు సరళీక రించిన లోన్ టువాల్యూ (ఎల్టీవీ)నిబంధనలు అమల్లోకి రానుండటం ఈరంగానికి మరింత ఊతమివ్వనుంది.

# అమెజాన్‌లో భారీ లేఆఫ్‌లు

## 14వేలమందిని తొలగిస్తుందని ఆందోళన




**న్యూఢిల్లీ,జనవరి 23:** ప్రపంచంలోనే ఈ కామర్స్ దిగ్గజాల్లో ఒకటైన అమెజాన్ మరోసారి భారీగా లేఆఫ్స్ ప్రకటించనుంది. వచ్చేవారం నుంచే కం పెనీ రెండో విడత ఉద్యోగాల తొలగింపునకు సిద్ధ మవుతున్నట్లు సమాచారం. మొత్తంగా సుమారు 30వేలమంది కార్పొరేట్ ఉద్యోగులను తగ్గిం చాలనే లక్ష్యంతో అమెజాన్ ముందుకు వెళ్తోంది. ఇందులో భాగంగానే గతేడాది అక్టోబర్‌లోనే అమె జాన్ దాదాపు 14వేల మంది వైట్ కాలర్ ఉద్యో గులను తొలగించింది. ఇప్పుడు జరగబోయే ఈ రెండో విడతలోనూ దాదాపు మరో 14 వేల మందికి ఉద్వాసన పలుకుతోందని ఉద్యోగుల్లో ఆందోళన పెరిగింది. అయితే అమెజాన్ అధికా రికంగా ప్రకటించలేదు. అమెజాన్ ప్రతినిధి స్పందించేందుకు నిరాకరించారు.

# బైక్‌ట్యాక్సీలకు కర్ణాటకలో అనుమతి: రాష్ట్ర హైకోర్టు ఆదేశాలు




**బెంగళూరు,జనవరి 23:** బెంగళూరు సహా రాష్ట్రవ్యాప్తంగా బైక్ టాక్సీలకు అనుమతిస్తూ రాష్ట్ర హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. బైక్ టాక్సీ నడిపే నిరుద్యోగ యువతకు కూడా ఎంతో మేలు చేస్తుంది. బైకులు నడిపే కెప్టెన్లు ఇకపై చట్టబద్ధంగా బైకులు నడుపుకోవచ్చు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ విభు బక్రు, జస్టిస్ సీఎం జోషితో కూడిన ధర్మాసనం శుక్రవారం తీర్పుని చ్చింది. బైకు టాక్సీలు చెల్లుబాటు కావంటూ గతంలో సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును కొట్టివేసింది.

# డాలర్ వర్సెస్ రూపాయి: రికార్డు కనిష్టానికి క్షీణించిన రూపీ



**ముంబయి,జనవరి 23:** డాలరుతో రూపాయి మారకం విలువలు అత్యంత కనిష్టానికి పడిపోయాయి. అమెరికాతో ట్రేడ్ డీల్ వివాదం, వెనిజులా సైనిక చర్య జరిగిన ప్పటినుంచి కూడా రూపాయి పతనం పెరుగుతూనే ఉంది. శుక్రవారం ఒక్కసారిగా 92 రూపాయల కనిష్టానికి చేరి తర్వాత స్వల్పంగా 91.88వద్ద స్థిరపడింది. విదేశీ ఫండ్‌మేనేజర్ల నుంచి మార్కెట్లలో ఎక్కువ విత్‌డ్రాలు ఉండటం, వీటికి చెల్లింపులు డాలర్లలోనే చేయాల్సిరా వడంతో డాలర్ మరింత శక్తివంతం అయింది. విదేశీ కరెన్సీ ట్రేడర్లు మాట్లాడుతూ ఇంటర్‌బ్యాంక్ విదేశీ కరెన్సీ కౌంటర్లలో రూపాయి 91.45 వద్ద ట్రేడింగ్ ప్రారంభం అయింది. ఇంట్రాడేలో 91.41వద్దకు చేరినా తిరిగి 92 రూపాయలకు దూసుకుపోయింది. చివరి నిమిషంలో 91.88వద్ద స్థిరపడిందని ట్రేడర్లు వెల్లడించారు. విదేశీ పెట్టుబడులు అత్యధిక స్థాయిలో విత్‌డ్రా కావడమే ఇందుకు కారణమని మిరాయ్ అసెట్ షేర్‌ఖాన్ ప్రతినిధి అనూజ్‌చౌదరి చెప్పారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.